వీక్షణం

రాజకీయార్థిక, సామాజిక మాసపత్రిక

VEEKSHANAM, TELUGU MONTHLY

సంపుటి : 14 సంచిక : 4 హైదరాబాద్ 177 ఏప్రిల్ 2016 పేజీలు : 68 రు. 20

- ఎన్నికల దృష్టితో కేంద్ర బడ్జెట్
- అంకెల గారడీ తెలంగాణ బడ్జెట్
- సెంట్రల్ యూనివర్సిటీలో మళ్లీ కల్లోలం
- రిజర్వేషన్ ఆందోళనలు - సామాజిక న్యాయం
- బస్తర్‌లో జర్నలిస్టులపై దాడులు
- తెలంగాణలో భూసంబంధాలు
- ఐసిస్ తిరోగమనం ఎటు?

శ్రేయోభిలాషుల ఔదార్యానికి కృతజ్ఞతలు

వీక్షణం ఆర్థిక ఇబ్బందులను గమనించి, వీక్షణం ఆగిపోకుండా ఉండడానికి తమవంతు సహాయంగా ఎందరో మిత్రులు ఆర్థికంగా, హార్దికంగా సహకరిస్తున్నారు. వారందరికీ వీక్షణం కలెక్టివ్ తరఫున సవినయ కృతజ్ఞతలు. ఆ మిత్రుల ఔదార్యం, సహకార దృష్టి, స్నేహ హస్తం మా బాధ్యతను మరింతగా పెంచుతున్నాయి. ఈ ఔదార్యానికి మరొక గణనీయమైన చిహ్నం గత నెలలో ప్రారంభమయింది. ఒక ఖనిజ రవాణా సంస్థలో అకౌంటెంట్లుగా పనిచేస్తున్న వీక్షణం శ్రేయోభిలాషులు అదనపు పని చేస్తే వచ్చే ప్రతిఫలాన్ని (అదనపు వేతనాన్ని) వీక్షణంకు విరాళం ఇవ్వడం ప్రారంభించారు. ఈ మిత్రులు వీక్షణం కు విరాళం ఇవ్వడం కోసమే తమ అదనపు కాలాన్ని వెచ్చిస్తున్నారు. తమ పేర్లు చెప్పనక్కరలేదని, ఇతరులకు ప్రేరణగా ఉంటుందనుకుంటే మాత్రమే ఈ విషయం ప్రకటించవచ్చునని, చాల మంది లాగే, వారు కూడ అన్నారు. ఫిబ్రవరి 15 నుంచి మార్చ్ 18 వరకు వారి నుంచి అందిన విరాళం రు. 59,911. వారి ఔదార్యానికి వీక్షణం కలెక్టివ్ సవినయ కృతజ్ఞతలు తెలియజేస్తున్నది. వీక్షణం ను మరింత ప్రజాపక్ష పత్రికగా తీర్చిదిద్దడమే మేం వారికి ఇవ్వగల ప్రతిఫలం.

– వీక్షణం కలెక్టివ్



పేజీలు : 350

వెల : రు. 170

కె.వి.ఆర్.
డిటెన్యూ డైరీ
ప్రచురణ : కె.వి.ఆర్.
శారదాంబ కమిటీ

ప్రతులకు :

డా॥ ఎస్. రామకృష్ణ,

శాంతి నర్సింగ్ హోమ్, నిర్మలా కాన్వెంట్ ఎదురుగా

పడమట, విజయవాడ – 520 010

ఫోన్ : 98490 83137

Advt.

ప్రతులకు : వీక్షణం, మైత్రీ రెసిడెన్సీ, 3-6-394, స్ట్రీట్ నం. 3, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500 029. ఫోన్: 040 66843495

177 ISSN 2231-6892

వీక్షణం

రాజకీయార్థిక, సామాజిక మాసపత్రిక

ఏప్రిల్ 2016
సంపుటి : 14
సంచిక : 4

ఎడిటోరియల్ కలెక్టివ్ : బి.ఎస్. రాజు, ఎ. నర్సింహారెడ్డి, బి. రామకృష్ణ, ఎం. నర్సింహ, వై. భాస్కర్, కె. బాల్‌రెడ్డి, ఎ. రాజేంద్రబాబు, బైరెడ్డి సతీష్, పి. అరవింద, వై. రామచంద్రం, ఎన్. వేణుగోపాల్

వ్యవస్థాపక సంపాదకులు:	సంపాదకులు:	సహాయ సంపాదకులు:	కంపోజింగ్:	సర్క్యులేషన్ మేనేజర్:
వి. హనుమంతరావు	ఎన్. వేణుగోపాల్	వై. రామచంద్రం	సి. రాజశేఖర్	ఎస్. వెంకటేష్

- ❖ పాఠకుల వీక్షణం [illegible]
- ❖ సంపాదకీయం — ◆ నిజమైన దేశద్రోహులెవరో చర్చ జరగాల్సిందే!
- ❖ సంపాదకీయ వ్యాఖ్యలు — ◆ తెలంగాణ ఈ కరువును అధిగమించాలి ◆ పార్లమెంటరీ ప్రజాస్వామ్య అసలు రంగు [illegible] ◆ అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ట్రంప్ సెగ
- ❖ కొత్త పుస్తకాలు / సి డి.లు
- ❖ వర్తమాన చరిత్ర-రాజకీయార్థిక దృష్టి – 'దేశభక్తి' ప్రచారం – సామ్రాజ్యవాదానికి దాసోహం [illegible]
- ❖ బడ్జెట్ – ఏమార్చే జైట్లీ బడ్జెట్ 2016-17 – ఎ. నర్సింహారెడ్డి 11
- ❖ ,, – ఇది ఎన్నికల బడ్జెట్ – వి. హనుమంతరావు 1[illegible]
- ❖ ,, – గ్రామీణ భారతానికి గణాంకాల గంధపు పూత – డా. ఎ. పున్నయ్య 1[illegible]
- ❖ ,, – మోడీ సర్కార్ సంపన్నుల సేవా బడ్జెట్ – షేక్ కరిముల్లా [illegible]
- ❖ ,, – చేతలదాకా రాని మాటల, అంకెల కుప్పలు – ఎన్. వేణుగోపాల్
- ❖ అంతర్జాతీయం – మాల్దా హింస నిజానిజాలు – రాం పున్యానీ
- ❖ దేశీయం – సత్యానికి చోటులేని కల్లూరి రాజ్యం – రాజ్ కుమార్ సోని
- ❖ ,, – బస్తర్ పోలీసుల రాజ్యాంగ ఉల్లంఘన – ఎన్. నారాయణరావు
- ❖ ,, – ఎచ్‌సియు హింసాకాండపై పూర్వ విద్యార్థుల లేఖ
- ❖ ,, – హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఏం జరిగింది? – నిజనిర్ధారణ బృందం
- ❖ ,, – రోహిత్ మరణం – కులం, మతం, లింగం – ప్రొ. చల్లపల్లి స్వరూపరాణి
- ❖ దేశీయం – రాజ్యాంగ బలంలేని సామాజిక న్యాయం – సంతోష్
- ❖ ప్రాంతీయం – తెలంగాణలో భూసంబంధాలు – ఒక పరిశీలన – నలమాస కృష్ణ
- ❖ ,, – తెలంగాణ జెఎసి – తెరవెనుక దృశ్యాలు – పిట్టల రవీందర్ [illegible]
- ❖ ,, – ఎపిఎస్ ఆర్‌టిసి ప్రైవేటీకరణ కుట్రలు – కె. సూర్యప్రకాశ్‌రావు [illegible]
- ❖ దేశీయం – కోరేగావ్ – కొన్ని సామాజిక కోణాలు – ఎం. కృష్ణ ఆదిత్య
- ❖ ,, – ఎన్‌టిపిసి పునరావాస విధానం – మధు కోస్లా
- ❖ అంతర్జాతీయం – ఐసిస్ తిరోగమన చర్యలు – బైరెడ్డి సతీష్
- ❖ ,, – అవినీతి – యాంటీబయాటిక్ రెసిస్టెన్స్ – డా. నళిని
- ❖ చర్చ – రంగనాయకమ్మ పరిచయం చేసింది మార్క్సునేనా? – ఇ.ఎస్. బ్రహ్మాచారి
- ❖ ,, – దేశాన్నే రోదింపజేసిన రోహిత్ మరణం – రాములు చందా
- ❖ ఈనెల – వై. రామచంద్రం, రుద్రవేణి
- ❖ ఇరుగు-పొరుగు – వై. రామచంద్రం
- ❖ భూగోళం – వై. రామచంద్రం
- ❖ అసహజ మరణాలు – ఎన్. వెంకటేష్

'వీక్షణం'లో అచ్చువుతున్న రచనలలో వ్యక్తమైన అభిప్రాయాలన్నిటితో సంపాదకులకు ఏకీభావం ఉండనవసరం లేదు. 'వీక్షణం'ను నిజమైన ప్రజాస్వామిక [illegible] సామాజిక విశ్లేషణా వేదికగా తీర్చిదిద్దడంలో అన్నిరకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాల ఛాయలకు స్థానం కల్పించాలని సంపాదక [illegible]

'వీక్షణం' పేరిట రచనలు, ఎం.ఓ.లు, చెక్కులు, డి.డి లు పంపాల్సిన చిరునామా

వీక్షణం VEEKSHANAM

మైత్రి రెసిడెన్సీ, 3-6-394, స్ట్రీట్ నెం. 3, హిమాయత్‌నగర్,
హైదరాబాద్ - 500 029. ఫాక్స్, ఫోన్ : 040-66843495
Email : veekshanam2003@gmail.com
www.veekshanam.wordpress.com

ప్రింటర్స్ : చరితా ఇంప్రెషన్స్
ఆజామాబాద్, హైదరాబాద్. ఫోన్ : 040 - 27678411

వీక్షణం చందా వివరాలు

	సంస్థలకు / లైబ్రరీలకు	వ్యక్తులకు
విడి ప్రతి	రు. 20	[illegible]
సంవత్సరం	రు. 240	[illegible]
మూడు సంవత్సరాలు	రు. 600	[illegible]
ఐదు సంవత్సరాలు	రు. 1000	[illegible]
పది సంవత్సరాలు	రు. 2000	[illegible]

ఆన్‌లైన్ ద్వారా డబ్బులు పంపేవారు మాత్రమే బ్యాంక్ స్లిప్‌పై VEEKSHAN[illegible] అని రాసి వీక్షణం అకౌంట్ నెంబర్ - 013911011002[illegible] ఆంధ్రాబ్యాంక్, గగన్‌మహల్ బ్రాంచ్, హైదరాబాద్ [illegible] ఇతర బ్యాంకులలో వేసేవారు ANDB 000/0139 నెంబర్ [illegible]

అచ్చుతప్పులకు క్షమాపణలు

నిర్వహణ లోపాల వల్ల, సాంకేతిక కారణాల వల్ల ఇటీవల వీక్షణంలో చాల అచ్చుతప్పులు వస్తున్నాయి. ముఖ్యంగా మార్చ్ సంచికలో పి. రామకృష్ణ, రాణి శివశంకర శర్మ రచనల్లో ఎన్నో అచ్చుతప్పులు, అర్థం మారిపోయే అచ్చుతప్పులు దొర్లాయి. ఈ లోపాలకు క్షమించవలసిందిగా వీక్షణం కలెక్టివ్ ఆయా రచయితలనూ, పాఠకులనూ కోరుతున్నది. భవిష్యత్తులో ఇటువంటి లోపాలు తగ్గించడానికి కృషి చేస్తామని హామీ ఇస్తున్నది. - సం.

వీక్షణం మార్చ్ సంచికలో 'మాతృ భాషకి మరణ శాసనం' అనే వ్యాసంలో పన్నెండు అచ్చుతప్పులు దొర్లడమే కాక, వ్యాసంలో వ్యాస రచయిత బాధ చూస్తుంటే, రోహిత్ మరణంపై బాధకంటే భాష మరణంపైనే ఆ రచయిత బాధ ఎక్కువగా కనిపించింది. ఒక పక్క బ్రాహ్మణీయ భావజాలంపై చిరుకోపం ప్రదర్శిస్తూనే, అదే భావజాలంపై ప్రేమని దాచలేక, దాచుకోలేక బైటపెట్టారనిపిస్తుంది. ఇందుకు ఉదాహరణగా రచయిత వాడిన పదజాలమే నిదర్శనం. భగవద్గీత, అర్జునుడు, ఆగ్నేయాస్త్రం, పురాణాలు, దేవతలు, ద్రోణులు అనే పదాలతో పాటు, నగేష్‌బాబు చనిపోయి ఏ లోకంలో ఉన్నాడో నాకు తెలీదు కానీ, అంటూ అవే పంతుళ్ల పలుకులు గుప్పించారు. పత్రిక వారు ఇలాంటి భావజాలాలకి కూడా వేదికిస్తే రేపు త్రిమూర్తుల్లో ఎవరు గొప్పో, సాయిబాబాల్లో ఎవరు గొప్ప మహిమాన్వితులో అనే చర్చ కూడా సాగించగలరు. అప్పుడు పత్రికంతా ఫ్యూడల్ దుర్గంధం వ్యాపించడం ఖాయం. ఆలోచించండి.

- వి.ఎ. నారాయణరావు,
విశాఖపట్నం

మార్చ్ సంచికలో 'సాక్ష్యాలు లేని యుద్ధం' వ్యాసంలో రచయిత గత రెండు దశాబ్దాలుగా చత్తీస్‌గఢ్‌లో ఏమి జరుగుతుందో తెలిపారు. చత్తీస్‌గఢ్‌లో ప్రభుత్వం జరుపుతున్న మారణహోమంలో వేలాది మంది ఆదివాసులు హింసకు గురయ్యారు. వందలాది మంది మరణించారు. ఉద్యమకారులు చంపబడ్డారు. లక్షలాది మంది పారా మిలిటరీ బలగాలు చత్తీస్‌గఢ్‌లో ఆదివాసులపై యుద్ధంలో పాల్గొంటున్నాయి. తీవ్ర అణచివేత వల్ల వేలాది మంది గిరిజనులు వరంగల్, ఖమ్మం జిల్లాలకు వలస వెళుతున్నారు. శ్రీలంక తరహాలోనే ప్రభుత్వం ఇక్కడ ఏకపక్ష యుద్ధాన్ని కొనసాగిస్తోంది. ప్రైవేట్ సైన్యాలను దింపి ఆదివాసులపై దాడులను కొనసాగిస్తున్నది. జరుగుతున్న పరిణామాలు పూర్తి స్థాయిలో తెలియడంలేదు. కొన్ని సంఘటనలు మాత్రమే వెలుగు చూస్తున్నాయి. వ్యాసంలో మరింత సమాచారం ఉంటే బాగుండేది. అంతర్జాతీయ న్యాయస్థానంలో ఈ దారుణ మారణకాండపై విచారణ చేయడానికి మానవ హక్కుల సంఘాలు, సామాజిక వేత్తలు ఉద్యమించాల్సిన అవశ్యకత ఉంది. వ్యాస రచయితకు కృతజ్ఞతలు.

- తుంపాల శ్రీరామమూర్తి,
విశాఖపట్నం

వీక్షణం మార్చ్ సంచికలో బైరెడ్డి సతీష్ రాసిన 'విప్లవ కెరటం *భగత్‌సింగ్‌కు విస్మరణ' వ్యాసం చదివాను. 47వ పేజీలోని 3వ పేరా 2 లైన్లతో కలిపి 3వ పేరా పూర్తిగా చదివి ఎంతో జ్ఞానం పొందాను. అసలు విప్లవం అంటే ఏమిటో, ఆర్థిక, సామాజిక రంగాల్లో అది తీసుకొచ్చే మార్పు ఏమిటో పూర్తి వివరంగా ఒక్క పేరాలో చెప్పారు. ఇప్పుడు మనందరం ఏం కోల్పోయామో తేటతెల్లం చేస్తే వివరణాత్మక వ్యాసం మమ్మల్నెంతో* ఆలోచింపచేసింది. ఈ వ్యాసాన్ని రాసిన రచయితకు, ప్రచురించిన వీక్షణం పత్రికకు కృతజ్ఞతలు.

- ఎస్. దుర్గాకళ్యాణి,
విశాఖపట్నం

గత 3-4 సంవత్సరాలుగా వీక్షణం పత్రికలో వస్తున్న వ్యాసాలు దినపత్రికల్లోని వార్తా కథనాల్లా ఉంటున్నాయి. హిందూ వంటి పత్రికలు సైతం లోతైన విశ్లేషణతో వ్యాసాలను ప్రచురిస్తున్నాయి. మీరు తెలుగులో ఇపిడబ్ల్యు వంటి పత్రికను తేదలిస్తే దయచేసి సీరియస్ వ్యాసాలను ప్రచురించండి. హిందూ పత్రికతో పోల్చినందుకు క్షమించండి. కానీ ఇటీవల ఆ పత్రికలో వస్తున్న ఆర్థిక, సామాజిక, రాజకీయ వ్యాసాల్లో లోతైన విశ్లేషణ ఉంటోంది. దయచేసి తెలుగు దిన పత్రికల్లో ప్రచురితమవుతున్న సాధారణ వ్యాసాల వంటివి ప్రచురించకండి.

- తాడేపల్లి శివరామకృష్ణ,
(ఇమెయిల్ ద్వారా)

వీక్షణం మార్చ్ సంచికలో మంచి కవి, ఉపాధ్యాయులు షేక్ కరిముల్లా రాసిన 'కాపుల ఆందోళన-రిజర్వేషన్లు' వ్యాసం పైకి బాగానే ఉందికానీ మూలాల్ని, నేటితరం సమస్యల్ని పట్టించుకోలేదు. ఒకనాడు అగ్రవర్ణాలు అట్టడుగు వర్గాల వారిని అణచివేయడం, అవమానించడం వాస్తవమే. నేను దానికి సాక్షీభూతుణ్ని కూడా! అయితే ఇవాళ్టి వాస్తవాలపై కరిముల్లాకి అవగాహనలేదు. అంబేద్కర్‌ను అగ్రవర్ణాలు, ముఖ్యంగా బ్రాహ్మణ వర్గం తప్పడుతుంది. కానీ అంబేద్కర్ మహామేధావి. ముందు చూపు గలవాడు. రాజ్యాంగ నిర్మాణ సభ్యుడిగా 'రిజర్వేషన్'లో రాలేదని గమనించాలి. స్వయం ప్రతిభతో, అర్హతలతో ఆ గౌరవం పొందాడు తప్ప, దయాదాక్షిణ్యాలతో కాదు! 'కోటా'లో కాదు. 'ఎడ్యుకేట్, యునైట్ అండ్ ఎజిటేట్' అన్నది అంబేద్కర్ త్రిసూత్ర పథకం. విద్యావంతులు కండి-అన్నదే ఆయన పిలుపు. అంతేకాదు అంబేద్కర్ ప్రవచనం ఏమిటంటే 'రిజర్వేషన్లు ఎల్లవేళలా మూడో కఱ్ఱకాకూడదు' అన్నది. దానిని ఎంత మంది అనుసరిస్తున్నారు? పైగా నాలుగో కఱ్ఱ కావాలనే వారు ఉన్నారు. ఎన్నాళ్లు కాదు-ఎన్నేళ్లు రిజర్వేషన్లు ఉండాలి అని ఎవరూ ప్రశ్నించరు. 'క్రీమీలేయర్'నూ ఒప్పుకోరు. ఇది ఏ సామాజిక న్యాయమో ప్రగతిశీలురనే వారు చెప్పాలి. ఒక వి.సి. సంతానానికి, ఒక గెజిటెడ్ అధికారి సంతానానికి, ఒక మంత్రి గారి సంతానానికి 'రిజర్వేషన్' అమలుచేయడం ఎంత దారుణమో ఎవరూ చెప్పరు. సమాజంలో ఒక ఉన్నత పదవి లేదా ఉద్యోగం పొందినప్పుడు వారి బిడ్డలకి రిజర్వేషన్ ఎందుకివ్వాలి అని అడిగితే అభ్యుదయ నిరోధకుడు, ఛాందసుడు అంటారు తప్ప సమాధానం చెప్పరెందుకని?

(మిగతా 62వ పేజీలో)

అసహజ మరణాల సూచి జిల్లాల కరస్పాండెంట్లు

తెలంగాణ : ఆదిలాబాద్ - సి.ఎచ్. శ్రీమన్నారాయణ మూర్తి; హైదరాబాద్ - డి. విజయభాస్కర్; ఖమ్మం - సి.ఎచ్. గిరిజ; మెదక్ - ఎం. రాజేందర్‌రెడ్డి; మహబూబ్‌నగర్ - మహమ్మద్ ఇక్బాల్; నిజామాబాద్ - ఎం. నర్సయ్య; రంగారెడ్డి - వి. శంకరయ్య;
ఆంధ్రప్రదేశ్ : అనంతపూర్ - కె. నాగేశ్వరాచారి; చిత్తూరు - పలమనేరు బాలాజి; కడప - కొండ్రాయుడు; కర్నూలు - జి.వి. సుధాకర్ రెడ్డి; తూర్పు గోదావరి - కె.ఎస్. ప్రకాష్‌రావు; శ్రీకాకుళం - ఆర్. శ్రీలత; విశాఖపట్నం - పి.వి. రమణ
(ఈ సంచికలోని వరంగల్, నల్గొండ, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, విజయనగరం, ప. గోదావరి జిల్లాల అసహజ మరణాల వివరాలు అందిస్తున్న వారు ఎస్. వెంకటేశ్)

నిజమైన దేశద్రోహులెవరో చర్చ జరగాల్సిందే!

కేంద్ర ప్రభుత్వ అధికారం చేపట్టిననాటినుంచీ సంఘ్ పరివార్ విద్వేష భావజాల ప్రచారానికి అధికారిక హంగు సమకూరింది. ఈ హంగు ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకుని తన ప్రభావ పరిధిని పెంచుకోవడానికి అది తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. వీలైనంతవరకు ప్రభుత్వ, అధికారిక సంస్థలలో ప్రవేశించి నిర్ణయాధికార స్థానాలను కైవసం చేసుకోవడానికీ, ప్రచారసాధనాలను తన ప్రచారంతో నింపి ఆ భావజాలమే ఏకైక భావజాలంగా కనిపించేలా చేయడానికీ, ప్రధానంగా విద్యాసంస్థల మీద, పాఠ్యప్రణాళికల మీద తన నిరంకుశ ఆధిపత్యం రుద్దడానికీ సంఘ్ పరివార్ ప్రయత్నిస్తున్నది. సమాజాన్ని అంతకంతకూ విభజించి కొందరిలో తప్పుడు చైతన్యాన్ని నింపి వారిని తన సాయుధేతర సైన్యంగా మార్చుకోవడానికి ప్రయత్నిస్తున్నది. కుల విభజనతో పీడిత ప్రజలను అనైక్యతలో ముంచి హిందుత్వ ? బ్రాహ్మణీయ నిచ్చెనమెట్ల వ్యవస్థ సహాయంతో వేలాది సంవత్సరాలు పాలన సాగించిన ఈ దేశ పాలకవర్గాలు, వలసవాదుల మిలాఖత్తుతో మత విభజనను కూడ కలుపుకున్నారు. విద్వేష రాజకీయాల ఎత్తుగడగా మార్చుకున్నారు. పాలకవర్గ ప్రయోజనాలు కాపాడడం తప్ప దేశం గురించి, దేశ ప్రజల గురించి, ఆ ప్రజల జీవన్మరణ సమస్యల పరిష్కారం గురించి ఏ ఒక్కరోజూ ఆలోచించని సంఘ్ పరివార్ శక్తులు ఇవాళ దేశ ప్రజలను కులమత విభజనలతో పాటు, దేశభక్తి – దేశద్రోహం ప్రాతిపదికపై విభజించదలచారు. ఈ దుష్ప్రయత్నాలలో భాగమే రోహిత్ వేముల ఆత్మహత్యకు దారి తీసిన ఘటనలకు దేశద్రోహం రంగు పులమడం. కన్హయ్య కుమార్, ఉమర్ ఖాలిద్, అనిర్బన్ భట్టాచార్యల మీద, ఎస్ ఎ ఆర్ జిలానీ మీద రాజద్రోహపు ఆరోపణలు రుద్ది అక్రమ నిర్బంధం పాలు చేయడం. ప్రశ్నించినవారినల్లా, అసమ్మతి ప్రకటించినవారినల్లా దేశద్రోహులుగా ముద్ర వేయడం.

ఈ సందర్భంలో తప్పనిసరిగా ఈ మాటల గురించి చర్చ జరపవలసి ఉంది. భూస్వామ్య రాచరిక కాలంలో ఉనికిలోకి వచ్చిన రాజద్రోహం అనే మాట, రాజద్రోహానికి శిరచ్ఛేదమే శిక్ష వంటి బీభత్స ప్రకటనలు ఇవాళ ఎందుకు వినబడుతున్నాయో అర్థం చేసుకోవలసి ఉంది. దేశ ప్రజల వనరులను, శ్రమను, జీవికను, భవిష్యత్తును కొల్లగొడుతున్నవారే దేశభక్తి గురించి మాట్లాడడంలో ఔచిత్యం లేదు. ప్రజాద్రోహం చేస్తున్నవారు దేశభక్తులు కాజాలరు. అసలు దేశం మీద అంటే దేశప్రజల మీద ఉండవలసినది భూస్వామ్య, ఆధ్యాత్మిక, మూఢ భక్తి భావన కాదు. ప్రజల అభ్యున్నతినీ సమానత్వాన్నీ సోదరత్వాన్నీ ప్రజాస్వామ్యాన్నీ ఆకాంక్షించే ఆధునిక భావన కావాలి.

రాజద్రోహం అనే భావన మధ్యయుగాల భూస్వామ్య రాచరిక చిహ్నం మాత్రమే కాదు, బ్రిటిష్ వలసవాద ఆధిపత్య చిహ్నం. వలసవాదులు తయారు చేసిన భారత శిక్షా స్మృతి తొలిప్రతిలో 1860లో రాజద్రోహ నేరం చేరలేదు గాని, వలసవాదులకు వ్యతిరేకంగా వహాబీ తిరుగుబాటుదారులను అణచివేయడానికనే కారణంతో 1870లో అది భారత శిక్షాస్మృతిలో చేరింది, 1898 సవరణతో కోరలు మరింతగా పదును పెట్టుకుంది. ఆ రాజద్రోహ నేరారోపణ కిందనే భారత స్వాతంత్ర్య సమర యోధులెందరినీ వలసవాదులు విచారించి శిక్షలు వేశారు.

అధికారమార్పిడి జరిగిన తర్వాత 1948లో, 1950[illegible] (మహారాణి), క్రౌన్ రిప్రజెంటేటివ్ (సింహాసనపు ప్రతిని[illegible] బదులు "చట్టబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వం" అనే [illegible] ఇండియా" అనే మాట బదులు "భారతదేశం" అనే [illegible] మినహా ఈ దుర్మార్గ, వలసవాద చట్టంలో భారత ప్రభుత్[illegible] చేయలేదు. రాజరికం రద్దయినాక కూడ, చట్టంలో[illegible] అనే మాట తొలగించడానికి "స్వతంత్ర, ప్రజాస్వామిక [illegible] భారత ప్రభుత్వం ప్రయత్నించలేదు. భారత పాలక[illegible] ప్రశ్నించిన వేలాది మంది మీద, ముఖ్యంగా 1967 [illegible] విప్లవమార్గాన్ని అనుసరించిన వారి మీద, ఈ "రాజద్రోహ[illegible] జరుగుతున్నది. కనీసం ఇవాళ జె ఎన్ యు విద్యార్థుల [illegible] నేరారోపణ సందర్భంలోనైనా ఈ చట్టపు అసంబద్ధత గురించి [illegible] తక్షణమే తొలగించ వలసిన అవసరం గురించి చర్చ జరగవల[illegible]

ఈ చట్టపరమైన చర్చకన్న ముఖ్యమైనది దేశద్రోహం ? [illegible] అనే విస్తృత సామాజిక చర్చ. భిన్నాభిప్రాయం ఉన్నవాళ్ల[illegible] ఈ నింద వేయడానికి సంఘ్ పరివార్ సాహసించడ[illegible] మాటకు అంటి ఉన్న భావోద్వేగాలు. ఎవరికైనా పు[illegible] ప్రేమ ఉందని చూపుకోవాలనే ఉంటుంది. తమను తా[illegible] భాగంగా చూసుకోవాలని ఉంటుంది. అందువల్ల [illegible] దేశద్రోహం ముద్రవేస్తే వారిని ఇతరుల నుంచి ఒంటరి[illegible] శత్రువులను చేయవచ్చు, వారిమీద అణచివేతకూ వేధిం[illegible] సంపాదించవచ్చు. ఆ ఉద్దేశంతోనే ఈ చర్చ న[illegible] అమాయకులను తనతో నిలుపుకోదలచుకున్న సంఘ్ [illegible] మౌలికమైన ప్రశ్నలు అడగవలసి ఉంది. దేశం బ్రిటిష్ [illegible] దుర్మార్గం కింద నలిగిపోతున్నప్పుడు, ఈ ప్రజలను వి[illegible] సంఘ్ పరివార్ చిన్నమెత్తు ప్రయత్నమైనా చేసిందా, [illegible] కొమ్ముకాసిందా? సంఘ్ పరివార్ ను మాత్రమే కాదు [illegible] పాలకవర్గాలన్నిటినీ, గత ఏడు దశాబ్దాలుగా పాలిస్తున్న[illegible] కూడ ఈ సందర్భంలో ప్రశ్నించవలసి ఉంది. ఈ దేశ ప్రజల[illegible] కోసం ఈ పాలకవర్గాలన్నీ ఏం చేశాయి? ఏడు దశాబ్దాల[illegible] వనరులను బహుళజాతి సంస్థల, సామ్రాజ్యవాద [illegible] దగ్గర పెడుతున్న పాలకులకు, ఏడు దశాబ్దాలుగా దేశద్రోహమే [illegible] విధానంగా సాగిస్తున్న పాలకులకు దేశం గురించీ, దేశభక్తి [illegible] మాట్లాడే అర్హత ఉందా? ఆరుగాలం కష్టపడి ఈ దేశ [illegible] పోషిస్తూ, తమ శ్రమ ఫలితం తమకు దక్కకపోయినా [illegible] అక్రమాలను సహిస్తున్న ఈ దేశ పీడిత ప్రజానీకాని[illegible] ఈ దేశప్రేమికులు. ఈ దేశాన్ని అమ్ముతున్న [illegible] పెడుతున్నవారు, దళారీతనంతో తమ బొక్కసా[illegible] తులతూగుతున్నవారు వారి దేశద్రోహానికి బోనెక్క[illegible] ఆసన్నమవుతున్నది. ఆ సమయంలోనే వారే ఇతరుల మీద [illegible] ఆరోపణలు విసిరి, దృష్టి మళ్లించడానికి ప్రయత్ని[illegible] కొందరిని కొంతకాలం మోసం చేయవచ్చు. కాని మో[illegible] ఏదో ఒక పరిమితి ఉంటుంది.

సంపాదకీయ వ్యాఖ్య - తెలంగాణ

తెలంగాణ ఈ కరువును అధిగమించాలి!

వరుసగా రెండు సంవత్సరాలు వర్షపాతం తగినంత లేకపోవడంతో, భూగర్భ జల వనరులు అడుగంటి, తెలంగాణ రాష్ట్రమంతటా తీవ్రమైన కరవు పరిస్థితులు నెలకొన్నాయి. వ్యవసాయంలో అతి ఎక్కువభాగం వర్షాధారంగానో, భూగర్భ జలవనరుల మీదనో ఆధారపడినందువల్ల వ్యవసాయం మందగించింది. పంట చేతికందడం అలా ఉంచి, వేసిన విత్తనాలు కూడ నష్టపోయే పరిస్థితి వచ్చింది. విశాల భూక్షేత్రాలు బీడు భూములుగా మారిపోయాయి. జలాశయాలు చుక్కనీరు లేకుండా ఎండిపోయాయి. మనుషులకు తాగునీరు, పశువులకు గ్రాసం దొరకని స్థితి వచ్చింది. ఉపాధి లేక జనం వేలాదిగా వలసలు వెళ్లే దుస్థితి నెలకొంది. తెలంగాణలో ఇంతటి దుర్భరమైన కరవును గతంలో చూడలేదని ఎంతో మంది అంటున్నారు. ఈ వరుస కరవులకు తోడు ఈసారి ఎండాకాలం మార్చ్ లోనే అత్యధిక ఉష్ణోగ్రతలతో భగ్గుమంటున్నది. ఏప్రిల్, మేలలో పరిస్థితి మరెంత దుర్భరంగా మారుతుందో, జూన్ మొదటివారం లోనైనా లెక్కప్రకారం నైరుతి రుతుపవనాలు ప్రవేశించి పరిస్థితిని చక్కబరుస్తాయో లేదో తెలియని అనిశ్చితి, భయాందోళనలు కొనసాగుతున్నాయి. ఇది పూర్తిగా ప్రకృతి వైపరీత్యమే అనడానికి లేదు. ప్రకృతి వైపరీత్యం పాత్ర కొంత ఉంది గాని, కొనసాగుతున్న అభివృద్ధి నమూనా, భూవినియోగం, నీటి వాడకం, అడవుల నరికివేత, భూగర్భ జలాలను పీల్చివేయడం, వాననీటిని ఒడిసిపట్టి చుక్కచుక్కగా వదిలే కొండలను పిండి చేయడం, నదులు, వాగులు, వంకల్లో ఇసుకనంతా తోడి వేజేతులా ఉపరితల నీటి నిలువలు లేకుండా చేయడం, వాహన వినియోగంతో ఉష్ణోగ్రతలను పెంచడం వంటి ఎన్నో పర్యావరణ వ్యతిరేక చర్యలు కాలక్రమంలో ఇవాళ్టి కరవుకు ప్రత్యక్ష, పరోక్ష కారణాలుగా నిలిచాయి. ఈ పర్యావరణ వ్యతిరేక చర్యలను అడ్డుకునే ప్రచారం చేయడం, చర్యలు చేపట్టడం ఇప్పటికైనా ప్రారంభించకపోతే భవిష్యత్తుకు మరిన్ని కరవులను అందించినవారుగా మిగిలిపోతాం. కరవు నిరోధక చర్యలు చేపట్టడం ఒక ఎత్తయితే, కరవు వచ్చిన తర్వాత నివారణ చర్యలు, దాని దుష్ఫలితాలను, దుష్ప్రభావాలను తగ్గించే చర్యలు చేపట్టడం మరొక ఎత్తు. అటువంటి నివారణ చర్యలు చేపట్టడం ప్రభుత్వ బాధ్యత. రాష్ట్రంలోని 438 మండలాలలో 231 మండలాలు కరవు బారినపడ్డాయని నవంబర్ చివరిలోనే ప్రకటించిన ప్రభుత్వం, మిగిలిన మండలాలను పునఃపరిశీలించవలసి ఉంది. ఏ కొద్ది మండలాలలోనో మినహా రాష్ట్ర వ్యాప్తంగా దుర్భిక్షం వ్యాపిస్తున్నదని గుర్తించవలసి ఉంది. కరవు నివారణ చర్యలలో భాగంగా ప్రభుత్వమే గ్రామసీమలలో ఉపాధి కల్పించాలి. పనికి ఆహారం పథకం వంటి పథకాలను ప్రారంభించాలి. గంజి కేంద్రాలు తెరవాలి. తాగునీటి సౌకర్యాన్ని, పశుగ్రాస సౌకర్యాన్ని కల్పించాలి. ప్రజలు పొట్టచేత పట్టుకుని వలస వెళ్లకుండా గ్రామంలోనే వారికి ఆదరువు కల్పించాలి. రుణాల వసూళ్లను నిలిపివేయాలి. కొత్త రుణాలు ఇవ్వడానికి ఏర్పాట్లు చేయాలి. వడ్డీవ్యాపారుల అక్రమాలను అరికట్టాలి. వరుసగా రెండు కాలాలు పోయినా, భవిష్యత్తు మీద ఆశ కోల్పోగూడదని ప్రచారం చేయాలి. తెలంగాణ సమాజం ఈ కరవును అధిగమించాలి. వీ

సంపాదకీయ వ్యాఖ్య - ఆంధ్రప్రదేశ్

పార్లమెంటరీ ప్రజాస్వామ్యపు అసలు రంగు

పదహారు సంవత్సరాలు శాసనసభ్యుడిగా పనిచేసిన తర్వాత 1969 మార్చ్ 16న తన శాసన సభ్యత్వానికి రాజీనామా చేస్తూ తరిమెల నాగిరెడ్డి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో, "ఈ అసెంబ్లీ ఒక బాతాఖానీ షాపు మాత్రమేననీ, ప్రజల ప్రయోజనాలకు సంబంధించి ఒకరకమైన పరిహాసమేననీ" తన అనుభవ సారాన్ని ప్రకటించారు. ఆ తర్వాత దాదాపు ఐదు దశాబ్దాలకు శాసనసభ పరిస్థితి ఏమాత్రం మారలేదని, మరింత దిగజారిందని ఆంధ్రప్రదేశ్ శాసనసభ అడుగడుగునా ప్రకటిస్తున్నది. ఆ నాటికి బాతాఖానీలు, పరిహాసాలూ ఉండేవేమో గాని, ఇవాళ తిట్లూ దుర్భాషలూ, ఆరోపణలూ ప్రత్యారోపణలూ, నిందలూ, అసభ్య పదజాలమూ, అసలు విషయాలు చర్చించకపోవడమూ, పక్కదారి పట్టించడమూ, ప్రజాసమస్యల మౌలిక చర్చ ఎంతమాత్రం రాకుండా జాగ్రత్త పడడమూ శాసనసభ సమావేశాలకు పర్యాయపదంగా మారిపోయాయి. ఇందులో అధికారపక్ష సభ్యులకూ, ప్రతిపక్ష సభ్యులకూ, సభానాయకుడికీ, ప్రతిపక్షనాయకుడికీ, చివరికి సభాధ్యక్షుడికీ కూడ మినహాయింపు లేదు. ఒక నిజమైన ప్రజాసమస్య మీద ప్రారంభమైన చర్చ కూడ ఎలా రచ్చగా మారిపోతుందో, అది ఆ చర్చను పక్కదారి పట్టించి దూషణలకూ బహిష్కరణలకూ దారితీస్తుందో, చట్టసభ సాక్షిగా చట్టవ్యతిరేక చర్యలూ సంఘ వ్యతిరేక చర్యలూ ఎలా జరిగిపోతాయో ఆంధ్రప్రదేశ్ శాసనసభ చూపుతున్నది. వాయిదాల మీద వాయిదాలు, బైటి సమాజంలో వీధి కొట్లాటలలో కూడ ఉపయోగించడానికి సిగ్గుపడే భాష వాడడం నిరాటంకంగా జరిగిపోతున్నాయి. ఈ గందరగోళం మధ్య ప్రజలు తెలుసుకోవలసిన, ప్రజాజీవితాన్ని ధ్వంసం చేసే చర్యలెన్నో కనీస చర్చ కూడ జరగకుండానే సభ ఆమోదం పొందినట్టు నమోదై అమలులోకి వస్తున్నాయి. తామూ అదే రకంగా ప్రవర్తిస్తున్నామని మరచిపోతూ, ప్రతిపక్ష శాసనసభ్యుల ప్రవర్తనను మాత్రం తప్పుపట్టి శాసనసభ నుంచి బహిష్కరించడం, అది కూడ ఒక సమావేశ సమయంలో చేసిన తప్పుకు మరెన్నో సమావేశాల నుంచి బహిష్కరించడం, ఐదు సంవత్సరాల కొరకు ప్రజలు ఎన్నుకున్న శాసనసభ్యుల పదవీకాలాన్ని కత్తిరించే అధికారం లేకపోయినా కత్తిరించడం, ఈ చట్టవ్యతిరేక చర్యను ఒక న్యాయమూర్తి సమర్థించగా, మరొక న్యాయమూర్తి వ్యతిరేకించడం –శాసనసభ పేరుమీద ఎంత విచిత్రమైన, హాస్యాస్పదమైన, జుగుప్సాకరమైన నాటకం నడుస్తున్నది?! ఈ శాసనసభ నడుస్తున్న తీరే జుగుప్సాకరంగా ఉన్నదంటే, ఒక రాజకీయ పక్షపు అభ్యర్థిగా, మరొక రాజకీయ పక్ష ప్రత్యర్థి మీద గెలిచి శాసన సభకు వచ్చినవారిని ఆ ప్రత్యర్థి రాజకీయ పక్షం సొంతం చేసుకోవడం, ఈ గౌరవ శాసనసభ్యులు నిస్సిగ్గుగా అభిప్రాయాలు మార్చుకోవడం, అలా మార్చుకోదలచుకుంటే మళ్లీ ప్రజల ఎన్నికకు సిద్ధపడాలని అనుకోకపోవడం, ఈ కప్పల తక్కెడ కొనుగోలు అమ్మకపు రాజకీయాలను స్వయంగా అధికారంలో ఉన్నవారే నిర్వహించడం–ఈ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ఘనతను కీర్తించే వారెవరయినా ఆంధ్రప్రదేశ్ శాసనసభ పనితీరును ఒకసారి పరిశీలిస్తే బాగుండును! ఇంకా పార్లమెంటరీ ఎన్నికల వ్యవస్థను నమ్మగలుగుతున్నవారిని చూస్తే జాలి కలుగుతున్నది. వీ

అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ట్రంప్ సెగ

విద్వేష, విధ్వంస రాజకీయాలకు భారత్ మాత్రమే కాదు, అమెరికా కూడా తక్కువేం కాదని నవంబర్‌లో జరుగబోయే అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రైమరీ ప్రచారంలో రుజువైంది. అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రైమరీలలో రిపబ్లికన్ పార్టీ తరుపున డోనాల్డ్ ట్రంప్, డెమోక్రాటిక్ పార్టీ తరుపున హిల్లరీ క్లింటన్‌ల అభ్యర్థిత్వాలు దాదాపు ఖరారయినట్టుగానే భావించాలి. అమెరికా చరిత్రలో మొట్టమొదటిసారి ప్రజాస్వామిక సోషలిస్టుగా డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థిత్వం కోసం పోటీపడుతున్న బెర్నీ శాండర్స్ యువతను ఆకర్షించాడు. ఇవాళ అమెరికన్ రాజకీయ వ్యవస్థ కనీవినీ ఎరుగని చారిత్రక సంక్షోభంలోకి ప్రవేశించింది. రిపబ్లికన్ పార్టీ ఒక ఫాసిస్టు ఉద్యమానికి ఆలంబనగా మారింది. ప్రగతి నిరోధక, వర్ణ వివక్ష, మిలిటరిస్టు, ముస్లిం మైనారిటీ వ్యతిరేక రాజకీయాల సమాహారంగా ట్రంప్ ప్రచారం సాగుతోంది. ఒక స్పష్టమైన ఆధిక్యతా వాదాన్ని ఆయన ప్రోత్సహిస్తున్నాడు. భారత్‌లో అసహనం, నయా జాతీయవాదం రాజ్యమేలుతుంటే అక్కడ ఏకంగా జాత్యహంకారం, పరమత, పరదేశీయ ద్వేషభావం ఎన్నికల ప్రచారాస్త్రంగా మారింది. ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ఎంతటి నీచ, నికృష్ట ఉన్మత్త ప్రేలాపనలకైనా తెగబడవచ్చని ట్రంప్ ప్రచారం వెల్లడిస్తోంది. దీంతో అమెరికా రాజకీయాలు ఎంతగా దిగజారిపోయాయో ప్రపంచానికి చాటుతోంది. ట్రంప్ ఇచ్చిన అమానవీయ, అప్రజాస్వామిక హామీలు, ప్రేలాపనలే ఆయనను ఎన్నికల రేసులో ముందుంచాయంటే అక్కడి పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు.

అమెరికా శాస్త్ర సాంకేతిక ప్రగతికీ, ఆర్థిక ఆధిపత్యానికీ పేరొందడం వెనుక దాని బహుళత్వమే కీలక భూమిక పోషించింది. ప్రపంచ దేశాల శ్రమను, వనరులను, మార్కెట్లను, మేధస్సును కొల్లగొట్టి [illegible] అగ్ర రాజ్యంగా మారింది. ఇప్పుడు ఆ దేశ స్వరూ[illegible] భిన్నంగా ఒక విధమైన నయా జాతీయ వాదాన్ని, [illegible] ట్రంప్ రెచ్చగొట్టడం, రిపబ్లికన్లు మద్దతుగా నిల[illegible] పరిణామం. రెండో ప్రపంచ యుద్ధకాలంలో జర్మన్లు [illegible] ఇటాలియన్లను, విదేశీ శత్రువులుగా చూడాలంటూ [illegible] అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్ పేర్కొన్నాడు. ఆ [illegible] వారసత్వాన్ని ట్రంప్ ఇప్పుడు భుజానికెత్తుకున్నాడు. [illegible] ప్రయోజనాల పరిరక్షణకు ట్రంప్ లాంటి నేత కావా[illegible] అక్కడ రోజురోజుకూ పెరుగుతోంది. అమెరికా ఎన్నికల[illegible] ఆర్థిక పరిస్థితి, ఉద్యోగ కల్పన, భద్రత, సంక్షేమ [illegible] ప్రపంచంలో తమ పట్టును కొనసాగించడం [illegible] ప్రచారాస్త్రాలుగా ఉండేవి. ఈసారి విదేశీయులు, [illegible] ట్రంప్ ప్రధాన అజెండాగా మార్చేశారు. అమెరిక[illegible] భారతీయులు కొల్లగొడుతున్నారని, మెక్సికో నుం[illegible] వారు 'రేపిస్టులు' అని, ఆసియన్ల ఉచ్ఛారణను, వికలా[illegible] హేళన చేయడం, తెల్లవాళ్లను హత్య చేసిన నల్లవాళ్లు [illegible] రాకుండా ముస్లింలను నిషేధించాలనడం లాంటి [illegible] ప్రకటనలతో జాత్యహంకారాన్ని రెచ్చగొడుతున్నాడు. [illegible] తరహా రాజకీయాలకు మూలాలు అమెరికన్ రాజకీ[illegible] ఉన్నాయి. ఇవాళ అమెరికా పాలన ఫాసిజం వైపా [illegible] అనేది తేల్చేందుకు ఎన్నికల పోరాటం సాగుతోంది.

– ఎ. [illegible]



❖ **చార్వాక దర్శనం, దళిత తత్వశాస్త్రం - భారతీయ భౌతికవాదం** - డా. కత్తి పద్మారావు - లోకాయత ప్రచురణలు - 231 పేజీలు, 1/8 డెమీ, రు. 200, ప్రతులకు: కత్తి స్వర్ణకుమారి, లోకాయత ప్రచురణలు, లుంబినీవనం, అంబేద్కర్ కాలని, పొన్నూరు, గుంటూరు - 522 124; ఫోన్ : 9849741695



❖ **లోలోపలి మనిషి** - డా. గోపరాజు నారాయణరావు - సురభి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రచురణలు - 52 పేజీలు, 1/8 డెమీ, రు. 35, ప్రతులకు: సురభి ఎడ్యుకేషనల్ సొసైటీ, ఇ. నెం. 86, మాదాపూర్, హైటెక్ సిటీ దగ్గర, హైదరాబాద్; ఫోన్ : 040-23117863

❖ **గాట్స్ ఒప్పందం-భారతదేశ విద్యారంగం** : - పిడిఎస్‌యు రాష్ట్ర కార్యవర్గం ప్రచురణ - 60 పేజీలు, 1/8 డెమీ, రు. 40, ప్రతులకు: పిడిఎస్‌యు కార్యాలయం, ఇం.నెం. 2-1-716 (బి-6,ఎఫ్-4), ఎస్.వి.ఎస్. స్కూల్ ఎదురుగా, ఒ.యు. రోడ్, విజ్ఞాన్‌పురి కాలనీ, విద్యానగర్, హైదరాబాద్-44



❖ **ఫాలింగ్-రాజధాని శోధ - బడుగుల క్షోభ,** : - నల్లూరి రుక్మిణి- విరసం ప్రచురణలు - 24 పేజీలు, 1/8 డెమీ, రు. 10, ప్రతులకు: నల్లూరి రుక్మిణి, సి-132, ఎస్‌విఎన్ కాలనీ, గుంటూరు, అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాల్లో



❖ **మంది పాట ఉరవడిలో** : - సిటీయూనిట్ కవిత్వం - విరసం ప్రచురణలు - 96 పేజీలు, 1/8 డెమీ, రు. 40, ప్రతులకు: వలేటి అరవింద్ కుమార్, ఇ.నెం. 1-9-52/ఎఫ్/2, ఈసేవ, మదర్స్ హైస్కూల్ దగ్గర, రామ్‌నగర్, హైదరాబాద్ - 500 020; ఫోన్ : 8142200711; అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాల్లో

❖ **మార్క్సిస్టు మహోపాధ్యాయుల జీవన రేఖలు**: - విరసం ప్రచురణలు - 40 పేజీలు, 1/8 డెమీ, రు. 20, ప్రతులకు: పాణి, ఇ.నెం. 50-348, ఎల్ 19, బి-2, అరోరా నగర్, బి క్యాంప్, కర్నూల్ - 2, ఆంధ్రప్రదేశ్; అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాల్లో

❖ **కవిత్వంలో బీసి సూర్యోదయం** : - జూలూరి గౌరీశంకర్, అడుగుజాడలు పబ్లికేషన్స్ - 71 పేజీలు, 1/8 డెమీ, రు. 50, ప్రతులకు: అడుగుజాడలు పబ్లికేషన్స్, ఫ్లాట్ నెం. 302, వైష్ణవి నెస్ట్, తిరుమల మ్యూజిక్ సెంటర్ వెనుక, మూసారాంబాగ్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500036, అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాల్లో

❖ **ప్రగతిశీల ప్రస్థానం సైన్సు** : - డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ - నవచేతన పబ్లిషింగ్ హౌస్ - 133 పేజీలు, 1/8 డెమీ, రు. 90, ప్రతులకు: నవచేతన పబ్లిషింగ్ హౌస్, గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), జి.ఎస్.ఐ. (పోస్ట్), హైదరాబాద్ -500 068; ఫోన్ : 040-24224458/24224459,



❖ **మీడియా వాచ్** - డా. నాగసూరి వేణుగోపాల్ - ఎన్.కె. పబ్లికేషన్స్ - 203 పేజీలు, 1/8 డెమీ, రు. 150, ప్రతులకు ఎన్.కె. పబ్లికేషన్స్, ఇ. నెం. 24-8-1, విజయనగరం, 535 001; ఫోన్ : 9440343479; ప్రముఖ పుస్తక కేంద్రాల్లో

❖ **విప్లవోద్యమ నిర్మాణ సమస్యలు** - కా. దేవులపల్లి వెంకటేశ్వరరావు రచనలు -11; - పోరునేల ప్రచురణ - 423 పేజీలు, 1/8 డెమీ, రు. 200, ప్రతులకు: అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాల్లో

❖ **భారత రాజ్యాంగము** - పెండ్యాల సత్యనారాయణ -స్నేహ లా హౌస్ ప్రచురణలు - 596 పేజీలు, 1/4 క్రౌన్, రు. 690, ప్రతులకు: పి. సత్యనారాయణ, సున్నం బట్టీల సెంటర్, (ఆంధ్రబ్యాంక్ ఎటిఎం ఎదురుగా), అమరావతి రోడ్, గోరంట్ల, గుంటూరు-522034, నవోదయ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, ఫోన్: 040-24652387



❖ **ముగింపు మాటలా** - కవిని ఆలూరి కథలు - ప్రజాస్వామిక రచయిత్రుల వేదిక ప్రచురణలు - 136 పేజీలు, 1/8 డెమీ, రు. 70, ప్రతులకు : కవిని ఆలూరి, ఇ.నెం. 12-13-773, ఫ్లాట్ నెం. 55, స్ట్రీట్ నెం. 1, కిమ్టీ కాలని, తార్నాక, సికింద్రాబాద్-500 017; సెల్ : 9490438391, అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలలో



❖ **వెలివాడే తొలిపొద్దై** - విరసం ప్రచురణలు - 136 పేజీలు, 1/8 డెమీ, రు. 70, ప్రతులకు: డి.వి. రామకృష్ణారావు, ఎం.ఐ.జి. 14, ఎ.పి.ఐ.ఐ.సి కాలనీ, కార్బైడ్ కంపెనీ ఎదురుగా, మౌలాలి, హైదరాబాద్ -500 040, అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాల్లో

❖ **స్వాప్నికుడి మరణం** - లే మిసరబుల్ పబ్లికేషన్స్ - 159 పేజీలు, 1/8 డెమీ, రు. 50, ప్రతులకు: ఫ్లాట్ నెం.304, ఇ.నెం. 3-5-118/15, 2వ అంతస్తు, జి.పి.ఆర్. నిలయం, క్రిష్ణా నగర్, హైదర్‌గూడ, రాజేంద్రనగర్, హైదరాబాద్-500 048; ఫోన్ నెం. 9949052916, అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాల్లో

❖ **కాషాయీకరణపై ఎగిసిన పిడికిళ్లు** - సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రచురణలు - 168 పేజీలు, 1/8 డెమీ, రు. 50, ప్రతులకు: ప్రజాపంథా కార్యాలయం, ఇం.నెం. 2-1-716 (బి-6,ఎఫ్-4), ఎస్.వి.ఎస్. స్కూల్ ఎదురుగా, ఒ.యు. రోడ్, విజ్ఞాన్‌పురి కాలనీ, విద్యానగర్, హైదరాబాద్-44

❖ **కుల వ్యవస్థ-బిసి సమస్య** - నేపథ్యం - అస్తిత్వం - ఉద్యమం - 1982 - 2016, జాబాలి ప్రచురణలు - 995 పేజీలు, 1/4 క్రౌన్, రు. 1,000, ప్రతులకు: పాపని నాగరాజు, సంపాదకులు, జాబాలి ప్రచురణలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సామాజిక తెలంగాణ మహాసభ, హైదరాబాద్ - 500 036; ఫోన్ : 9948872190, అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలలో

'దేశభక్తి' ప్రచారం-సామ్రాజ్యవాదానికి దాసోహం

దేశభక్తికి తామే గుత్తేదారులమనీ, తాము నిర్వచించినదే దేశభక్తి అనీ, తమతో విభేదించే వారందరూ దేశద్రోహులేననీ ఇల్లెక్కి అరవడం, ఇతరులను బెదిరించడం, కాదన్నవారి మీద దుష్ప్రచారం చేయడం సంఘ పరివార్‌కు వెన్నతో పెట్టిన విద్య. దేశమంటే మట్టి అనీ, సరిహద్దులనీ, ఒక మాత అనీ, ఒక పూజ అనీ, ఒక జంతువనీ, ఒక మతం అనీ, చివరికి ఆ నాడు అధికారంలో ఉన్న ఒక ప్రభుత్వమనీ సంకుచిత అర్థాలు చెప్పడం సంఘ్ పరివార్ తొమ్మిది దశాబ్దాలుగా ఒక కళగా అభివృద్ధి చేసింది. దేశమంటే మనుషులనీ, దేశభక్తి అంటే ఆ మనుషుల అభివృద్ధి అనీ, ఆ మనుషుల స్వయం నిర్ణయాధికారమనీ, స్వావలంబన అనీ, సమానత్వం అనీ అసలు అర్థాలమీద చాల జాగ్రత్తగా మసిపూయడం సంఘ్ పరివార్ అబద్ధప్రచార లక్ష్యం. ఈ అబద్ధ ప్రచారాన్ని సంఘ్ పరివార్ తో ప్రత్యక్ష, పరోక్ష సంబంధం ఉన్న ప్రచార సాధనాలన్నీ సాగిస్తుంటాయి. చాలమంది మధ్యతరగతి విద్యావంతులూ అమాయకులూ కూడ ఈ ప్రచారాన్ని నమ్ముతుంటారు.

కాని దేశభక్తి తమ గుత్తసొమ్ము అన్నట్టుగా మాట్లాడే సంఘ్ పరివార్ కూ, దాని రాజకీయ రూపమైన భారతీయ జనతా పార్టీకీ ఈ దేశాన్ని విదేశీ సంస్థలకు, బహుళ జాతి సంస్థలకు, సామ్రాజ్యవాదానికి తాకట్టు పెట్టడానికి, అమ్మివేయడానికి ఎంతమాత్రం అభ్యంతరం లేదు. ఈ దేశ ప్రజలలో ఉన్న అసమానతలను, అవ్యవస్థను, అనారోగ్యాన్ని, అవిద్యను, అభివృద్ధిరాహిత్యాన్ని తొలగించే కార్యక్రమమేదీ లేదు. ఇతరులు భారతమాతను అవమానిస్తున్నారని, పాకిస్తాన్‌కో, చైనాకో భక్తులుగా ఉన్నారని విమర్శించే సంఘ్ పరివార్ అమెరికాకూ, ఇజ్రాయిల్‌కూ, సకల బహుళ జాతి సంస్థలకూ 'జీ హుజూర్ జో హుకుం' అని నిజమైన దేశద్రోహానికి పాల్పడుతున్నది.

దేశభక్తి గురించి మాట్లాడే సంఘ్ పరివార్ బ్రిటిష్ వలసవాద కాలంలో ఆ వలసవాద ప్రభుత్వానికి ఎలా అండదండలు అందించిందో చరిత్ర విస్తారంగా నమోదు చేసింది. అధికారమార్పిడి తర్వాత కాంగ్రెస్ పాలనలో దేశం అనేకానేక దేశాలకు అర్ధవలసగా మారి, పాత వలస ప్రభుత్వాల ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలు యథాతథంగా కొనసాగుతున్నా సంఘ్ పరివార్ శక్తులు ఏ ఒక్కనాడూ ఖండించలేదు. ప్రపంచీకరణ విధానాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వాలు బహిరంగంగా సాగించిన విదేశీ దాస్యాన్ని కూడ సంఘ పరివార్ వ్యతిరేకించలేదు. 'స్వదేశీ జాగరణ్ మంచ్' పేరుతో బహుళ జాతి సంస్థలకు వ్యతిరేక ప్రచారం చేయడానికి ఒక సంస్థను స్థాపించినప్పటికీ ఇతర విభాగాలకు దక్కిన ప్రాధాన్యత దానికి ఎన్నడూ దక్కలేదు. అది పని చేసినప్పుడు కూడ కొన్ని బహుళ జాతి సంస్థల సరుకులకు "భారతీయ" ప్రత్యామ్నాయాలను సూచించడానికి మాత్రమే పరిమితమయింది గాని, మొత్తంగా సామ్రాజ్యవాద విధానాలను వ్యతిరేకించలేదు, దేశీయ స్వావలంబన విధానాన్ని ప్రచారం చేయలేదు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడ స్వదేశీ రాజకీయార్థిక విధానాలను అమలు చేయడం లేదేమని సంఘ్ పరివార్ స్వదేశీ నినాదాలతో భ్రమపడిన వారెవరైనా ప్రశ్నించినప్పుడు, అరకొర ఆధిక్యతల వల్ల, అతుకుల బొంత ఐక్యసంఘటన ప్రభుత్వాల వల్ల తన కార్యక్రమాన్ని పూర్తిగా అమలు చేసే అవకాశం రాకుండ చేస్తూ తప్పించుకునేవారు. కాని 2014 ఎన్నికల్లో సంపూర్ణ ఆధిక్యత సాధించిన తర్వాత కూడ భాజపా నాయకత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వం నామమాత్రంగానైనా స్వదేశీ కార్యక్రమాన్ని ప్రారంభించలేదు. అవకాశ ఉన్నచోట్ల కూడ సామ్రాజ్యవాద, బహుళ జాతి సంస్థల పట్ల [illegible] బైటపడి స్వదేశీని ప్రోత్సహించడానికి ప్రయత్నించలేదు. దేశ సంపదని వనరులను బహుళ జాతి సంస్థలకు దోచిపెట్టడంలో, దేశ ఆర్థిక వ్యవస్థ సామ్రాజ్యవాద శక్తులకు దాసోహం చేయడంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం పాత ప్రభుత్వాలను మించిపోతున్నది.

దేశవనరులను సామ్రాజ్యవాదులకు అప్పగించే మార్గాలు ఎన్నో ఉన్నాయి. దేశంలోని భూ, జల, ఖనిజ, అటవీ వనరుల బహుళ జాతి సంస్థలకు, వారి దళారీలకు కారుచౌకగానో, ఉచితంగానో అప్పగించడం, మానవ శ్రమను అతి చౌకగా కొల్లగొట్టుకు పోవడానికి అనుమతించడం, దేశీయ మార్కెట్ లోకి బహుళ జాతి సంస్థల ప్రవేశానికి, [illegible] విస్తరణకు ఇబ్బడి ముబ్బడిగా అవకాశాలు కల్పిస్తూ, స్థానిక, దేశీయ ఉత్పత్తిదారులను నాశనం చేయడం ఈ మార్గాలలో కొన్ని. భారతీయ జనతా పార్టీ పాలనలో ఈ అన్ని మార్గాలూ అంతకు ముందటి పాలనల సమానంగానో, ఎక్కువగానో అమలవుతున్నాయి.

దేశంలోకి ప్రవేశించే సరుకులన్నిటిలోకి ప్రధానమైనవి రక్షణ రంగ సామగ్రి, ఆయుధాలు, యుద్ధ పరికరాలు, యుద్ధ విమానాలు, జలాంతర్గాములు, యుద్ధనౌకలు వంటివి. వీటిని ప్రభుత్వమే ప్రజాధనా ఉపయోగించి కొంటుంది. నిజానికి ఇవి దేశ భద్రతకు సంబంధించినవి గనుక దేశీయంగా తయారు చేసుకోవడం అవసరం. కాని గత ఆరు దశాబ్దాలుగా అన్ని ప్రభుత్వాలూ ఈ సామగ్రి కోసం విదేశీ బహుళ జాతి సంస్థల మీదనే ఆధారపడుతున్నాయి. రక్షణ రంగ కేటాయింపులు "దేశభక్తి, దేశ రక్షణ" పేర్లతో ప్రశ్నించడానికి వీలులేని పద్దులు మార్చేశారు గనుక ప్రతి సంవత్సరం రెండు మూడు లక్షల కోట్ల రూపాయలు కేటాయించడం, అందులో పది శాతం నుంచి ఇరవై శాతం దాకా ముడుపులుగా రాజకీయ నాయకులు, అధికారులు, దళారీలు దండుకోవడం ఆనవాయితీ అయిపోయింది

ఎన్‌డిఎ ప్రభుత్వం కేవలం 2015 లోనే రు. 2 లక్షల కోట్ల రూపాయల రక్షణ సామగ్రి కొనడానికి ఒప్పందాలు చేసుకుంది. మొదటి పదిహేడు నెలల పాలనలో మొత్తం రు. 3,10,000 కోట్ల రూపాయల రక్షణ సామగ్రి దిగుమతి చేసుకోవడానికి అనుమతించింది. ఆ తర్వాత కనీసం రు. 20,000 కోట్ల రూపాయల ఒప్పందాలు కుదిరాయి. అంతకుముందు రక్షణ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు 49 శాతం పరిమితి ఉండగా, ఎన్‌డిఎ ప్రభుత్వం దాన్ని పూర్తిగా ఎత్తివేసింది. నిజానికి రక్షణ రంగాన్ని ఇలా పూర్తిగా విదేశీ, బహుళ జాతి సంస్థలకు వదిలివేయడం దేశ భద్రత దృష్ట్యా ప్రమాదకరమైనది. ఎప్పటికప్పుడు యుద్ధ బూచి చూపుతూ, పొరుగుదేశాల మీద ద్వేషాన్ని పెంచి పబ్బం గడుపుకునే భారతీయ జనతా పార్టీ ఇతరదేశాల ప్రభుత్వాలు తయారు చేసిన రక్షణ సామగ్రి కొనడానికి, ఆ దేశాల సైనిక నిపుణుల

సంప్రదింపులు, సంయుక్త ప్రయోగాలు జరపడానికి మాత్రం సంకోచించడం లేదు. రక్షణ మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం భారత ప్రభుత్వం తన రక్షణ దిగుమతుల వ్యయంలో 40 శాతం అమెరికాకు, 30 శాతం రష్యాకు, 14 శాతం ఫ్రాన్స్‌కు, 4 శాతం ఇజ్రాయిల్‌కు చెల్లిస్తున్నది.

ఈ విధానాలను పాటించడంలో దేశంలో ఏ పార్లమెంటరీ రాజకీయ పక్షానికీ మినహాయింపు లేదు. అది ప్రభుత్వ విధానమనీ, ప్రభుత్వంలో ఉన్నప్పుడు విధానాలలో పట్టువిడుపులు ఉండక తప్పదనీ, భారతీయ జనతా పార్టీ వంటి "స్వదేశీ" రాజకీయ పక్షం కూడ ఈ విదేశీ అనుకూలత పాటించక తప్పదనీ ఎవరైనా వాదించవచ్చు. కాని ప్రభుత్వానికి బైట ఉన్న సంఘ్ పరివార్ సంస్థల వ్యవహార సరళి చూసినా ఈ విదేశీ అనుకూలత కనబడుతుంది.

పరిశుద్ధంగా, క్రమశిక్షణతో ఉంటామనీ, జాతీయ సాంస్కృతిక వాదానికి తామే ఏకైక చిహ్నాలమనీ, తమదే దేశభక్తి అనీ చెప్పుకునే సంఘ్ పరివార్ సంస్థలు విదేశాల నుంచి కుప్పలు తెప్పలుగా నిధులు సేకరిస్తున్నాయి. ఆ నిధులను మతవిద్వేష ప్రచారానికి ఖర్చు పెడుతున్నాయి. ఆ నిధులకు ప్రతిఫలంగా ఆ దాతలకు, సామ్రాజ్యవాద దేశాలకు ప్రయోజనాలు చేకూరుస్తున్నాయి.

గత పది సంవత్సరాలలో అమెరికాలో సంఘ్ పరివార్ సంస్థల శాఖలు కనీసం 140 ఏర్పాటయ్యాయని వార్తలు తెలుపుతున్నాయి. వీటిలో చాల సంస్థలు తమను తాము లాభాలు ఆశించకుండా, సామాజిక, సాంస్కృతిక సేవలు అందించే సంస్థలుగా చెప్పుకుని అమెరికన్ ప్రభుత్వం నుంచి పన్ను మినహాయింపులు, రాయితీలు పొందుతున్నాయి. ఏకల్ విద్యాలయ ఫౌండేషన్ - యుఎస్ఎ, సేవా ఇంటర్నేషనల్ యుఎస్ఎ, విశ్వ హిందూ పరిషత్ ఆఫ్ అమెరికా, హిందూ స్వయంసేవక్ సంఘ్, ఇండియా డెవలప్ మెంట్ అండ్ రిలీఫ్ ఫండ్, పరమ్ శక్తి పీఠ్, హిందూ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్, వేదిక్ ఫౌండేషన్, హిందూ యూనివర్సిటీ ఆఫ్ అమెరికా, హిందూ స్టూడెంట్స్ కౌన్సిల్, వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ వేదికి స్టడీస్, ఇన్ఫినిటీ ఫౌండేషన్, వివేక్ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్, ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ భారతీయ జనతా పార్టీ వంటి అనేక పేర్లతో ఈ సంస్థలు పనిచేస్తున్నాయి. వీటిలో చాల సంస్థల నిధుల లెక్కలు కూడ దొరకవు. అవి అక్కడ ఏ సంస్థల నుంచి, వ్యక్తుల నుంచి నిధులు సేకరిస్తాయో, వాటిని ఎలా ఖర్చు పెడతాయో సక్రమమైన లెక్కలు లేవు. వీటిలో కేవలం ఐదు సంస్థల లావాదేవీలను పరిశీలించగా, అవి 2001 నుంచి 2012 వరకు 5.5 కోట్ల డాలర్ల నిధులను భారత్ కు బదిలీ చేశాయని తేలింది. ఆ నిధులు భారతదేశంలోని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, బజరంగ్ దళ్, విశ్వ హిందూ పరిషత్, భారతీయ జనతా పార్టీ వంటి సంస్థలకు బదిలీ అయ్యాయని తేలింది.

ఈ సంస్థలు భారతదేశంలో పనిచేసే సంస్థలకు ఆర్థిక సహాయం చేయడం మాత్రమే కాదు, విదేశాల్లో స్థిరపడిన యువతలో మతవిద్వేష భావనలు ప్రచారం చేయడానికి, రెచ్చగొట్టడానికి, వారిని హిందుత్వ కార్యకర్తలుగా మార్చడానికి ప్రయత్నిస్తున్నాయి. అమెరికాలోని విశ్వ హిందూ పరిషత్, హిందూ స్వయంసేవక్ సంఘ్ సంస్థలు 2002 నుంచి 2012 వరకు అక్కడి యువతకు, కుటుంబాలకు నిర్వహించిన కార్యక్రమాల మీద 25 లక్షల డాలర్లు వెచ్చించాయని తేలింది. ఈ కార్యక్రమాలలో హిందూ సాంస్కృతిక అస్తిత్వం మీద పాఠాలు, శిబిరాలు, ప్రచార సామగ్రి పంపిణీ జరుగుతాయి. ఈ కార్యక్రమాలలో భారత చరిత్ర, సంస్కృతి పేరుమీద సంఘ్ పరివార్ నాయకత్వాన్ని ఆమోదించే, బ్రాహ్మణ అగ్రవర్ణ ఆధిపత్యాన్ని సమర్థించే కథనాలూ ఆచారాలూ నూరిపోస్తారు. భారత చరిత్రలో సంస్కృతిలో కింది కులాల వాళ్లు, హిందూయేతర సమూహాలకు చెందినవాళ్లు చేసిన దోహదం ఏమీ లేనట్టు చెపుతారు. ఆయావర్గాల ప్రజల పోరాటాలను చిన్నచూపు చూసే పాఠాలు చెపుతారు.

అంతేకాదు, ఈ హిందుత్వ వాదులు అమెరికాలోని విద్యా, పరిశోధనా సంస్థలలో పాఠ్యప్రణాళికల రచనలోకి, నిర్వహణా, ఆర్థిక రంగాలలోకి కూడ చొరబడుతున్నారు. ప్రత్యేకంగా చరిత్ర, మత అధ్యయనాలు, భారత అధ్యయనాలు వంటి రంగాలలో చేరి ఆ అధ్యయనాలను ప్రభావితం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. సంఘ్ పరివార్‌కు అనుబంధంగా ఉండే హిందూ స్టూడెంట్స్ కౌన్సిల్ కు చెందిన విద్యార్థి బృందాలు అమెరికా, కెనడాలలోని 78 విశ్వవిద్యాలయాలలో, కళాశాలల్లో పనిచేస్తున్నాయి. హిందుత్వ ప్రభావం ఉన్న సంస్థలలో డ్యూక్ యూనివర్సిటీ, ఎమొరీ యూనివర్సిటీ, జాన్స్ హాప్కిన్స్ యూనివర్సిటీ, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మెక్ గిల్ యూనివర్సిటీ, న్యూయార్క్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ విస్కాన్సిన్ ఎట్ మాడిసన్, స్టాన్ ఫర్డ్ యూనివర్సిటీ, సైరాక్యూస్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా బర్కిలీ, అర్వైన్, సాన్ డీగో, యూనివర్సిటీ ఆఫ్ అటావా, యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్ ఆస్టిన్, హ్యూస్టన్ లు ఉన్నాయని 2009లో జరిపిన ఒక అధ్యయనంలో తేలింది. హిందుత్వ సంస్థలు హిందూ యూనివర్సిటీ ఆఫ్ అమెరికా అనే మత సంస్థను కూడ నడుపుతున్నాయి. వరల్డ్ అసోసియేషన్ ఫర్ వేదిక్ స్టడీస్ అనే మత అధ్యయనాల సదస్సు జరిపాయి.

అమెరికాలో కాలిఫోర్నియా రాష్ట్రంలో 2005-06లో చెలరేగిన పాఠ్యపుస్తకాల వివాదంలో కూడ హిందుత్వ శక్తుల పాత్ర ఉంది. వేదిక్ ఫౌండేషన్ అనే సంస్థ, హిందూ స్వయంసేవక్ సంఘ్ కు చెందిన హిందూ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ అనే సంస్థ కలిసి కాలిఫోర్నియాలో పాఠ్యపుస్తకాలలో తమ అభిప్రాయాలు చొప్పించడానికి ప్రయత్నించాయి. హిందూత్వ ప్రచారానికీ, ప్రాచీన భారతదేశంలో స్త్రీలమీద అణచివేత, కుల అణచివేత జరగలేదని చెప్పడానికీ ఈ పాఠ్యాంశాలు ప్రయత్నించాయి. ఈ వివాదం తర్వాత హిందూ అమెరికన్ ఫౌండేషన్ అనే సంస్థ పుట్టుకొచ్చి, తమ ప్రయోజనాల కోసం అమెరికన్ రాజకీయవేత్తలతో చర్చలు, లావాదేవీలు సాగించడం మొదలుపెట్టింది.

సంఘ్ పరివార్ అమెరికాలో ఇన్ఫినిటీ ఫౌండేషన్, వివేక్ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ అనే ఇతర సంస్థలకు నిధులు ఇచ్చే సంస్థలను కూడ నడుపుతున్నది. వీటిలో ఇన్ఫినిటీ ఫౌండేషన్ 2001-2013 మధ్య అమెరికా, ఆస్ట్రేలియాలలోని ఎన్నో యూనివర్సిటీలలో పరిశోధన కోసం 19 లక్షల డాలర్ల నిధులు పంపిణీ చేసింది.

ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ భారతీయ జనతా పార్టీ అనే ప్రత్యక్ష సంస్థ కూడ అమెరికాలో పనిచేస్తున్నది. దీనికి నేరుగా పన్ను మినహాయింపు లేనప్పటికీ దీని ప్రభావం, అమెరికన్ పాలకవర్గాలతో భారత పాలకవర్గాలకు అనుసంధానం కుదర్చడంలో దీని పాత్ర ప్రధానమైనవి. ఈ సంస్థ 2002 మార్చ్ లో, సరిగ్గా గుజరాత్ మారణకాండ జరుగుతున్నప్పుడు అమెరికా అధ్యక్ష భవనంలో మరొక రెండు భారత-అమెరికన్ సంస్థలతో కలిసి విందు ఏర్పాటు చేసింది.

దేశాభిమానం మాకు కద్దని ఒట్టి గొప్పలు చెప్పుకోకోయి అని గురజాడ అన్నాడు. సంఘ్ పరివార్ ఒట్టి గొప్పల వెనుక సామ్రాజ్యవాదానికి ఊడిగం చేసే, సామ్రాజ్యవాదులకు మేలు చేకూర్చే గట్టి పనులే ఉన్నాయి. వీ

ఏమార్చే జైట్లీ బడ్జెట్ 2016-17

కోట్లాది ప్రజల మౌలిక అవసరాలను విస్మరించి పిడికెడు మంది మదుపరుల మనసు దోచుకునే విధంగా, వారికి మరిన్ని ఆర్థిక ప్రయోజనాలు చేకూర్చే విధంగా బడ్జెట్ ఉందని అంటున్నారు ఎ. నర్సింహారెడ్డి

ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ఫిబ్రవరి 29న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2016-17 వార్షిక బడ్జెట్‌ను పైపైన చూస్తే ప్రభుత్వ ఆలోచన, ప్రాధామ్యాలు మారాయా? అన్న సందేహం కలుగుతుంది. సారంలో చూస్తే రాజకీయ చతురత కన్పిస్తుంది. సారాంశంలో సంస్కరణల బడ్జెట్ అని విధితమవుతుంది. బడ్జెట్ అంటే ఆర్థిక అంశాలే కాదు దాని వెనుక రాజకీయ ప్రయోజనాలు, వర్గ ప్రయోజనాలు ఉంటాయి. ఈ సారి బడ్జెట్‌లో ఏ వర్గాన్ని వదిలిపెట్టలేదని చాటుకోవాలన్న తపన ప్రస్ఫుటమైంది. అయినా ఎవరిని సంతృప్తి పరచలేదు. ప్రజల మీద భారాలు మోపింది. సంపన్నుల నుండి రాబట్టే ప్రత్యక్ష పన్ను నుంచి ధనిక వర్గాలకు రు.1060 కోట్ల రాయితీ నిచ్చింది. మరోవైపు పరోక్ష పన్నుల ద్వారా రు. 20,670 కోట్ల ఆదాయం సమకూరనుంది.

మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి, హై రిచ్ క్లాస్ దాకా రక రకాల రూపాల్లో సెస్‌లు, సేవా పన్నులతో కోట్లు పిండుకునే వ్యూహం కనిపిస్తుంది. రద్దు చేసిన సెస్‌ల ద్వారా కోల్పోయేది 50 కోట్లు కాగా అమలులో ఉన్న ఐదు సెస్‌ల ద్వారా 54,450 కోట్లు దండుకుంటుంది. కొత్తగా కృషి కళ్యాణ్, మౌలిక వసతుల సెస్‌లతో 8 వేల కోట్ల భారం, పర్యావరణ సెస్ ద్వారా 26 వేల కోట్లు, స్వచ్ఛ భారత్ సెస్ రు. 10 వేల కోట్లు, పన్నుల రూపేణా మరో లక్షా డెబ్బది వేల కోట్లు అదనంగా వసూలు చేయనుంది. అప్పులపై వడ్డీ చెల్లింపుల భారం రు.4.42 లక్షల కోట్ల నుంచి రు.4.92 లక్షల కోట్లకు పెరిగింది. ఇదంతా సామాన్యులపై పడే భారమే. కొన్ని పద్దులపై ఖర్చును పెంచామని చెప్పినప్పటికీ చాలా వాటిలో కేటాయింపుల్లో భారీ కోతలు విధించారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక మాంద్యం, ఎగుమతులు తిరోగమించడం, దేశీయంగా కొనసాగుతున్న పారిశ్రామికోత్పత్తి మందగమనం, వ్యవసాయరంగ సంక్షోభం, విస్తరణకు ద్రవ్యలభ్యత అవరోధం, మొండి బకాయిల దెబ్బకు బ్యాంకులు కళ్లు తేలేయడం, స్టాక్ మార్కెట్ నుండి విదేశీ ఇన్వెస్టర్లు సర్దుకుంటుండటం... వంటి సవాళ్లు భారత ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తున్న నేపథ్యంలో "వారసత్వంగా నెలకొన్న ఆర్థిక మందగమనం, అధిక ద్రవ్యోల్బణం, ప్రభుత్వ పరిపాలన సామర్థ్యంపై పెట్టుబడిదారుల్లో విశ్వాసం సన్నగిల్లిన నేపథ్యంలో ఈ సవాళ్లకు అవకాశాలుగా మలుచుకుంటాం" అని జైట్లీ అనడంలోనే కార్పొరేట్ల మెప్పు పొందాలనే ఆరాటం కనబడుతుంది.

2016-17 బడ్జెట్‌ను అరుణ్‌జైట్లీ రు. 19.78 లక్షల కోట్లతో ప్రవేశపెట్టారు. రు. 5.5 కోట్ల ప్రణాళిక వ్యయం, రు.14.28 కోట్ల ప్రణాళికేతర వ్యయంగా చూపారు. గ్రామీణ, వ్యవసాయ, రైతు సంక్షేమానికి పెద్దపీట వేసినట్టు ప్రకటించారు. బడ్జెట్‌ను సంక్షోభంలో చిక్కుకున్న 'గ్రామీణ భారతాన్ని ఆదుకొనేదిగా', ... పెంచేదిగాను' కార్పొరేట్ మీడియా వర్గాలు, పత్రికలు ... ప్రారంభించాయి. వాస్తవ అవసరాలు ఏమిటి? కేటాం... చివరికి దక్కేది ఎంత? అని తెలిశాక గానీ బడ్జెట్ అంత... అందువల్ల బడ్జెట్‌లు ఎప్పుడైనా జనానికే పరీక్ష... పెరుగుతుంది. గత సంవత్సరం మొత్తం బడ్జెట్ రు. ... కాగా ఈ సంవత్సరం బడ్జెట్ రు. 19,78,060... రు. 2,00,583 కోట్లు పెరిగింది. బడ్జెట్ పెరుగు... శాతంగా ఉంది. పెరిగిన బడ్జెట్ ప్రకారం ప్రాధా... అన్ని పద్దులు దామాషాలో పెరగాలి. కనుక మనం ... మొత్తం బడ్జెట్‌లో గాని లేదా జిడిపిలో గాని ... కేటాయింపుల కంటే ఎంత పెరిగాయన్నది చూడాలి...

ఈసారి జైట్లీ దేశం రూపు రేఖలను మౌలికంగా మా... తొమ్మిది రంగాలను 'తొమ్మిది మూల స్తంభాలు'... సాధారణంగా జనంలో కొందరికి తొమ్మిది అంకెపై ... మన ఆర్థిక మంత్రి జైట్లీ కూడ అలాంటి నమ్మకంతో తొ... అయ్యారా? లేక అవి మాత్రమే మౌలికమైనవని భావం... ఇందులో వ్యవసాయం, గ్రామీణం, సామాజిక రంగ... మౌలిక సదుపాయాలు, ఆర్థిక రంగ సంస్కరణలు, ... సంస్కరణలు, పన్ను సంస్కరణలు, ద్రవ్య క్రమశిక్షణ ... మొత్తంగా 19 లక్షల కోట్ల రూపాయల ... గ్రామీణాభివృద్ధికి రు. 87.76 వేల కోట్లు, పంచాయతీ ... సంస్థలకు రు. 2,87,000 కోట్లు, ఉపాధి హామీ పథకానికి ... కోట్లు, వ్యవసాయానికి రు. 35,984 కోట్లు, వైద్యాని... కోట్లు, విద్యకు రు. 72,394 కోట్లు, మౌలిక వస... 2,21,246 కోట్లు కేటాయించారు.

స్టార్టప్ - స్టాండప్ ఇండియాకు ప్రోత్సాహం :

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిం... రాయితీలను ప్రకటించారు. స్టార్టప్‌లతో నూతన ఆవిష్కర... ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, మేక్ ఇన్ ఇండియ... అవి కీలక భాగస్వాములుగా ఉంటాయని పేర్కొన్న... లాభాలపై మొదటి మూడేండ్ల పాటు వంద శాతం ప... ఇస్తామని ప్రకటించారు. ఏప్రిల్ 2016 నుంచి మార్చి 201... ప్రారంభమైన స్టార్టప్ సంస్థలకు ఈ రాయితీ వర్తిస్తుంది... అలాగే స్టాండప్ ఇండియా పథకంలో భాగంగా ఎస్‌సి, ఎస్‌టి... పారిశ్రామికవేత్తలకు చేయూతనిచ్చేందుకు రు ...

కేటాయిస్తున్నట్టు అరుణ్‌జైట్లీ ప్రకటించారు. ప్రతి బ్యాంకు శాఖ కనీసం రెండు ప్రాజెక్టులకు ఆర్థికంగా అండగా నిలుస్తుందని, 2.5 లక్షల మంది పారిశ్రామికవేత్తలకు లబ్ధి చేకూర్చుతామని అన్నారు. రాజ్యాంగ నిర్మాత బి.ఆర్. అంబేద్కర్ 125వ జయంతి జరుపుకుంటున్న తరుణంలో ఎస్‌సి, ఎస్‌టి మహిళా పారిశ్రామికవేత్తలకు ఆర్థిక సాధికారిత కల్పిస్తామన్నారు.

వేతన జీవులకు దక్కింది కొంతే

ఇల్లూ లేక, ఇంటి అద్దె భత్యమూ రాక, అద్దె ఇంట్లో నెట్టుకొస్తున్న ఉద్యోగులకు మరింత మినహాయింపు. ఇకనైనా ఓ ఇంటి వాళ్లవుదామని ప్రయత్నిస్తున్న వారికి అదనపు రాయితీ, ఆదాయపు పన్ను చెల్లింపుదారులను ఇలా కాస్త రాయితీలతో ఊరడిస్తూనే పెన్షన్‌లేని ఉద్యోగులు రిటైర్మెంట్ రోజు వారు జమ చేసిన ఇపిఎఫ్‌పై పన్ను భారం మోపుతూ బడ్జెట్ ముందుకు సాగింది. మొట్టమొదటిసారి ఆర్థిక మంత్రి ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్‌లో 60 శాతంపై పన్ను విధించారు. కార్మికులు, మధ్యతరగతి ఉద్యోగులు తాము స్వయంగా కూడబెట్టుకున్న డబ్బును వెనక్కి తీసుకోవాలంటే ఇప్పుడు ప్రభుత్వానికి పన్ను కట్టాల్సి ఉంటుందన్నమాట! వేతన జీవులు ఎంతో ఆశగా ఎదురుచూసిన ఆదాయపు పన్ను పరిమితి పెంపు జోలికి ఆయన పోలేదు. పన్ను స్లాబులలో ఎలాంటి మార్పులూ చేయలేదు. మొత్తం మీద ప్రత్యక్ష పన్ను విధానంలో 3 కీలక మార్పులు చేసి సరిపెట్టారు. ఆదాయ పన్నులో ప్రధాన మార్పులేమీ లేకున్నా కొన్ని వెసులుబాట్లు కల్పించారు. ప్రధానంగా ఆదాయపన్ను పరిమితి పెంచుతారని ఉద్యోగవర్గాలు భావించాయి. రు. 5 లక్షల లోపు ఆదాయం ఉన్నవారికి ఆదాయపు పన్ను రాయితీ 2 వేల నుంచి 5 వేలకు పెంచారు.

కోటి రూపాయల ఆదాయం దాటిన వారికి పన్ను సర్‌చార్జ్‌ను 12 శాతం నుంచి 15 శాతానికి పెంచారు. 2016-17లో రుణం తీసుకుని ఇల్లు కట్టుకునే వారికి... చెల్లించే వడ్డీపై కొన్ని పరిమితులకు లోబడి అదనంగా రు.50 వేల పన్ను రాయితీ ప్రకటించారు. ఇంటి విలువ రు.50 లక్షలకు మించకుండా, తీసుకున్న రుణం రు. 35 లక్షల కంటే తక్కువ ఉన్నప్పుడే ఈ రాయితీ అందుతుంది. అదీగాక ఆ ఇల్లు కొనుక్కోవడం అదే తొలిసారి అయి ఉండాలన్నది మరో కీలక నిబంధన. ఇంటి రుణం వడ్డీపై ఉన్న రు. 2 లక్షల మినహాయింపు కొత్తగా ఓ ఇంటివారైన వారికి రు. 2.5 లక్షలుగా ఉంటుంది. పెన్షన్ లేని ఉద్యోగులు, కార్మికులు ఇల్లు లేక అద్దె ఇళ్లల్లో నివాసం ఉండేవారికి ఇంటి అద్దె మినహాయింపు రు.24 వేల నుంచి రు.60 వేలకు పెంచారు. సొంత ఇల్లు లేని, హెచ్‌ఆర్‌ఏలు పొందని ఉద్యోగులకు కూడా ఇది వర్తిస్తుంది.

గ్రామీణం, వ్యవసాయానికి కంటి తుడుపు సాయమే...

జనాభాలో 55 శాతం ప్రత్యక్షంగా ఆధారపడుతున్న వ్యవసాయానికి, జనాభాలో 70 శాతంగా నివాసముంటున్న గ్రామీణ ప్రజలకు 2016-17 కేంద్ర బడ్జెట్‌లో పెద్దపీట వేసిన దృశ్యాన్ని కళ్లకు కట్టించారు. వ్యవసాయ, రైతు సంక్షేమ రంగాలకు 36 వేల కోట్లు కేటాయించారు. 12,500 కోట్ల రూపాయలను నీటి పారుదల రంగానికి ప్రత్యేకించారు. వ్యవసాయ రంగానికి గత సంవత్సరం జిడిపిలో.99 శాతం కేటాయించగా ఈ సంవత్సరం కేటాయించింది ఒక్క శాతం. అంటే ఒక్క పైసా పెరిగింది. బడ్జెట్‌లో అది 1.8 శాతం మాత్రమే. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి 38,500 కోట్లు ఇచ్చారు. మొత్తంగా వ్యవసాయ గ్రామీణ రంగానికి 87 వేల కోట్ల రూపాయలు కేటాయించారు. స్వయం సహాయ బృందాలకు 386 కోట్లు, గ్రామీణ రోడ్లకు 19వేల కోట్లు కేటాయించారు. గతంలో ఉన్న పంటల బీమా పథకాలు రైతులను ఆదుకోలేక పోయాయి. ఇప్పుడు ప్రవేశపెట్టిన ఫసల్ యోజన పథకానికి రు. 5500 కోట్లు కేటాయించారు. ఇప్పుడు ప్రవేశపెట్టిన కొత్త పథకంలో బీమా ప్రీమియం తక్కువగా చూపిస్తే, పంట నష్టాన్ని నిర్ధారించే నియమాలు రైతులకు ప్రతికూలంగా ఉన్నాయి. అందువలన వ్యవసాయ రంగానికి ఈ బడ్జెట్ భరోసా కల్పించలేదనే చెప్పాలి.

రానున్న మూడేళ్లలో 5 లక్షల ఎకరాలను సేంద్రీయ పద్ధతిలో సాగుకు తీసుకొచ్చేందుకు బడ్జెట్‌లో రు. 412 కోట్లు కేటాయించారు. ఇప్పటికే 12 కోట్ల ఎకరాలు సాగు భూమి బీడుగా మారింది. బీడు భూములను సాగులోకి తెచ్చేందుకు బడ్జెట్‌లో సరైన నిధులు కేటాయించలేదు. దేశంలో ఇప్పటికీ 54 శాతం సాగుభూమికి సాగునీటి వసతి కల్పించలేని దుస్థితిలో ఉన్నామని ప్రకటించిన ఆర్థిక మంత్రి రానున్న కాలంలో 28.6 లక్షల హెక్టార్ల భూమికి అదనంగా సాగునీటి వసతి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. కానీ ఎంత కాలంలో ఈ లక్ష్యాన్ని సాధించదల్చుకున్నారు? అందుకు వెచ్చించే నిధులు ఎంత? అన్నది స్పష్టం చేయలేదు. అసంపూర్తిగా ఉన్న భారీ, మధ్యతరహా నీటి ప్రాజెక్టులు పూర్తి చేయటానికి 2.6 లక్షల కోట్లు అవసరమని అంచనా వేసిన జైట్లీ 2017 ఏప్రిల్ 1 నాటికి 39 పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయటం లక్ష్యంగా ప్రకటించారు. కానీ అందుకవసరమైన కేటాయింపుల విషయంలో నీళ్లు నమిలారు.

2016-17 సంవత్సరానికి పంట రుణాల లక్ష్యం రు. 9 లక్షల కోట్లుగా బడ్జెట్‌లో పొందుపర్చారు. కానీ వాస్తవానికి పంటరుణాలు ప్రభుత్వ ఖజానా నుంచి ఇచ్చేవి కావు. పథకాలు మినహా వ్యవసాయ రంగానికి ఖజానా నుంచి ప్రత్యేకంగా నిధులేమీ కేటాయించినట్టు కనిపించడం లేదు. బ్యాంకులకు కేటాయించనున్న నిధులు రు. 25 వేల కోట్లు పేదలను, రైతులను ఆదుకోవడానికి కాదు. పారుబాకీల నుండి బ్యాంకులను రక్షించడానికేనన్నది స్పష్టం. అందువలన ఈ బడ్జెట్ ఏమాత్రం ప్రజల బడ్జెట్ కాదన్నది స్పష్టం. బ్యాంకుల నిరర్థక ఆస్తులు 2009లో రు. 44,957 కోట్లు ఉండగా 2015 నాటికి రు. 3 లక్షల కోట్లకు పెరిగాయని సిబిఐ చీఫ్ అనిల్ సిన్హా పేర్కొన్నారు. ఇదే కాలంలో తప్పుడు రుణాలు రెట్టింపు అయ్యాయన్నారు. సామాన్యుడికి పదివేల రుణం ఇవ్వాలంటే సవాలక్ష రూల్స్ మాట్లాడే బ్యాంకులు కార్పొరేట్లకు లక్షల కోట్లు రుణాలు ఇస్తే తాపీగా మూట గట్టుకుంటున్నారని ఆయన దుయ్యబట్టడం గమనార్హం.

వ్యవసాయ రంగంలో బ్యాంకులకు, బీమా కంపెనీలకు బడ్జెట్ కేటాయింపుల్లో వృద్ధి వల్ల రైతులకు నిజంగా ఒనగూరే లాభం ఏమీ లేదు. కేంద్ర ప్రభుత్వం ముందున్న ప్రధాన సవాళ్లల్లో మొదటిది వ్యవసాయమేనని, ప్రభుత్వ మొదటి ప్రాధాన్యం కూడా దానికేనని పేర్కొన్నప్పటికీ కేటాయింపులు ఆ దిశగా లేవనేది స్పష్టం. ఆయా పద్దులకు కేటాయించిన మేరకు నిధులు ఖర్చు చేస్తారా అనేది మరో సమస్య. రైతు ఆదాయాన్ని పెంచే అతి ముఖ్యమైన గిట్టుబాటు ధరల పెంపువంటి అంశాల ప్రస్తావన లేకపోవటం ప్రభుత్వానికి వ్యవసాయంపై, గ్రామీణ సంక్షేమంపై గల నిబద్ధత ఏమిటో చెప్పకనే చెబుతుంది. ఆహారం, ఎరువుల సబ్సిడీలలో వరుసగా రు. 5వేల కోట్లు, రు.2వేల కోట్లు తగ్గించారు. నేటి వ్యవసాయ సంక్షోభానికి ప్రధాన

కారణమైన ఉత్పాదకాల వ్యయాలు ప్రభుత్వాలనుండి రైతుకు సహకారం అందకపోవడం వంటి సమస్యల పరిష్కారానికి చర్యలు లేవు. రైతాంగం ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న ప్రభుత్వం, అదే రైతాంగం ఆదాయాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్న శాంతా కుమార్ కమిటీ సిఫార్సులను ప్రస్తావించలేదు. వ్యవసాయ ఉత్పత్తుల సేకరణను పూర్తిగా ప్రైవేటీకరించాలన్న ఆ కమిటీ సిఫార్సును తిరస్కరించకుండా రైతుల ఆదాయం రెట్టింపు చేయడం అసాధ్యం. దేశ ఆర్థిక ప్రగతికి, సామాజిక పురోగతికి వెన్నుదన్నుగా నిలుస్తున్న వ్యవసాయాన్ని కార్పొరేట్ కబంధ హస్తాలకు అప్పగించే ప్రమాదకర పరిస్థితికి బడ్జెట్ పూనుకుంది.

హోం, రక్షణ శాఖలకు పెరిగిన బడ్జెట్ :

బడ్జెట్‌లో హోం మంత్రిత్వశాఖకు ఈసారి రు. 77 వేల 300 కోట్లను కేటాయించారు. గతంతో పోలిస్తే ఇది 24.56 శాతపు భారీ హెచ్చింపుగా నిలిచింది. హోం మంత్రిత్వశాఖకు కేటాయింపులలో అత్యధికం పారామిలిటరీ బలగాలు అయిన సిఆర్‌పిఎఫ్, బిఎస్‌ఎఫ్‌ల బలోపేతానికి వెచ్చిస్తారు. అంతర్గత భద్రత, సరిహద్దుల కాపలా విధులలో ఉన్న దళాల పటిష్టతకు ఎక్కువ మొత్తం కేటాయించారు. కేటాయింపులలో ప్రణాళికేతర వ్యయం పరిధిలో రు. 67,408 కోట్లు, ప్రణాళిక వ్యయం పరిధిలో రు. 9,975 కోట్లు కేటాయించారు. బడ్జెట్‌లో మొత్తం రు. 50,176.45 కోట్లను ఏడు పారామిలిటరీ బలగాలకు కేటాయించారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజల్లో పెరుగుతున్న అసమ్మతిని, ఆందోళనను అణచివేసే వ్యూహంలో భాగంగానే అంతర్గత భద్రత, మావోయిస్టుల కట్టడికి, మిలిటెంట్ల అణచివేతకు క్షేత్రస్థాయిలో ఉన్న కేంద్రీయ రిజర్వ్ పోలీసు బలగాలకు ఇందులో అత్యధికంగా రు. 16,228.18 కోట్లు కేటాయించారు.

రక్షణరంగ బడ్జెట్ ఈ ఏడాది దాదాపు పది శాతం పెంచారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో రక్షణ రంగానికి రు.2.58 లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తన బడ్జెట్‌లో ప్రతిపాదించారు. ఒకే ర్యాంకు, ఒకే పెన్షన్ పథకం కారణంగా మాజీ సైనికుల పెన్షన్లు రు.82 వేల కోట్లుకు చేరడంతో ఆ ప్రభావం బడ్జెట్ కేటాయింపుల్లో కనిపించింది. గత ఏడాది సవరించిన అంచనాల మేరకు రు.2.33 లక్షల కోట్లు కేటాయించారు. త్రివిధ దళాల ఆధునికీకరణకు పెట్టుబడి ప్రణాళిక రు. 78,586.68 కోట్లుగా ఉంది. 2016-17లో కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేయనున్న రు.19.78 లక్షల కోట్లలో 17.2 శాతం రక్షణ రంగానికి కేటాయించినట్టు తెలుస్తున్నది. ఆయుధ సంపత్తిని ఆధునీకరించే ప్రక్రియలో ఉన్న త్రివిధ దళాల పెట్టుబడి వ్యయంలో స్వల్పంగా రు. 428.07 కోట్లు పెరిగింది. రఫాలే ఫైటర్ జెట్‌లు, అపాచీ, చినూక్, కామోవ్ హెలికాప్టర్ల కొనుగోలు ఒప్పందాలు చివరి దశకు చేరుకున్న సమయంలో బడ్జెట్ కేటాయింపులు జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్టుల మొత్తం విలువ సుమారు రు. 1.50,00,000 కోట్లు ఉంది.

అక్రమ సంపద :

అధికారంలోకి వస్తే 100 రోజుల్లో అక్రమ సంపద వెనక్కి తెస్తామని బీరాలు పలికిన మోడీ ప్రభుత్వం దేశంలోని అక్రమ సంపదను వెలికి తీయడానికి బదులు నూతనంగా అక్రమ కుబేరులకు ఆదాయం వెల్లడికి జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు నాలుగు నెలల వ్యవధి పథకాన్ని రూపొందించింది. ఈ సౌకర్యం ఒకేసారి ఉంటుందని పేర్కొన్నారు. అప్రకటిత ఆదాయం గలవారు అవి ఎటువంటి [illegible] ఉన్నా, వారికి చట్టానికి లోబడి ఉండడానికి [illegible] ఇవ్వదలచినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇంతకుముందు [illegible] పాటించని వారికి సర్‌చార్జితో చెల్లించే అవకాశాన్ని [illegible] ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, ఆ వివరాల [illegible] సర్‌చార్జి, పెనాల్టీతో చెల్లించవచ్చు. తమ వద్ద [illegible] ఆదాయంలో 7.5 శాతం పెనాల్టీ, 7.5 శాతం [illegible] ఆదాయపన్నును (మొత్తం 45శాతం) చెల్లించడం [illegible] ప్రకటించకుండా వివరాలు దాచిన దోషం నుంచి విముక్తి [illegible] ఆర్థిక మంత్రి జైట్లీ ప్రకటించారు.

ఈ అవకాశం వినియోగించుకొని [illegible] ప్రకటించినవారికి చట్టపరమైన విచారణల నుంచి [illegible] లభిస్తుందన్నారు. సంపద లేదా ఆదాయం పన్ను చట్టాల కింద [illegible] విచారణ నాలుగు నెలల వ్యవధిలో ఆస్తులు ప్రకటించే [illegible] స్పష్టం చేశారు. కొన్ని షరతులపై బినామీ లావాదే[illegible] నుంచి కూడా మినహాయింపును ప్రతిపాదించారు [illegible] వెల్లడి పథకం కింద ఈ విండోను తెరవాలని [illegible] ఆర్థికమంత్రి తెలిపారు. గత రెండు సంవత్సరాల నుంచి [illegible] మూలుగుతున్న నల్లధనాన్ని వెనక్కి రప్పించేందుకు [illegible] తగిన సంప్రదింపులు, చర్యలు చేపట్టలేదు. ఈ క్రమంలో [illegible] డ్రామాకు తెరలేపుతూ ఈ క్షమాభిక్ష ప్రకటన చేశారు

పాఠశాల విద్యకు పెరుగని నిధులు :

ప్రపంచంలోనే అత్యధిక విద్యార్థులున్న దేశం [illegible] విద్యార్థులకు చాలినన్ని పాఠశాలలు, సరైన వసతులు, శిక్షణ [illegible] లేవు. భారత్‌లో 757 విశ్వ విద్యాలయాలు, 3805[illegible] లక్షల ప్రాథమిక,. సెకండరీ పాఠశాలలు, వీటిలో 3[illegible] విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. బడ్జెట్‌లో ప్రాథమిక [illegible] విస్మరించారు. ప్రాథమిక విద్యలో భారత్ [illegible] సాధించలేదన్నది ఎంత నిజమో ఆ దిశలో ప్రభుత్వాలు [illegible] వేయలేదన్నది అంతే నిజం. అయినా జైట్లీ ప్రాథమిక [illegible] ఉన్నత విద్య వైపు పరుగులు తీశారు. ఆసక్తికరమైన [illegible] 2016-17 ఆర్థిక సంవత్సరానికి పాఠశాల విద్య కోసం [illegible] అభివృద్ధి శాఖ రు.63,826.7 కోట్లను డిమాండ్ [illegible], ఆర్థిక మంత్రివర్యులు మాత్రం రు. 43.554 కోట్లను కేటాయించారు [illegible] కోరిన దానికన్నా రు. 20,273 కోట్లు తక్కువ కేటాయించారు [illegible] విద్యకు రు 120 కోట్లు మాత్రమే కేటాయించారు [illegible] కేటాయించిన రు.375 కోట్లే నయం.

ప్రాథమిక విద్య సార్వజనీకరణను దాదాపు సాధించామని [illegible] విద్య దాని నాణ్యతపైనే ఇక దృష్టి సారిస్తామని జైట్లీ ప్రకటించారు. అయితే ఉన్నత విద్య నాణ్యత మెరుగుదలకు ప్రణాళికలో [illegible] లేదు. విద్యాహక్కు చట్టం కింద 'అందరికీ విద్య' [illegible] చేయడానికి ఉద్దేశించిన సర్వ శిక్షాభియాన్‌కు చాలా [illegible] రు 500 కోట్లు మాత్రమే పెంచారు. ఎస్‌ఎస్‌ఎకు గత [illegible] సవరించిన బడ్జెట్ కేటాయింపులు రు.22,015 కోట్లు [illegible] ప్రస్తుత బడ్జెట్‌లో రు. 22,500 కోట్లు ఈ కేటాయింపు [illegible] అనిపించదు. నూతనంగా 62 కొత్త నవోదయ [illegible]

నెలకొల్పుతున్నట్లు ప్రకటించారు. కానీ ఆ జిల్లాలేవో వివరణ లేదు. అయితే నవోదయ పాఠశాలలు వివాదాస్పదయ్యాయి. ప్రజా విద్యావ్యవస్థలో ఈ నవోదయ పాఠశాలలు తేడాలను చూపుతున్నాయి. అన్ని పాఠశాలలను అభివృద్ధి చేయాల్సిన సర్కారు కొన్నింటిపైనే దృష్టిపెట్టడం అప్రజాస్వామికం. అసలీ నవోదయా భావనే సవ్యంగా లేదు. బాలలందరికీ ప్రాథమిక విద్యను ఓ ప్రాథమిక హక్కుగా మార్చాలన్న రాజ్యాంగంలోని 86వ సవరణ ఉద్దేశాన్ని ఈ నవోదయ కాన్సెప్ట్ దెబ్బతీస్తున్నది. అందుకే జైట్లీ విస్మరించిన కీలక రంగాల్లో ప్రాథమిక విద్య ఒకటి.

ఉన్నత విద్యలో నైపుణ్యాభివృద్ధి :

ఉన్నత విద్యకు గత ఆర్థిక సంవత్సరానికి (2015-16) రు. 25,399 కోట్లు ప్రకటించగా 2016-17 సంవత్సరానికి రు. 28,840 కోట్లు కేటాయించారు. ఉన్నత విద్యా రంగానికి సంబంధించి రెండు నిర్ణయాలను జైట్లీ ప్రకటించారు. ఉన్నత విద్య అభివృద్ధికి రు.1000 కోట్ల ప్రారంభ మూలధనంతో ఉన్నత విద్య ఆర్థిక సహాయ సంస్థ (హయ్యర్ ఎడ్యుకేషన్ ఫైనాన్సింగ్ ఏజెన్సీ-హెచ్ఈఎఫ్ఏ)ను ఏర్పాటు చేస్తారు. లాభాపేక్ష రహితంగా పని చేసే ఈ సంస్థ మార్కెట్ నుంచి నిధులు సేకరించడంతో పాటు, కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధి నుంచి విరాళాలు స్వీకరించనుంది. ఈ నిధులతో మౌలిక వసతుల మెరుగు కోసం ఐఐటి లాంటి ఉన్నత విద్యా సంస్థలకు ఆర్థిక సహాయం చేస్తుంది. ఆయా సంస్థలు తమ అంతర్గత వనరులను పెంచుకోవడం ద్వారా ఈ సొమ్మును తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. అంటే ఉన్నత విద్యాసంస్థలకు అప్పుగా మాత్రమే సహాయం అందిస్తుందన్నమాట. దేశంలో ఇరవై ఉన్నత విద్యా సంస్థలకు సాధికారత కల్పనతోపాటు వాటిని అంతర్జాతీయ బోధనా, అధ్యయన సంస్థలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా పదేసి చొప్పున ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల పనితీరు మెరుగుదలకు ఒక నియంత్రణ సంస్థ ఏర్పాటు చేస్తామని జైట్లీ తెలిపారు. 700 పైగా ఉన్న విశ్వవిద్యాలయాలల్లో కేవలం పదింటిని మాత్రమే ఎంచుకోవడం వివక్ష తప్ప మరొకటి కాదు. ఎంపిక చేసిన పది విద్యసంస్థల్లోని విద్యార్థులకు చౌకగా, నాణ్యతతో కూడిన విద్య అందుబాటులోకి తేవడానికి వెసులుబాటు కల్పించే ఈ సంస్థ విధి విధానాలు త్వరలో రూపొందిస్తామన్నారు. కార్పొరేట్ సంస్థలకు కావల్సిన నిపుణులను అందించడము ఈ పథకం లక్ష్యంగా ఉంది.

జాతీయ నైపుణ్యాభివృద్ధి మిషన్‌లో భాగంగా 76 లక్షల మంది యువతకు శిక్షణనిచ్చామని ఇక మీదట ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన కింద యువత వద్దకే వ్యాపార అవకాశాలు తీసుకెళ్లాలని నిర్ణయించారు. 1500 మల్టీ స్కిల్ ట్రైనింగ్ కేంద్రాల్ని ఏర్పాటు చేస్తారు. వీటన్నింటి కోసం రు.1,700 కోట్ల కేటాయింపులు.. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన కింద వచ్చే మూడేళ్లలో కోటి మందికి నైపుణ్య శిక్షణ ఇవ్వాలని లక్ష్యం. పరిశ్రమలు, విద్యాసంస్థల సహకారంతో నేషనల్ బోర్డ్ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్ సర్టిఫికేషన్ ఏర్పాటు. ఓపెన్ ఆన్‌లైన్ కోర్సుల్లో భాగంగా యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు దేశవ్యాప్తంగా 2,200 కాలేజీలు, 300 స్కూళ్లు, 500 ప్రభుత్వ ఐటిఐలతో పాటు 50 వృత్తి శిక్షణ కేంద్రాల్లో వ్యాపార విద్యపై అవగాహన, శిక్షణ... మొత్తంగా పాఠశాల, ఉన్నత విద్యలకు కలిపి గత సంవత్సరం రు. 67,586 కోట్లు కేటాయించగా 2016-17 సంవత్సరానికి రు. 72,394 కోట్లు కేటాయించారు. ఇది జిడిపిలో 3.7 గా ఉంది.

దశ దిశ లేని కేంద్ర బడ్జెట్ :

1991 జూలైలో అప్పటి ప్రధాని పి.వి. నర్సింహారావు ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల తరువాత ప్రభుత్వాధికారంలో ఏ పార్టీ ఉన్నా ప్రాధాన్యతలు మాత్రం అంతర్జాతీయ ద్రవ్య సంస్థలకు, దేశీయ కులీనులకు అనుకూలంగా మారాయి. ఉత్పత్తుల తయారీరంగం సవతి తల్లి ప్రేమనే పొందింది. వ్యవసాయం చిధిమేయబడింది, ఫలితంగా 3 లక్షలకు పైగా రైతులు రుణభారంతో ఆత్మహత్యలు చేసుకున్నారు. ఆర్థికాభివృద్ధి పేరుతో సహజ వనరులను లూటీ చేస్తూ, శ్రామిక శక్తిని కొల్లగొడుతూ, పర్యావరణాన్ని ధ్వంసం చేస్తూ, లక్షలాది మందిని నిర్వాసితులను చేస్తూ, ప్రజల జీవనాధారాలను దూరం చేస్తూ, ప్రజల మధ్య అంతరాలను పెంచి సామాజిక సంక్షోభానికి పునాదులు వేశారు. ఈ దశలో ప్రాధమ్యాలు మార్చుకోకుండానే రాజకీయ చతురతను ప్రదర్శించి ప్రజలను బురిడి కొట్టించే బడ్జెట్‌ను జైట్లీ ప్రవేశ పెట్టారు.

వ్యవసాయ రంగ సంక్షోభం, రైతుల ఆత్మహత్యల పరంపర, పారిశ్రామికోత్పత్తి క్షీణించడం, నిరుద్యోగం, పేదరికం, పౌష్టికాహారలోపం వంటి సవాళ్లను ఎదుర్కొనే చర్యలు బడ్జెట్‌లో ఏ కోశాన కనిపించవు. గ్రామీణ రక్షిత మంచినీటి పథకానికి గత సంవత్సరం రు. 9190 కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్‌లో రు. 4265 కోట్లు కేటాయించారు. ఒకపక్క ఆరోగ్యాన్ని ప్రాథమిక హక్కు చేయబోతున్నామని చెబుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, నర్సుల పోస్టుల భర్తీకి ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడం ఆశ్చర్యకరం. మాత, శిశు సంక్షేమానికి సంబంధించిన ఐసిడిఎస్‌కు గత సంవత్సరం రు. 1500 కోట్లు కేటాయించగా ఈ సంవత్సరానికి రు. 1400 కోట్లు కేటాయించారు. దీనిని ఇంకా విస్తరించాలన్న సుప్రీంకోర్టు నిర్దేశానికి ఇది భిన్నమైంది. ఆర్థిక రంగంలో సంస్కరణలు, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్, ఎఫ్‌డిఐలకు అనుమతించడం వంటివి కార్పొరేటు అనుకూల చర్యలు మాత్రమే. ప్రజలకు ఉపాధి కల్పించి కొనుగోలు శక్తి పెంచే చర్యలు బడ్జెట్‌లో కన్పించడం లేవు.

ప్రణాళికా వ్యయంలో 8.6 శాతంగా ఉండాల్సిన ఎస్‌టి సబ్‌ప్లాన్ బడ్జెట్‌ను కేవలం 4.4 శాతానికి కుదించారు. అంటే రు. 24000 కోట్ల కోత విధించారు. మైనారిటీల సంక్షేమానికి కేటాయింపుల్లో కోత విధించారు. ఎస్‌సి సబ్‌ప్లాన్‌కు ప్రణాళికా వ్యయంలో 16.6 శాతం కేటాయించాల్సి ఉండగా కేవలం 7 శాతం మాత్రమే కేటాయించారు. అలా రు. 52,470 కోట్లు తగ్గించారు.ఇక పబ్లిక్ రంగ సంస్థలలో పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా రు. 56,500 కోట్లు సేకరించాలని, బీమా రంగంలో ఎఫ్‌డిఐలకు మరింత చోటు కల్పించాలని, ఆహార ధాన్యాల సేకరణను వికేంద్రీకరించాలని చేసిన ప్రతిపాదనలన్నీ భారత ఆర్థిక వ్యవస్థను అస్థిరత్వం పాలు చేసేవే. కాబట్టి ఇది ఎలాంటి దిశ లేని బడ్జెట్. ఈ బడ్జెట్ పేదలపై, పీడిత ప్రజలపై మరో దాడి. ఇది సంపన్నులకు మేలు చేసి, నిరుద్యోగాన్ని, అసమానతలను మరింతగా పెంచే బడ్జెట్. వ్యవసాయం, గ్రామీణం అంటూ ఆర్భాటమే తప్ప నిధులు లేవు. గత సంవత్సరం బడ్జెట్‌లో సామాజిక సబ్సిడీలు రు. 2.44 లక్షల కోట్లు. అది బడ్జెట్‌లో 14.2 శాతం కాగా ఈ సంవత్సరానికి ఇచ్చిన సబ్సిడీల మొత్తం రు. 2.50 లక్షల కోట్లు. అది బడ్జెట్‌లో 12.6 శాతం మాత్రమే. హామీలు, భరోసాలు ఇస్తూనే తమ లక్షిత పిపిపి, ఎఫ్‌డిఐలు, ప్రైవేటీకరణ బాటను వదులుకోలేదు.

(రచయిత ఉపాధ్యాయ నాయకులు, రాజనీతి శాస్త్ర విద్యార్థి)

ఇది ఎన్నికల బడ్జెట్

బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ప్రకటించినా అది ఐదు రాష్ట్రాల్లో జరిగే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని [illegible] అది అమలుకాదనడానికి రైతు ఆత్మహత్యలే నిదర్శనమని అంటున్నారు వి. హనుమంతరావు

మామూలుగా వర్షాలు కురవాల్సిన సమయంలో కురవక వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి గాని, 2016-17 సంవత్సరంలో మాత్రం వరాల వర్షంలో రైతులు, గ్రామీణులు తడిసి ముద్దయిపోయారు. ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ తన బడ్జెట్ ఉపన్యాసంలో మొదట్లోనే తమ ప్రభుత్వ ప్రాధాన్యాలను పేర్కొంటు 'వ్యవసాయ రైతు సంక్షేమం, గ్రామీణ ఉపాధి, మౌలిక సౌకర్యాలు పేర్కొనడంతో పత్రికలన్నీ ప్రభుత్వాన్ని ఆకాశానికెత్తేశాయి. మనలాంటి దేశంలో 70 మంది ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తుంటారు కాబట్టి ఏ ప్రభుత్వమైనా మొట్ట మొదటి ప్రాధాన్యత ఆ ప్రాంతానికి ఇవ్వాల్సి ఉండగా, ఢిల్లీ, బీహార్ ప్రజలు చెంపలు ఎడాపెడా వాయించేసరికి దేశం, ప్రజలు గుర్తుకువచ్చారు. అంతేకాదు, రాబోయే నెలల్లో వరుసగా అనేక రాష్ట్రాల్లో ఎన్నికలు రాబోతున్నాయి. అత్యధిక ఓట్లు గ్రామాల్లో ఉన్నాయి. ఆ ఓట్లు రావాలంటే, తన పార్టీ గెలవాలంటే వాళ్లను దువ్వాలి. అందుకు కావాల్సినవన్నీ ఈ బడ్జెట్‌లో వర్షం కురిసినట్లు కురిపించాయి. ఇంత వరకూ సంస్కరణల గురించి పదేపదే వక్కాణిస్తూ రాగా, ఇప్పుడు దానికి పది ప్రాధాన్య కార్యక్రమాల్లో ఆరోస్థానానికి నెట్టేశారు జైట్లీ. ఈ సంవత్సరంతో ప్రారంభించి రైతుల ఆదాయాలను రెట్టింపు చేయడానికి ఐదేళ్లు పడుతుందని అంటే ఈ ప్రభుత్వం ఉంటేగింటే కదా. ఐదు లక్షల ఎకరాలకు ఆర్గానిక్ ఫార్మింగ్ పథకం కిందికి తీసుకొని రావడానికి మూడేళ్లు పడుతుంది. ఈ కాల పరిమితులన్నీ అంచనాలే. ప్రపంచ దేశాల్లో, మన దేశంలో ఆర్థిక పరిస్థితులేమీ బాగులేని పరిస్థితుల్లో మన అనుభవాలను గమనంలో ఉంచుకొంటే, ఈ లక్ష్యాలు ఎంతవరకూ సఫలమవుతాయో మనందరికీ తెలిసిన విషయమే.

రైతులందరినీ తెల్లవారే సరికి మహారాజుల్ని చేసేస్తానని ఆర్థిక మంత్రి ప్రకటిస్తే రైతులు నమ్మే పరిస్థితిలో లేరంటే దానికి కారణం దేశాన్నేలిన ప్రభుత్వాలు చప్పన్నారు ఇలాంటి వాగ్దానాలే చేసి నెత్తిన టోపీ పెట్టారు. కనీసం ఫలానా ఫలానా విధానపరమైన చర్యలు చేపడతామని చెబితే నమ్మకం కలగడానికి ఆస్కారం కలిగి ఉండేది. నేడు అదంతా తమ ప్రభుత్వ వ్యవసాయ శాఖా మంత్రి వ్యవసాయ పద్దును ప్రవేశపెట్టినప్పుడు వివరాలు చెబుతారని అనవచ్చు. నిజమే. అయితే ఏ ప్రధాన విధాన పరిధిలో ఈ లక్ష్యాన్ని సాధిస్తాం అని చెప్పే బాధ్యత ఆర్థిక మంత్రిదే. ఉదాహరణకు ఆర్థిక మంత్రి పార్టీకి చెందిన వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు వ్యవసాయ శాఖ లక్ష్యం నాలుగు శాతం పెరుగుదల అని ప్రకటించారు. అలాంటి విధాన ప్రకటన చేసి 15 సంవత్సరాలయినా సాధించలేకపోయాం. ఈ శాతాన్ని సాధించడం ప్రభుత్వం మొదటి కర్తవ్యం. తర్వాత ఏ శాతానికి పెరిగితే రైతులు మహారాజులవుతారో ఆర్థిక మంత్రి చెబితే బాగుండేది. ఈ లక్ష్యాలను పేర్కొనకుండా రైతు అందలమెక్కిస్తాననడం తాడూ బొంగరం లేకుండా బొంగరం [illegible] ఆడడమే అవుతుంది. ఆర్థిక మంత్రి తన ఉపన్యాసంలో [illegible] సంవత్సరాల్లో వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు నష్టపోయారని ప్రభుత్వమే చెబుతుంది. ఆ నష్టాల నుంచి కోలుకోవడానికి [illegible] పరిహారం ఏమైనా చెల్లించి ఉంటే మహారాజుల్ని చేస్తాననే [illegible] మీద కాస్త నమ్మకం కలిగి ఉండేదేమో.

ఇక్కడ ఉత్తరప్రదేశ్‌లోని బరేలీలో ప్రధాని చేసిన ఉపన్యాసా[illegible] ప్రస్తావించాలి. ఆర్థిక మంత్రి ఉపన్యాసం చదివిన తర్వాత వ్య[illegible] విధానాన్ని పునః పరిశీలించాలి. ప్రధాని తన ఉపన్యాసంలో [illegible] చేతులు కలపాలి. భగవంతుడి తర్వాత రైతుల్ని ఆదుకునే వా[illegible] లేరన్నారు. అంటే కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ విధానం [illegible] తర్వాత దేవుడి దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉండాల్సిందే. [illegible] ఆర్థిక మంత్రి చేసిన ప్రకటన ఒకవేళ కార్యసాధన [illegible], బాధ్యత అంతా రాష్ట్రాలది, దేవుడిది. రైతులారా ఈ [illegible] మహేంద్రజాలాన్ని గమనిస్తున్నారు కదూ.

పంట పండాలంటే ముఖ్యంగా కావాల్సింది నీరు. [illegible] పారుదల శాఖా మంత్రి ప్రకారమే ఇప్పటికే నిర్మించిన 91 [illegible] రిజర్వాయర్లలో, వాటి నిల్వ శక్తిలో 32 శాతం మాత్రమే [illegible] తెలంగాణ రాష్ట్రంలో అయితే గతం కన్నా తక్కువ [illegible] వ్యవసాయానికి అవసరమైన నీటి విషయంలో అవస[illegible] ఉపయోగించిన మేరకు మళ్లా భర్తీ చేయడం, నీటి వాడకం [illegible] నీటి పంపకం పొదుపుగా నీటి వాడకం కీలకమైన [illegible] సరఫరా లేనిదే వ్యవసాయమే లేదు. ప్రభుత్వ దృష్టి [illegible] నీటి పారుదల ప్రాజెక్టుల మీదే ఉంటుంది. ఎందుకంటే [illegible] ఇంజనీర్ల, పాలించే పార్టీ నాయకుల జేబులు గలగల [illegible].

వర్షాధార భూముల మొత్తం సాగు భూమిలో 5[illegible] శాతం [illegible] మన రాష్ట్రమే తీసుకుంటే రాయలసీమ సుమారుగా [illegible] భూములే. మాగాణి భూములు విస్తారంగా ఉన్న జిల్లాలో కూడా [illegible] భూములున్నాయి. ఇవి ప్రధానంగా పేదల చేతుల్లో ఉంటాయి. [illegible] కాల్వ చివర భూములకు నీరందదు. ఈ భూముల [illegible] రైతుల ఆవేదన అరణ్య రోదనగానే ఉండి పోయింది. [illegible] వాతావరణంలో మార్పులు, నీటి ఉష్ణోగ్రత పెరగడం లాంటి [illegible] ఇటీవలే ప్రపంచ శిఖరాగ్ర సమావేశంలో ఈ [illegible] వచ్చిందంటే వ్యవసాయం ఎలాంటి ఒడిదుడుకులకు [illegible] అర్థమవుతుంది. తరుచుగా భూగర్భ జలాలు ఎలా అడుగంటుతు[illegible]

వింటున్నాం. ప్రభుత్వం ఈ విపత్తును ఎదుర్కోవడానికి ఎటువంటి ముందస్తు చర్యలు తీసుకుంటుంది? నేను ఇలాంటి వ్యాసం రాస్తే మారుతాయా? రైతాంగం ఈ లోటుపాట్ల మీద యుద్ధం ప్రకటించాలి.

లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఇటు విత్త మంత్రి గాని, అటు వ్యవసాయ మంత్రి గాని నోరు విప్పి జవాబు చెప్పరేం? దేశంలో ఒక ఎకరానికి ఎంత నీరు వాడతారో, అమెరికా, చైనాల్లో రెండు, మూడు ఎకరాలు వాడతారు. అలాగే డ్రిప్ ఇరిగేషన్‌తో ఎక్కువ పంటలు పండించవచ్చు. వ్యవసాయేతర అవసరాలకు భూమి మళ్లింపు, ఎరువుల కల్తీ, ధరలు, ఒకే రకం అత్యధికంగా వాడకం. సబ్సిడీ రైతుల ఎకౌంట్లలో జమచేయడం, పంట భూమి విస్తీర్ణం తగ్గుదల, సోయిల్ హెల్త్, వరదల ఉపశమన చర్యలు, సముద్ర తీర ప్రాంతాల రైతుల సమస్యలు, బీమా ఇవ్వని బీమా, తుఫాన్ల తరువాత రైతులకు రక్షణ బ్యాంకుల నుంచి ఎంత రుణం తీసుకున్నారో, ఆ మేరకు ఉత్పత్తి జరుగుటా లేదా రిజర్వు బ్యాంకు కమిటీ అభిప్రాయం, విత్తనాల క్వాలిటీ పెంపుదల, పంట పెరుగుదల ఎంత తగ్గితే అంతమేర రైతు సంక్షేమం అంత తక్కువ, రైతు వద్ద నిధుల కొరత ఏర్పడితే, అంత మేరకు పంట తరుగుదల.... రైతుల సమస్యల్లో ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే.

ఆర్థిక మంత్రి బడ్జెట్ ఉపన్యాసంలో ఈ వివరాలన్నీ ఎందుకొస్తాయి అని అనుకుంటున్నారు కదా? మీ ప్రశ్న కరక్టే. చేయబోయే వ్యవసాయ మంత్రి ఉపన్యాసంలో ఈ విషయాలన్నింటికీ జవాబిస్తారని ఆశ. ఆఖరుగా మరోసారి చెబుతున్నాను. ఇది ఆర్థిక ద్రవ్య పరిస్థితుల బడ్జెట్ కాదు. ఎన్నికల బడ్జెట్.

రైల్వే బడ్జెట్ :

రైల్వే బడ్జెట్ అంటే టికెట్ చార్జీలు పెంచడం, సరుకుల రవాణా చార్జీలు పెంచడం ఒక ఆనవాయితిగా మారిన నేపథ్యంలో ప్రస్తుత రైల్వే మంత్రి చార్జీలు పెంచకపోవడం ప్రయాణికులు కాస్త ఊపిరి పీల్చుకున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థే దిగజారుతున్న నేపథ్యంలో, ఆ వ్యవస్థలో భాగమైన రైల్వేలు చార్జీలు పెంచకపోవడం ఒక రకంగా శుభవార్తే. గతంలో మమతా బెనర్జీ, లాలూ ప్రసాద్ యాదవ్‌లు రైల్వే మంత్రులుగా ఉన్న కాలంలో కూడా చార్జీలు పెంచలేదంటే అది ఫక్తు రాజకీయం. అలాగే నేడు ప్రభుత్వం కూడా చార్జీలు పెంచలేదంటే కూడా రాజకీయం. కొన్ని రోజుల్లో ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు – అలాంటప్పుడు మెడమీద తలకాయ ఉన్న ఏ ప్రభుత్వం చార్జీలు పెంచి ఓటమిని కొనితెచ్చుకోదు. గమనించారో లేదో ఇటు తమిళనాడు, అటు పశ్చిమబెంగాల్ రాష్ట్రాలకు, ఈశాన్య భారతానికి చిన్న రొట్టె ముక్కలు కేవలం రాజకీయం. గతంలో మమతా బెనర్జీ, లాలూ ప్రసాద్ యాదవ్ చార్జీలు పెంచకుండా రైల్వే వ్యవస్థను ఎలా భ్రష్టు పట్టించారో, వచ్చే సంవత్సరంలో కూడా అదే జరగనుంది. ప్రతీ సంవత్సరం కేంద్ర ప్రభుత్వ జనరల్ బడ్జెట్ నుంచి గణనీయమైన మొత్తాన్ని రైల్వే బోర్డుకు తన బడ్జెట్‌లో నుంచి ఇస్తుంది. అలా కేటాయిస్తుంటేనే రైళ్లు ఈపాటైనా నడుస్తున్నాయి. లేకపోతే రైల్వే బోర్డు ప్రజల నెత్తిన బండరాళ్లు పెట్టి మోయించేదే. అసలీ రైల్వే వ్యవస్థ పనిచేసే తీరు తెన్నులేమిటో, ఆదాయ వ్యయాలేమిటో స్టడీ చేయమని ఒక కమిటీని నియమించింది కేంద్రం. ఆ కమిటీ సిఫార్సులేమిటో, ఎంత వరకూ ఆమోదించారో రైల్వే మంత్రి చేసిన ఉపన్యాసంలో గాని, పత్రికల్లో గాని కనిపించలేదు.

అసలీ రైల్వే సంస్థ గురించి చెప్పాలంటే, రైల్వేలను ఒకపక్క రైల్వే బోర్డు, రెండో పక్క రైల్వే మంత్రిత్వ శాఖ – ఈ రెండూ పరిపాలనా సంస్థల బరువును మొయ్యాలి. మొదట రైల్వే బోర్డు, తర్వాత మంత్రిత్వ శాఖ, ఈ సంస్థలు చేసే సిఫార్సులు, నిర్ణయాలు కేంద్ర మంత్రి మండలి ఆమోదించాలి. ఆ నిర్ణయాలు మళ్లా ఆ పైనుంచి కిందకు రైల్వే బోర్డు నిర్ణయాలు, వివిధ రాష్ట్రాల జనరల్ మేనేజర్లకు చేరాలి. ఆ నిర్ణయాల అమలుకు మరో కొన్ని నెలలు, సంవత్సరాలు పడుతుంది. ఆ పని రైల్వేలో పనిచేసే సుమారు 15 లక్షల మందీ ఉద్యోగులు అమలు పరచాలి. ఈ పరిపాలనా పద్ధతులను కుదించలేమా? అసలు రైల్వే బోర్డే తలబరువు మొయ్యాలి. బోర్డు విధాన నిర్ణయం, మౌలిక సౌకర్యాల కల్పన, కంపార్టుమెంట్లు, ఇంజన్ల తయారీ, ఆ నిర్ణయాల అమలు పర్యవేక్షణ. ఒక్క రైల్వే బోర్డుకు ఇన్ని బాధ్యతలా? ఈ రైల్వే బోర్డులో మరిన్ని శాఖలు దేశాన్నంతటినీ పాలించే కేంద్ర ప్రభుత్వంలో ఎన్ని శాఖలో, ఒక్క రైల్వే బోర్డులో అన్ని శాఖలు సహజంగానే, బోర్డులో పని ఓ గూడ్స్ బండి వేగంతో జరుగుతుంది. రైల్వే వ్యవస్థ నడక ఇలా ఉంటే, ట్రాఫిక్ బస్సులకు, లారీలకు తరలిపోతుంది. ఇప్పటికే ప్రయాణికుల నుంచి వచ్చే ఆదాయం రు. 860 కోట్ల నుంచి 810 కోట్లకు తగ్గింది. దేశ ఆర్థిక వ్యవస్థలో తయారీ రంగం తన ఉత్పాదక శక్తిలో 20 శాతం మేరకే ఉపయోగించుకుంటున్నదంటే, ఆ మేరకు వారి రవాణా కూడా తగ్గి రైల్వేల ఆదాయం మీద ప్రతికూల ప్రభావం పడుతుంది. ఇప్పటికే గత సంవత్సరం కన్నా, కిందటి సంవత్సరంలో సరకు రవాణా పది శాతం తగ్గింది.

మూల కూర్చున్న ముసలమ్మ కూర్చొని లేవలేదు కాని ఆకాశానికి నిచ్చెన వేస్తుందన్నట్లు ఇప్పటి వేగంతో రైళ్లు నడవడం కష్టమవుతుంటే హైస్పీడ్ రైళ్లు నడపడానికి రైల్వే బోర్డు ఆలోచనలు ప్రారంభించిందట. ఎప్పుడో వేసిన పట్టాల మీద నడవడమే కష్టమైపోతుంటే హైస్పీడ్‌తో బండ్లు నడిపిస్తే రైల్వే ప్రమాదాలు ఎక్కువవుతుండడమే కాక, వాటి టికెట్ ధర కూడా పెరుగుతుంది. వాటికి వేసే పట్టాల నిర్మాణం ఖర్చు ఎంత? రైల్వేలు భరించగలవా? దానిలో ప్రయాణం చేసేవారు భరించగలరా? వ్యాపారస్తులు వాటిని ఉపయోగిస్తే ఆ అదనపు ఖర్చును ఆ వస్తువుల ధరలో కలిపేస్తారు. భరించేది ప్రజలు. ఇలాంటి నేపథ్యంలో మోడీ ముచ్చట తీర్చడానికి ముంబై నుంచి గుజరాత్‌లోని అహ్మదాబాద్‌కు బుల్లెట్ ట్రెయిన్‌కు 98 వేల కోట్ల (ఇవ్వాల ఖరీదు ప్రకారం) ఖర్చుతో నిర్మించడానికి జపాన్‌తో ఒప్పందం చేసుకొంది ప్రభుత్వం. ఇంత బాధ్యతా రహిత ప్రభుత్వం ఇంత వరకూ వినలేదు. కనలేదు. జపాన్ 80 శాతం టెక్నాలజీ ఇస్తుందట. అంత డబ్బు తిరిగి జపాన్‌కు చెల్లించాలంటే మన ఖజానా నుంచి, అంటే మనమంతా చెల్లించే పన్ను ఆదాయం నుంచి చెల్లించడమే కదా. ఈ ఖర్చంతా ఒక్క వ్యక్తి ముచ్చట తీర్చడానికి కోసం! దాని మీద వేరే వ్యాఖ్యానం అనవసరం.

ప్రస్తుత ఆర్థిక స్థితి, రైల్వేల దుస్థితి ఇలా ఉండగా పే కమిషన్ సిఫార్సులు అమలు పరచాల్సిన అవసరం నెత్తిన పిడుగులా వచ్చి పడింది. దీనిని రైల్వేలు ఎలా చెల్లిస్తాయో మంత్రి తన ఉపన్యాసంలో వివరిస్తే బాగుండేది. రైల్వేలు చేయాల్సిన కొన్ని పనులు ప్రభుత్వం ప్రైవేట్ ఉభయ రంగాల కృషితో జరపాలనే ఆలోచన షికార్లు చేస్తుంది. కాంగ్రెస్ పరిపాలనలోనే ఈ ఉభయ కృషితో కొన్ని రహదారులు నిర్మాణం చేపట్టగా మధ్యలో ప్రైవేట్ రంగం చేతులెత్తేసింది. అలాంటి ప్రైవేట్ రంగంతో

గ్రామీణ భారతానికి గణాంకాల గంధపు స్పూ[illegible]

బడ్జెట్‌లో గ్రామీణాభివృద్ధికే ప్రాధాన్యం అని చెపుతున్నప్పటికీ కేటాయింపులలో తేడాలున్నాయని, కార్పొరే[illegible] సం[illegible] ప్రయోజనాలను నెరవేర్చడమే ప్రధాన లక్ష్యంగా ఉందని అంటున్నారు డా. ఎ. పున్నయ్య

ప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశాల్లో భారతదేశం 120 కోట్లతో ద్వితీయ స్థానంలో ఉంది. విశాల భారతదేశానికి అద్వితీయ బడ్జెట్ అని నవరసాలు ఒలికించారు అరుణ్‌జైట్లీ. బడ్జెట్ వంటకాన్ని వివిధ రంగాలకు పంపకాన్ని పరిశీలించే క్రమంలో మోడీ ప్రభుత్వ బడ్జెట్ భావనలు ప్రాధాన్యతా క్రమాలు, వాటి చాటున క్రమేపి తగ్గుతున్న సంక్షేమ రంగాల కుదింపు ఉంది. మొత్తంగా బడ్జెట్‌పై ప్రజావసరాల నేపధ్యంలో దృష్టిని కేంద్రీకరించే ప్రయత్నం చేద్దాం.

బడ్జెట్ భావనలు :

బడ్జెట్ అంటే చిట్టా పద్దుల పట్టిక కాదు. జీవంలేని అంకెలు, సారంలేని గణాంకాలు కాదు. ప్రజల ఆకాంక్షలు, వారి కళ్లలో తొణికిసలాడుతున్న కలలు, వారి ఆశలను నిజం చేసే నిర్మాణాత్మక ప్రణాళిక. ప్రజా ధనాన్ని ప్రజలందరి అభివృద్ధి కోసం వెచ్చించే గంభీరమైన, బాధ్యతాయుతమైన ప్రక్రియ. బడ్జెట్ అంటే రాబోయే సంవత్సరానికి ఆదాయ వ్యయాలను తెలిపే లిఖిత పూర్వక నివేదిక. దీనినే రాజ్యాంగంలోని 112 అధికరణ ప్రకారం వార్షిక ఆర్థిక ప్రకటనగా పిలుస్తారు. ఈ అధికరణ తెలిపినట్లుగా ప్రభుత్వం ప్రజలకు సేవలందించుటకు ఆదాయ వ్యయాల గురించి తెలిపే చట్టాన్ని బడ్జెట్ అంటారు. చట్టమని ఎందుకనాలంటే బడ్జెట్ మొత్తాన్ని 'బిల్లు' రూపంలో ప్రవేశపెట్టి పార్లమెంటు ఆమోదం పొంది చట్టంగా రూపుద్దాలుస్తుంది. కేంద్ర కార్యనిర్వాహణ శాఖ రాబోయే సంవత్సరంలో చేసే వ్యయాన్ని, పన్నులు, వడ్డీలు, రుణాలు, తదితర వనరుల ద్వారా పొందే ఆదాయాలను కచ్చితంగా పార్లమెంట్ అనుమతి పొందాలి. అనుమతి లేనిదే దేశంలో ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టడానికి, వసూలు చేయడానికి ఎవరికి అధికారం లేదు. ఇలా ఖర్చులు, ఆదాయాలను హేతుబద్ధంగా లెక్కగట్టి పార్లమెంట్ నుండి అను[illegible] పొం[illegible] [illegible] బడ్జెట్ అంటారు.

పాలకుల దృష్టిలో మసకబారిన బడ్జెట్ భావనలు :

అర్థశాస్త్ర పరిభాషలో అర్థంకాని, అర్థమే లేని ప[illegible] మహేంద్రజాల విద్యను ప్రదర్శించడం రాజకీయ య[illegible] కాకపోయినా ప్రతిసారి దాన్ని ఎంత అర్థం కాకుండ [illegible] గొప్ప అన్నట్లు వ్యవహరించడానికి అనేక పాట్లు ప[illegible] ప్రొఫెసర్ డిజ్రిల్ అన్నట్లు ఈ ఆర్థిక ప్రదర్శనలో [illegible] రకాలు. అవి అబద్ధాలు, పచ్చి అబద్ధాలు, గణా[illegible] అబద్ధాలు తెలికగా పచ్చి అబద్ధాలు ఒకింత [illegible] ప్రజానికానికి అర్థం కావచ్చు. కాని అసలు అర్థం కా[illegible] ఇక్కడే ప్రపంచ ఆర్థిక వేత్తలు ఆశ్చర్యపడే విధంగా [illegible] మేళవించి పాలకవర్గ, పాలకవర్గ ప్రయోజిత వ[illegible] కాపాడుకుంటూ కాలకూట విషాన్ని సైతం ప్రజల చేత [illegible]

కేంద్ర బడ్జెట్ 2016-17

బడ్జెట్ స్వరూపం (రు కోట్లలో)	2014-15 వాస్తవిక అంచనాలు	2015-16 బడ్జెట్ అంచానాలు	201[illegible] సవరించి[illegible]	[illegible]
రెవెన్యూ రాబడి	11,01,472	11,41,575	12 0[illegible]	
మూలధన రాబడి	5,62,201	6,35,902	5,7[illegible]	
మొత్తం రాబడి	16,63,673	17,77 477	17,8[illegible]9	
ప్రణాళికేతర వ్యయం	12,01,029	13,12,200	13 0[illegible]	
ప్రణాళికా వ్యయం	4,62,644	4,65 277	4 7[illegible]	
మొత్తం వ్యయం	16,63,673	17,77,477	17,8[illegible]9	
రెవెన్యూ లోటు	3,65,519	3,94,472	3 4[illegible]58	
ప్రభావిత ద్రవ్యలోటు	2,34,759	2,68,000	2,0[illegible]	
ద్రవ్యలోటు	5,10,725	5,55,649	5,3[illegible]	
ప్రాధమిక లోటు	1,08,281	99,504	9[illegible]	

రైల్వే పనుల నిర్మాణమా? రైల్వే మంత్రి వర్గమే గత బడ్జెట్‌లో 140 పనులు చేపట్టగా, సుమారు 40 పనులు పూర్తయ్యాయని, మిగతా పనులు జరుగుతున్నాయని వార్త. కేవలం ప్రైవేట్ రంగంతోనే కాక, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ప్రపంచ బ్యాంకు సహాయంతో కొన్ని పనులు చేపట్టింది. అవి ఏ స్థాయిలో ఉన్నాయో తెలియదు. లాలూ ప్రసాద్ కాలంలో రైల్వే శాఖకు కొన్ని లక్షల ఎకరాలు పడావుగా పడి ఉన్నాయని, వాటిని వినియోగంలోకి తీసుకుని వచ్చి నిధులు సమకూర్చుకోవచ్చునని ప్రకటించింది. ఆ ప్రయత్నం జరిగిందా? ఎంత వరకు నిధులు సమకూర్చాయి? ప్రస్తుత రైల్వే మంత్రి జవాబు చెప్పాలి.

అయిదు సంవత్సరాలాగితే రైల్వే రంగంలో స్వర్గం చూపిస్తా నంటున్నారు రైల్వే మంత్రి. శుభం. పిలిచి పిల్లనిస్తానంటే కాదనేవారెవరు? 2020 నాటికి తమరు అధికారంలో ఉంటారనేది మొదటి ప్రశ్న. గత రెండు సంవత్సరాల్లో రైల్వే చార్జీలు పెంచడం తప్ప మీరేమి సా[illegible] [illegible] ప్రశ్న. ప్రస్తుతం నష్టాల్లో నడుస్తున్న రైల్వే శాఖ జపా[illegible] సం[illegible] లాంటి సంస్థలు నిధులు సమకూరుస్తాయంటున్నారు [illegible] ఎలా తీరుస్తారనేది మూడో ప్రశ్న. రైల్వే చార్జీల [illegible] ప్రయాణికుల మీద పడకుండా ఉండగలదా? అ[illegible] ఊహల పల్లకిలో ప్రయాణికులను ఊరేగిస్తున్నారు రై[illegible] మంత్రి [illegible] రోజులొస్తున్నాయని ప్రధాని పెట్టిన ఆశ ఎంత వరకూ [illegible] మంత్రి కూడా ఊరేగిస్తున్నారనిపిస్తుంది. కాదు, సాధి[illegible] ఆశ పెడుతున్నారు. ఐదేళ్లదాక ఆగనక్కరలేదు. వచ్చే [illegible] తెలిపోతుంది. ఎందుచేతనంటే దేశమే చీకటి కమ్ము[illegible] దీపాలు వెలిగిస్తాయా?

(రచయిత వీక్షణం వ్యవస్థాపక సంపాద[illegible])

మింగించే ప్రయత్నం చేసి అద్భుతాలు ఆవిష్కరించినట్లుగా చూపడం బడ్జెట్ భావనలుంటాయని గమనించడం ముఖ్యం.

అభివృద్ధికి సంబంధంలేని వృద్ధిరేట్లు

ఒక దేశ ఆర్థిక వ్యవస్థలో, ఏడాది కాలంలో, దేశంలోని వివిధ రంగాల పనితీరును వాటి స్థితిగతులపై సమగ్ర విశ్లేషణను వివరించే ఒక సమగ్ర గ్రంథమే ఆర్థిక సర్వే. వివిధ శాఖల రిపోర్టులు, కేంద్ర గణాంక శాఖ లెక్కింపులను అంతర్జాతీయ సంస్థల నివేదికలను పరిశీలించి, విపులీకరించి ఈ ఆర్థిక సర్వేను రూపొందిస్తారు. సాధారణంగా బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ముందు వార్షిక ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం పరిపాటి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ, జాతీయ ఆర్థిక రంగంలో మార్కెట్ డిమాండ్ పతనమైన పరిస్థితులలో ఎప్పటికప్పుడు బేస్ ఇయర్ (ఆధార సంవత్సరం) ని మార్చుకుంటూ ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలతో సంబంధం లేకుండా పాలక వర్గాలు గణాంకాలతో వృద్ధి రేటు ప్రకటిస్తాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2016 - 17కు గాను ప్రపంచ సగటు వృద్ధి రేటు 3.1 కన్నా భారత్ వృద్ధి రేటు 7.6 శాతం చూపించడం వాస్తవాలకు భిన్న స్థితిని సూచిస్తుందనడం సత్యదూరం కాదు. గణాంకాలలో వృద్ధిరేటు సగటు ప్రపంచ దేశాల కన్నా వేగంగా పరుగులు పెడుతున్నట్లు కనిపిస్తున్నప్పటికి, ఆ మేరకు ప్రజల జీవన విధానాలలో, మానవ వనరుల అభివృద్ధిలో కనీస మార్పులు కనిపించకపోవడం వృద్ధిరేటులోని డొల్లతనం బయటపడుతుంది. ఉద్యోగాల కల్పన లేని ఈ వృద్ధిరేటు అర్థ రహితం. 2014 నుండి అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరల భారీ తగ్గుదల, అస్థిరత్వం వల్ల దేశంలో ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిన ఫలితంగా సామాన్య జనానికి వినియోగ వస్తువుల ధరల తగ్గుదల రూపంలో చేరకపోగా, వాణిజ్య పెరుగుదల, విదేశీ మారక నిల్వల పెరుగుదలను వృద్ధిరేటు వాపుగా భ్రమపడి ప్రజలను భ్రమల్లోకి ముంచెత్తడం బడ్జెట్ మంత్రంగా కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో అరుణ్‌జైట్లీ ఫిబ్రవరి 29న ప్రవేశపెట్టిన 2016 - 17 బడ్జెట్ సమగ్ర స్వరూపం.

ప్రభుత్వ కేటాయింపులు - అభివృద్ధి లక్ష్యాలు

సంపూర్ణ మేజారిటితో దేశానికి నాయకత్వం వహించే అవకాశం పొందింది. ప్రభుత్వం దేశ అభివృద్ధికి మౌలికమైన మార్పులు అవసరం అని భావించి ముచ్చటగా మూడోసారి ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్లో పూర్వాపరాలు పక్కన పెట్టి నవభారత నిర్మాణానికి నవ లక్ష్యాల ఆధారిత బడ్జెట్‌గా అభివర్ణిస్తూ రు. 19,78,060 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టి తన లక్ష్యాలను భారీగా ప్రజల ముందుంచింది. ఇందులో రెవెన్యూ వసూళ్ల నుండి రు. 13,77,022 కోట్లు, మూలధన వసూళ్ల నుండి రు. 6,01,038 కోట్లు నిర్దేశించుకుని, ప్రణాళిక వ్యయంగా రు. 5,50,010 కోట్లు, ప్రణాళికేతర వ్యయంగా రు. 14,28,050 కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యాన్ని ప్రకటించింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తొమ్మిది రంగాలను కీలకంగా భావిస్తున్నట్లు బడ్జెట్ ప్రకటనలో ఆ రంగాలను (1) వ్యవసాయ రంగ అభివృద్ధి - రైతు సంక్షేమం. (2) గ్రామీణాభివృద్ధి. (3) ప్రజారోగ్యం సామాజిక రంగాలపై దృష్టి. (4) విద్యా రంగంలో నైపుణ్యాల పెంపు - ఉద్యోగ కల్పన. (5) మౌలిక సదుపాయాల కల్పనకు అధిక పెట్టుబడులు. (6) ఆర్థిక రంగంలో సంస్కరణలు. (7) కొత్త వ్యాపారాలు ప్రారంభించే వారికి ప్రోత్సాహం. (8) పన్ను సంస్కరణలు. (9) ఆర్థిక క్రమశిక్షణ వంటి వాటిని ప్రధాన లక్ష్యాలుగా పేర్కొంది. కాగా ఆర్థిక సంవత్సరంలో వరసగా రెండేళ్లపాటు కరువుతో తీవ్ర సంక్షోభంలో పడ్డ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

వ్యవసాయ రంగం అభివృద్ధి - రైతు సంక్షేమం

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొంటూ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నది. భారత ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతంగా చూపించే క్రమం కొనసాగుతోంది. మన ఆర్థిక వ్యవస్థలో అత్యంత కీలక భాగస్వామ్యాన్ని కలిగి ఉండే వ్యవసాయ రంగ అభివృద్ధికి, రైతు సంక్షేమానికి అనేక ప్రోత్సాహకాలు, రాయితీలతో అన్నదాతను అందలమెక్కించే ప్రయత్నం ఈ బడ్జెట్‌లో కనిపిస్తుంది. ఇందుకోసం రు. 44,485 కోట్లు కేటాయించారు. 2022 కల్లా రైతు ఆదాయాన్ని రెట్టింపు చేసే దిశగా కేటాయింపులుంటాయని పేర్కొంది. వ్యవసాయ పంట రుణాల లక్ష్యం రు. 900,000 కోట్లు. వడ్డీ రుణాల చెల్లింపుకు రు. 15,000 కోట్లు, ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజనకు రు. 5,500 కోట్లు, పప్పు ధాన్యాల ఉత్పత్తి పెంపునకు 500 కోట్లు కేటాయిస్తూ వచ్చే ఏడాదికల్లా 14 కోట్ల మంది రైతులకు భూసార పరీక్షా కార్డులు అందజేయాలని, వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించడం కోసం ఇందుకు ఎంపిక చేసిన 585 హోల్‌సెల్ మార్కెట్లలో వ్యవసాయ ఏకీకృత-ఇ-మార్కెట్ విధానాన్ని అమలులోనికి తేనున్నట్లు చెప్పుకున్నారు.

గ్రామీణ ఉపాధి పథకం కింద 5 లక్షల నీటి గుంతలు, 10 లక్షల సేంద్రీయ ఎరువుల గుంతలు ఏర్పాటు చేస్తామన్నారు. వాటికి వచ్చే మూడేళ్లలో 412 కోట్లు వెచ్చించనున్నట్లు చెప్పుకొచ్చారు. అత్యంత కీలకమైన 89 సాగునీటి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయనున్నట్లు తద్వారా 80.6 లక్షల ఎకరాల భూమి సాగులోకి రానున్నట్లు, వచ్చే ఐదేళ్లలో 86.500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. 2017 మార్చ్ నాటికి కనీసం 23 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు. ప్రభుత్వం ఒకవైపు రైతుల నుండి బలవంతంగా భూములను లాక్కొని పారిశ్రామిక వేత్తలకు దారాదత్తం చేసే చట్టాల సవరణకు సిద్దపడుతోంది. మరోవైపు రాజకీయ పడగనీడలో భూ ఆక్రమణలు, చెరువులు, కుంటల దోపిడీలు కొనసాగిస్తోంది. ఇంకొకవైపు ఇంకుడు గుంతలు, సేంద్రీయ ఎరువుల గుంతలకై వేల కోట్లు కేటాయిస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా కనిపిస్తుంది. 89 నీటి పారుదల ప్రాజెక్టులని పూర్తి చేయాలని ప్రకటిస్తూనే చివరకు 23 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పడం చూసినా, అందుకోసం ఈ కేటాయింపులు ఏ మూలకు సరిపోవన్న విషయం పాలకులకు తెలియనిది కాదు. అనాదిగా దేశ శ్రామిక వర్గంలోని 52 శాతం శ్రామికులకు ఉపాధి కల్పిస్తున్న వ్యవసాయ రంగానికి గత కొన్ని దశాబ్దాలుగా సంపూర్ణ ఆర్థిక వనరులు అందడం లేదు. ఈ రంగం పట్ల పాలకుల ఉదాసీనతవల్ల నేడు రోజుకు 52 శాతం మంది రైతన్నలు దిక్కుతోచని స్థితిలో బలవన్మరణాలకు పాల్పడే దుస్థితి నెలకొన్నది. ఈ దేశంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ సబ్సిడీలు నేరుగా రైతులకు అందించాలని నిర్ణయం తీసుకోవడం ఆహ్వానించదగిందే. కాని, అన్నింటికి ఆధార్ ఆధారంగా రూపొందించే ఈ పథకాల ప్రయోజనాలు, సబ్సిడీలు రైతులకు నేరుగా చేరుతాయా? గతంలో ఎరువుల కంపెనీల ద్వారా పరోక్ష సబ్సిడీలు దుర్వినియోగం అవుతున్నాయని, వాటిని నియంత్రించలేని ప్రభుత్వం దాదాపు 15 వేల కోట్ల మంది రైతులకు ఈ సబ్సిడీ చేరవేసే యంత్రాంగాన్ని సమన్వయపరచడం సందేహాస్పదమే అవుతుంది.

పల్లె ప్రగతి కోసం ప్రణాళికలా!

ఈ బడ్జెట్‌లో గ్రామీణాభివృద్ధి రంగం మరొక ప్రాధాన్యత రంగంగా పేర్కొన్నది. గ్రామీణాభివృద్ధి రంగం. దీనికోసం రు. 87 వేల కోట్లు కేటాయించారు. గ్రామీణ ఉపాధి పథకం విద్యుద్దీకరణ, స్వయం

మోడీ సర్కార్ సంపన్నుల సేవా బడ్జెట్

ప్రభుత్వం బడ్జెట్‌ను బహుళజాతి కంపెనీలకే దాసోహం చేసిందని, బడుగు, బలహీన వర్గాలకు ఒరిగిం[illegible] అంటున్నారు షేక్ కరిముల్లా

స్థూలంగా ఒక ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ ఆదాయ, వ్యయ పట్టిక సర్కారు ఆర్థిక విధాన పత్రం, దేశ వార్షిక ఆర్థిక నివేదికే కేంద్ర బడ్జెట్. ఆర్థిక సంవత్సరమనేది ఏప్రిల్ 1 నుంచి మొదలై మార్చ్ 31తో ముగుస్తుంది. ఈ సంవత్సర కాలంలో భారత ప్రభుత్వం చేసే ఆదాయ వ్యయాల వివరాలు బడ్జెట్‌లో ఉంటాయి. ప్రభుత్వం ప్రజల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన ధనాన్ని వారికోసం ఎలా వినియోగించబోతున్నాదో వివరించే కార్యాచరణ ప్రణాళిక. ఇందులో ప్రధాన అంశాలు.

ప్రణాళిక వ్యయం : ప్రభుత్వం ఆదాయ వనరులను, ఆస్తులను సృష్టించుకునేందుకు చేసే వ్యయం ఇది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రణాళికలకు చేసే కేటాయింపులు ఈ ఖాతాలలో ఉంటాయి.

ప్రణాళికేతర వ్యయం : ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులు, రక్షణ, పోలీసు వ్యవస్థల నిర్వహణ, ఎన్నికల నిర్వహణ, కళలు, క్రీడలు, కుటుంబ సంక్షేమం, సమాచార ప్రసార, పర్యాటక రంగాలు, విదేశీ వ్యవహారాలు, కార్మిక సంక్షేమం, వ్యవసాయ రంగాలకు వెచ్చించే నిధులు, వడ్డీలు, రుణ చెల్లింపులు ప్రణాళికేతర ఖాతాలోకి వస్తాయి. రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చే ప్రణాళికేతర గ్రాంటులు కూ[illegible] ఉంటాయి.

రెవెన్యూ వ్యయం : ప్రభుత్వ నిర్వహణ, ప్రభుత్వ ఉదో[illegible] వడ్డీ చెల్లింపులు, సబ్సిడీలు, బదిలీలపై చేసే ఖర్చు[illegible] పేర్కొంటారు. ఇది ప్రభుత్వానికి ఎలాంటి ఆస్తు[illegible]

రెవెన్యూ లోటు : రెవెన్యూ వసూళ్లు, వ్యయానికి మ[illegible]

ప్రత్యక్ష పన్నులు: ప్రభుత్వానికి నేరుగా చెల్లించే ప[illegible] సంపద పన్ను, ఫ్రింజ్ బెనిఫిట్ టాక్స్ మొదలైనవన్నీ ఈ[illegible]

పరోక్ష పన్నులు : మనం చేసే వ్యయాలపై పరో[illegible] కస్టమ్స్, ఎక్సైజ్, సర్వీస్ ట్యాక్సులన్నీ దీని పరిధి[illegible]

సామాన్యుడిపై రు. 20 వేల కోట్ల పరోక్ష ప[illegible] జీవుల ఆశలపై నీళ్లు చల్లుతూ, ప్రపంచీకరణలో భా[illegible] దూకుడు పెంచుతూ, సబ్సిడీలపై కోతలు పెంచుతూ, [illegible] ఆధార్‌తో ముడిపెడుతూ, ప్రైవేటీకరణ వైపు పరుగులు [illegible] దిన్' వారి 2016 - 17 కేంద్ర సాధారణ బ[illegible] అరుణ్ జైట్లీ ఫిబ్రవరి 29న పార్లమెంట్‌కు సమర్పిం[illegible]

సహాయక బృందాల పెంపు, గ్రామీణ డిజిటలైజేషన్, భూ రికార్డుల ఆధునికీకరణ తదితర అంశాలకు ఈ కేటాయింపులతో లక్ష్యం చేరుకోవడం అసాధ్యం. ఇప్పటికే ప్రభుత్వ లెక్కల ప్రకారంగా గ్రామీణ భారతంలో 18,542 గ్రామాల్లో విద్యుత్ వెలుగులే లేవని చెప్తూనే 8500 కోట్లతో మే 2018 నాటికి 100 శాతం విద్యుద్దీకరణ పూర్తి చేస్తామనడం అసాధ్యమైన ప్రకటన అవుతుంది. గత సంవత్సరంతో పోలిస్తే కేవలం 1700 కోట్ల పెంపుతో ఇది సాధ్యమయ్యే పనేనా! అంకెల గారడితో గ్రామీణ భారతంలో వెలుగులు నింపజూడడం విచిత్రంగా ఉంది.

రక్షణ రంగం :

దేశ సార్వభౌమాధికారాన్ని కంటికి రెప్పలా కాపాడే త్రివిధ దళాల కోసం రక్షణ రంగానికి బడ్జెట్‌లో 10 శాతం కేటాయించడం జరిగింది. నిజానికి ఈ కేటాయింపు ద్వారా రక్షణ రంగంలో ఉన్న వివిధ దళాల సైనికుల జీత భత్యాలు, వారి సంక్షేమానికి ఉపయోగిస్తే కొనుగోలు శక్తి పెరిగి ఆర్థిక వ్యవస్థకు లాభం జరిగేది. కాని ఈ కేటాయింపుతో ఆయుధ పాటవాన్ని పెంచుకోవడం, యుద్ధ పరికరాల కొనుగోలుకు ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యతనిస్తున్నాయి. దేశ జనాభా సంక్షేమానికి కేటాయించిన మొత్తం కన్నా అధికంగా రక్షణ రంగ కేటాయింపులపై భవిష్యత్తులోనైనా ఆలోచించాలి. పొరుగు దేశాలతో మిత్ర ధర్మాన్ని పాటిస్తూ సార్వభౌమాధికార పరిరక్షణలో తగిన జాగ్రత్తలు వహిస్తే సంరక్షణ కన్నా సంక్షేమానికి ఎక్కువ నిధులు కేటాయించుకోవచ్చు.

విద్యా, వైద్య, మౌలిక రంగాలలో బడ్జెట్ కేటాయింపులు నామ మాత్రపు పెంపుదలలే. దేశ మానవ వనరుల నైపుణ్యానికి, శిక్షణా కేంద్రాల ఏర్పాటు ప్రకటన తప్పా విద్యాలయాల, [illegible] ఏర్పాట్లపై స్పష్టత లేదు. దాదాపుగా ఐదు దశాబ్దాల [illegible] కొఠారి కమిషన్ మొదలుకొని ఇటీవలి కమిషన్‌లు సూ[illegible] విద్యా రంగానికి బడ్జెట్‌లో 6 శాతం కేటాయింపు [illegible] మిగిలింది. ఈ బడ్జెట్‌లో కూడా నామమాత్రంగా[illegible] ఉన్నాయి. వైద్య రంగంలో డయాలసిస్ సెంటర్లు, [illegible] ఏర్పాట్లకు ప్రయత్నించడం ముదావహమైనా, ప్రాథమి[illegible] బలోపేతం ప్రజా రోగ్యంలో కీలకమైన వైద్యుల, వైద్యా[illegible] తగిన ప్రాధాన్యతే కల్పించలేదు. మౌలిక వసతుల [illegible] బడ్జెట్ ప్రభుత్వ నత్తనడకనే ప్రదర్శించింది. కాగా ఆ[illegible] కొత్త వ్యాపార వాణిజ్య రంగాలను ప్రోత్సహించే [illegible] రంగాలకు ఊతమిచ్చే దిశగా బడ్జెట్ సాగింది.

విదేశీ పెట్టుబడుల కోసం అర్రులు చాచిన [illegible] డిమాండ్లకు తలొగ్గే దిశగా సాగింది. రైతు రుణాల [illegible] కేటాయించని ప్రభుత్వం టాక్స్ హాలీడేస్‌ను, వంద[illegible] పన్ను మినహాయింపులతో పారిశ్రామిక వేత్తల ము[illegible] విధానమే ఈ బడ్జెట్ ప్రతి ఫలిస్తుంది. సేవల ప[illegible] సామాన్య మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తూ [illegible] లేనిది ఈ బడ్జెట్. పారిశ్రామిక, రియల్టర్ రంగాల[illegible] ఉంటూ మరొకవైపు వ్యవసాయ రంగ, గ్రామీ[illegible] పురోభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పడం నేతి బీరల[illegible]

(రచయిత అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలంగాణ [illegible])

ప్రవేశపెట్టిన బడ్జెట్ దశా, దిశా అంతా కార్పొరేట్లు, సంపన్నులకు మరింత ఊడిగం చేసేదిగా, ఇంకా రాయితీలు దోచిపెట్టేదిగా ఉంది. ఇంకోవైపు పేద, మధ్య తరగతి, కార్మిక వర్గంపై ఆర్థిక భారాల దాడిని ఎక్కు పెట్టింది. అంతని, ఇంతని అందరిని ఊరించి చివరకు సంపన్నులకు ఊడిగం చేసే బడ్జెట్ ఆవిష్కృతమైంది. రు. 19.78 లక్షల కోట్లతో 2016-17 బడ్జెట్‌ను జైట్లీ ప్రతిపాదించగా అందులో ప్రణాళికేతర పద్దు రు. 14.28 లక్షల కోట్లు కాగా ప్రణాళిక వ్యయం రు.5.50 లక్షల కోట్లుగా చూపించారు. రెవెన్యూ లోటు 3.54 లక్షల కోట్లు, ద్రవ్యలోటు రు. 5.33 లక్షల కోట్లు. ప్రాథమిక లోటు రు. 41 వేల కోట్లుగా అంచనా వేశారు. మోడీ అధికారంలోకి వచ్చింది మొదలు దేశాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తానని బీరాలు పలికాడు. ప్రపంచంతో సంబంధం లేకుండా డబుల్ డిజిటల్ గ్రోత్ సాధిస్తానని 'ఉత్తర కుమార' ప్రగల్భాలు పలికాడు. 11 శాతం వృద్ధిని ఆశిస్తే 7.6 శాతం సాధించడం గగనమైంది. తమ వైఫల్యాలను, అతి అంచనాలను కప్పిపుచ్చుకునేందుకు ఇప్పుడు ప్రపంచ మాంద్యం గురించి ఏకరువు పెట్టారు జైట్లీ. మందగమనం, కరువు వంటి ప్రతికూలతల మధ్య సాధించిందే ఎక్కువన్నట్లు సమర్థించుకున్నారు. ద్రవ్యోల్బణాన్ని 9 శాతం నుంచి 5.4 శాతం తగ్గించామన్నారు ఆర్థిక మంత్రి. ద్రవ్యోల్బణం కాగితాలపై తగ్గింది మినహా వాస్తవంలో కాదు. బియ్యం, ఉప్పు, పప్పు, ఉల్లిపాయ, పాలు, కూరగాయలు ఒకటేమిటి మొత్తం నిత్యావసర వస్తువుల ధరలు తగ్గకపోగా ఇంకా ఇంకా పెరుగుతూ, సగటు జీవుల బతుకులను కకావికలం చేస్తున్నాయి. నిత్యావసరాల కోసం నిత్యం మార్కెట్‌కు వెళ్లే ప్రజలను అడిగితే వారి భాషలో ధరల పెరుగుదల గురించి చక్కగా చెబుతారు. జైట్లీ ద్రవ్యోల్బణ తగ్గుదలలో డొల్లతనం గురించి ప్రపంచ వ్యాప్తంగా మాంద్యం నెలకొన్నప్పుడు దాని బారి నుండి తప్పించుకునే ఆర్థిక వ్యూహం ఏది? ప్రజల తలసరి ఆదాయాలు పెంచి వారి కొనుగోలు శక్తిని పెంచే చర్యలు తీసుకోవాలి. జైట్లీ బడ్జెట్ ఆ దిశగా దృష్టి సారించలేదు. దీన్ని బట్టి ఇది సామాన్య జనం బడ్జెట్ కాదని, సంపన్నులను మరింత సంపన్నులను చేసే బడ్జెట్ అని తెలిసిపోతుంది. వ్యవసాయ సంక్షోభం, రైతుల ఆత్మహత్యలు, పారిశ్రామిక ఉత్పత్తిలో క్షీణత, నిరుద్యోగం, పేదరికం లాంటి ప్రధాన సవాళ్లను ఎదుర్కొనే చర్యలు బడ్జెట్‌లో ఏ కోశానా లేవు. పైపెచ్చు ప్రపంచీకరణ విధానాల దూకుడు పెరగడంతో ఆయా రంగాలు మరింత కుదేలవుతాయి.

వ్యవసాయ రంగం : రైతాంగ ఆత్మహత్యలను నివారించేందుకు, వ్యవసాయ రంగ అభివృద్ధి, గిట్టుబాటు ధరల గురించి జైట్లీ తన బడ్జెట్‌లో ప్రస్తావించలేదు. పైగా రైతులను మరింత ఇబ్బందులకు గురిచేసేలా వ్యవసాయ సబ్సిడీలను కుదించారు. వీటిని నగదు బదిలీ పథకంతో ముడిపెట్టారు. వ్యవసాయ రంగానికి చేసిన కేటాయింపులు రు. 35 వేల కోట్లు మాత్రమే. వరుసగా కరువుల బారిన పడుతున్న రైతాంగానికి ఈ కేటాయింపులు ఏమాత్రం సరిపోవు. దేశంలో ఇప్పటికి 54 శాతం సాగు భూమికి నీటి వసతి కల్పించలేని దుస్థితిలో ఉన్నామని ప్రకటించిన ఆర్థిక మంత్రి రానున్న కాలంలో 28.6 లక్షల హెక్టార్ల భూమికి అదనంగా నీటి వసతి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు. కాని ఎప్పటిలోగా ఈ లక్ష్యాన్ని సాధించదలచుకున్నారు, అందుకు వెచ్చించే నిధులు ఎంత అన్నది మాత్రం స్పష్టం చేయలేదు. అసంపూర్తిగా ఉన్న భారీ, మధ్యతరహా నీటి ప్రాజెక్టులు పూర్తి చేయడానికి రు. 2.6 లక్షల కోట్లు అవసరం అని అంచనా వేసి, 2017 ఏప్రిల్ 1 నాటికి 39 పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడం ల క్ష్యంగా పెట్టుకున్నారు. కానీ దానికి అవసరమైన కేటాయింపుల విషయంలో నీళ్లు నమిలారు. రానున్న కాలంలో సాగునీటి రంగంలో ప్రైవేటీకరణ, యూజర్ చార్జీల మోత మోగనున్నదని చెప్పకనే చెప్పారు. రెండు సంవత్సరాలుగా వరుస కరువు బారినపడ్డ రైతాంగాన్ని ఆదుకునే పేరిట రుణాలపై వడ్డీ చెల్లింపులలో వెసులుబాటు కల్పించారే తప్ప వడ్డీ రద్దు చేయాలన్న ఆలోచన మోడీ ప్రభుత్వానికి తట్టలేదు. రైతాంగ ఆదాయాలను పెంచే 'శాంతాకుమార్ కమిటీ' సిఫార్సుల గురించి ప్రస్తావన లేదు. అలాగే 'స్వామినాథన్ కమిషన్' సిఫార్సుల మేరకు వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరలు కల్పించే విషయంలో బడ్జెట్ ప్రతిపాదనలు లేవు. పైగా వ్యవసాయోత్పత్తుల ఎగుమతుల్లో 100 శాతం విదేశీ పెట్టుబడులు రైతులకు మరింత నష్టాన్ని కలిగిస్తాయి. ఆహార రాయితీపై రు. 5 వేల కోట్లు, ఎరువుల సబ్సిడీపై రు.2 వేల కోట్లు కోత పడింది. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచారన్న మాట బూటకం. గ్రామీణాభివృద్ధిలో కీలకమైన వివిధ పథకాలకు, కేటాయింపులు దారుణంగా కోతకోసి ఈ మొత్తాలను స్వచ్ఛ భారత్ నిధికి తరలించారు. ఈ విషయం దాచి గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేశారన్న ప్రచారం చేశారు. దీనికి కార్పొరేట్, గోబెల్స్ ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా వత్తాసు పలికింది. కరుడుగట్టిన ప్రపంచీకరణ వాది మోడీకి ఒక్కసారిగా గ్రామీణ భారతంపై వల్లమాలిన ప్రేమ పుట్టుకొచ్చినట్లు వ్యాఖ్యానించింది. నేడు దేశ వ్యాప్తంగా కరువు ఉన్న నేపథ్యంలో ఉపాధి హామీ పథకానికి కనీసం 60 వేల కోట్లు కావాలి. కాని జైట్లీ 38,500 కోట్లు కేటాయించి, ఇదే గొప్ప అని చెప్పారు. గత సంవత్సరం బహిర్గతం చేసిన సామాజిక, ఆర్థిక, కుల గణన ప్రకారం భారతీయ గ్రామీణ కుటుంబాలలో ప్రధానంగా ఆదాయాన్ని సంపాదించే వ్యక్తి నెలకు 5 వేల కంటే తక్కువ ఆదాయం పొందుతున్నాడు. అలాగే 50 శాతం గ్రామీణ కుటుంబాలు రోజువారి శారీరక శ్రమ చేయడం ద్వారా జీవనం సాగిస్తున్నారు. ఇది గ్రామీణ జనాభాలో అత్యధికులు అతి తక్కువ ఆదాయాలతో జీవనం సాగిస్తున్నట్లు తెలుపుతుంది. దీన్ని బట్టి గ్రామీణ ఉపాధి పెంచి, ప్రజల తలసరి ఆదాయాలను పెంచాల్సిన ఆవశ్యకతను తెలియజేస్తుంది. ఈ దిశగా బడ్జెట్‌లో ఎటువంటి కేటాయింపులు, చర్యలు లేవు. ఎంతో మౌలికమైన ప్రాథమిక రంగాలైన వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి రంగాలు నిర్లక్ష్యానికి గురి కావడం దేశాభివృద్ధికి గొడ్డలి పెట్టు.

విద్యా రంగం : విద్యా రంగానికి కేటాయింపులు మరింత దారుణంగా ఉన్నాయి. పైకి స్వల్పంగా పెరుగుదల ఉన్నట్లు కనిపిస్తున్న ఈ రంగానికి జిడిపి (స్థూల జాతీయోత్పత్తి) శాతంతో చూసిన మొత్తం బడ్జెట్ శాతంలో చూసిన బడ్జెట్ కేటాయింపులు తగ్గిపోయాయి. అది జిడిపిలో 0.5 శాతంగాను, 2015-16 రెవెన్యూ వ్యయంలో 3.8 శాతంగాను ఉంది. అలాగే అది ఈ సంవత్సరం జిడిపిలో 0.48 శాతంగాను, బడ్జెట్ అంచనాల్లో 3.7 శాతంగాను ఉంది. కనీసం 7 శాతం విద్యా రంగానికి కేటాయించవలసి ఉన్నది.

ఆరోగ్య రంగం : ఆరోగ్యకరమైన భారతావనిని నిర్మించాలంటే జిడిపిలో 6 శాతం కేటాయింపులు ఉండాలనే అంశాన్ని దృష్టిలో పెట్టుకుంటే ఆరోగ్య బడ్జెట్ పెంపుదల 30-40 శాతం కేటాయించాలి. ప్రతి కుటుంబానికి రు. ఒక లక్ష ఆరోగ్య భీమా కల్పించడం, కిడ్నీ రోగులపై బడ్జెట్‌లో కేంద్రం ఉదారత చాటుకుంది. క్రమం తప్పకుండా డయాలసిస్ చేయించుకునే రోగులకు జాతీయ డయాలసిస్ సేవల కార్యక్రమాన్ని ప్రారంభించడం ముదువహం. అయితే ఇందులో సేవలకు గాను పిపిపి విధానం ద్వారా ప్రైవేట్ రంగానికి సహాయం చేయాలనే ఆత్రుత ఎక్కువగా ఇమిడి ఉంది. 'జన స్వాస్థ్య అభియాన్'కు చెందిన అమిత్‌సేన్ గుప్తా దీనిపై ఈ విధంగా వ్యాఖ్యానించారు. 'ఈ రెండు కార్యక్రమాల ద్వారా ఆరోగ్య సేవలను ప్రైవేట్ సంస్థలకు అందించాలని ప్రస్తుత ప్రభుత్వం

భావిస్తోంది.' అంటూ తాము మేనేజర్ పాత్రను మాత్రమే పోషిస్తామని వెల్లడించారు. ఆరోగ్య రంగంలో అత్యంత ప్రమాదకర నిర్ణయం 76 రకాల ప్రాణాధార మందులపై ప్రభుత్వం కస్టమ్స్ డ్యూటీ మినహాయింపును ఎత్తి వేయడం. దీని అర్థం విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ఈ 76 రకాల ప్రాణాధార మందుల ధరలు పెరిగిపోతాయి. సుమారు ధరలు 20 శాతానికి పైగా పెరిగిపోతాయి. దీని కారణంగా వైద్య ఖర్చులు మరింత పెరిగి, కష్ట జీవుల బతుకులు మరింత భారంగా మారి, వారి ప్రాణాలు గాలిలో కలిసిపోతాయి. ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని కాపాడే బదులు, మనిషి రోగాన్నే పెట్టుబడిగా మార్చి, ఆ లాభాలు కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలనుకోవడం అత్యంత అమానుషం.

సబ్సిడీలకు కోత : ఆహారం, ఎరువులు, పెట్రోలియం ఉత్పత్తులపై ఇప్పటి వరకు ఇస్తున్న సబ్సిడీలపై ప్రభుత్వం 4 శాతం కోత విధించింది. 2016 - 17 ఈ బడ్జెట్‌లో వీటి సబ్సిడీల కేటాయింపును రు. 2.31 లక్షల కోట్లకు పరిమితం చేసింది. ఇది గతేడాది కంటే కొంచెం తక్కువ. ఆహారంపై గత ఏడాదితో పోలిస్తే సుమారు రు. 5 వేల కోట్ల కోత విధించింది. ఎరువులపై రు. 2,437 కోట్లు, పెట్రోలియంపై సుమారు రు. 3 వేల కోట్లు కోత పెట్టింది. ఏ విధంగా చూసుకున్న నిత్యావసరాల సబ్సిడీలపై విధించిన కోత కాస్తంత కలవరానికి గురి చేయనుంది.

అణగారిన ప్రజల సంక్షేమంపై కోతలు : అణగారిన ప్రజల సంక్షేమం కోసం 1979-80 సంవత్సరం నుంచి ఎస్‌సి, ఎస్‌టిలకు ప్రత్యేక ఉప ప్రణాళికను అమలు చేస్తున్నారు. ఈ వర్గాలకు బడ్జెట్ కేటాయింపులు ప్రత్యేకంగా పేర్కొనాలి. నిబంధనల ప్రకారం ప్రణాళిక బడ్జెట్ మొత్తంలో ఎస్‌సిలకు 16.6 శాతం, ఎస్‌టిలకు 8.6 శాతం చొప్పున కేటాయింపులు జరగాలి. అయితే జైట్లీ గారి రు. 5,50,010 కోట్ల ప్రణాళిక పద్దులో ఎస్‌సిలకు 7.06 శాతం, ఎస్‌టిలకు 4.36 శాతం మాత్రమే కేటాయించి చేతులు దులుపుకున్నారు. నిబంధనల ప్రకారం ఈ రెండు వర్గాలకు ఈ ఏడాది రు. 1,38,603 కోట్లు చట్టబద్ధంగా కేటాయించాల్సి ఉండగా, కేవలం రు. 62,838 కోట్లే కేటాయించారు. విచారకరమైన విషయమేమంటే మహిళ, శిశు సంక్షేమానికి గత సంవత్సరపు కేటాయింపు రు. 17,768 కోట్లు కేటాయించారు. ఈసారి దాన్ని తగ్గించి రు. 14,258 కోట్లు కేటాయించడం జరిగింది. ఇక మైనారిటీల అభివృద్ధి విషయంలో ప్రణాళికా కేటాయింపు గత ఏడాది రు. 1,232 కోట్లు. ఈ ఏడాది కుదించి రు. 992 కోట్లు కేటాయించారు.

వేతన జీవులపై భారం : ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఉప సంహరణపై పన్ను వేయాలన్న బిజెపి సర్కార్ ప్రతిపాదన దుర్మార్గమైనది. 25-30 సంవత్సరాల పాటు ఉద్యోగులు, కార్మికులు నిరంతరాయంగా చేసిన శ్రమ ఫలంపై పన్ను వేయడం అమానుషం. వాస్తవానికి అసలుపైనే కాదు వడ్డీపైన కూడా పన్ను వేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి లేదు. ఉద్యోగులు, కార్మికులు తమ భవిష్యత్తు అవసరాలకు దాచుకున్న మొత్తాన్ని సొంత ఇంటి కల సాకారం కోసమో, పిల్లల పెళ్లిళ్ల కోసమో, ఆరోగ్య సమస్యల కోసమో ఖర్చు చేసుకుంటారు. ఈ మొత్తాలపై పన్ను వేయడమంటే ఈ వర్గాలకు ఉన్న కొద్దిపాటి సదుపాయం చిదిమి వేయడమే. ఇప్పటికే 2004 సెప్టెంబర్ 1 తర్వాత ఉద్యోగాల్లో చేరిన వారికి పింఛన్ లేకుండా చేశారు. కానీ కేవలం 5 సంవత్సరాల చట్ట సభల్లో వెలగబెట్టిన ప్రజా ప్రతినిధులకు మాత్రం జీవితాంతం పింఛన్ ఇస్తున్నారు. ఈ ద్వంద నీతిని ప్రజలు అర్థం చేసుకోవాలి. ఏమైనా ఈ పన్నుపై ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తడంతో ఈ ప్రతిపాదనను కేంద్రం ఉపసంహరించుకుంది. ప్రభుత్వ ఉద్యోగులకు మార్చ్ నెల వస్తుంటే గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. భారీ మొత్తంలో చెల్లించాల్సిన ఆదాయ పన్ను చూసి హడలిపోతున్నారు. రు. 2.5 లక్షల పైన వార్షిక ఆదాయం ఉన్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఆదాయ పన్ను పరిధిలోకి వస్తారు. కొద్దిపాటి సర్వీసు ఉన్న అటెండర్ [illegible] సైతం ఆదాయ పన్ను చెల్లించాల్సి వస్తుంది. వాస్తవానికి 1[illegible] పనిచేస్తున్నా రెండు నెలల వేతనం పన్నులకే కట్టాల్సి [illegible] వాపోతున్నారు. సరాసరి నెలకు రు. 80 వేలు నెలవారీ [illegible] ఓ జిల్లా స్థాయి అధికారి రు. 1.30 లక్షలు ఆదాయ [illegible] వస్తుంది. ఈ స్లాబులో ఈ బడ్జెట్‌లో మార్పు ఏమీ లేక [illegible] కారణం. ఈ విధంగా ఈ చేత్తో ఇచ్చి, ఆ చేత్తో లా[illegible] కాదా? ఇలా ఈ పన్ను పోటు విధానంతో సామాన [illegible] ప్రజానీకానికి ఒరిగిందేమీ లేదు.

బడా బాబులకు పది లక్షల కోట్ల రాయితీలు : పన్ను [illegible] బడా కార్పొరేట్ దిగ్గజాలకు వివిధ రకాల మినహాయింపు[illegible] రిబేట్లు ఇవ్వడం మూలంగా 2015-16లో ప్రభుత్వ[illegible] కోట్ల సంస్థాగత పన్ను ఆదాయాన్ని కోల్పోయింది [illegible] గతేడాది కంటే ఈ ఏడాది రు. 56.779 కోట్లు [illegible] అదనంగా పారు బకాయిల ముద్ద పేరు మాటున [illegible] కోట్లు బడా కార్పొరేట్ల పరమయ్యాయి. ఇందులో [illegible] బ్యాంకింగ్ నిరర్ధక ఆస్థులే. అంటే కార్పొరేట్ గద్దలు [illegible] ఎలా పీక్కు తింటున్నాయో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వ[illegible] కట్టాల్సిన పన్నులు, నిరర్థక ఆస్తులు కలిపి అక్షరాలా [illegible] రూపాయల హార్డ్ క్యాష్ భారత కార్పొరేట్ కంపెనీ[illegible] (మాల్యా లాంటి ఘనులు) సరదాల పాలయ్యారు

ఆదాయం పన్ను, ఎక్సైజ్, కస్టమ్స్ సుంకాల [illegible] కట్టాల్సిన సొమ్ములో కార్పొరేట్ సంస్థలు సగటున ప్రతి [illegible] కోట్లు, ప్రతి రోజు కనీసం రు. 1600 కోట్ల చొప్పున [illegible] వివిధ రకాల ప్రోత్సహకాలు, రాయితీల రూపంలో కార్పొరేట్[illegible] మినహాయించిన పన్నుల అంచనా మొత్తాన్ని 2005-0[illegible] చేస్తూ వస్తున్నారు. ఈ పదకొండేళ్ల కాలంలో పన్ను [illegible] ఏకంగా రు. 48 లక్షల కోట్ల రూపాయలు కార్పొరేట్ [illegible] ఇదే మొత్తంతో యావత్ భారతావనిలోని పిల్లలందరికీ [illegible] ప్రభుత్వ రంగంలో పూర్తిస్థాయి ఉచిత విద్య [illegible] భారతీయులందరికీ ప్రపంచ స్థాయి ఆరోగ్య [illegible] దేశమంతటా రహదారులు వేయవచ్చు. అన్నిటి[illegible] అన్నార్తులందరికీ రాయితీ ధరలతో ఆహారాన్ని అందిం[illegible] కంపెనీలకు ప్రభుత్వం ఎంతగా దాసోహమైందం[illegible] చెల్లించాల్సిన పన్ను రేటు 32.45 శాతం ఉంటే 2014 [illegible] కంపెనీలు సగటున కేవలం 24.67 శాతం చొప్పున [illegible] మోతుబడి కంపెనీలయితే ఈ సగటు కన్న ఇంకా త[illegible] చట్టంలోని లొసుగులే దీనికి ప్రధాన కారణం. ఇలా [illegible] ప్రభుత్వం తరించి పోతుంది. ఇది ఇలా ఉంటే అను[illegible] రక్షణ రంగానికి ఈ బడ్జెట్‌లో 10 శాతం మేరకు కేటా[illegible] (రు. 2.58 లక్షల కోట్లు) ఇన్ని లొసుగులుంటే ఈ దేశ[illegible] ఎలా బాగుపడుతుంది. రోజులు గడుస్తున్న కొద్దీ దేశ ప్ర[illegible] అంతర్యం అర్థమవుతోంది. త్వరలో జరగనున్న ఐదు రా[illegible] దృష్టిలో పెట్టుకుని 'సామాన్యులకు అర్థం కాని అంకె[illegible] ఏమి లేదు. ఉపాధి లేమి, ద్రవ్యోల్బణం, పేదరికం [illegible] సమస్యలకు పరిష్కారం చూపడంలో బడ్జెట్ విఫలమైంది. [illegible] మరోమారు వంచనకు గురైనారు. బడ్జెట్ కేటాయింపు[illegible] సర్కార్ సంపన్న సేవా తత్పరత మరోమారు తేటతెల్లమ[illegible] 'ఫెయిర్ అండ్ లవ్లీ వాడిన' సంతూర్ కార్పొరేట్ సుందరి [illegible]

(రచయిత అర్థిక శాస్త్ర విద్యార్థి, సామాజిక విశ్లే[illegible])

చేతల దాకా రాని మాటల, అంకెల కుప్పలు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రవేశపెట్టిన మూడో బడ్జెట్‌లో వాగ్దానాల, భారీ అంకెల వెనుక దాగిన వాస్తవ ప్రాధాన్యతల, అప్పుల వ్యవహారాన్ని వివరిస్తున్నారు ఎన్. వేణుగోపాల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజా ఉద్యమపు మౌలిక లక్ష్యాల సాధనను విస్మరిస్తున్నదనీ, పాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల లాగనే కార్పొరేట్లకు, సంపన్నులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ, ప్రజలను భ్రమల్లో ముంచడానికి అభివృద్ధి-సంక్షేమం అని గంభీరమైన మాటలు మాత్రం చెపుతున్నదనీ ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ మార్చ్ 14న ప్రవేశపెట్టిన 2016-17 వార్షిక బడ్జెట్ మరొకసారి స్పష్టం చేస్తున్నది. కేవలం మాటలతో, భారీ నిధుల కేటాయింపుల ప్రకటనలతో మోసపోకుండా, 'మనవాళ్లు ఏం చేసినా సరైనదే' అనే మితిమీరిన తెలంగాణ అభిమాన, ఉద్వేగాలకు లోను కాకుండా, బడ్జెట్ ను వాస్తవికంగా, విమర్శనాత్మకంగా, తెలంగాణ ఉద్యమ లక్ష్యాలే గీటురాయిగా పరిశీలించవలసి ఉంది.

ఈ సంవత్సరపు బడ్జెట్ ప్రకటనల్లోకి వెళ్లేముందు అసలు బడ్జెట్ తయారీలో ఇమిడి ఉన్న గందరగోళం, మాయాజాలం, లొసుగుల గురించి కొంత తెలుసుకోవలసి ఉంది. బడ్జెట్ అనేది రానున్న సంవత్సరంలో ప్రభుత్వానికి ఎక్కడెక్కడి నుంచి ఎంత ఆదాయం వస్తుంది, ఆ ఆదాయాన్ని ఎక్కడెక్కడ ఎలా ఖర్చు పెట్టనున్నారు అనే అంచనాలు చెప్పే పత్రం. నిజానికి ఆదాయ వనరులలో అత్యధికం తెలిసినవే గనుక, ఆ ఆదాయాన్ని ప్రజావసరాల కోసమే ఖర్చు పెట్టాలి గనుక బడ్జెట్ ను సులభంగా చెప్పవచ్చు. ప్రజలందరికీ అర్థమయేటట్టు చెప్పవచ్చు. కాని పాలకవర్గాలూ అధికారవర్గాలూ ఆర్థికశాస్త్రవేత్తలూ కలిసి బడ్జెట్ అనేదాన్ని సాధారణ విద్యావంతులకు కూడ అర్థం కాని బ్రహ్మపదార్థంగా తయారుచేసి పెట్టారు. ఆర్థిక శాస్త్ర పరిభాషను ఆధునిక సంస్కృతంగా మార్చివేశారు. ఈ మాయాజాలపు గందరగోళం ప్రధానంగా నాలుగు రకాల అంకెల గారడీల ద్వారా జరుగుతుంది.

ఒకటి, ఆదాయాన్నీ వ్యయాన్నీ కూడ రెవెన్యూ, కాపిటల్ అనే రెండు పద్దుల కింద విభజిస్తారు. అసలు రెవెన్యూ అంటే అర్థం ఆదాయమే. కాని ఇక్కడ ఈ సంవత్సరపు అనే అర్థంలో ఆ మాటను వాడతారు. కాపిటల్ అంటే దీర్ఘకాలికంగా ఆదాయాన్నిచ్చే భారీ పథకాల మీద పెట్టే ఖర్చు, దీర్ఘకాలం తిరిగిచెల్లింపులు చేయవలసిన రుణాల ద్వారా రాబడి వంటివి. ఒక నీటి పారుదల ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే ఖర్చు కాపిటల్ ఖాతాలోనూ, ఆ ప్రాజెక్టును నిర్వహించడానికి అయ్యే జీతభత్యాల ఖర్చును రెవెన్యూ ఖాతాలోనూ చూపుతారు. ఒక పాఠశాల భవనం కట్టడానికి అయ్యే ఖర్చును కాపిటల్ ఖాతాలోనూ, ఉపాధ్యాయుల జీతభత్యాలను రెవెన్యూ ఖాతాలోనూ చూపుతారు. అయితే చాల సందర్భాలలో ఈ విభజన విస్పష్టంగా చేయడం కుదరదు. ఆనాడు అధికారంలో ఉన్న ప్రభుత్వం తాను ప్రజల సుస్థిర అభివృద్ధికి చాల చేస్తున్నానని చెప్పుకోదలచుకుంటే కాపిటల్ ఖాతాలో ఎక్కువ పద్దులు చేరుస్తుంది. ప్రజల సంక్షేమం, తక్షణ సదుపాయాల కల్పనే తనకు ముఖ్యమని చెప్పుకోదలచే ప్రభుత్వం రెవెన్యూ ఖాతాలోకి ఎక్కువ పద్దులు చేరుస్తుంది. కాపిటల్ ఖాతాలో చూపిన రుణాల నిధులను రెవెన్యూ ఖాతాలో కూడ ఖర్చు పెట్టడం జరుగుతుంది గనుక ఈ విభజన అర్థరహితమే అవుతుంది. అలాగే వ్యయాన్ని ప్రణాళికా వ్యయం, ప్రణాళికేతర వ్యయం అని విభజించే సంప్రదాయం కూడ ఉంది గాని ఇక్కడ కూడ పై వాదనే వర్తిస్తుంది.

రెండు, బడ్జెట్ లో లోటు/మిగులు గురించి అనవసరమైన చర్చ చాల చేసి అసలు విషయాల మీదినుంచి దృష్టి తప్పించడానికి చాల ప్రయత్నం జరుగుతుంది. ఆదాయానికి తగినట్టుగా వ్యయం ఉండాలనేది సాంప్రదాయిక వివేకం కాగా, అప్పు చేసి వ్యయం పెంచినా, భవిష్యత్తులో అదనపు ఆదాయానికి అవకాశం ఇచ్చేలా ఆ వ్యయం ఉండాలని, అందువల్ల విజ్ఞతతో ఖర్చు పెడితే లోటు బడ్జెట్లయినా మంచివేనని ఒక అర్థశాస్త్ర ధోరణి వాదిస్తుంది. ఈ వాదనను కూడ దాటి, బడ్జెట్ లోటును ఒక పరిమితి దాటనీయగూడదని, ఆదాయం పెంచుకోవాలని, లేదా ఖర్చు తగ్గించుకోవాలని ప్రపంచీకరణ శక్తులు బోధిస్తున్నాయి. ఆదాయం పెంచుకోవడమంటే దేశీయ మార్కెట్ ను పక్కన పెట్టి అయినా సరే, ఎగుమతి-ఆధారిత ఉత్పత్తి సాగించాలని అర్థం. ఖర్చు తగ్గించుకోవడమంటే స్థానిక ప్రజల సంక్షేమ వ్యయాన్ని, ముఖ్యంగా విద్యా, వైద్య, ఆరోగ్య, రవాణా వంటి రంగాలనుంచి ప్రభుత్వం తప్పుకోవాలని అర్థం. ఈ క్రమంలోనే రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు (ఫిస్కల్ డెఫిసిట్), ప్రాథమిక లోటు (ప్రైమరీ డెఫిసిట్) అనే మూడు మాటలు ఉనికిలోకి వచ్చి బడ్జెట్ మాయాజాలాన్ని మరింత పెంచాయి. బడ్జెట్ లో ప్రస్తుత సంవత్సరంలో చేయనున్న అప్పులతో సహా మొత్తం ఆదాయానికీ, మొత్తం వ్యయానికీ మధ్య ఉండే తేడాను రెవెన్యూ లోటు/ మిగులు అంటారు. అప్పులు కాకుండా మొత్తం ఆదాయానికీ మొత్తం వ్యయానికీ మధ్య ఉండే తేడాను ద్రవ్యలోటు అంటారు. ఈ అంకె ఈ సంవత్సరంలో ప్రభుత్వం ఆదాయం కన్న ఎంత ఎక్కువ ఖర్చు పెడుతున్నదో, అంటే ఎంత అప్పు చేయవలసి ఉంటుందో చెపుతుంది. ఈ ద్రవ్య లోటు నుంచి పాత రుణాల మీద వడ్డీ చెల్లింపులను మినహాయిస్తే వచ్చే అంకెను ప్రాథమిక లోటు అంటారు. ఖర్చులు తక్కువగా చూపించి రెవెన్యూ మిగులు ఉన్నట్టు భ్రమ కల్పిస్తూ, అంతకంతకూ ఎక్కువగా అప్పులు చేస్తూ ద్రవ్య లోటు, ప్రాథమిక లోటు పెరుగుతున్నట్టు చూపడం ఇటీవల కాలంలో ప్రభుత్వాలకు అలవాటయింది. ద్రవ్యలోటు పెరగడమంటే అప్పు పెరగడమే గనుక దాన్ని నియంత్రించుకోవాలని ఈ పాలకవర్గాలు తమకు తామే 2003లో ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజిమెంట్ చట్టం తెచ్చుకుని దాన్ని పాటించకుండా సాగదీస్తున్నాయి.

మూడు, బడ్జెట్ అంకెల గారడీలో మరొక ముఖ్యమైన పద్ధతి అంకెలకు విశ్వసనీయత లేకపోవడం, చెపుతున్న అంకెలకు కట్టుబడి ఉండాలని ప్రభుత్వాలు అనుకోకపోవడం. ఏ సంవత్సరం బడ్జెట్ లోనైనా

మూడు రకాల అంకెలుంటాయి. ఒకటి రానున్న సంవత్సరపు బడ్జెట్ అంచనా అంకెలు (బడ్జెట్ ఎస్టిమేట్స్), రెండు, నడుస్తున్న సంవత్సరానికి గత సంవత్సరం ప్రకటించిన అంచనాలను సవరించిన అంచనా అంకెలు (రివైజ్డ్ ఎస్టిమేట్స్), మూడు, గడిచిపోయిన సంవత్సరానికి నిర్ధారణ అయిన వాస్తవ గణాంకాలు (యాక్చువల్స్). అంటే 2016-17 బడ్జెట్ లో 2016-17 బడ్జెట్ ఎస్టిమేట్స్, 2015-16 రివైజ్డ్ ఎస్టిమేట్స్, 2014-15 యాక్చువల్స్ ఉంటాయి. ప్రస్తుతం కేటాయింపులుగా చెపుతున్న నిధులు నిజంగా కేటాయింపు జరిగాయా లేదా మూడో సంవత్సరానికి గాని వాస్తవంగా తెలియని స్థితి ఉంటుందన్నమాట. ఇప్పుడు ప్రకటించే అంకె బర్రెను చెరువులో నిలబెట్టి కొమ్ములు చూపి చేసే బేరం లాంటిదే. కొమ్ముల పరిణామానికీ ఆ బర్రె ఇవ్వబోయే పాలకూ సంబంధం లేదు. ఇప్పుడు పది లీటర్ల పాలు ఇస్తుందని చెప్పిన బర్రె అనుకున్నంతగా ఇవ్వలేదని, కనుక ఆరో ఏడో లీటర్లు ఇచ్చి ఉంటుందని వచ్చే సంవత్సరం సవరించవచ్చు. అంతకూడ ఇవ్వలేదని ఆ తర్వాత సంవత్సరం మరొక అంకె చెప్పవచ్చు. కాని ఇవాళ భారీ కొమ్ములు చూపి ప్రచారసాధనాలలో హోరెత్తించి, ప్రజలను భ్రమల్లో ముంచవచ్చు. ప్రకటిస్తున్న భారీ కేటాయింపులు ప్రచారసాధనాలలో పతాకశీర్షికలకు ఎక్కి ప్రజాసమూహాలను మాయ చేస్తాయి, సంవత్సరం తర్వాత, రెండు సంవత్సరాల తర్వాత మారిన, విపరీతంగా తగ్గిపోయిన అంకెలు కేవలం ఒకరిద్దరు పరిశోధకుల దృష్టిని మాత్రమే ఆకర్షిస్తాయి. ఈ మాయకే మరొక ముఖం కొన్ని పద్దులలో ముందు చెప్పిన అంకెలో సగం కూడ ఖర్చు కాకపోగా, మరికొన్ని పద్దులలో మాత్రం చెప్పిన అంకె కంటె చాల ఎక్కువ ఖర్చు అవుతుంది. మరోమాటల్లో చెప్పాలంటే, ప్రజలకు అవసరమైన రంగాల కేటాయింపులు కోతలకు గురవుతాయి, పాలకులకు అవసరమైన రంగాల కేటాయింపుల కన్న ఎక్కువ నిధులు విడుదలవుతాయి.

నాలుగు, ఎక్కువో తక్కువో కేటాయింపులు కూడ నేరుగా మామూలు ప్రజలకు అర్థమయ్యేట్టుగా ఉండవు. వాటిని అటు రెవెన్యూ ఖాతా కిందనో, ఇటు కాపిటల్ ఖాతా కిందనో లేదా ప్రణాళికా వ్యయంగానో, ప్రణాళికేతర వ్యయంగానో, చూపిస్తారు. అసలు ఈ పేర్లే సాధారణ ప్రజలకు, చదువుకున్న వారికి కూడ ఇబ్బందికరంగా ఉంటాయి. రెవెన్యూ ఖాతా ఖర్చులను మళ్లీ ఆయా శాఖలకింద నేరుగా కాక, సాధారణ సేవలు, ఆర్థిక సేవలు, సామాజిక సేవలు అనే విభాగాల కింద చూపిస్తారు. కాపిటల్ ఖాతా ఖర్చులను భిన్నమైన పద్దులలో, పేర్లతో చూపుతారు. మొత్తం మీద కేటాయింపులలో ఆ శాఖలలో పనిచేసే సిబ్బంది జీతభత్యాలు, భవనాల, వాహనాల నిర్వహణ వ్యయాలు వగైరా అన్నీ ఉంటాయి గనుక అవి పోగా, ప్రజల అభివృద్ధి, సంక్షేమ అవసరాలకు ఎంత దక్కుతుందో సులభంగా తెలిసే పరిస్థితి ఉండదు.

బడ్జెట్ తయారీలో ఉన్న ఈ నాలుగు మాయలలో తొలగించదగిన, తగ్గించదగిన వాటిని కూడ తెలంగాణ ప్రభుత్వం అమలు లోకి తేవడం లేదు. ఉద్యమ లక్ష్యాలకు, ఉద్యమంలో పాల్గొన్న ప్రజల ఆశలకూ కోరికలకూ అనుగుణంగా బడ్జెట్ రూపకల్పనను మార్చవలసిన ప్రభుత్వం, గత ఆంధ్రప్రదేశ్ లో తయారయిన పద్ధతిలోనే, అలవాటయిన పద్ధతిలోనే బడ్జెట్ ను తయారు చేస్తున్నది. అందువల్ల అసలు బడ్జెట్ రూపకల్పననే మౌలికంగా ప్రశ్నించవలసి ఉంది. అయితే, తెలంగాణ ప్రభుత్వం కూడ భారత ఆర్థిక వ్యవస్థకు అలవాటయిన పద్ధతులలోనే పనిచేయవలసి ఉంటుంది గనుక, ఆ అధికారవర్గమే ఈ పత్రాలను తయారుచేస్తుంది గనుక ఆ మౌలిక ప్రశ్నను పక్కన పెట్టవచ్చు. కాని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరుకున్న, ఉద్యమించిన, త్యాగాలు చేసిన ప్రజలు రాష్ట్ర ఏర్పాటు వల్ల తమకు ఏ ఫలాలు దక్కుతాయనుకున్నారు, ప్రస్తుత బడ్జెట్ ఆ దిశలో ఎక్కైనా అడుగు వేసిందా చూడవలసి ఉంటుంది.

తెలంగాణ ఉద్యమ క్రమం అంతటిలోనూ వ్యవసాయాభివృద్ధి, పారిశ్రామికాభివృద్ధిలో, విద్యారంగంలో, ఉద్యోగావకాశాలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణకు జరిగిన అన్యాయాల గురించి విస్తృత చర్చ జరిగింది. తెలంగాణ ప్రత్యేకరాష్ట్రం ఏర్పడితే ఆ అన్యాయాల సరిదిద్దడం జరుగుతుందనే ఆశ ప్రజలలో పెరిగినందువల్లనే ఉద్యమానికి విస్తృత మద్దతు దొరికింది. పాత అన్యాయాలను సమీక్షించడానికీ, సరిదిద్దడానికీ, కొత్త అన్యాయాలు జరగకుండా చూడడానికి బడ్జెట్ ఒక ముఖ్యమైన సాధనం. మొదటి బడ్జెట్ నాటికి పూర్తి ఆర్థిక సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం చేతుల్లో లేదు గనుక ఆ సంవత్సరపు బడ్జెట్ లెక్కలోకి తీసుకోనక్కరలేదు. కాని రెండో బడ్జెట్ నూ, దానికన్న ఎక్కువగా ప్రస్తుత మూడో బడ్జెట్ నూ తెలంగాణ ఉద్యమ ప్రమాణాల [illegible] పరిశీలించవలసి ఉంది.

రెండో బడ్జెట్ ఆడంబరంగా ఎన్నో అంకెలు ప్రకటించి [illegible] వాటిలో అవసరమైన రంగాలలో సగం కూడ నిజం కాలేదు. మొ[illegible] రు. 1,15;689 కోట్ల బడ్జెట్ ప్రకటించి ప్రస్తుతం దాన్ని రు. 1,10,[illegible] కోట్లకు సవరించారు. మొత్తం మీద చూస్తే తరుగుదల ఇలా 1[illegible] శాతం ఉండగా, వాస్తవంగా ప్రజావసర రంగాలలో, సంక్షేమ రంగాల ఈ తరుగుదల 30 శాతం దాకా కూడ ఉంది. వైద్య, ఆరోగ్య రంగాల 2015-16లో ప్రణాళికేతరంగా రు. 2472 కోట్లు, ప్రణాళికలో 2459 కోట్లు కేటాయించి, ఇప్పుడు వాటిని రు. 2234 కోట్లకు, 1924 కోట్లకు సవరించారు. విద్యా రంగానికి ప్రణాళికేతరంగా 7976 కోట్లు కేటాయించి, దాన్ని రు. 7252 కోట్లకు, ప్రణాళిక రు. 1078 కోట్లు కేటాయించి రు. 1014 కోట్లకు తగ్గించారు. దళి[illegible] ఆదివాసి సంక్షేమ కేటాయింపులను సబ్ ప్లాన్ కింద [illegible] చూపుతున్నప్పటికీ వాస్తవంగా ఆయా శాఖలలో ఖర్చు పెట్టినది ఎం[illegible] తక్కువో ప్రత్యేకంగా అధ్యయనం చేయవలసిందే. వెనుకబడిన తరగతు[illegible] సంక్షేమానికి 2015-16లో ప్రణాళికేతరంగా రు. 24[illegible] కో[illegible] కేటాయించి, రు. 226 కోట్లకు సవరించారు. ప్రణాళికలో రు. 19[illegible] కోట్లు కేటాయించి, ఇప్పుడు దాన్ని రు. 1690 కోట్లుగా సవరించారు. ఇలా ఒక్కొక్క రంగాన్నీ విడివిడిగా పరిశీలిస్తే అత్యంత [illegible] సందర్భాలలో కూడ ప్రభుత్వం తాను ప్రకటించిన కేటాయింపుల[illegible] తానే గౌరవించలేదని కనబడుతుంది.

గత కేటాయింపుల వాస్తవ వ్యయాలు ఇలా ఉండగా ఈ [illegible] కేటాయింపులు (దళితులకు రు. 7,122 కోట్లు, ఆదివాసులకు రు. 3,752 కోట్లు, వెనుకబడిన తరగతులకు రు. 2,538 కోట్లు) ఎంతవరకు అమలవుతాయో ఊహించవచ్చు. ఒకవేళ కేటాయించిన నిధుల [illegible] వాస్తవంగా ఖర్చు పెడతారని అనుకున్నా ఆయా వర్గాల జనాభాతో పోల్చిచూసినప్పుడు కేటాయింపులు ఎంత హాస్యాస్పదంగా ఉన్నాయో అర్థమవుతుంది.

ప్రజలకు తక్షణ ఉపశమనాలు, పాలకులకు ప్రచారం [illegible] ఇచ్చే ఈ సంక్షేమ కేటాయింపులను అలా ఉంచి, నిజంగా [illegible] ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడే, భవిష్యత్తులో మొత్తం [illegible] ఆదాయాన్ని పెంచగలిగే, ప్రజలందరి జీవన ప్రమాణాన్ని పెంచగలి[illegible] రంగాలలో ఎటువంటి కేటాయింపులు, నిర్మాణాలు జరగుతున్నాయి[illegible] మౌలిక ప్రశ్న. పాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు తెలంగాణలో కూ[illegible] ఎంతో కొంత సంక్షేమ పథకాల మీద కేటాయింపులు జరిపా[illegible] మౌలిక అభివృద్ధికి అవసరమైన కేటాయింపులలో తీవ్ర వివక్ష అన్యా[illegible]

చేశాయి. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వ కేటాయింపులు కూడ సంక్షేమం మీదనే దృష్టి పెడుతున్నాయా, మౌలిక ఆర్థికాభివృద్ధి మీద దృష్టి పెడుతున్నాయా సూక్ష్మంగా పరిశీలించవలసి ఉంది.

మన సమాజంలో అత్యధికులు వ్యవసాయ రంగం మీదనే ఆధారపడుతున్నారు గనుక వ్యవసాయాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఉండాలి. భూసంబంధాలలో అసమానతల తగ్గింపు, ఎక్కువ భూమిని సాగులోకి తేవడం, నీటి పారుదల సౌకర్యాల కల్పన ద్వారా రెండు పంటల, మూడు పంటల అవకాశం కల్పించి నికర భూమి పెరగకపోయినా, స్థూల భూమిని పెంచడం, విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు, రుణ, పరపతి సౌకర్యాలు, మార్కెటింగ్ సౌకర్యాలు, నిలువ సౌకర్యాలు, గిట్టుబాటు ధరలు, వ్యవసాయ సంక్షోభం నుంచి రైతులను ఆదుకునే చర్యలు వంటి ఎన్నో రంగాలలో ప్రభుత్వం ఇతోధిక జోక్యం చేసుకోవలసి ఉన్నది. ఆంధ్రప్రదేశ్ పాలనలో ఈ రంగాలలో అత్యధిక భాగం బహుళ జాతి సంస్థల, వడ్డీవ్యాపారుల, దళారీల చేతుల్లో చిక్కుకుపోయాయి. ఈ స్థితిలో కేవలం నీటిపారుదల రంగానికి భారీ కేటాయింపులు మినహా తాజా బడ్జెట్ వ్యవసాయాభివృద్ధికి గాని, వ్యవసాయ రంగ సంక్షోభాన్ని నివారించడానికి గాని చేసినదేమీ లేదు. నీటి పారుదల రంగానికి రు. 24,132 కోట్ల కేటాయింపు ఆ అంకె చూసి మురిసిపోవడానికే పనికివస్తుంది. ఆ కేటాయింపుల వాస్తవ ఫలితాలు ఎప్పటికొస్తాయి, ఆ నిధులలో కాంట్రాక్టర్ల పాలయ్యేవి ఎన్ని, నిజంగా ప్రజోపయోగకరంగా మారేవి ఎన్ని, గొలుసుకట్టు చెరువుల అభివృద్ధి నినాదం పక్కకు పోయి, భారీ, మధ్యతరహా నీటి పారుదల పథకాల మీద దృష్టి మరొక జల యజ్ఞం కానుందా వంటి ప్రశ్నలు మిగిలే ఉంటాయి.

తెలంగాణ ఉద్యమ నినాదాలలో నీళ్లు, నిధులతో పాటు ముఖ్యమైనది నియామకాలు. రెండు సంవత్సరాలుగా వర్షాలు లేకపోవడం వల్ల కొంత, ఏ నీటి పారుదల పథకమైనా వినియోగంలోకి వచ్చేసరికి కనీసం మూడు నాలుగు సంవత్సరాలు పడుతుంది గనుక కొంత నీళ్ల గురించి ఇప్పుడే మాట్లాడడానికి లేదు. నిధుల పంపిణీలో ఆంధ్రప్రదేశ్ గత చరిత్ర కన్న భిన్నంగా తెలంగాణ నిధులన్నీ తెలంగాణకే ఖర్చు పెట్టగలిగే అవకాశం వచ్చింది గాని, అవి తెలంగాణ ప్రజల ప్రయోజనాలకే, అవసరాల మేరకే వెచ్చిస్తున్నారా అనే ప్రశ్న అలాగే ఉండిపోయింది. ఇక తక్షణమే ఫలితాలు చూపగలిగినదీ, ప్రభుత్వం తలచుకుంటే గత ఆంధ్రప్రదేశ్ చరిత్రను తుడిచిపెట్టి, కొత్త చరిత్రను సృష్టించగలిగినదీ నియామకాల విషయంలో మాత్రమే. ప్రభుత్వ రంగంలో కొత్త పరిశ్రమల ఏర్పాటు, గత ప్రభుత్వాలు ఉద్దేశపూర్వకంగా మూసివేసిన పాత పరిశ్రమల, ప్రభుత్వరంగ సంస్థల పునరుద్ధరణ, రాష్ట్ర వ్యాప్తంగా, ముఖ్యంగా జిల్లా కేంద్రాలలో చిన్న తరహా, మధ్య తరగతి పరిశ్రమల ఏర్పాటుకు, స్వయం ఉపాధి కల్పనకు పథకాలు రచించి, అవసరమైన నిధులు కేటాయించి, అమలు చేయడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేయగలిగిన, చేయవలసిన పని. ఇంతకాలంగా తెలంగాణకు దక్కవలసిన ఉద్యోగాలు దక్కకపోవడం వల్లా, తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధి భూమిపుత్రుల ఉద్యోగకల్పనా లక్ష్యంగా సాగకపోవడం వల్లా తెలంగాణలో నిరుద్యోగం విపరీతంగా పెరిగింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష వెనుక ఉన్న బలమైన పునాదులలో నిరుద్యోగం కూడ ఒకటి. అందువల్ల నిరుద్యోగ సమస్య తీర్చడం, ఉద్యోగకల్పనా ప్రయత్నాలు చేయడం, హెచ్చు ఉద్యోగకల్పన అవకాశాలున్న కుటీర పరిశ్రమలు, చిన్నస్థాయి పరిశ్రమలు, మధ్య తరహా పరిశ్రమలు నెలకొనడానికి ప్రోత్సహించడం, ప్రభుత్వ రంగంలోనే భారీ పరిశ్రమలు నెలకొల్పడం తెలంగాణ ప్రభుత్వపు ప్రధాన లక్ష్యాలు కావాలి. కాని ప్రభుత్వం ఆ లక్ష్యాలను కనీసంగానైనా నెరవేర్చడానికి సిద్ధంగా లేదని ఈ బడ్జెట్ చూపుతున్నది. పాత ప్రభుత్వాల లాగనే సేవారంగం గురించీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం గురించీ, తక్కువ ఉద్యోగ కల్పన జరిగే అత్యాధునిక స్వయంచాలిత పరిశ్రమల గురించీ, ఉన్నతస్థాయి సాంకేతిక నైపుణ్యం అవసరమయ్యే (అంటే తెలంగాణేతరులకే ఎక్కువ ఉద్యోగ కల్పన జరిగే) పరిశ్రమల గురించీ ఆడంబరమైన ప్రగల్భాలు మినహా వాస్తవికంగా తెలంగాణ నిరుద్యోగుల, విద్యావంతుల నైపుణ్యాలకు తగిన పరిశ్రమల గురించి మాట మాత్రం కూడ లేదు. తెలంగాణ ఉద్యమ కాలంలో వెల్లువెత్తిన 'మూసివేసిన పరిశ్రమల పునరుద్ధరణ' నినాదానికి కనీస ప్రస్తావన కూడ లేదు.

ఇలా తప్పనిసరిగా ఉండవలసిన అంశాలు లేకపోవడం ఒక ఎత్తయితే, నిజంగా అమలవుతాయో కాదో తెలియని, ప్రజలను భ్రమల్లో ముంచే భారీ వాగ్దానాలు కుప్పలు తెప్పలుగా ఉండడం మరొక ఎత్తు. నీటి పారుదల సౌకర్యాల కల్పన అనేది అత్యవసరమైనదే గాని ఆ వాగ్దానాన్ని అమలులోకి తెస్తారా లేదా దశాబ్దాలకు గాని తేలే విషయం కాదు. రెండు లక్షల ఇళ్లు నిర్మించి ఇల్లులేని పేద, మధ్యతరగతి వర్గాలకు ఇస్తామన్నారు గాని ఆ పథకానికి రూపాయి కూడ కేటాయించలేదు గనుక అది ఏమవుతుందో తెలియదు. ప్రతి మనిషికీ తాగునీరు అందించే ఉదాత్త లక్ష్యంతో ప్రారంభమైన మిషన్ భగీరథ పథకం ఇప్పటికైతే పైపుల కంపెనీల మార్కెట్ పెరగడానికీ, లాభాలు దండుకోవడానికీ ఉపయోగపడుతున్నది గాని అది నిజంగా దాహార్తులైన ప్రజలకు నీరు అందిస్తుందా, ఎప్పటికి అందిస్తుంది ప్రశ్నలే. అయినా దానికి కూడ నిధుల కేటాయింపు జరగలేదు.

ఇలా ముఖ్యమైన పథకాలకే నిధుల కేటాయింపు జరగలేదేమని వచ్చిన ప్రశ్నలకు జవాబుగా వాటికి బడ్జెటేతర నిధుల సేకరణ జరుగుతుందని జవాబు వచ్చింది. నిజానికి బడ్జెట్ లో చెప్పకుండా, శాసనసభ అనుమతి పొందకుండా ఖజానాకు సేకరణ గాని, వ్యయం గాని చేయగూడదు. కాని స్వయంగా బడ్జెట్ లోనే ఎక్కడినుంచి తెస్తామో మీకు చెప్పబోం అనే కొత్త సంప్రదాయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. అంటే ఇప్పుడు బడ్జెట్ లో చెప్పని పన్నులను సంవత్సరం మధ్యలో విధించడమైనా జరగాలి. లేదా దేశీ, విదేశీ ద్రవ్యసంస్థల నుంచి అప్పులైనా చేయాలి.

ఇప్పటికే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రుణభారంలో తెలంగాణ వాటాగా రు. 61,170 కోట్లు రావడంతో తెలంగాణ దారుణమైన రుణభారంతో ప్రారంభమయింది. ఆ రుణభారం 2015-16 ఆర్థిక సంవత్సరానికి రు. 1,00,707 కోట్లుగా మారింది. ఈ సంవత్సరం రు. 23,113 కోట్లు రుణం చేయకతప్పదనే సూచనలతో ఈ రుణభారం మరింత పెరగనుంది.

ఈ విపరీతమైన రుణభారం ఎప్పటికైనా ప్రజాధనం నుంచి తీర్చవలసినదే గనుక ప్రజల మీద కొత్త పన్నుల భారం విధించడం ఇప్పుడు కాకపోయినా రేపైనా తప్పదు. దానికన్న ముఖ్యంగా ఈ రుణభారంలో విదేశీ ద్రవ్యసంస్థలు కేవలం అప్పు ఇచ్చి అసలు, వడ్డీ వసూలు చేసుకోవడం మాత్రమే కాక రాజకీయార్థిక విధానాలను శాసిస్తాయి. తాము చెప్పిన పద్ధతులలోనే పాలన సాగాలంటాయి. చంద్రబాబు నాయుడు పాలనాకాలంలో అలా ప్రపంచబ్యాంకు నిర్దేశిత రాజకీయార్థిక విధానాలు అమలైనందువల్లనే ప్రజలు ఆ ప్రభుత్వం మీద తమ ఆగ్రహం ప్రకటించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం కూడ ఆ ఆగ్రహంలో భాగమే. ఇవాళ ఆ ఉద్యమ ఫలితంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ అవే రాజకీయార్థిక విధానాలను ఎంచుకోవడం క్రూరమైన పరిహాసం.

(రచయిత వీక్షణం సంపాదకులు) వీ

మాల్దా హింస నిజానిజాలు

పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ఒక ఘటనను హిందువులపై ముస్లింల దాడిగా చిత్రిస్తున్న సంఘ పరివార్ ప్రచారాన్ని, అసలు వాస్తవాన్ని వివరిస్తున్నారు రాం పున్యానీ

మాల్దాహింస ఇది మత సంఘర్షణా, లేక కొందరంటున్నట్లు నేరచర్యా లేక అసాంఘిక శక్తుల హింసా? అనే మౌలిక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి.

హిందూ మహాసభ కార్యకర్త కమలేష్ త్రిపాఠీ మహ్మద్ ప్రవక్తపై చేసిన వ్యాఖ్యానాన్ని నిరసిస్తూ జనవరి 3న పెద్దసంఖ్యలో ముస్లింలు గుమిగూడారు. (ఆ తర్వాత హిందూ కమలేష్ త్రిపాఠీ తమవాడు కాదని ప్రకటించింది) ఉత్తర ప్రదేశ్ మంత్రి ఆజంఖాన్ ఆర్‌ఎస్‌ఎస్ మీద చేసిన అవమానకరమైన వ్యాఖ్యలకు వ్యతిరేకంగానే ప్రవక్తపై తాను అలా వ్యాఖ్యానించానని త్రిపాఠీ అన్నాడు.

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం, మీడియా అంచనాల ప్రకారం గుమిగూడిన వాళ్లు 30 వేల వరకుంటారంటే, బిజెపి అధికార ప్రతినిధి, టివిలో మాట్లాడుతూ సుమారు రెండున్నర లక్షల మంది ఉంటారన్నాడు. అల్లరిమూకలు రెచ్చగొట్టడంతో ప్రదర్శనకారులు పక్కనున్న పోలీస్‌స్టేషన్‌పై దాడి చేసి అక్కడున్న దొంగనోట్ల కేసుకు సంబంధించిన కాగితాలను, దొంగ రవాణా మందులకు సంబంధించిన రికార్డులను తగులబెట్టారు. ఎవరికీ చెప్పుకోదగ్గ గాయాలు కాలేదు. హిందువులకు వ్యతిరేకంగా ఎలాంటి హింస చోటుచేసుకోలేదు. ఇప్పుడిక పరిశీలకులు ఇది హింసా లేక మత సంఘర్షణా? అంటూ తలబద్దలు కొట్టుకుంటున్నారు. ఆ ప్రాంతంలో మైనారిటీగా వున్న హిందువులను భయభ్రాంతులను చేయడానికై పథకం ప్రకారం జరిపిన చర్యగా బిజెపి వాళ్లు భావిస్తున్నారు.

ఈ దుర్ఘటన పై అక్కడి రాజకీయ పక్షాలు మూడు బృందాలుగా విడిపోయారు.

1. మమతా బెనర్జీ ప్రభుత్వం ఈ ఘటనని శాంతిభద్రతల సమస్యగా-దొంగనోట్లు, అక్రమ డ్రగ్స్ రవాణాకు సంబంధించినదిగా భావిస్తుంది.

2. బి.జె.పి వర్గాలు గొంతెత్తి ఆ ప్రాంతాలలోని మైనారిటీ హిందువులపై ఆధిక్యత ప్రదర్శించే ఓ కుట్ర అంటున్నాయి.

3. లోక్‌సభ ఎన్నికల కంటే ముందు ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్లో జరిగినట్లు కాంగ్రెస్‌కు పట్టున్న ఆ ప్రాంతంలో బిజెపి, మమతా ప్రభుత్వం లోపాయకారీగా 'మ్యాచ్‌ఫిక్సింగ్' చేశాయని కాంగ్రెస్, సిపిఎంలు ఆరోపిస్తున్నాయి.

ఈ ఏడాదే బెంగాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగకుండా, కావాలనే మమత ప్రభుత్వం సంఘటన జరిగేట్లు చూసి ఇప్పుడు మొసలికన్నీరు కారుస్తుందని, చెపుతూ బి.జె.పి వర్గాలు దీన్నొక ఘర్షణగా చిత్రీకరించి ఓట్లు దండుకోవాలనే ధ్యాసలో ఉన్నాయి.

ఇది మతఘర్షణా, కాదా తెల్సుకోవడానికి 'మాల్దా చాప్టర్ ఆఫ్ ద అసోసియేషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ డెమోక్రటిక్ రైట్స్ (ఏపిడిఆర్) మరికొంత మంది స్థానికులతో కలిసి చేసిన నిజనిర్ధారణతో ఇది మామూలు హింసాయుత ఘటన'గా తేలింది.

ముస్లిమేతర ప్రాంతంలో పోలీస్‌ను చంపితే శాంతిభద్రతల [illegible] చూస్తారు. ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతంలో పోలీస్ స్టేషను నిప్పుపెడితే దానికి 'మతం' రంగు పులుముతారు. ఈ [illegible] దీర్ఘకాల ఫలితాన్ని కాలక్రమేణా చూడగలం [illegible] రాజకీయాలకిది ఒక పరీక్షా సమయంలాంటిది. ఈ సంఘటన జరి[illegible] వెంటనే బిజెపి, దాని మద్దతుదారులు సోషల్ మీడియా [illegible] దుర్ఘటనను ఎలుగెత్తి వ్యతిరేకించినవారు ఇప్పుడెందుకు మౌన[illegible] ఉన్నారని ప్రశ్నించడం మొదలుపెట్టారు. ఈ సంఘటన[illegible] ఎందుకు విప్పడం లేదని ఘాటైన పదాలతో ప్రశ్నించారు. [illegible] వాపస్ చేసే వాళ్లకేమైంది? ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తూ [illegible] మౌనం పాటిస్తున్నట్లు? సెక్యులరిస్టులు మౌనపాత్ర ఎందుకు' సో[illegible] మీడియాలో ఇలా ప్రశ్నల వర్షం కురిసింది.

"నీవు దీన్ని ఎందుకు ఖండించలేదనే' అరుపు కొత్తేమీ [illegible] 2002 ఫిబ్రవరి 27న గోద్రా ఘటన జరిగిన వెంటనే అనాటి ప్రధా[illegible] వాజ్‌పేయి మైనారిటీలు ఎందుకు ఆ సంఘటనను ఖండించలే[illegible] ప్రశ్నించారు. అప్పటికే మైనారిటీలు, హక్కుల సంఘాల [illegible] సంఘటనను పూర్తిగా ఖండించారు. దురదృష్టవశాత్తు [illegible] మీడియాలో'ఏ ప్రకటనలు ప్రధాన వార్తలవుతాయి? [illegible] ప్రచురిస్తారనేవి మీడియా వాళ్లు చేసే ఫోకస్‌పై ఆధారపడి ఉం[illegible] వేలాది మంది మౌలనాలు ఢిల్లీ, హైదరాబాద్ పట్టణాల్లో సమావేశ[illegible] టెర్రరిస్టు చర్యలకు వ్యతిరేకంగా 'ఫత్వా' జారీ చేసి, ఉగ్రవాద[illegible] కాదని ప్రకటించిన 'వార్తను ఎక్కడో మూలకు ప్రచురించి, [illegible] ఒవైసీల మాటల్ని, వ్యాఖ్యల్ని మొదటి పేజీల్లో, [illegible] ప్రచురిస్తారు. ఎలక్ట్రానిక్ మీడియాలో చాలా ప్రధాన [illegible] 'టాక్‌షో'లు ఏర్పాటు చేస్తాయి.

సెక్యులరిస్టులనెప్పుడూ పక్కకు పడేయడం మనం [illegible] వ్యతిరేకంగా మారుపేర్లలో అనామకుల పేర్లతో [illegible] ఇ-మెయిల్స్ రావడం చూస్తాం. ఈ అరచిన [illegible] ఘటనను సమర్థిస్తూ ఆవు మాంసం కల్గివున్నాడనే నెపాన్ని [illegible] నెట్టింది. ఎందుకంటే మనకు,గోవు తల్లిలాంటిది గదా! బాధ కర[illegible] విషయమేమంటే అక్కడ పథకం ప్రకారం అతణ్ణి హత్య చేశా[illegible].

ఏ కోణంలో కూడా దాద్రి ఘటనను మాల్దా ఘటనతో పోల్చ[illegible] వీలులేదు. మాల్దా ఘటనను అందరూ ఖండించాల్సిందే. [illegible] మహ్మద్ ప్రవక్తను అవమానపరచడమంటే మైనారిటీ[illegible] ముస్లిములపై జరిగిన అత్యాచారంలాంటిదే. ఈ సందర్భం[illegible] పబ్బం గడుపుకోవాలని చూసే కొంతమంది మత [illegible] వేరు. ఇస్లాం పిచ్చితో ప్రజలను టార్గెట్ చేయడమనే [illegible] నష్టదాయకమే ఒకరు దాడి చేసే స్వభావం కల్గివుంటే [illegible]

సత్యానికి చోటు లేని కల్లూరి రాజ్యం

బస్తర్‌లో ఆదివాసుల మీద, మావోయిస్టుల మీద దాడి వార్తలు బైటికి రాకుండా చూడడానికి జర్నలిస్టుల మీద, సామాజిక కార్యకర్తల మీద సాగుతున్న పోలీసు నిర్బంధాన్ని వివరిస్తున్నారు రాజ్ కుమార్ సోని

నిరాయుధంగా నిరపరాదులుగా ఉండడమే
అతి పెద్ద నేరమైన కాలం మనది
అపరాధులు కానివాళ్లే
హత్యకు గురయ్యే కాలం మనది

ప్రముఖ హిందీ కవి రాజేష్ జోషి రాసిన ఆ మాటలు ఇవాళ్టి చేదు వాస్తవానికి అద్దం పడతాయి. అవి చత్తీస్ గడ్ లోని బస్తర్ లో ఇవాళ అక్షర సత్యాలు. కవి పూర్తిగా బస్తర్ ఆదివాసులను మనసులో పెట్టుకునే ఆ మాటలు రాశాడా అనిపిస్తుంది.

అయితే ఇవాళ ప్రమాదంలో ఉన్నది ఇంకెంతమాత్రమూ కేవలం ఆదివాసులు మాత్రమే కాదు. పోలీసుల దుర్మార్గం ఇవాళ జర్నలిస్టుల మీదికీ, సామాజిక కార్యకర్తల మీదికీ కూడ విస్తరించింది. ప్రజల మీద జరుగుతున్న అత్యాచారాల మీద ప్రశ్నలు వేసే అసమ్మతి స్వరాలు పెరుగుతున్నకొద్దీ, ఆ స్వరాలను అణచివేయడానికి అధికారవర్గాలకు మరిన్ని పెద్ద కారణాలు దొరుకుతున్నాయి.

ప్రస్తుత బస్తర్ ఇనస్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజి) శివరామ ప్రసాద్ కల్లూరి అసమ్మతిని ఎంతమాత్రం సహించడు. సర్గూజా జిల్లాలో మావోయిస్టు తిరుగుబాటుదారుల వెన్ను విరగ్గొట్టడం కల్లూరి ఘనతేనని కొందరు అంటారు. చివరికి 2013లో ఆయనకు రాష్ట్రపతి పోలీస్ మెడల్ అనే ప్రతిభా పురస్కారం కూడ దొరికింది. కాని ఆయన పనితీరు పదే పదే పౌరహక్కుల కార్యకర్తల ప్రశ్నలను ఎదుర్కొన్నది.

కల్లూరి సర్గూజా ఎస్ పి గా ఉన్నప్పుడు ఒక ఆదివాసి మహిళపై అత్యాచారం జరపమని పోలీసులను ఆదేశించాడని ఆరోపణలున్నాయి. ఆ యువతి అత్యాచారంపై ఫిర్యాదు చేయడానికి ప్రయత్నించినప్పుడు కల్లూరి ఆ యువతినీ, ఆ యువతి తరఫున ఉన్న న్యాయవాదినీ బెదిరించాడు కూడ.

కల్లూరి ఇంతకుముందు దంతెవాడ జిల్లాలో సీనియర్ పోలీస్ సూపరింటెండెంట్ గా కూడ పనిచేశాడు. అప్పుడు మూడు గ్రామాల మీద దాడులు, సామాజిక కార్యకర్త స్వామి అగ్నివేష్ మీద దాడి జరిగాయి. తన పై అధికారులతో నిరంతర పోట్లాటలు ఒకవైపునా, ఆదివాసుల నుంచి ఫిర్యాదుల వెల్లువ మరొకవైపునా రావడంతో ఆయనను అక్కడి నుంచి మార్చి ఐజి (నక్సల్ వ్యతిరేక చర్యలు) అనే బాధ్యత ఇచ్చారు. కాని ఆయనను బస్తర్ కు మళ్లీ తీసుకురావాలని అధికారవర్గాలు, రాజకీయ వర్గాలు రాష్ట్ర పాలకుల మీద ఒత్తిడి తెచ్చాయి. ఈ ప్రాంతంలో బలంగా స్థిరపడిన నక్సలైట్లను అణచివేసే సామర్థ్యం కల్లూరికి మాత్రమే ఉందని వారు వాదించారు.

రమణ్ సింగ్ ప్రభుత్వం కల్లూరి మీద గతంలో వచ్చిన ఆరోపణలన్నిటినీ పక్కనపెట్టి, 2014లో బస్తర్ రేంజి ఐజి గా నియమించింది. ఆ సమయంలో ఈ ప్రాంతంలో మావోయిస్టుల హింస పెరిగిపోతుండగా, కల్లూరి తన ప్రతీకారాన్నంతా జర్నలిస్టుల మీద, సామాజిక కార్యకర్తల మీద చూపడం మొదలుపెట్టాడు.

ఈ బెదిరించే, ప్రతీకారం తీర్చుకునే కార్యక్రమాలు గత కొద్ది నెలల్లో మరింత పెరిగాయి. పోలీసుల ఉక్కుపాదం కింద గత ఆరు నెలల్లో సోమారు నాగ్, సంతోష్ యాదవ్, అనిమేష్ పాల్, యజ్ఞ దత్త కాశ్యప్ లతో సహా ఎందరో జర్నలిస్టులు అరెస్టు అయ్యారు. గత సోమవారమే దక్షిణ బస్తర్ లో బర్సూర్ లో మరొక స్థానిక జర్నలిస్టు ప్రభాత్ సింగ్ ను అరెస్టు చేశారు.

జర్నలిస్టులను పరిరక్షించడానికి ప్రవేశపెట్టిన జర్నలిస్టు భద్రతా చట్టం పనితీరు గురించి ప్రభాత్ పరిశోధిస్తున్నారు. ఆ క్రమంలోనే ఆయన ఆదివాసి కార్యకర్త సోని సోరి మీద, ఆమె కుటుంబం మీద జరిగిన దాడుల మీద వార్తలు రాశారు. సోని సోరి మీద, ఆమె కుటుంబం మీద జరిగిన దాడుల వెనుక కల్లూరి హస్తమే ఉందని ఆమె న్యాయవాదులు ఆరోపిస్తున్నారు.

అలాగే ప్రభాత్ ఇటీవల రెవలి, నహది గ్రామాలలో జరిగిన బూటకపు ఎన్ కౌంటర్ల మీద కూడ విస్తృతంగా వార్తలు రాశారు. ఆయన సోని సోరితో, ఆమె బంధువు, జర్నలిస్టు, కార్యకర్త అయిన లింగారాం కొడాపి తో కలిసి ఈ రెండు గ్రామాలకు వెళ్లారు.

సామాజిక మాధ్యమంలోని వాట్సప్ మీద కల్లూరికి వ్యతిరేకంగా ఒక సందేశం పంపాడని ప్రభాత్ మీద ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం సెక్షన్లు 67, 67 (ఎ) ల కింద నేరారోపణ చేశారు. అలాగే ఆయన సహ జర్నలిస్టులైన సంతోష్, సోమారు ల మీద నిషిద్ధ సిపిఐ (మావోయిస్టు) కు సహకరిస్తున్నారని, హింసను ప్రబోధిస్తున్నారని మరింత తీవ్రమైన నేరాలు ఆరోపించారు.

ఆత్మరక్షణలో ఉండడం, హింసను ఖండించాల్సిందే కాని అక్కడ అభద్రతా భావం రోజురోజు నెడుతున్నది.

మాల్డా ఘటన హిందువులపై జరిపిన దాడి కాదు. మనం గుర్తు తెచ్చుకుంటే బాబ్రీ మసీదును విధ్వంసం చేశాక కోపోద్రిక్తులైన ముస్లిం యువకులు ముంబాయిలో పోలీస్‌స్టేషన్‌పై రాళ్లు రువ్వారు. ఇది హిందువులకు వ్యతిరేకం కాదు. కాని మసీదును పరిరక్షించలేదు యంత్రాంగంపైన స్పందన.

ముస్లిం ఛాందనవాదాన్ని ఖండించాల్సిందే. ఘటనకు బాధ్యులైనవారిని శిక్షించాల్సిందే. అలాగే మత ఘర్షణలకు బాధ్యులైన ప్రతిఒక్కరు శిక్షింపబడాలి. ఒక మాయాబెన్, బాబు భజ్రంగీలాంటి జీవితఖైదు శిక్షలను భరిస్తూ బెయిల్ పొందితే ఇక – న్యాయమెక్కడ? సెక్యులరిజం, మతసామరస్యాలకు మార్గమేమిటి? ఇవన్నీ ప్రజాస్వామికవాదులు చాలా లోతుగా ఆలోచించుకోవలసిన విషయాలు.

(స్వేచ్ఛానువాదం: ఎనిశెట్టి శంకర్) వీ

కాని సంతోష్ ఆదివాసులకు సహాయం చేస్తున్నందువల్లనే ఆయన మీద ఈ కేసు బనాయించారని దర్భా గ్రామ మాజీ సర్పంచ్ రామనాథ్ నాగ్ అంటున్నారు. "పోలీసులు నన్ను బూటకపు ఎన్ కౌంటర్ లో చంపేయాలనుకున్నారు. ఒకరోజు వాళ్లు నన్ను పట్టుకుని అడవిలోకి తీసుకువెళ్లారు. హఠాత్తుగా సంతోష్ అక్కడికి రావడంతో నేను బతికిపోయాను. ఇది ఒకసారి కాదు, రెండు సార్లు జరిగింది" అన్నాడు రామనాథ్.

ఇలా తమ పనిలో జోక్యం చేసుకుంటున్నాడని సంతోష్ మీద పోలీసులకు కోపం వచ్చింది. అందుకే సంతోష్ మీద మావోయిస్టు అనే ముద్ర వేశారు. బస్తర్ లో ఉన్న జర్నలిస్టులందరూ కూడ భద్రతా బలగాలు సాగిస్తున్న మానవహక్కుల ఉల్లంఘనల వార్తలు రాస్తున్నందుకే ఇటువంటి ప్రతీకారదాడులకు గురవుతున్నారని రామనాథ్ అంటున్నారు.

స్థానిక పత్రకార్ సురక్షా సమితి అరెస్టయిన జర్నలిస్టుల విడుదల కోసం పోరాడుతున్నది. జర్నలిస్టుల పరిరక్షణకు కఠినమైన చట్టం రూపొందించాలని అది డిమాండ్ చేస్తున్నది. కాని ప్రభుత్వం ఇంతవరకూ వారి మాటలను ఖాతరు చేయడం లేదు.

ఈ జర్నలిస్టుల డిమాండ్లను పరిశీలిస్తామని రాష్ట్ర ప్రభుత్వ చేసిన వాగ్దానం మాటల్లోనే మిగిలిపోయిందని, చేతల్లోకి రాలేదని సీనియర్ న్యాయవాది మహేంద్ర దుబే అన్నారు. అసలు ఆ ప్రభుత్వ వాగ్దానం కూడ బస్తర్ జర్నలిస్టుల అరెస్టుతో దేశవ్యాప్త నిరసన, ఒత్తిడి వల్ల తప్పించుకోవడానికి ఇచ్చిందే గాని, వాస్తవంగా ఏమీ జరగలేదని ఆయన అన్నారు. జర్నలిస్టులు బస్తర్ వీధుల్లోనూ, రాజధాని రాయపూర్ వీధుల్లోనూ కూడ నిరసన ప్రదర్శనలు జరిపారు. కాని బస్తర్ లో జర్నలిస్టుల మీద దాడులు ఆగిపోలేదు.

స్క్రోల్.ఇన్ అనే ఇంటర్నెట్ పత్రిక విలేఖరి మాలిని సుబ్రమణ్యం ఇంటిమీద జగదల్ పూర్ లో జరిగిన దాడి బస్తర్ జర్నలిస్టులపై దాడులకు మరొక ఉదాహరణ. ఆమె ఆదివాసి సమస్యలమీద వార్తలు, వ్యాఖ్యలు రాస్తూ ఉన్నారు. కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఆమెను జనవరి 10న బెదిరించారు. ఆమె మావోయిస్టు అని వాళ్లు ఆరోపించారు. ఆ తర్వాత గతనెల ఆమె ఇంటిమీద కొందరు వ్యక్తులు రాళ్లతో దాడి చేశారు.

ఈ రాళ్లదాడి చేసినవారు సామాజిక్ ఏకతా మంచ్ అనే సంస్థకు చెందినవారని మాలిని ఆరోపించారు. ఈ స్థానిక సంస్థ మావోయిస్టులకు వ్యతిరేకంగా ఏర్పడిన వేదికగా తనను తాను అభివర్ణించుకుంటుంది. ఈ దాడి మీద అన్ని వైపుల నుంచి ఖండనలు వెల్లువెత్తినప్పటికీ, పోలీసులు ఆ సంస్థ మీద విచారణ కూడ జరపలేదు.

సోమారు, సంతోష్, మాలిని, ప్రభాత్ ల మీద, వారి సహోద్యోగుల మీద జరుగుతున్న దాడులు ఛత్తీస్ గడ్ లో మేధావులుగా, నిజాయితీగా ఉండే జర్నలిస్టుల ముందు పెద్ద సవాలుగా నిలుస్తున్నాయి. వారి గొంతులను నొక్కి వేయడానికి బస్తర్ లో పెద్ద ఎత్తున ప్రయత్నం జరుగుతున్నది.

"ఏ రాజ్యంలోనైనా అధికారంలో ఉన్నవారు అసమ్మతి పట్ల, భిన్నాభిప్రాయాల పట్ల సహజంగానే వ్యతిరేకంగా ఉంటారు. కాని, ఇక్కడ సక్రమమైన అసమ్మతిని కూడ అణచివేయడానికి జరుగుతున్న ప్రయత్నాలు చూస్తుంటే, ప్రజల వనరులను కొల్లగొట్టడానికి అధికార యంత్రాంగం ఎంతకైనా తెగించగలదని తేలుతున్నది" అన్నారు ఛత్తీస్ గడ్ లోని ప్రముఖ నవలా రచయిత మనోజ్ రూప్డా.

రాష్ట్ర ప్రభుత్వానికి బస్తర్ లోని ప్రజల మీద కన్న ఎక్కువగా అక్కడి సంపన్నమైన సహజ వనరుల మీదనే కన్ను ఉన్నట్టున్నది. ఈ వనరులను కార్పొరేట్ సంస్థలకు అప్పగించడం కోసమే ప్రభుత్వం సకల ప్రయత్నాలూ చేస్తున్నది. ఈ విధానం మీద ప్రశ్నలు వేసే వారెవరైనా, [illegible] న్యాయం జరగాలని కోరే వారెవరినైనా ప్రభుత్వం [illegible] లేకుండానే నక్సలైట్లుగా ముద్రవేస్తున్నది.

ఈ దాడిని ఎదుర్కొంటున్నది కేవలం జర్నలిస్టు[illegible] ఆదివాసి సామాజిక కార్యకర్తలు ఎదుర్కొంటున్న [illegible] సోని సోరి మీద జరిగిన దాడికి మించిన ఉ[illegible] దంతెవాడ జిల్లాలో బస్తనర్ అనే పట్టణానికి వెళ్లి, [illegible] గీదం కు ఆమె తిరిగివస్తున్నప్పుడు గుర్తు తెలియ[illegible] ముఖం మీద ఆసిడ్ లాంటి ద్రవాన్ని చల్లారు. బిజి కల్లూ[illegible] ఆ ప్రాంతంలో జరుగుతున్న బూటకపు ఎన్ కౌంట[illegible] ఆమె గొంతెత్తడం మానుకోవాలని ఆ దుండగులు [illegible]

సామాజిక కార్యకర్తలతో పాటు, జగదల్ పూర్ [illegible] బృందం (జగదల్ పూర్ లీగల్ ఎయిడ్ గ్రూప్ ? జగ్ [illegible]) [illegible] కొందరు మహిళా న్యాయవాదుల మీద కూడ [illegible] వేధింపులు అమలయ్యాయి.

"నేను జగదల్ పూర్ లో ఒక అద్దె ఇంట్లో ఉం[illegible] మా ఇంటి యజమానిని పోలీసులు నిర్బంధించి [illegible] ఆ తర్వాత సామాజిక్ ఏకతా మంచ్ కార్యకర్తలు [illegible] తరిమి వెళ్లగొట్టారు. ఈ దుండగుల ముఠా కచ్చితంగా [illegible] మేరకే పనిచేస్తున్నది" అన్నారు న్యాయవాది శాలిని [illegible].

ఆమె మాటలతో ఒక రిటైర్డ్ పోలీసు అధికారి కూడ [illegible] "సామాజిక్ ఏకతా మంచి అనేది పాత సాల్వా జుడుం[illegible] అంటూ ఆయన తన పేరు ఉటంకించగూడదని [illegible]

"సాల్వా జుడుం లాగనే సామాజిక్ ఏకతా మం[illegible] ప్రోత్సాహం, పోషణ ఉన్నాయి. పైకి చూడడానికి [illegible] మావోయిస్టుల పెళ్లిళ్లు చేయడం, వేర్వేరు చోట్ల [illegible] నిర్వహించడం చేస్తున్నది. దాని సభ్యులు బస్తర్ [illegible] కోరుకుంటున్నామని అంటారు. కాని బహిరంగంగా[illegible] తమ మద్దతు తెలుపుతారు" అన్నారు సామాజిక కా[illegible]

బస్తర్ లో జరుగుతున్న వ్యవహారాల పట్ల రాష్ట్ర [illegible] చాల మంది విశ్లేషకులకు ఆందోళనకరంగా ఉన్నది [illegible] రమణ్ సింగ్ చాల సందర్భాలలో మానవహక్కుల [illegible] విమర్శించారు. మానవహక్కుల కార్యకర్తలు ఎప్పుడూ [illegible] పడతారని, మావోయిస్టుల అత్యాచారాలపై మాత్రం [illegible] ఆయన అన్నారు.

"మావోయిస్టు తిరుగుబాటును నిర్మూలించడానికి [illegible] ఉన్నానని ముఖ్యమంత్రి అంటున్నారు. కాని అదే సమయంలో [illegible] ప్రవర్తన గురించి ఆయన పట్టించుకోవడం లేదు. [illegible] పోలీసులలో పెచ్చుపెరుగుతున్న నిరంకుశత్వా[illegible] ప్రోత్సహిస్తున్నట్టున్నది" అన్నారు సామాజిక కార్యకర్త [illegible]

ఈ మొత్తం క్రమంలో నిర్భయంగా పనిచేసే [illegible] కార్యకర్తలకూ, జర్నలిస్టులకూ బస్తర్ లో స్థానం లేకుం[illegible] భవిష్యత్తులో మరేం జరగనున్నదో ఎవరికీ తెలియ[illegible] ఏదో పొరపాటు జరిగిపోతున్నదని మాత్రం [illegible] భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

(ఆదివాసి జర్నలిస్టు రాజ్ కుమార్ సోని రాసిన [illegible] దీపక్ శర్మ ఇంగ్లిష్ అనువాదం http://www.catchne[illegible] అచ్చయింది.)

బస్తర్ పోలీసుల రాజ్యాంగ ఉల్లంఘన

హక్కుల కోసం పోరాడుతున్న ఆదివాసుల పై, వారికి అండగా నిలుస్తున్న ప్రజాస్వామిక వాదులపై భారత పాలకులు సాయుధ బలగాలను దింపి, ఆదివాసుల జీవించే హక్కును కాలరాస్తున్నారని అంటున్నారు ఎన్. నారాయణరావు

ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలో ఆదివాసి ప్రాంతాలన్నీ సాయుధ పోలీసుల పహారాలో బిక్కుబిక్కుమంటున్నాయి. గూడాలకు చుట్టూ పోలీసు క్యాంపులు నిర్మిస్తున్నారు. ఒక్కసారిగా వందలాది బలగాలు గ్రామాలపై దాడులకు సిద్ధపడుతున్నాయి. బలగాలు దాడులు చేయడానికి అధికారిక నాయకత్వం వహిస్తున్నది బస్తర్ ఐజి ఎస్ఆర్‌పి కల్లూరి. సల్వాజుడుం నుండి మొదలైన దాడులు ఆపరేషన్ గ్రీన్‌హంట్ నిర్బంధదాడిగా మారి ప్రజాస్వామిక హక్కులను అణచివేస్తున్నాయి. గూడాలు దగ్ధం చేయబడుతున్నాయి. నంతకెళ్లిన మనుషులు మాయం చేయబడుతున్నారు. అరెస్టు కాబడుతున్నారు. చివరికి హత్యచేయబడుతున్నారు. ఇది కల్లూరి ఐజి చట్ట బాహ్య పాలనకు నిదర్శనం. ఆయన అధికారాన్ని రాజ్యాంగ అధికారంగా భావించడం లేదు. తనకు రాజ్యాంగం అనేది లేనట్టుగా ఒక మిలిటరీ అధికారిగా వ్యవహరిస్తున్నాడు. చట్టబద్ధ పాలనను సహించబోమని బెదిరిస్తాడు, హెచ్చరికలు చేస్తాడు, చివరికి దాడులు చేస్తాడు. వారు మహిళలు కావచ్చు, జర్నలిస్టులు కావచ్చు, న్యాయవాదులు కావచ్చు. ఎవరైనా చట్టబద్ధ పాలన గురించి మాట్లాడితే సహించడు. చట్టం మాట్లాడితే శత్రువర్గంగా భావిస్తాడు. రాజ్యాంగ విలువల పట్ల గళమెత్తితే యాసిడ్ దాడులు చేయిస్తాడు. అతనిపై కేసులకు సిద్ధమైతే ప్రశ్నించినవారిని వారి బంధువర్గంపై కూడా దాడులు చేయించగలడు. ఇదే కల్లూరి పరిపాలన. ఈ పాలన రాజ్యాంగ విలువలకు విరుద్ధమనేదే మా వాదన. ప్రశ్నించాల్సిందే పోరాడాల్సిందే. అపుడే హక్కులు అమలు కాబడతాయని మా విశ్వాసం.

కల్లూరి నేడు బస్తరి రేంజ్ ఐజిగా పాలన చేస్తూ హక్కుల ఉల్లంఘనకు ప్రధాన కారకుడవుతున్నాడు. ఒక పక్క సోని సోరి లాంటి టీచర్‌పై దాడిచేసినందుకు అంకిత్‌గార్గ్ లాంటి పోలీసు అధికారులకు గ్యాలంట్రీ అవార్డులిచ్చి ఛత్తీస్‌గడ్ ప్రభుత్వం సత్కరించింది. ఇక్కడ ఎలాగైతే తలలకు వెలలు నిర్ణయించి పదోన్నతికి అవకాశాలు కల్పిస్తే, ఎంతటి అధికార దుర్వినియోగం, పౌర ప్రజాస్వామిక హక్కులు ఉల్లంఘటన కొనసాగిందో మనందరం చూశాం. నేడు ఒకప్పటి తెలంగాణ నిర్బంధాల్ని మించిన బస్తర్‌ను చూస్తున్నాం. ఎస్ఆర్‌పి కల్లూరి లాంటి అధికారులను ముందువరసలో నిలబెట్టి సామ్రాజ్యవాదులు తమ బలమైన గొలుసుల్లో బస్తర్‌ను బంధీ చేశారు. మనదేశంలో కశ్మీర్ తర్వాత ఛత్తీస్‌గడ్ రాష్ట్రమే ఎక్కువ సాయుధ బలగాలను ఎంగేజ్ చేస్తున్న పరిస్థితి. కశ్మీర్ ప్రజలకు సంబంధించి ఒక రెఫరెండం జరిపించగలిగితే. ఒక ప్రజాస్వామిక పద్ధతిని అవలంబిస్తే కశ్మీర్ ప్రజలు స్వేచ్ఛగా తమ జీవించే హక్కును అనుభవించగలిగేవారు, అదీ జరగక పోగా పది లక్షలకు పైగా కశ్మీర్ ప్రజల రక్తంతో అక్కడి నదులన్నీ ఎర్రబారాయి. నేడు ఛత్తీస్‌గడ్ ఆదివాసులు ఈ భూమి, ఈ అడవి మాది అంటున్నందుకు సామ్రాజ్యవాద దేశాల కనుసన్నల్లో భారత సైన్యాలు దాడులకు దిగుతున్నాయి. పెట్టుబడిదారీ వ్యవస్థ ఆర్థిక మాంద్యానికి గురయినపుడు ప్రకృతి సహజ వనరులను దోపిడి చేయడానికి సిద్ధపడ్డాయి. దాని సంక్షోభం నుండి బయటపడడానికి ప్రయత్నిస్తాయి. ఆ సంక్షోభం ఆదివాసులపై యుద్ధానికి దారి తీస్తున్నది. కేవలం మావోయిస్టులు ఉన్నారన్నది ఒక సాకు మాత్రమే.

ఓపెన్‌కాస్ట్ వద్దని ప్రజాస్వామిక ఉద్యమాలు ఎన్ని జరిగినా చివరికి తెలంగాణ రాష్ట్ర సమితి దాని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టినప్పటికీ అమలుచేయడంలో విఫలం అవుతున్నాయి. సామ్రాజ్యవాదుల ప్రయోజనాలను ఏ ప్రభుత్వం అడ్డుచెప్పలేని అసహాయ పరిస్థితి ఏర్పడి ఉంది. ప్రభుత్వాలు సామ్రాజ్యవాదులకు దళారీలుగా తయారయ్యాయి. అందుకు ఎస్ఆర్‌పి కల్లూరి తన బలంతో మాలిని సుబ్రమణ్యం, సోని సోరి, శాలిని గెరా, ఇషా ఖండేల్వాల్ లాంటి హక్కుల కార్యకర్తలను, జర్నలిస్టులను, న్యాయవాదులను జగదల్‌పూర్, రాయపూర్, బీజాపూర్‌లలో ఉండయనీయకుండా నక్సల్స్ పీడిత సంఘర్ష్ సమితి పేరుతో పోలీసులతో దాడులు చేయిస్తున్న పరిస్థితిని మనం గుర్తించాల్సిన అవసరం వుంది. చివరికి మిషన్ 2016లో భాగంగా 'బస్తర్‌ను నిశ్శబ్దంగా మార్చాలి' అని ఒక లక్ష్యంతో కొనసాగుతూ ఉంది. ప్రజాస్వామ్యంపై ఎస్ఆర్‌పి కల్లూరి, రమణ్‌సింగ్‌ల దాడిని మనం తీవ్రంగా వ్యతిరేకించాల్సి ఉంది. ఛత్తీస్‌గడ్‌లో రోజు ఎన్‌కౌంటర్ హత్యలు, మహిళలపై అత్యాచారాలు నిరంతరంగా మారాయి. ఊర్లకు సిఆర్‌పిఎఫ్ క్యాంప్‌కు కాని, స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించి లొంగుబాటును ప్రక్రియగా మారుస్తూ పత్రికా ప్రకటనలు చేస్తున్నారు. గ్రామస్తులను తీవ్రమైన చిత్రహింసలకు గురిచేస్తున్నారు. మహిళలను కూడా వివస్త్రలకు చేస్తూ క్యాంప్‌ల వరకు తీసుకువెళుతున్నారు. వందలాది బలగాలతో ఉన్న క్యాంపుల్లో, వందలోపు సంఖ్యలో ఉన్న గ్రామస్తులు బందీలవుతున్నారు. ఎలాగైతే 2011లో జార్ఖండ్‌లో ఆపరేషన్ అనకొండ పేరుతో సరండా అటవీ ప్రాంతంలో నెలలు నెలలుగా గ్రామాలను వేలాది పోలీసు బలగాలతో దిగ్బంధనం చేస్తే,

గ్రామాలకు తిరిగి రాకుండానే ఆదివాసులు విస్థాపనకు గురయ్యారు. నేడు చత్తీస్‌గడ్ ఆదివాసి గ్రామాలపై సల్వాజుడుం మూకల సహాయంతో పారా మిలిటరీ బలగాలు దాడిచేస్తూ వారు చెప్పినవారందరిని నిర్దాక్షిణ్యంగా చంపుతూ పోవడమే నేడు జరుగుతున్న ఎన్‌కౌంటర్‌ల పరంపర. దానికి ఎస్‌ఆర్‌పి కల్లూరి, రమణ్‌సింగ్ అండ ఉంది. అందుకే మహిళా జర్నలిస్టులను, న్యాయవాదులను చత్తీస్‌గడ్ నుండి వెళ్లగొట్టేందుకు బహిరంగంగా బెదిరింపులకు పాల్పడుతున్న వైనం ప్రజాస్వామిక వ్యవస్థనే అపహాస్యం చేస్తున్నాయి.

2015 డిసెంబర్‌లో సాయుధ బలగాలు పెద్ద గెల్లూరుపై నాలుగు రోజులుగా దాడిచేశాయి. 15 మంది ఆదివాసి మహిళలపై సామూహిక అత్యాచారం ఘటనపై సాయుధ బలగాలకు వ్యతిరేకంగా కేసులు నమోదు చేస్తే, అదే క్రమంలో జనవరిలో బీజాపూర్ జిల్లా బాసగూడ పిఎస్ పరిధిలోని బెల్లం నేంద్రలో జరిగిన అత్యాచార ఘటనల పై కేసు నమోదు చేయించడానికి, హక్కుల సంఘాలకు ఒక వారం పాటు రాజ్యంతో యుద్ధం చేయాల్సి వచ్చింది. బీజాపూర్ కలెక్టర్ కేసు నమోదు చేపిస్తానంటూ, కాలయాపన చేస్తూనే ఉన్నాడు. సంబంధిత డిఎస్‌పిలు హక్కుల సంఘాల నేతలతో వాగ్వాదం చేస్తూ తప్పించుకునే దాటవేసే ప్రయత్నంలో చివరికి వారే పారిపోతూ ఉంటారు. దేశం అందరిది, రాజ్యాంగం అందరిది అని దేశభక్తులు మాట్లాడుతుంటారు. కాని దేశం కొందరిది, రాజ్యాంగం కొందరికే అందుబాటులో ఉంటుంది. 90 శాతం ప్రజలు కనీస హక్కులు లేక దుర్భర దారిద్ర్యంతో రాజ్యంతో కొట్లాడలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇదే రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారికి బలంగా పరిణమిస్తున్నది. దాన్ని నిలువరిస్తూ రాజ్యాంగం అమలుకోసం బలమైన ప్రజాస్వామిక ఉద్యమం నిర్మించాల్సిన అవసరం ఉంది.

జర్నలిస్టులు నిజాలు వార్తలుగా రాస్తారు. మాలిని సుబ్రహ్మణ్యం బీజాపూర్‌లో జర్నలిస్టుగా చేసింది కూడా అదే. నిజాలను రాయాలనుకోవడం నేరమవుతుందా? జర్నలిస్టులు వాస్తవాల్ని వక్రీకరించినట్లయితే న్యాయపరంగా వారితో న్యాయస్థానంలో పోరాడవచ్చు కాని రాజ్యాంగాన్ని ఉల్లంఘించి బీజాపూర్ నుండే మాలిని సుబ్రహ్మణ్యంను ఖాళీ చేయించడానికి ఇంటిపైకి లంపెన్ గ్యాంగులు పంపించడం చట్టబద్ధతకు ఒక ప్రమాణం అవుతుందా? పట్టణంలోనే జర్నలిస్టులకు ఇటువంటి పరిస్థితి ఎదురయితే ఏ సాక్ష్యాలు ఉండని అడవిలో ఆదివాసులపై జరుగుతున్న మారణకాండను ప్రపంచానికి తెలియజేసేది ఎవరు? రాహుల్‌శర్మ దంతెవాడ ఎస్‌పిగా ఉన్నపుడు, అవసరమైతే జర్నలిస్టులను కూడా కాల్చిచంపొచ్చు అని పత్రికాముఖంగా మాట్లాడిన ఆధారాలు ఉన్నాయి. నేడు దండకారణ్యంలో ముఖ్యంగా చత్తీస్‌గడ్ బస్తర్‌లో మగవాళ్లు హత్యలకు గురవుతున్నారు. ఆడవారు అత్యాచారాలకు గురికాబడుతున్నారు. ఇది రాజ్యాంగ వ్యవస్థకు, ప్రజాస్వామ్యానికి తలదించుకోవాల్సిన విషయం. అధికార బలంతో నిరంతరం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడి విజయం సాధించవచ్చని రాజ్యం కలలు కంటోంది. అది నెరవేరని కలగానే చరిత్ర నిరూపిస్తూ ఉంది. 2004లో అలిపిరి [illegible] చంద్రబాబునాయుడుపై దాడి జరిగిన వెంటనే చంద్రబాబు [illegible] ఎన్నికలకు సిద్ధపడి పార్లమెంటరీ పద్ధతి కావాలా? నక్సల్స్ [illegible] కావాలా అని 2004 ఎన్నికలను రెఫరెండంగా [illegible] ప్రజలు పార్లమెంటరీ పద్ధతిని తిరస్కరిస్తూ చంద్రబాబు [illegible] స్థితిని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు చూశారు. [illegible] పాల్పడుతున్న ప్రభుత్వాలు సామ్రాజ్యవాదులు కలిసి [illegible] ప్రజాస్వామిక హక్కులను కాలరాయడానికి ప్రయత్నిస్తున్నా[illegible] చత్తీస్‌గడ్‌లో ఎస్‌ఆర్‌పి కల్లూరి లాంటి పోలీస్ [illegible] సామ్రాజ్యవాదులకు బలంగా ఉపయోగపడుతున్నారు. [illegible] దాడిచేసిన కల్లూరి, ప్రజాస్వామికవాదుల గొంతు నొక్కే [illegible] తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. ఈ పరిస్థితిలో సో[illegible] దేశంలోని హక్కుల ఉద్యమకారులు ఐక్యంగా [illegible] ఉద్యమాలు కొనసాగించాలి. అదేవిధంగా శాలిని గెరా [illegible] కందెల్‌వాల్‌కు మద్దతుగా, అన్ని రాష్ట్రాలలో బార్ అసోసియేషన్లు [illegible] మళ్లీ జగదల్‌పూర్‌లో ఉండి వారిని న్యాయవాద వృత్తి కొనసాగించే విధంగా కేంద్ర, రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చే విధంగా ఉద్యమాలు కొనసాగించాలి. మొత్తంగా చూసినపుడు ఆదివాసి మహిళలు అత్యాచారాలకు గురికావడమే కాక, గొంతెత్తుతున్న [illegible] మాలిని సుబ్రహ్మణ్యం, శాలిని గెరా, ఇషా కందెల్‌వాల్‌లు [illegible] నిర్బంధానికి గురవుతున్నారు. కావున దేశవ్యాప్తంగా [illegible] సంఘాలతో ఐక్య ఉద్యమాలను నిర్మించి పోరాడడం ద్వారా [illegible] రాజ్యహింసను ఎదుర్కోగలం.

దేశంలో మహిళలు అత్యాచారానికి గురవుతున్నారు. [illegible] మహిళలకు గౌరవంగా జీవించే హక్కు లేకుండా [illegible] జననాంగాల్ని రాజ్యం తుపాకి బాయినెట్లతో [illegible] మాట్లాడలేని, నోరు విప్పలేని దేశభక్తులారా, ఆదివాసి మహిళ [illegible] మనిషి, ఒక తల్లి, ఒక అక్క, ఒక చెల్లి. ఈ మహిళపై రాజ్యం [illegible] దాడిని ఖండించలేని వారిది దేశభక్తిగా పరిగణించవచ్చా? [illegible] నిండిన వక్షోజాలను కత్తులు తెగ్గోస్తున్నాయి. వక్షోజాలపై [illegible] పెట్టి పాలుతాగుతున్న చిన్నారి చేతివేళ్లను [illegible] నరికివేయబడుతున్నాయి. జననాంగాలు రాళ్లతో [illegible] నింపబడుతున్నాయి. 'ఆదివాసి మహిళ' రాజ్యం [illegible] కొలిమిలిలో మాడి మసైపోతుంది. చట్టం, రాజ్యాంగం [illegible] చర్చించుకొని రాజ్యాంగం ద్వారా పరిపాలన చేయాల్సిన ప్రభుత్వాల బాధ్యతారాహిత్యానికి పాల్పడుతున్నాయి. సామ్రాజ్యవాద ప్రయోజనాల కోసం ప్రజలు చెల్లిస్తున్న మూల్యాన్ని ప్రభుత్వాల చట్టబాహ్య పాలనను బలంగా వ్యతిరేకించడం ద్వారానే నివారించాలి. పౌర ప్రజాస్వామిక హక్కులను అమలు చేయించుకోవాలి. బస్తర్ ఆదివాసుల హక్కులకై బస్తర్‌ను రక్షించుకోవడానికి ఉద్యమించాలి.

(రచయిత పౌరహక్కుల సంఘం
తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)

ఎచ్‌సియు హింసాకాండపై పూర్వ విద్యార్థుల లేఖ

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో వైస్ చాన్సలర్ తిరిగి అధికారం చేపట్టడం కోసం జరిగిన హింసాకాండతో, అనంతర పరిణామాలతో వ్యథ చెందిన పూర్వ విద్యార్థులు రాసిన బహిరంగ లేఖ

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ పూర్వ విద్యార్థులమైన మేము యూనివర్సిటీ వైస్ చాన్సలర్ గా డా. అప్పారావు పొదిలె మార్చ్ 22న తిరిగిరావడం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తున్నాం. యూనివర్సిటీ ప్రాంగణంలో పోలీసుల పాశవికత్వానికి దారితీసిన ఈ రెచ్చగొట్టే చర్యను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆ తర్వాత యూనివర్సిటీని మూసివేయడం ఎంతమాత్రమూ అంగీకరించడానికి వీలులేనిదనీ, చట్టవ్యతిరేకమైనదనీ ప్రకటిస్తున్నాం.

ప్రపంచంలోనే అత్యున్నత ప్రమాణాలు గల 500 విశ్వవిద్యాలయాల జాబితాలో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లోని మూడు శాఖలకు స్థానం దక్కిందని కొద్ది రోజుల కిందనే ఒక వార్త వచ్చింది. ఈ యూనివర్సిటీలో మేము పొందిన విద్య మా ఉద్యోగాలనూ, వృత్తులనూ తీర్చిదిద్దుకోవడానికి మాత్రమే కాదు, సమానత్వం, సౌభ్రాతృత్వం, సామాజిక న్యాయం వంటి భావనలను ప్రశ్నించడానికీ, విమర్శించడానికీ, విశ్లేషించడానికీ మాకు సహాయపడింది. ఈ అత్యున్నత ప్రమాణాలు గల కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ప్రవేశించడంతో మాకు ఈ దేశపు అపార వైవిధ్యం గురించి తెలిసివచ్చింది. దేశంలోని ఇతర కేంద్రీయ విశ్వవిద్యాలయాల లాగనే, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ కూడ ఎన్నో భాషల, సంస్కృతుల, మతాల, ప్రాంతాల సమ్మేళనం.

అయితే, మిగతా దేశంలో లాగనే యూనివర్సిటీ క్యాంపస్ లో కూడ కుల అణచివేత వ్యవస్థలు పద్ధతి ప్రకారం అమలవుతాయి, సంస్థాగతంగా సాధికారత పొందుతాయి. హైదరాబాద్ యూనివర్సిటీలో ఇటీవలి ఘటనలు, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థుల మీద యూనివర్సిటీ అధికారవర్గాలు, పోలీసులు ప్రవర్తించిన తీరు మాకు విచారాన్నీ ఆగ్రహాన్నీ కలిగిస్తున్నాయి.

హైదరాబాద్ యూనివర్సిటీలో దళిత విద్యార్థుల ఆత్మహత్యలు పదే పదే జరుగుతున్నాయి. అటువంటి ఘటనలు దేశమంతటా నిరాటంకంగా జరిగిపోతున్నప్పటికీ, హైదరాబాద్ యూనివర్సిటీలో జనవరి 17న దళిత పరిశోధక విద్యార్థి, సామాజిక కార్యకర్త రోహిత్ వేముల అకాల మృతి తర్వాత దేశవ్యాప్త విద్యార్థి నిరసన పెల్లుబికింది. రోహిత్ మానవ పరిస్థితి పట్ల అత్యంత తీవ్రంగా ఆలోచించిన చింతనాపరుడనే విషయం ఆయన ఆత్మహత్య లేఖ ద్వారా తెలిసింది. ఆయన ప్రకటించిన ప్రగతిశీల భావాలు చాల మందిలో, ప్రత్యేకించి అణగారిన వర్గాలలో ఆశలు రేకెత్తించాయి. ఆ అణగారిన వర్గాల కోనమే ఆయున విరామమెరుగకుండా పోరాడాడు. కుట్టు పని ద్వారా బతుకు గడిపే ఒక దళిత తల్లి కొడుకుగా ఆయన తన తల్లి అస్తిత్వాన్ని సగర్వంగా స్వీకరించాడు. కుల, వర్గ, లింగ భేదం లేకుండా ప్రజలందరి హక్కుల కోసం పోరాడాడు. భారత సమాజంలో పైకి ఎదగడానికి చారిత్రకంగా సరైన అవకాశాలు నిరాకరించబడిన ఇరవై కోట్ల ప్రజా సమూహమైన దళిత విద్యార్థుల దుస్థితి గురించి ఆయన ప్రత్యేకంగా మాట్లాడాడు. అటువంటి వ్యక్తిని రక్షించడానికి యూనివర్సిటీ అధికారవర్గాలు ప్రయత్నించకపోవడం క్షమార్హం కాదు.

అందువల్ల, రోహిత్ తదితరుల సస్పెన్షన్ వ్యవహారంలో అక్రమంగా ప్రవర్తించి, చివరికి రోహిత్ ఆత్మహత్యకు దారితీసిన డా. అప్పారావు పొదిలె రెండు నెలల సెలవు తర్వాత మళ్లీ వైస్ చాన్సలర్‌గా అధికార బాధ్యతలు చేపట్టడం ప్రధాన సమస్య. ఎస్ సి, ఎస్ టి అత్యాచారాల చట్టం కింద బెయిల్ ఇవ్వడానికి వీలులేని నేరంలో నిందితుడిగా ఉన్న ఆయున, తన బాధ్యత ఎంతో తేల్చడానికి న్యాయవిచారణ జరుగుతుండగానే పదవీ బాధ్యతలు చేపట్టం పూర్తిగా అసమంజసం.

అప్పారావు తిరిగిరావడానికి నిశ్చయించుకున్న రోజు ఉదయం క్యాంపస్ కనీవినీ ఎరగని హింసను చవిచూసింది. విద్యార్థులు రాళ్లు రువ్వారనీ, వైస్ చాన్సలర్ లాడ్జిలో విధ్వంసం సృష్టించారనీ ప్రచారమాధ్యమాలు చెప్పాయి. కాని ఎందరో ప్రత్యక్షసాక్షుల, విద్యార్థుల, అధ్యాపకుల, బోధనేతర సిబ్బంది కథనాలు ఈ ప్రధాన స్రవంతి వార్తాకథనాలను ఖండిస్తున్నాయి. విద్యార్థుల మీద పోలీసులు లాఠీలతో పాశవికంగా దాడి చేస్తున్న దృశ్యాలను చిత్రీకరించిన విడియోలు ఎన్నో ఉన్నాయి. కొందరు పోలీసులు మహిళా విద్యార్థినులపై అత్యాచారం చేస్తామని బెదిరించినట్టు కూడ తెలుస్తున్నది. చివరికి అధ్యాపకులు కూడ ఈ హింసాకాండనుంచి తప్పించుకోలేకపోయారు.

ఈ ఘటన తర్వాత యూనివర్సిటీని చక్రబంధంలో బిగించారు. క్యాంపస్ లో ఉన్న 14 మెస్ లను మూసివేసి విద్యార్థులకు తిండి దొరకకుండా చేశారు. నీరు, విద్యుచ్ఛక్తి, ఇంటర్నెట్ సౌకర్యాలు లేకుండా చేశారు. ఇది వాస్తవంగా ఒక కేంద్రీయ విశ్వవిద్యాలయం కాజాలదు. మేమిది రాస్తున్న సమయానికి విద్యార్థుల బ్యాంకు ఖాతాలకు సంబంధించిన ఎటిఎం కార్డుల మీద డబ్బు తీసుకోవడానికి వీలు లేకుండా నిలిపివేయించారని, అంటే విద్యార్థులు తమకు అత్యవసరమైనవి కూడ కొనుక్కోవడానికి వీలు లేకుండా చేశారని తెలుస్తున్నది. తమ తోటివారికి ఆహారం అందించడానికి వంట ప్రయత్నాలు చేస్తున్న విద్యార్థులను కూడ పోలీసులు తీవ్రంగా కొట్టారని, బహిరంగ ప్రదేశాలలో వంట వండుతున్నారనే హాస్యాస్పదమైన నేరం వారి మీద మోపుతున్నారని తెలుస్తున్నది. దేశంలోని అతి పెద్ద విశ్వవిద్యాలయాలలో ఒకదానిలో పాలకవర్గం ఎమర్జెన్సీ వంటి పరిస్థితిని సృష్టించింది. విద్యార్థుల మీద దాడులతో, వారికి ఆహారాన్నీ, నీటినీ, డబ్బునూ నిరాకరించడంతో ఇవాళ హైదరాబాద్ యూనివర్సిటీ ఒక నిర్బంధ రాజ్యంలా మారిపోయింది. ఇలా తన యంత్రాంగం సహాయంతో విద్యార్థులను ఆకలికి మాడ్చడానికి, చట్టం సహాయంతో ఒక బహిరంగ ప్రజా విద్యాసంస్థ సభ్యుల మీద యుద్ధం చేయడానికి విశ్వవిద్యాలయ పాలకులు, రాష్ట్ర పాలకులు ప్రయత్నిస్తుండగా, హైదరాబాద్ నగర ప్రజల

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఏం జరిగింది?

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 2016 మార్చ్ 22న జరిగిన హింసపై స్వతంత్ర జాతీయ నిజ నిర్ధారణ బృందం విడుదల చేసిన మధ్యంతర నివేదిక

నిజనిర్ధారణ జరిగిన సమయం: మార్చ్ 24 - 25, 2016

నిజనిర్ధారణ బృందం సభ్యులు: హెన్రీ తీఫాగ్నె (హ్యూమన్ రైట్స్ డిఫెండర్స్ అలర్ట్), తారా రావు (ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్), బుర్నార్డ్ ఫాతిమా (ఇంటర్నేషనల్ మూవ్ మెంట్ అగెనెస్ట్ ఆల్ ఫామ్స్ ఆఫ్ డిస్క్రిమినేషన్ అండ్ రేసిజం), కుఫిర్ నల్గుండ్వార్ (రౌండ్ టేబుల్ ఇండియా), కిరుబా మునుసామి (సుప్రీంకోర్టు న్యాయవాది), బీనా పల్లికల్ (నేషనల్ కాంపెయిన్ ఆన్ దళిత్ హ్యూమన్ రైట్స్), రమేశ్ నాథన్ (నేషనల్ దళిత్ మూవ్ మెంట్ ఫర్ జస్టిస్), ఆశా కౌతల్ (ఆల్ ఇండియా దళిత్ మహిళా అధికార్ మంచ్), పాల్ దివాకర్ (ఆసియా దళిత్ రైట్స్ ఫోరం).

పరిశీలనాంశాలు: 1. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మార్చ్ 22న హింస పెల్లుబకడానికి దారితీసిన ఘటనల పరంపరను నిర్ధారించడం, అర్థం చేసుకోవడం. 2. ఈ ఘటనల పర్యవసానంగా జరిగిన మానవహక్కుల ఉల్లంఘనను గుర్తించడం. 3. యూనివర్సిటీ అధికారవర్గం, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం, యూనివర్సిటీ విద్యార్థులు, అధ్యాపకులు మొదలైన సంబంధిత వర్గాలన్నిటికీ కీలకమైన సూచనలు చేయడం ద్వారా యూనివర్సిటీ క్యాంపస్‌లో సాధారణ పరిస్థితులు, శాంతి నెలకొనడానికీ, వివక్షారహితమైన వాతావరణం నెలకొనడానికీ దోహదం చేయడం.

కార్యకర్తలు, విద్యావేత్తలు, న్యాయవాదులతో కూడిన నిజ నిర్ధారణ బృందం విద్యార్థులను, అధ్యాపకులను, పోలీసు అధికారు[illegible] మంత్రిని, స్థానిక పౌరసమాజ సంస్థలను కలుసు[illegible] సేకరించింది. సేకరించిన సాక్ష్యాధారాలన్నిటితో బృంద[illegible] నివేదికను త్వరలో విడుదల చేస్తుంది. ఈ బృందం హైదరాబా[illegible] యూనివర్సిటీలో మార్చ్ 22 న పెచ్చరిల్లిన హింస [illegible] చెంది, అందుకు ప్రతిస్పందనగా ఏర్పాటయింది.

నిజ నిర్ధారణ బృందం యూనివర్సిటీ అధికా[illegible] వైస్ చాన్సలర్ డా అప్పారావుతో, రిజిస్ట్రార్ తో, చీఫ్ సె[illegible] తో మాట్లాడడానికి చాల ప్రయత్నాలు చేసింది. ఇందుక[illegible] అధికారిక లేఖలు రాసి ఇచ్చినప్పటికీ, నిజ నిర్ధారణ బృ[illegible] బైట చాలసేపు నిరీక్షింపజేసి, చాలసేపు గడిచిన తర్వాత, క[illegible] నిరాకరించారు. తాను అంతకు ముందురోజే యూ[illegible] రిలేషన్స్ కు బాధ్యుడుగా ఒక ప్రొఫెసర్ ను, యూ[illegible] ప్రతినిధిగా నియమించానని, నిజ నిర్ధారణ బృందం ఆ[illegible] వైస్ చాన్సలర్ సూచించారు.

ఆ ఇన్ చార్జ్ ప్రొఫెసర్ విపిన్ శ్రీవాస్తవ. మొదట [illegible] దీర్ఘకాలిక సెలవుపై వెళ్లినప్పుడు ఆపద్ధర్మ వైస్ [illegible] నియమితులైన వ్యక్తి. కాని అధ్యాపకులు, విద్యార్థుల [illegible] అవిశ్వాసం ప్రకటించడంతో ఆ బాధ్యతలు తీసుక[illegible] అందువల్ల ప్రొ. పెరియసామి ఆ బాధ్యతలు తీసుకో[illegible]

ప్రతిస్పందన ఆహ్వానించదగినదిగా ఉంది. హైదరాబాద్ ప్రజలు ఈ విద్యార్థుల కోసం వంటలు వండి ఆహారాన్నీ నీటినీ తెచ్చి అందిస్తున్నారు.

ఈ పరిణామాల నేపథ్యంలో, రోహిత్ ఆత్మహత్య లేవనెత్తిన ఇబ్బందికరమైన ప్రశ్నలను పదే పదే అడుగుతూ ఉండాలని మేం పౌరులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం. అవి మన విద్యా సంస్థలలో ఇంకా కులం బలం ఉండడం మీద ప్రశ్నలు. విద్యార్థుల హత్యకు యూనివర్సిటీ అధికారుల బాధ్యతను ఎత్తి చూపడంలో ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్యం మీద, నిరాకరణ మీద ప్రశ్నలు. విశ్వవిద్యాలయాలనేవి మన సంక్లిష్ట సామాజిక వ్యవస్థలను అర్థం చేసుకోవడానికి ఉపకరించే స్థలాలు. అక్కడ అధికార దుర్వినియోగం మీద, నిరంకుశ ఆధిపత్యం మీద తప్పనిసరిగా ప్రశ్నలు సంధించాలి.

ఇవాళ సంక్షోభంలో ఉన్న విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థులుగా, అన్యాయానికి వ్యతిరేకంగా గొంతెత్తినందుకు విద్యార్థుల మీద అత్యాచారాలు జరుగుతున్న స్థితిని మీ దృష్టికి తేవడానికి మేమీ లేఖ రాస్తున్నాం. హైదరాబాద్ యూనివర్సిటీ, జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ, ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, ఢిల్లీ యూనివర్సిటీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మద్రాస్, అలహాబాద్ యూనివర్సిటీ వంటి అనేక విద్యా[illegible] రాజ్యాంగం హామీ ఇచ్చిన హక్కులను పరిరక్షించడం కోస[illegible] విద్యార్థులకూ, అధ్యాపకులకూ మా సంఘీభావం [illegible] కులతత్వం, పితృస్వామ్యం నిండిన విశ్వవిద్యాలయ [illegible] వ్యతిరేకంగా న్యాయం కోసం సాహసికమైన పోరాటం [illegible] వేములకూ, ఆమె పోరాటానికీ మేం మద్దతు ప్రక[illegible] 22 ఉదయం వెంటాడి, వేటాడి పట్టుకుని తప్పుడు కేసుల[illegible] గురిచేసిన విద్యార్థులనూ, అధ్యాపకులనూ తక్షణమే బేష[illegible] చేయాలని మేం డిమాండ్ చేస్తున్నాం. భావప్రకటనా స్వే[illegible] భయోత్పాతాన్ని వ్యాపింపజేసే ఎటువంటి హింసనైనా మే[illegible] ఒక నిజమైన, మౌలికమైన ప్రజాస్వామ్యానికి సురక్షితమైన [illegible] భారతదేశాన్ని తయారుచేసేందుకు అవస[illegible] కొనసాగించవలసిందిగా విద్యార్థులనూ పౌరు[illegible] కోరుతున్నాం. ప్రతి ఒక్కరూ సురక్షితంగా మనగలి[illegible] ప్రపంచం కోసం ప్రతి ఒక్కరూ ఎలుగెత్తవలసిందిగా క[illegible]

(దాదాపు మూడు వందల మంది పూర్వ విద్యా[illegible] చేసిన ఈ లేఖ మార్చ్ 24న ఇంటర్నెట్ మీద ప్రచు[illegible]

మేం శ్రీవాస్తవను కలవాలని కోరినప్పుడు ఆయన నిజ నిర్ధారణ బృందాన్ని కలవబోనని, కేవలం ఫోన్ మీద మాత్రం మాట్లాడతానని అన్నారు.

రిజిస్ట్రార్ ను, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ను కలవడానికి నిజ నిర్ధారణ బృందం చేసిన ప్రయత్నాలు కూడ అలాగే విఫలమయ్యాయి. యూనివర్సిటీకి చెందిన సీనియర్ అధికారులందరూ కూడ జరిగిన ఘటనల మీద ఎవరితోనూ ఎట్టి పరిస్థితులలోనూ మాట్లాడడానికి సిద్ధంగా లేరని వారు స్పష్టంగా చెప్పారు.

బహుశా ఈ కారణం వల్లనే నిజ నిర్ధారణ బృందాన్ని యూనివర్సిటీ ప్రధాన ద్వారం దగ్గర భద్రతాసిబ్బంది అడ్డుకున్నారు. లోపలికి వెళ్లడానికి అనుమతించలేదు.

యూనివర్సిటీ క్యాంపస్ లో నెలకొన్న అసాధారణ పరిస్థితి కారణంగా వార్తాపత్రికల, ఎలక్ట్రానిక్ ప్రసార మాధ్యమాల వ్యక్తులు, రాజకీయ, సామాజిక, విద్యార్థి బృందాలు, వ్యక్తులతో సహా బైటి వ్యక్తులెవరినీ క్యాంపస్ లోకి అనుమతించబోమని మార్చ్ 23న రిజిస్ట్రార్ కార్యాలయం విడుదల చేసిన ప్రకటనతో భయభీతావహ పరిస్థితి మరింత పెరిగింది.

యూనివర్సిటీని బైటి ప్రపంచంతో సంబంధం లేని ఒక 'దుర్గం' లాగ మార్చే ప్రయత్నంలో భాగంగానే ఈ ప్రకటన వెలువడిందని మాకు బలంగా అనిపించింది. బైటి సందర్శకులెవరూ క్యాంపస్ లో అధ్యాపకులను, విద్యార్థులను కలవడానికి వీలు లేకుండా చేసి, మార్చ్ 22న జరిగిన హింసాకాండ పరిస్థితులను తమంతట తాముగా చూసి నిర్ధారించుకునే అవకాశం దొరకకుండా చేయడానికి యూనివర్సిటీ అధికారులు ప్రయత్నిస్తున్నారు.

దీన్నిబట్టి క్యాంపస్ లో మార్చ్ 22న జరిగిన హింసకు సంబంధించి యూనివర్సిటీ అధికారులు బహిర్గతం చేయదలచిన విషయాల కన్న దాచిపెట్ట దలచుకున్న విషయాలే ఎక్కువగా ఉన్నాయని స్పష్టమవుతున్నది.

నిజ నిర్ధారణ బృందం విద్యార్థి ప్రతినిధులను, అధ్యాపకులను, పోలీసు అధికారులను (డిసిపి కె కార్తికేయ, ఎసిపి, ఇనస్పెక్టర్), రాష్ట్ర హోం మంత్రిని కలవగలిగింది.

మధ్యంతర నిర్ధారణలు

1.రోహిత్ వేముల ఆత్మహత్యకు సంబంధించి వైస్ చాన్సలర్ అప్పారావు మీద షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల (అత్యాచారాల నిరోధ) చట్టం, 1989 కింద కేసు నమోదై ఉంది. కాని ఇప్పటివరకూ ఈ విషయంలో ఎటువంటి చర్యా జరగలేదు.

2. ఆయన అనూహ్యంగా క్యాంపస్ లో ప్రవేశించడం ఆయనకు మద్దతు ఇచ్చే విద్యార్థుల, అధ్యాపకుల సహకారంతో ఒక పద్ధతి ప్రకారం జరిగి, హింసను పెచ్చరిల్లజేసింది.

3. వైస్ చాన్సలర్ తిరిగి పదవిని స్వీకరించడంలో కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ పాత్ర, జరిగిన పద్ధతి పారదర్శకంగా లేవు.

4. ఈ మధ్య కాలంలో ప్రొ. పెరియసామి వైస్ చాన్సలర్ గా ఉండగా యూనివర్సిటీ ప్రశాంతంగా, క్రమబద్ధంగా నడుస్తుండిందని నిర్ధారణ అయింది. యూనివర్సిటీ అకడమిక్ కౌన్సిల్ పనితీరుతో సహా తరగతులు, మిగిలిన వ్యవహారాలు మామూలుగా జరిగిపోతున్నాయి. విద్యార్థులు, అధ్యాపకులు కూడ తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. అప్పారావు నిరవధిక సెలవు మీద ఉన్నప్పుడు కూడ విద్యార్థి సంఘం, అధ్యాపకులు, ఇతర రాజకీయ పార్టీలు క్యాంపస్‌లో వేర్వేరు డిమాండ్ల మీద ఆందోళనలు జరుపుతూనే ఉన్నారు.

5. కేంద్ర మంత్రి దత్తాత్రేయ, సుశీల్ కుమార్ ల మీద కూడ నాన్ బెయిలబుల్ నేరాల మీద కేసు నమోదై ఉన్నప్పటికీ ఇప్పటివరకూ వాళ్లను అరెస్టు చేయలేదని తెలుస్తున్నది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఈ నిష్క్రియాపరత్వం పరిస్థితి చెయిజారిపోవడానికి కారణమయింది.

6. క్యాంపస్ ప్రశాంతత భగ్నం కావడం: నిరవధిక సెలవుపై వెళ్లిన వైస్ చాన్సలర్ అప్పారావు తిరిగిరావడం క్యాంపస్ లోని శాంతిని భగ్నం చేసింది. క్యాంపస్ కు వెళ్లాలనే ప్రగాఢమైన కోరికను అప్పారావు తమతో వ్యక్తం చేశారనీ, ఆ పని మాత్రం చేయవద్దని పోలీస్ కమిషనర్, హోం మంత్రి గట్టిగా చెప్పామనీ, అలా వెళితే యూనివర్సిటీ ప్రశాంతత భగ్నం అవుతుందని చెప్పామనీ హోంమంత్రి అన్నారు. హోం మంత్రిత్వశాఖ ఇచ్చిన సలహాను కూడ పెడచెవినపెట్టి వైస్ చాన్సలర్ యూనివర్సిటీకి వెళ్లారు.

7. పోలీసుల పాత్ర: అరెస్టు చేసిన వ్యక్తులను చట్టప్రకారం 24 గంటల లోపు మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచలేదు.

8. విద్యార్థినులు: పోలీసులు విద్యార్థినుల మీద పెద్దఎత్తున దాడి చేశారని, వారితో అసభ్యకరంగా మాట్లాడారని, అత్యాచారం చేస్తామని బెదిరించారని ఆరోపణలు వచ్చాయి. అలాగే మైనారిటీ విద్యార్థులను ఎంచుకొని దాడిచేశారనీ, వారిని "టెర్రరిస్టులు" అని సంబోధించారనీ ఆరోపణలు వచ్చాయి.

9. పోలీసులు తమంతట తామే వ్యక్తిగత పూచీకత్తుపై బెయిల్ ఇచ్చి విద్యార్థులను, అధ్యాపకులను వదిలిపెట్టడానికి అవకాశం ఉన్నప్పటికీ జుడిషియల్ కస్టడీకి పంపించారు.

సిఫారసులు

యూనివర్సిటీలో సాధారణ పరిస్థితులను, శాంతిని పునరుద్ధరించేందుకు నిజనిర్ధారణ బృందం ఈ సిఫారసులు చేస్తున్నది: 1. విద్యాసంబంధమైన ప్రయోజనాలరీత్యా, యూనివర్సిటీలో శాంతియుత వాతావరణాన్ని పునరుద్ధరించడం కోసం, సక్రమమైన న్యాయవిచారణ జరగడంకోసం, వైస్‌చాన్సలర్ అప్పారావును విచారణ ఫలితం వెలువడే వరకూ సస్పెండ్ చేయవలసిందిగా నిజనిర్ధారణ బృందం సిఫారసు చేస్తున్నది.

2. ఇప్పటివరకు నమోదైన కేసుల విషయంలో (వైస్ చాన్సలర్ మీద, విద్యార్థుల అరెస్టుల మీద) పోలీసులు తమ స్పందనను త్వరితం చేయాలని, సమర్థంగా, తగిన చట్టబద్ధమైన పద్ధతిలో ఈ రెండు కేసులలోనూ వ్యవహరించాలని నిజనిర్ధారణ బృందం సిఫారసు చేస్తున్నది.

3. యూనివర్సిటీలో సాధారణ పరిస్థితిని తక్షణమే పునరుద్ధరించాలి. యూనివర్సిటీ లోపలికీ బైటికీ సులభమైన రాకపోకలు ఉండాలి. మొత్తం యూనివర్సిటీని మామూలు స్థితికి తేవాలి. యూనివర్సిటీ విద్యా సంబంధమైన ఆరోగ్యం ఇప్పటికే చెడిపోయింది, దాన్ని బాగుచేయడానికి ఇది అవసరం.

4. ఎస్.సి., ఎస్.టి. అత్యాచారాల నిరోధ చట్టం సెక్షన్ 4 ప్రకారం తమ విధులు నిర్వర్తించడంలో నిర్లక్ష్యం కనబరిచిన పోలీసు అధికారుల మీద తక్షణమే నేరవిచారణ జరపాలి, చర్యలు తీసుకోవాలి.

5. క్యాంపస్‌లో సాధారణ పరిస్థితి నెలకొనేలా చూడడంలో రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.

6. యూనివర్సిటీ విద్యార్థులతో, అధ్యాపకులతో సంప్రదింపులు జరిపి, ప్రస్తుత వైస్ చాన్సలర్‌ను తొలగించి ఆ స్థానంలో మరొక వైస్ చాన్సలర్‌ను నియమించాలి. విద్యాప్రమాణాలను సాధించడమనే యూనివర్సిటీ ప్రధాన లక్ష్యంతో అధికారవర్గపు మార్పు సున్నితంగా జరిగేలా వెంటనే, సమర్థమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నాం. వీ

రోహిత్ మరణం-కులం, మతం, లింగం

దేశమంతా పరుచుకుని ఉన్న అగ్రకుల దురహంకార కోరల్లో చిక్కుకున్న దళితుల ఆవేదనకు అద్దం పడుతూ రోహిత్ వేగుచుక్కగా నిలిచాడని అంటున్నారు ప్రొ. చల్లపల్లి స్వరూపరాణి

'తన ప్రేమలోనూ, ద్వేషంలోనూ స్పష్టంగా లేనివాడు తన కాలాన్ని ప్రభావితం చేయలేడు' - డా. బి.ఆర్. అంబేద్కర్.

రోహిత్ ప్రజలను, ప్రకృతిని, నక్షత్రాలను మనసారా ప్రేమించాడు. అసమానత్వాన్ని, వివక్షను అంతే స్పష్టంగా ద్వేషించాడు. మనుషులను ఓట్లుగా, వస్తువులుగా కుదించే సమాజ లోసుగుల కందిరీగల పుట్టను కదిలించాడు. కొందరికి జీవితం వడ్డించిన విస్తరి అయితే, మరి కొందరికి బతుకే ఒక శాపంగా ఉండడాన్ని ప్రశ్నించాడు. కొన్ని కులాలను పుట్టుకతోనే నేరస్థ జాతులుగా భావించే వలసవాద ధోరణిని తిరస్కరించాడు. వ్యవస్థలో అడగకుండానే అన్ని హామీలను పొందిన వారు హుందాగా, నింపాదిగా ఉంటే తాను మాత్రం పరుగెడుతూనే ఉన్నాడు. పరుగెత్తి పరుగెత్తి పాతికేళ్లకే అలసిపోయాడు. రోహిత్ నిశ్శబ్దంగా నిష్క్రమించాడు.

దళిత, బహుజన అస్తిత్వ ఉద్యమాలు స్తబ్దతకు లోనై ఒక రకమైన నిష్క్రియా పర్వంలోకి వెళ్లిపోయిన సందర్భంలో రోహిత్ అన్ని నిశ్శాబ్దాల్ని పటాపంచలు చేస్తూ, తాను మాత్రం వెళ్లిపోయాడు. అతని నిష్క్రమణ విద్యార్థి లోకంతో పాటు దళిత, బహుజన ఉద్యమ శ్రేణులు ప్రజా ఉద్యమాలలో కూడా సునామిని సృష్టించిందనవచ్చు.

జవహార్‌లాల్ నెహ్రూ అన్నట్లు హేతువాదాన్ని, మానవతావాదాన్ని ముందుకు తీసుకెళ్లేవిగా ఉండి విద్యార్థుల విశాల ప్రాపంచిక దృక్పథానికి వాకిళ్లు తెరవవలసిన విశ్వవిద్యాలయాలలో దాగున్న అగ్రహారాలను బయటి ప్రపంచానికి చూపించాడు రోహిత్. నాణ్యతా ప్రమాణాల రీత్యా దేశంలోనే అగ్రగామిగా నిలిచి ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కూడా కులం విషయంలో సగటు భారతీయ గ్రామానికి తీసిపోదని రోహిత్ చెప్పకనే చెప్పాడు.

సెంట్రల్ యూనివర్సిటీలో గత కొంత కాలంగా చాలా ఆత్మహత్యలు జరిగాయి. ఒక రకంగా అవన్నీ అక్కడి మనువాదం చేసిన హత్యలే! అగ్రకుల యువకుడి చేతిలో ప్రేమ పేరుతో మోసపోయిన దళిత విద్యార్థిని సునిత నుంచి అధ్యాపకుల నుంచి కుల వివక్షకు, వేధింపులకు గురై దాన్నుంచి బయటపడలేని నిస్సహాయ స్థితిలో ఆత్మహత్యకు పాల్పడిన సెంథిల్ కుమార్ వరకు అందరూ బ్రాహ్మణ వాద కుట్రలకు బలైపోయిన వారే! కానీ వారంతా ఈ దుర్గతను తమ వ్యక్తిగత సమస్యగా భావించినట్లు అనిపిస్తుంది. కానీ రోహిత్ ఒక అంబేద్కరైట్, బుద్ధిస్ట్. అక్కడ దళిత విద్యార్థులకు అండగా నిలబడుతూ బ్రాహ్మణీయ భావజాలానికి సవాలు విసురుతూ వస్తున్న 'అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్' (ఎఎస్ఎ)లో క్రియాశీలక సభ్యుడు, నాయకుడు. అలాంటి రోహిత్ ఆత్మహత్య అతని వ్యక్తిగత వైఫల్య ఫలితం కాదు. ఇది పైకి కనిపించని [illegible] ఆత్మహత్యలకు, హత్యలకు దృశ్యరూపం.

రోహిత్ అంబేద్కరిజాన్ని, బౌద్ధాన్ని, మార్క్సిజాన్ని తన జీ[illegible] అనుభవంలోంచి సీరియస్‌గా అధ్యయనం చేసి [illegible] చదువులో కూడా చురుకైనవాడని అతని ప్రొఫైల్ [illegible] పుట్టుకతో సంబంధం లేని ప్రతిభ రోహిత్‌ది. బతుకు పోరాటాల రాటుదేలిన జ్ఞానం అతని సొత్తు. అతనికి చదువంటే మంచినీళ్ల ప్రాయం [illegible] అగ్రహారం వంటి సెంట్రల్ యూనివర్సిటీలో [illegible] ప్రకాశించాడు. పూలే, అంబేద్కర్ అందించిన సామాజిక ఉద[illegible] స్ఫూర్తితో సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ఉన్నత విద్యా వ్యవస్థ చాపకింద నీరులా ఉండే బ్రాహ్మణవాదాన్ని ఫేస్‌బుక్ లో ఎండగడుతూ ఉరకలెత్తే చైతన్య ప్రవాహమై సాగిపోయాడు రోహిత్

1994లో ప్రారంభమైన నాటి నుంచి 'అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్' హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో [illegible] అధ్యాపకులు, పరిపాలక సిబ్బందికి గొడ్డలి పెట్టుగా ఉంటూ, దళిత విద్యార్థులను వేధించే వారిని ఎప్పటికప్పుడు నిలదీస్తూనే [illegible] గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే మొదటి తరం విద్యార్థులు తెలుగు మీడియం చదువుల వలన అక్కడి చదువుల ఒత్తిడితో పాటు కుల వివక్షను తట్టుకోలేక బిక్కుబిక్కుమంటూ ఉంటారు. [illegible] క్యాంపస్‌లో పరాయీకరణకు గురయ్యే ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు ఈ అసోసియేషన్ అండగా ఉంటూ, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతుంది. ఈ క్రమంలో వారు చేపట్టే కార్యక్రమాలు దళిత విద్యార్థులను చైతన్య పరుస్తూ, వారు మేధావులుగా ఎదగడానికి తోడ్పడుతున్నాయి. ఈ క్రమంలోనే రోహిత్ వంటి వేగుచుక్క ఆవిర్భవించడం సహజంగా జరిగింది. అయితే దళిత విద్యార్థులను కులం కారణంగా [illegible] తప్పించడం, వారికి రీసెర్చ్‌లో సహకరించకుండా వేధించడంతో పాటు అంబేద్కర్ వాదులంటే దేశ ద్రోహులు, సంఘ వ్యతిరేక శక్తులు అనే భావనను ఆ యూనివర్సిటీ అధ్యాపకులు చాలా కాలంగా వ్యక్తం చేస్తూ ఉండడం గమనార్హం. దీనిపైన అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రారంభ కార్యదర్శి అయిన నాగప్పగారి సుందరరాజు వంటి వారు అధ్యాపకులను నిలదీయడంతో పాటు ఈ అంశం పైన కవిత్వం కూడా రాసి పోస్టర్లుగా అంటించడం జరిగిన చరిత్ర. ఇక్కడ దళితుల [illegible] గత ఇరవై సంవత్సర కాలంలో అనేక సార్లు బో[illegible] వారి కదలిక పైన కనిపించని ఒక నిఘా, వారి భావప్రకటనా స్వేచ్ఛ పైన నిషేధం అమలవుతూ వస్తుంది. ఈ నేపథ్యం నుండి రోహిత్

మరణాన్ని అర్థం చేసుకోవడం సులభం.

రోహిత్ మరణం సందర్భంగా ముందుకొచ్చిన చర్చలలో ప్రధానమైనవి కులం, మతం, జెండర్. రోహిత్ అతని కులం కారణంగానే సాంఘిక బహిష్కరణకు గురయ్యాడని అందరికీ బాహాటంగానే తెలిసినప్పటికీ అవతలి వర్గం అతన్ని ఎస్‌సి కేటగిరీ నుంచి తప్పించడానికి సాంకేతిక పరమైన అంశాల కోసం వెతకడం అనే కుల తత్వవాద ఎత్తుగడ జుగుప్సాకరంగా సభ్య సమాజం సిగ్గుపడేలా చేసింది. చుండూరు దళితుల ఊచకోత కేసులో కూడా బాధితుల పేర్లు క్రైస్తవ మతాన్ని సూచించే విధంగా ఉండడంతో వారు బిసిలు అవుతారని, కాబట్టి ఆ కేసును ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం పరిధిలోకి తీసుకురాకూడదనే వాదనలు అగ్ర కులస్థులు తీసుకురావడం తెలిసిందే! దళితులపై అత్యాచారాలు జరిగిన సందర్భంలో వారి కులమే అక్కడ కేంద్ర బిందువు అయినప్పటికీ 1989లో ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం వచ్చిన నాటి నుండి దోషులు సాంకేతిక పరమైన అంశాల వైపు చర్చను మళ్లించడం ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం పరిధి నుంచి దోషుల్ని తప్పించడమే కాకుండా ఆ దుర్మార్గంపై పెల్లుబికిన ప్రజాగ్రహాన్ని పక్కదారి పట్టించి సంఘటన తీవ్రతను తగ్గించే ప్రయత్నంగా భావించాలి. బాల్యం నుండి తండ్రి నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురై ఒంటరి తల్లి పెంపకంలో ఎంతో వేదనను, కన్నీళ్లను దిగమింగిన రోహిత్ దళితుడు కాకపోతే ఇంకేమవుతాడు? అతని మరణానంతరం విచారణ పేరుతో జరిగిన అపరాధ పరిశోధన రోహిత్‌ను మళ్లీ మళ్లీ చంపే ప్రయత్నమే!

రోహిత్ విషయంలో ఏనాడో చిన్నతనంలో తల్లీ బిడ్డలను ఒదిలి వెళ్లిన తండ్రిని తెరమీదకు తీసుకురావడం రోహిత్ తల్లిని తీవ్రమైన మానసిక వేదనకు గురిచేసే అంశం. కుల పితృస్వామ్య వ్యవస్థలో దళిత స్త్రీ చివరి మెట్టులో ఉంటుంది. ఆమె పీడితులలోనే పీడితురాలు. అందునా భర్త నుంచి విడిపోయిన ఒంటరి పేద దళిత స్త్రీ జీవితం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతుంది. రోహిత్ తల్లి టైలరింగ్ చేసి, బిడ్డల్ని సాకి, చదివించడమే కాదు, రోహిత్‌కు నక్షత్ర మండలాన్ని కలగనే దమ్ము, ధైర్యాన్నిచ్చింది. ఇంకా ఆమె పెంపకం అతడిలో అన్యాయాన్ని ఎదిరించే సాహసాన్ని నేర్పింది. అన్ని అవరోధాలకు ఎదురీదినప్పటికీ కొడుకు చావులో కూడా ఆమె సామాజిక నేపథ్యం, జెండర్ ఆమెను కుళ్లబొడవడం బ్రాహ్మణ వాదం, పితృస్వామ్యం కలిసి సాగించిన వికృత క్రీడ!

ఇక మతం విషయానికి వస్తే ఈ దేశం హిందువులదని, హైందవేతరులంతా పరాయి వారేకాక దేశ ద్రోహులనే ధోరణి అనధికారికంగా కొనసాగుతుంది. రోహిత్ విషయంలో జరిగిన అన్యాయాన్ని పక్కన పెట్టి అతని కులం ఏమిటో తేల్చాలని హిందూ ధర్మాన్ని పరిరక్షించే ఒకానొక సంస్థ బాహాటంగానే ప్రకటించింది. అలాగే రోహిత్ మరణం అనేది దేశ భక్తులకు, దేశద్రోహులకు మధ్య వివాదంగా ఎబివిపి పేర్కొనడం అనేది హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దళిత విద్యార్థులనే కాకుండా బయట ఉండే లౌకిక ప్రజాస్వామిక వాదులను కూడా దిగ్భ్రాంతికి గురి చేసింది. గత కొంత కాలంగా హిందుత్వవాదులు జారీ చేస్తున్న తాకీదులతో ఇక్కడ హైందవేతరుల భావప్రకటనా స్వేచ్ఛ, సాంస్కృతిక అస్తిత్వం సంక్షోభంలో పడి అభద్రతకు గురికావడం చూస్తున్నాం. ఇక్కడ జంతువులకు ఇచ్చేపాటి విలువ మనుషులకు ఇవ్వకపోగా, అన్యాయంగా చంపబడ్డ వారిని కుక్కలతో పోల్చే ఫాసిస్ట్ ధోరణి పెచ్చరిల్లి పోతుంది. అది రోహిత్, అతని స్నేహితుల విషయంలో కూడా రుజువయింది. ఈ దేశంలో ఒక అగ్రకులస్థుడు ఉరిశిక్షలకు వ్యతిరేకంగా చర్చిస్తే అతడు గొప్ప హక్కుల ఉద్యమకారుడైపోతాడు. మరొక బ్రాహ్మణుడు కులం వద్దంటే అతన్ని సంస్కర్త అంటుంది సమాజం. అదే చర్చ దళితులు చేస్తే వారు దేశ ద్రోహుల జాబితాలో చేరిపోతారు. కుల వ్యవస్థలో బలైపోయేవాడు కులం గురించి మాట్లాడితే అతన్ని కులవాది అని ముద్రవేయడం సమకాలీన చరిత్రలో చూస్తూనే ఉన్నాం. ఉరిశిక్షల్ని వ్యతిరేకించిన అగ్రకుల మేధావులెవరూ దేశ ద్రోహులు కానప్పుడు దళిత రోహిత్‌లు దేశ ద్రోహులు, సంఘ వ్యతిరేక శక్తులు ఎందుకవుతారు? అనే ప్రశ్నకి సమాజం, అధికార వ్యవస్థలు ఎప్పటికీ సమాధానం చెప్పలేవు.

ఎవరెన్ని అనుకున్నా రోహిత్ జీవితం 'దళితం' కావడమే కాక, తనొక అంబేద్కరైట్ కాబట్టి తన అస్తిత్వం గురించి తానెవరికి సంజాయిషీ ఇచ్చుకోనవసరం లేదు. కుడి ఎడమల దగాపడిన తన దళిత తనాన్ని రోహిత్ బలవన్మరణంతో తిరుగులేని విధంగా స్థాపించుకున్నాడు. తన మాటలోని నిజాయితీ, తాను సొంతం చేసుకున్న అంబేద్కర్ వారసత్వం అతడు రాసిన ఉత్తరంలోని ప్రతి పదంలో కనిపిస్తుంది. రోహిత్ సంధించిన ప్రశ్నల వెలుగులో దళిత, బహుజన విద్యార్థి ఉద్యమాలు వేడెక్కుతున్నాయి. ఉన్నత విద్యా సంస్థలలో కుల వివక్ష పైన ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతుంది. విశ్వవిద్యాలయాలలో దళిత విద్యార్థుల వెతలకు రోహిత్ ప్రాణత్యాగం ముగింపు కావాలి. బహుశా! రోహిత్ కోరుకున్నది కూడా అదే కావచ్చు. ప్రకృతిని, ప్రజలను ప్రేమించిన రోహిత్ తన నిష్క్రమణతోనైనా మేధోరంగంలో, ప్రజా ఉద్యమాలలో గడ్డకట్టిన నిశ్శబ్దం బద్దలవుతుందని, తన తోటి వారు స్వేచ్ఛగా గాలి పీల్చుకునే పరిస్థితులు వస్తాయని ఆశించి ఉండవచ్చు. ఏది ఏమైనా తన ప్రేమలోనూ, ద్వేషంలోనూ స్పష్టత గలిగిన రోహిత్ తన కాలాన్ని ప్రభావితం చేశాడనడానికి తన మరణం నుంచి పుట్టిన భూకంపమే సాక్ష్యం. ఇప్పుడు రోహిత్ తన ఒంటరి బాల్యాన్ని జయించి సమూహంలోకి ప్రయాణం మొదలు పెట్టాడు. సమాజపు నీలినీడల నుంచి నక్షత్రాల అంచుల దాకా రోహిత్...

(రచయిత ప్రొఫెసర్, నాగార్జున విశ్వవిద్యాలయం) వీ

పాఠకులు ఫిర్యాదులు, సమాచారం కోసం కార్యాలయానికి పనిదినాల్లో ఉదయం 10:30 నుండి సాయంత్రం 6.00 గంటలలోగా స్వయంగా లేదా ఫోన్ ద్వారా సంప్రదించవచ్చు. మిగతా సమయాల్లో ఫోన్ చేస్తే అది ఫ్యాక్స్‌లోకి వెళ్లి మీకు జవాబు రాదు. అప్పుడు మీరు ఫోన్ ఎత్తికూడా మాట్లడడంలేదని అనుకునే అవకాశం ఉంది. ఇది గమనించగలరు.

రాజ్యాంగ బలంలేని సామాజిక న్యాయం

రాజకీయ పార్టీలు ఎన్నికలకు ముందు ఇచ్చే వాగ్దానాలు అధికారంలోకి వచ్చాక అమలు చేయడం లే[illegible] అధికారంలోకి రావడానికి ఇచ్చేవే తప్ప అమలు చేయడం సాధ్యం అయ్యేవి కావని అంటున్నారు సంతోష్

మన దేశంలో దాదాపు పదేళ్లకోసారి రిజర్వేషన్ల చుట్టూ రాజకీయ వివాదాలు చెలరేగుతూనే ఉన్నాయి. 1990లో మండల్-1 వ్యతిరేకోద్యమం, 2006లో మండల్-2 వ్యతిరేకోద్యమం జరిగాయి. ఇటీవలి కాలంలో కులాధారిత రిజర్వేషన్ల కొరకు తమ కులాన్ని ఓబిసిల పరిధిలో చేర్చాలంటూ గుజరాత్‌లో పటేళ్లు, హర్యానాలో జాట్లు, రాజస్థాన్‌లో గుజ్జర్లు, ఏపిలో కాపులు, మహారాష్ట్రలో మరాఠాలు ఆందోళనలకు దిగారు. వివక్ష, వ్యవస్థీకృత అసమానతల వల్ల తీవ్ర సవాళ్లను ఎదుర్కోవటం అన్ని సమాజాలలో ఉన్నా ... పుట్టుకతోనే దారుణ అణచివేతకు, అవకాశాలను తిరస్కరించే దుర్మార్గాన్ని అనాదిగా అమలుచేస్తున్న మనువాద దేశం మనది. ఈ వివక్షకు విరుగుడుగా మన రాజ్యాంగ నిర్మాతలు కుల వ్యవస్థ ఆధారంగా నిర్మితమైన విద్య, సామాజిక వెనకబాటుతనాన్ని ప్రామాణికంగా తీసుకొని రిజర్వేషన్లను నిర్ణయించారు. సామాజిక వెనుకబాటుతనమే ఆర్థిక వెనుకబాటుతనానికి దారితీసిందన్న సూత్రీకరణతోనే వారీనిర్ణయం తీసుకున్నారు. సామాజిక వివక్ష వేరు, ఆర్థికంగా వెనకబడి ఉండడం వేరు అనేది మన రాజ్యాంగ నిర్మాతలు, సామాజిక శాస్త్రవేత్తలు నిర్ధారణ చేశారు. సామాజిక వికాసం చెందడం వేరు, ఆర్థికంగా బలపడడం వేరు. ఆర్థికంగా ఎదిగినవారు సామాజికంగా ఎదగకపోవచ్చు.

భారత రాజ్యాంగంలోని 15(4), 16(4) అధికరణాలు ఈ విషయాన్నే స్పష్టం చేస్తున్నాయి. ఇవి ప్రాథమిక హక్కుల్లో భాగం కాబట్టి రిజర్వేషన్లు సామాజికంగా వెనకబడిన కులాల ప్రాథమిక హక్కుగానే చూడాలి. ఇంకా చెప్పాలంటే రిజర్వేషన్లు పేదరిక నిర్మూలన పథకం కాదు. రిజర్వేషన్లకు ఏది ప్రాతిపదికగా ఉండాలనే అంశంపై హైకోర్టుల్లో, సుప్రీంకోర్టులో అనేకసార్లు చర్చలు జరిగాయి. పలు తీర్పులు వచ్చాయి. అయినా ఓబిసి కోటా పేరిట దేశంలో సాగుతున్న ఈ ఆందోళనలకు కారణం ఏమిటి? అంటే, కేవలం రాజకీయ పార్టీల ఓట్ల అవకాశవాద రాజకీయమేనని తేట తెల్లమవుతోంది. తమ పబ్బం గడుపుకోవడానికి వారు అనుసరిస్తున్న తప్పుడు వైఖరులు, ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వడం వలన ఈ గందరగోళానికి దారితీస్తోంది. ద్వంద వైఖరులతో కూడిన పార్టీల అవకాశవాద రాజకీయాలు మరింత ఆజ్యం పోస్తున్నాయి. రాజకీయ పార్టీలు కులాల పేరుతో చీలిపోవడం లేదా రాజకీయ ప్రయోజనాల కోసం కులాల కుమ్ములాటలను ప్రోత్సహిస్తున్నాయి. దీంతో ఈ తరహా ఆందోళనలు భారత సమాజానికి, ప్రత్యేకించి రాజ్యవ్యవస్థకు పెనుసవాల్‌గా మారుతున్నాయి. ఏపిలో కాపులు తాజాగా హర్యానాలో జాట్లు గతంలో రాజస్థాన్‌లో గుజ్జర్లు, గుజరాత్‌లో పటేళ్లు, చేపట్టిన రిజర్వేషన్ల ఆందోళన తీవ్ర హింసాయుతంగా మారింది.

అధికారం కోల్పోయినప్పుడు తమ బలం పెంచుకోవడానికి రాజ్యాంగ, హేతుబద్ధ, న్యాయపరిధి, సామాజిక హిత[illegible] రాజకీయ పార్టీలు తమ డిమాండ్లు వినిపిస్తున్నాయి. [illegible] వ్యవస్థలో ఇలాంటి సమస్యాత్మక, వివాదాస్పద అం[illegible] ఎప్పుడూ రాజకీయ స్వార్థచింతనాపరులు, అవకా[illegible] ప్రచారాంశాలుగా మారు తాయి. ఒక వైపు [illegible] ఉద్యోగవకాశాలు, మారుతున్న ఆర్థిక వ్యవస్థ కారణ[illegible] నిరుద్యోగంతో తలెత్తుతున్న అసంతృప్తి, నిరస[illegible] రెచ్చగొట్టడం ద్వారా రాజకీయ అండదండలు ఉ[illegible] బలాన్ని చూపించుకునే ప్రయత్నం చేస్తున్నాయి. [illegible] మౌలిక సమస్యలను పరిష్కరించని పాలక వర్గాలు [illegible] నల్లేరుపై బండిలా తమ పాలన సాగించుకుంటారు. [illegible] దేశంలోని చాలా ప్రాంతాల్లో కుల రిజర్వేషన్ల ఆందో[illegible] పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అందరినీ ఒక్కటిగా [illegible] అంశాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇలా[illegible] అంశాలను మనిషిని మత్తులో ఉంచే నల్లమ[illegible] ఉపయోగించుకుంటున్నాయి. ప్రజలను ఒక్కటిగా ఉ[illegible] విడదీయడం ద్వారా వారిని నడిపించడం, పాలించడ[illegible] కళగా మారింది.

రిజర్వేషన్ల అంశంపై రాజ్యాంగబద్ధమైన ప[illegible] న్యాయశాస్త్రం పదేపదే స్పష్టం చేస్తూనే ఉంది. సుప్రీంకోర్ట[illegible] తీర్పులు ఇస్తూనే ఉంది. రిజర్వేషన్లు కల్పించేందుకు [illegible] ప్రాతిపదిక కాదు, కారాదని, అది కేవలం ప్రారం[illegible] స్పష్టంచేసింది.. ఓపెన్ కేటగిరీకి సహేతుకమైన స్థా[illegible] ఉన్నందున రిజర్వేషన్లు 50 శాతం మించరాద[illegible] ఆదేశించింది. జాట్లకు రిజర్వేషన్లు కల్పించడం రాజ[illegible] అసాధ్యమని సుప్రీంకోర్టు వెల్లడించింది. రిజర్వేషన్లపై [illegible] విధానానికి... "సామాజికంగా వెనుకబడిన తరగతులకు [illegible] తమంతట తాము చెప్పుకునేవారు" కొలబద్ధ కార[illegible] న్యాయస్థానం ప్రకటించింది. అత్యంత దయనీయమైన స్థితి[illegible] మాత్రమే కొత్తగా రిజర్వేషన్లు కల్పించాలి. ఇప్పటివరకు [illegible] పునరావృతం కారాదని కూడా స్పష్టం చేసింది.

మొత్తం తొమ్మిది రాష్ట్రాల్లో ఎనిమిది కోట్ల మంది జా[illegible] రాజకీయాలకు ఉపయోగపడే విధంగా వారికి గుర్తించ[illegible] ఓటు బ్యాంకు ఉంది. అందువల్ల జాట్లకు రిజర్వేషన్ల గురిం[illegible] చెప్పిన విషయాలనూ రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు [illegible] "తొమ్మిది రాష్ట్రాల్లో ఉన్న జాట్లను రాష్ట్రాలు చెబుతు[illegible] జాబితాలో చేర్చేందుకు అర్హత ఉందని కేంద్ర ప్రభు[illegible]

అభిప్రాయంతో మేం అంగీకరించలేం" అని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. అయినా, రాజకీయ పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఈ కుల కల్లోలాన్ని ఎగదోస్తున్నాయి. దానిలో భాగంగా ఏడాది క్రితం హర్యానా శాసనసభ ఎన్నికల ముందు బిజెపి జాట్లకోసం కోటా పెడతామని వాగ్దానం చేసింది. జాట్లు పెద్ద ఎత్తున బిజెపిని ఎన్నికల్లో సమర్థించారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వచ్చింది. వాగ్దానం అమలు కానందున మళ్లీ హర్యానాలో జాట్లు బజారుకెక్కారు. హింసకు పాల్పడ్డారు.

సుప్రీం కోర్టు చాలా స్పష్టంగా చెప్పినా హర్యానా జాట్ రిజర్వేషన్ సమస్యపై కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడితో ఓ కమిటీని ఏర్పాటుచేయడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమే. మరోవైపు కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ హర్యానా శాసనసభ బడ్జెట్ సమావేశంలో జాట్లను ఒబిసి జాబితాలో చేర్చాలనే తీర్మాణం ఆమోదిస్తామన్నారు. దీనివల్ల ఇతర రాష్ట్రాల్లో ఓబిసి కోటా కోరుతున్న కులాలవారు మళ్లీ వీధుల్లోకి వచ్చేందుకు అవకాశం కల్పించడమే అవుతుంది. రాజ్యాంగబద్ధంగా అసాధ్యమైన అంశాలపై రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు హామీలివ్వడం, ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టేలా వ్యవహరించడం అనాగరికమైన చర్యలుగా ఆయా కులాలకు చెందిన జనాన్ని ఆ సామాజికవర్గ పెద్దలు, నేతలు వీధుల్లోకి తీసుకురావడాన్ని సమర్థించడం ఉచితం కాదు.

పంజాబీ మాట్లాడేవారు తమకు ఒక రాష్ట్రం (పంజాబీ సుబా) కావాలని కోరడం వల్ల హర్యానా అస్తిత్వం 1966లో ఉనికిలోకి వచ్చింది. భాషల ప్రాతిపదికగా హిందూ సిక్కు వర్గాల ఏకీకరణ జరగడం మరొక కారణం. పంజాబీ హిందువులు హిందీ తమ మాతృభాష అని ప్రకటించుకున్నారు. దీని ఫలితం ఏమిటంటే పంజాబీ జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ పట్టణీకరణ జరిగిన కొన్ని జిల్లాలు హర్యానాలోకి వచ్చాయి. మళ్లీ ఇందులో ఎక్కువ జనాభా దేశ విభజన కాలంలో పాకిస్తాన్ నుంచి కాందిశీకులుగా ఇక్కడకు వచ్చిన కుటుంబాలకు చెందినది. వారిని ఇప్పటికీ కాందిశీకులనే పిలుస్తారు. ప్రస్తుత ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ కట్టర్ అలా వచ్చిన కాందిశీకుల కుటుంబానికి చెందినవారే. ఆయన కుటుంబం ఝూంగ్ అనే చోటు నుంచి వలస వచ్చింది.

దశాబ్దాలు గడిచిన తరువాత హర్యానాలో పంజాబీ జనాభా 56 శాతానికి పెరిగింది. అంటే జాట్‌లతో (30 శాతం) దాదాపు సమానం. పంజాబ్ నుంచి 1966లో విడిపడి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడ్డాక హర్యానాలో జాట్ కులస్తులదే ప్రాబల్యం. ఇంతవరకూ రాష్ట్రాన్నేలిన ముఖ్యమంత్రులు పదిమందిలో ఏడుగురు ఆ కులానికి చెందినవారే. అసెంబ్లీలోని 90 స్థానాల్లో మూడోవంతు వారివే. నిరుడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించాక కట్టర్ కులానికి చెందిన మనోహర్‌లాల్ కట్టర్ సీఎం అయ్యారు. జాట్ కాకుండా వేరే కులానికి చెందిన వ్యక్తి సీఎం కావడం చాన్నాళ్ల తర్వాత ఇదే మొదటిసారి. దానికితోడు కేబినెట్‌లోని 8మంది మంత్రుల్లో ఇద్దరు మాత్రమే జాట్ కులస్తులు. గ్రామసీమల్లో ప్రాబల్యం ఉన్న కులస్తులుగా జాట్‌లు ఈ పరిణామాలను జీర్ణించుకోలేకపోతున్నారన్నది నిజం.

తమను రిజర్వేషన్ కోటాలో చేర్చాలంటూ హర్యానాలో ఇటీవల జాట్లు లేవదీసిన ఉద్యమం హింసాత్మకంగా మారి, సాధారణ జనజీవితాన్ని కొన్ని రోజులపాటు స్తంభింపజేసింది. హింసాకాండ చెలరేగడంతో పలువురు మృతి చెందారు. 50 వేల కోట్ల రూపాయల ఆస్తి నష్టం జరిగింది. ఢిల్లీ నగరానికి నీళ్లు, ఆహార పదార్థాల సరఫరాను అడ్డుకుంది. హర్యానాలో ప్రజల ఆకాంక్షలను అందుకునే స్థాయిలో ముఖ్యమంత్రి మనోహర్ పనిచేయడం లేదన్నది కఠిన వాస్తవం. అయితే, జాట్లను రెచ్చగొట్టి హర్యానాలో రావణకాష్ఠంగా మార్చిన పాపంలో కాంగ్రెస్ పాత్ర కొట్టిపారేయలేనిది. హర్యానా జాతీయ రహదారిపై వెళ్తున్న వాహనాలను ఎక్కడికక్కడ ఆపి ఆందోళనకారులు లూటీ చేసినట్లు, కొందరు మహిళలపై అత్యాచారాలకు పాల్పడినట్లూ వార్తలు వెలువడ్డాయి. జాతీయ రహదారిపై ముర్తల్ ప్రాంతంలో చిక్కుకుపోయినవారిపై అల్లరిమూకల ఆగడాలు అన్నీ ఇన్నీ కావు. దిక్కుతోచక బిక్కుబిక్కుమంటున్న మహిళలపై దాడులకు పాల్పడటం, అత్యాచారాలకు పాల్పడటం అమానుషత్వానికి పరాకాష్ఠ అని వేరే చెప్పనవసరం లేదు.

1991లో గుర్నాంసింగ్ కమిషన్ మరో ఏడు కులాలతోపాటు జాట్‌లను కూడా బిసిల్లో చేర్చవచ్చునని సిఫార్సు చేసినప్పటినుంచి ఆ కులంలో కోటా ఆందోళన రాజుకుంది. అప్పట్లో భజన్‌లాల్ సర్కారు జాట్‌లను బిసిలుగా గుర్తిస్తూ నోటిఫికేషన్ జారీచేయడం, ఆ తర్వాత ఉపసంహరించుకోవడం వారిలోని ఆగ్రహాన్ని మరింత పెంచింది. ఆ తర్వాత రెండు జాతీయ కమిషన్లు (1999, 2011) జాట్లను ఒబిసిలో చేర్చడాన్ని తిరస్కరించాయి. 2011లో ఏర్పాటైన కెసి గుప్తా కమిషన్ జాట్‌లకు మరో నాలుగు కులాలకు రిజర్వేషన్లు కల్పించాలని ఏడాది తర్వాత సిఫార్సు చేసింది. దానికి అనుగుణంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అప్పటి భూపేందర్‌సింగ్ హూడా ప్రభుత్వం 2013లో నిర్ణయం తీసుకున్నా సుప్రీంకోర్టు దాన్ని కొట్టేసింది. రిజర్వేషన్లకు వాస్తవంగా అర్హత ఉన్నవారెవరో తేల్చే ప్రక్రియ నిరంతరం కొనసాగుతుండాలని... ఆ అధ్యయనాంశాల ఆధారంగా నిర్ణయం ఉండాలి తప్ప, రాజకీయ ప్రయోజనాల దృష్టితో ఆలోచించి ఎవరికి పడితే వారికి కోటా వర్తింపజేయడం సరికాదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. హర్యానా విషయానికొస్తే రాష్ట్రంలోని 80 కులాల్లో ఇప్పటికే 63 కులాలు వివిధ కేటగిరీల కింద రిజర్వేషన్లు పొందుతున్నాయి. 2014 సార్వత్రిక ఎన్నికల ప్రకటన వెలువడటానికి ఒక రోజు ముందు కేంద్ర ప్రభుత్వం ఓబిసి కేంద్ర జాబితాలో జాట్‌లను చేరుస్తూ నోటిఫికేషన్ విడుదల చేసింది. హర్యానాతో పాటు రాజస్థాన్, యుపి, బిహార్, మధ్యప్రదేశ్, గుజరాత్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ప్రాబల్యం ఉన్న జాట్ కులస్తుల ఓట్లు రాబట్టడమే యుపిఏ సర్కారు లక్ష్యం.

2015లో జరిగిన హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బిజెపి గెలుపొందడంతో ఈ రాష్ట్రాన్ని ఒక కుదుపు కుదిపింది. జాట్లను సవాలు చేస్తున్నట్టు బిజెపి జాట్ వర్గానికి చెందని వ్యక్తిని, ఆరెస్సెస్ ఆదేశానుసారం గత రెండు దశాబ్దాల పరంపరను మారుస్తూ కట్టర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసింది. అది కూడా పంజాబీ కాందిశీకుల కుటుంబానికి చెందిన వ్యక్తిని (కట్టర్) ముఖ్యమంత్రి పదవికి ఎంపిక చేసింది. మంత్రి వర్గంలో రెండో స్థానం కూడా జాట్ వర్గానికి చెందని అనిల్ విజయ్‌కే ఇచ్చింది. ఇతడు కూడా పంజాబ్ నుంచి వచ్చినవాడే. కొత్త పోలీస్ డైరెక్టర్ జనరల్ కూడా జాట్ వర్గానికి చెందనివాడు. కీలక స్థానాలలో ఉన్న చాలామంది కూడా జాట్‌లు కారు. ఇదంతా చూసిన జాట్‌లు తమను అధికారంతో పాటు అన్నిటికీ దూరం చేస్తున్నారని భావించేట్టు చేసింది. అప్పటినుంచి జాట్లలో నిరసన స్వరం

వ్యక్తమవుతోంది. ఆ ఆగ్రహమే ఇప్పుడు చెలరేగిన హింస రూపంలో బయటపడింది. ఈ హింసకు తక్షణ కారణం కురుక్షేత్రకు చెందిన బిజెపి ఎంపి (సైనీ కులస్తుడు) జాట్‌లకు వ్యతిరేకంగా ఒక ఓబిసి సైన్యాన్ని తయారు చేయాలని, ఈ సైన్యం జాట్‌లను మావోయిస్టులను కాల్చినట్టు కాల్చి పారేయాలని ప్రచారం ప్రారంభించాడు. పైగా ఆ వర్గాన్ని పందులు అని సంబోధించాడు. ఇంత జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం గోశాలలు ఏర్పాటు చేయడం, గురుకులాలు స్థాపించడం, పాఠశాలల్లో భగవద్గీత బోధనను తప్పనిసరి చేయడం వంటి హిందూత్వ అంశాలకు పరిమితమైంది.

దేశంలో హరిత విప్లవం అత్యధికంగా సాఫల్యం చెందిందని ఒకప్పుడు చెప్పుకోబడిన రాష్ట్రాల్లో హర్యానా ఒకటి, అలాగే ఆంధ్రప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్రలలో (జల వనరులు ఉన్న) కొన్ని ప్రాంతాలలో వ్యవసాయం ద్వారా ప్రయోజనం పొందిన కాపులు, పటేళ్లు, జాట్లు, గుర్జర్ల చేతుల్లోనే సేద్య భూమి ఎక్కువగా ఉంది. వ్యవసాయమే వీరికి మూలాధారం. వీరంతా ఆర్థికంగా అభివృద్ధి చెంది సౌకర్యవంతమైన జీవితాలను గడుపుతున్నారు. సామాజికంగా, రాజకీయంగా తమ తమ రాష్ట్రాల్లో చాల ప్రభావితం చేయగల శక్తి కలిగి ఉన్నారు. వ్యాపారపరంగా, రాజకీయంగా ముందంజలో ఉన్నారు. వీరంతా నేడు తమను ఒబిసిగా పరిగణించాలని డిమాండు చేస్తున్నారు. నిజానికి వెనుకబడిన కులాల కోసం ఏర్పడిన జాతీయ కమిషన్ వీరి డిమాండ్‌ను స్వీకరించలేదు. ఓబిసి జాబితాలో చేర్చాలంటే కేవలం కులం అనే కొలబద్దే సరిపోదు. దానికి ఆర్థికపరమైన కొలమానం కూడా ఉందని కమిషన్ స్పష్టం చేసింది.

పాతికేళ్ల క్రితం రిజర్వేషన్లు రద్దు చేయాలని డిమాండు చేసిన కులాలే ఇప్పుడు తమకు రిజర్వేషన్లు కావాలని డిమాండు చేస్తున్నాయి. ఈ కులాలు 1960వ దశకంలో హరిత విప్లవం ద్వారా లబ్ధి పొందిన ధనిక రైతులే, ఇప్పుడు తామూ వెనకబడిన కులాలకిందికే వస్తామని వాదిస్తున్నాయి. తమలో పేదరికం ఏ స్థాయిలో ఉన్నదో ఏకరువు పెడుతున్నాయి. అయితే వీరి వాదనలో ఓ మెలిక ఉంది. 'ఇస్తే మాకూ రిజర్వేషన్లు ఇవ్వండి... లేదా అందరికీ తీసేయండి' అన్నదే వారి డిమాండ్. ఇప్పుడు రాజస్థాన్‌లో గుజ్జర్‌లైనా, గుజరాత్‌లో పటేళ్లయినా, మహారాష్ట్రలో మరాఠాలైనా, ఏపిలో కాపులైనా, హర్యానాలోని జాట్‌లైనా అదే కోరుతున్నారు. ఏపిలో కాపులైతే 1966 వరకూ తమకున్న కోటాను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు.

గుజరాత్‌లో పటేళ్లది మరో సమస్య, వారు నిర్వహిస్తున్న చిన్నా చితకా వ్యాపారాలు, పరిశ్రమలు మూతబడుతున్నాయి. సామ్రాజ్యవాద ప్రపంచీకరణ అభివృద్ధి నమూన పేరిట అమలవుతున్న ఉపాధి రహిత విధానాలు కూడా ఒక కారణం. మరోవైపు ప్రపంచ ఆర్థిక మాంద్యం వలన ఎగుమతులు తగ్గి పరిశ్రమలు మూతపడి నిరుద్యోగం దినదినం పెరిగిపోతోంది. ఇలా దిక్కుతోచని స్థితిలో ఉన్న కులాలకు రిజర్వేషన్లు ప్రత్యామ్నాయంగా కనిపిస్తున్నాయి. ఈ పరిణామంతో ఓబిసి కులాలు కలవరపడుతున్నాయి. రిజర్వేషన్లకు సామాజిక వెనకబాటుతనం ప్రాతిపదిక కావలసినచోట ఆర్థిక స్థితిగతులు గీటురాయి కావడమేమిటని ఆ కులాలు ప్రశ్నిస్తున్నాయి. అన్ని విధాలా అభివృద్ధి చెంది ఉన్న కులాల వారికి ఓబిసి గుర్తింపునిస్తే తమకున్న కొద్దిపాటి అవకాశాలూ దెబ్బతింటాయన్నది ఓబిసిల వాదన. ఇలాంటి వైరుధ్యాలను పరిష్కరించడం అంత సులభం కాదు.

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సందర్భంగా టిడిపి ఎన్నికల ప్రణాళికలో చంద్రబాబు అలవికాని హామీలిచ్చాడు. అందులో ఒకటి కాపు గెలిస్తే కాపులను ఓబిసి జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చారు. ముద్ర దీక్ష సందర్భంగా మరోసారి చంద్రబాబు సర్కారిచ్చిన హామీ తాత్కా ఉపశమనం మాత్రమే. ఆ గండం గట్టెక్కడం కోసం తీసుకునే ఇలా చర్యలు మాత్రమే దీర్ఘకాలంలో ఇటువంటి ఉద్యమాల [illegible] ఉపయోగపడవు. అందువలన సమస్యను సమగ్రంగా పరిశీలించి [illegible] విధానాల్లోని లోటుపాట్లను సవరించుకోవడంతోపాటు ఆయా వర్గ డిమాండ్లలోని సహేతుకతను నిర్ధారించడానికి శాస్త్రీయ [illegible] అనుసరించడం ఉత్తమమని పాలకులు తెలుసుకోవాలి.

ఓబిసిలో తమ కులాన్ని చేర్చి రిజర్వేషన్లలో తమకు కోటాను [illegible] సాధించడమనే లక్ష్యం పైకి కన్పిస్తున్నప్పటికీ, ఈ ఉద్యమాలు [illegible] గుజరాత్‌లో పటేళ్లు, ఎపిలో కాపులు, హర్యానాలో జాట్లు తమ కుల ప్రాబల్యాన్ని మరో మారు చాటి చెప్పారు. తమ ఆధిపత్యానికి గండి కొట్టే ప్రయత్నాలను కానీ, ఇతర కులాల పెత్తనాన్ని కానీ అంగీకరించే స్థితిలో లేదని తేల్చి చెబుతున్నారు. ఎలాగైనా ముఖ్యమంత్రి [illegible] దక్కించుకోవాలన్న ఆరాటం ఉద్యమాల వెనుక ఉందని స్పష్టం [illegible] మన పార్లమెంటరీ రాజకీయ వ్యవస్థలో ఓట్లకోసం ఎన్నికల [illegible] హామీలు ఇవ్వడం, పీఠం దక్కాక ఆచరణలో పెట్టకపోవడం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉద్యమాలను ప్రోత్సహించడం అనవాయితీగా మారింది. అంటే పార్టీలు అధికారంలో ఉంటే ఒక విధంగా, అధికారం కోల్పోతే మరో విధంగా వ్యవహరిస్తున్నాయి.

న్యాయాన్యాయాలతో నిమిత్తం లేకుండా పాలకులు నిర్ల[illegible] ఉద్యమకారులు ప్రభుత్వ ప్రైవేట్ ఆస్తులను తగలబెడితే తప్ప తమకు న్యాయం జరుగదన్న అభిప్రాయం ఉద్యమకారుల్లో చోటుచేసుకోవడం విచారకరం. గుజరాత్‌లో పటేళ్ల రిజర్వేషన్ కోసం ఉద్యమించిన హార్దిక్ పటేల్ రాజద్రోహం కేసును సవాలు చేస్తూ పెట్టుకున్న పిటిషన్ విచారణలో భాగంగా సుప్రీంకోర్టు పటేళ్లు సాగించిన ఉద్యమంలో జరిగిన విధ్వంసాన్ని ప్రధానంగా ప్రస్తావించింది. జాట్ల ఆందోళనలో [illegible] కోట్ల రూపాయలకు పైగా ఆస్తులు నాశనం కావడంపై న్యాయస్థానం ఆవేదన చెందుతూ, దేశాన్ని ఇలా బ్లాక్ మెయిల్ చేస్తున్న వ్యక్తులను రాజకీయపార్టీలను వదిలిపెట్టకూడదని హెచ్చరించింది. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తుకు ఆదేశిస్తూ, విధ్వంసకారులను కఠినంగా శిక్షించడానికి వీలుగా కొన్ని మార్గదర్శకాలను రూపొందించబోతున్నట్లు కూడా సుప్రీంకోర్టు ప్రకటించింది.

సామ్రాజ్యవాద ప్రపంచీకరణ వేగవంతమైన గత రెండు మూడు దశాబ్దాల కాలంలో వ్యవసాయం సంక్షోభంలో కూరుకుపోయింది. నిరుద్యోగం పెరిగింది. ప్రభుత్వరంగం కుదించుకుపోయి, విస్తరిస్తున్న ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు సన్నగిల్లాయి. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతున్నదో పాలకులు తెలుసుకోవడం లేదు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రాజకీయార్థిక విధానాలను రూపొందించి అమలు చేయని కారణంగా విద్యావంతులైన యువతీ యువకుల్లో నైరాశ్యం పెరిగిపోతోంది. ప్రజాజీవనం సంక్షోభంలో పడింది. ప్రజల జీవనాధారాలు కొల్లగొట్టారు. నిర్వాసితులను పెంచారు. కొత్త ఉద్యోగాల సృష్టి జరగకపోవడం ఒకవైపు, మరోవైపు ఉన్న ఉద్యోగాలు ఊడిపోవడం జరుగుతోంది. ఈ నేపథ్యంలో యువత వ్యవస్థగత లోపాలను, వాటి మూలాలను అర్థం చేసుకోకుండా, మౌలిక సమస్యల పరిష్కారం కోసం [illegible]

తెలంగాణలో భూసంబంధాలు - ఒక పరిశీలన

ఉమ్మడి రాష్ట్రాల్లో జరిగిన ప్రతి భూసంస్కరణలు భూస్వాములకు, పెట్టుబడిదారులకు మాత్రమే మేలు చేశాయి గాని భూమిలేని పేదలకు కంటి తుడుపు చర్యగా మిగిలాయని అంటున్నారు నలమాస క్రిష్ణ

భూమి సమస్య పరిధి అనంతమయినది. తాత్విక స్థాయి నుండి కనీస భౌతిక అవసరాల వరకు ఎక్కడ నుంచి అయినా భూమికి సంబంధించిన చర్చ మొదలు పెట్టవచ్చు. అసలు భూమి ఎవరిది? ఈ భూమి మీద జన్మించే ప్రతి మనిషికి ఈ భూమిలో తన అవసరాలు తీర్చుకునేందుకు హక్కు ఎందుకు ఉండదు? ఏ కులంలోనో, ఏ ప్రాంతంలోనో లేదా స్త్రీ గానో పుట్టినందుకు భూమి పై హక్కు దక్కక పోవడం న్యాయమేనా ? దేశాభివృద్ధి ప్రజల మధ్య ఉన్న అసమానతల తొలగింపులో భూమి పాత్ర ఏమిటి?' దీనికి పాలక వర్గాలు ఇచ్చే వివరణలు చాలా అసంబద్ధంగానూ, విచిత్రంగానూ ఉంటాయి. కల్పిత గాధల నుండి నడుస్తున్న చరిత్ర వరకు భూమి కోసం జరుగుతున్న యుద్ధాలను చూడవచ్చు. భూమంటే ప్రధానమైన ఉత్పత్తి సాధనం దీనికి సామాజిక రాజకీయాంశాలలో భూమికి అత్యంత ప్రాధాన్యత ఉంది.' పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా భూమి పెరగదు. పారిశ్రామిక వ్యవసాయరంగాలలో భూమి ప్రధానమైన ఉత్పత్తి సాధనంగా ఉంటుంది. మన దేశంలో భూ యాజమాన్యానికి ఆస్థిని బట్టి సామాజిక హోదాను గౌరవాన్ని కల్పిస్తుంది. 1947 అధికార మార్పిడి జరిగిన నాటి నుండి పలు దశలుగా పాలక వర్గాలు భూ సంస్కరణల (కుహన) కోసం అనేక చట్టాలు చేశాయి. భూమిపై హక్కు కోసం జరిగిన వేల సంవత్సరాల పోరాటాల చరిత్రను పరిశీలిస్తే భూమిపై హక్కుకుండే ఆవశ్యకత గుర్తించవచ్చు. మన దేశంలో 13వ శతాబ్దం నుండి వివిధ రైతాంగ ఉద్యమాలు, సాయుధ తిరుగుబాట్లు భూమి కేంద్రంగా అనేకం జరిగాయి. తెలంగాణ ప్రాంతంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, కొమురం భీం తిరుగుబాటు, కరీంనగర్ - ఆదిలాబాద్ రైతాంగ పోరాటాలను అనుసరించి కొనసాగిన నక్సలైట్ ఉద్యమం దాకా నేపథ్యమంత భూమి కేంద్రంగా సాగిన ప్రజా పోరాటాలే.

భూమి సమస్య - తెలంగాణ ప్రభుత్వ విధానం

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతర తొలి ఎన్నికలలో భూమి పంపకం ఆవశ్యకతను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర సమితి భూ పంపకాన్ని ఎన్నికల ప్రణాళికలో ఒక ప్రధానాంశంగా చేర్చింది. దళితులకు, గిరిజనులకు, భూమిలేని పేదలకు మూడు ఎకరాల వ్యవసాయ భూమిని ఇస్తామని ఇక తెలంగాణలోని భూమి లేని నిరుపేద రైతుల సమస్య తీరిపోయినట్లేనని ప్రచారం చేసుకుంది. అధికారంలోకి రాగానే ఆర్భాటపు ప్రకటనలు చేసి భూ పంపకం రాచరికపు చిహ్నంగా నిలిచిన గోల్కొండ కోట వద్ద 2014 ఆగస్టు 15న కొద్ది మందికి భూమి పట్టాలు పంపకం చేసింది. తెలంగాణ ప్రభుత్వం "భూమిపై హక్కు కోసం నెత్తురు దారపోసిన ప్రజలు ఇక పోరాడనవసరం లేదని శాంతియుత మహా విప్లవం ప్రారంభమైందని పాలక వర్గ మేధో భజనబృందం పెద్దపెట్టున ప్రచారం చేసింది. ప్రభుత్వం, భూస్వాముల వద్దనున్న మిగులు భూముల గురించి మాట్లాడకుండ ఎవరైన అమ్మితే దానికి మార్కెట్ ధర ప్రకారం డబ్బు చెల్లించి పంపిణీ చేస్తారట...కార్పొరేషన్ నిధుల ద్వారా భూమి కొని దళితులకు భూమి పంచుతామని ఎస్‌సి సబ్ ప్లాన్ నిధుల నుండి 1000 కోట్లు 2014-15 సంవత్సరానికి చేసిన కేటాయింపులో కేవలం 134 కోట్లు మాత్రమే 2015 అక్టోబర్ నాటికి ఖర్చయ్యాయి. ఇక ముందుకు పోయే అవకాశాలు కనిపించడం లేదు. మొత్తం రాష్ట్రంలో అసలు భూమిలేని రైతు కుటుంబాలు దాదాపు 40 లక్షలు ఉంటే, దళిత కుటుంబాలు 6 లక్షలున్నాయి. తెలంగాణ ప్రభుత్వం 2190 ఎకరాల భూమి మాత్రమే పంపకం చేసింది. లబ్ధిదారుల వివరాలలోకి వెళితే పట్టాఉంటే భూమిలేదు. భూమి ఉంటే సాగు యోగ్యంగా లేదు. ఈ తరహా భూ పంపకాలలోని దున్నేవాడికి భూమి ఎన్నడు దక్కుతుంది. పోనీ నిదానంగా సాగిపోతుందని తృప్తిపడే అవకాశం ఏ మాత్రం లేదు.

ఉమ్మడి రాష్ట్రంలో 1956 కంటే ముందు నుండే తెలంగాణలో భూ సంస్కరణలు పాలక వర్గాలు చేస్తూనే ఉన్నాయి. సంస్కరణలు ఉద్యమించకుండా రాజకీయ నాయకుల అమలుకానీ వాగ్దానాలకు పావులుగా మారిపోతున్నారు.

పాలకులు అభివృద్ధి మంత్ర జపం చేస్తూ అనుసరిస్తూ వచ్చిన అనుచిత విధానాల ఫలితంగా దేశంలో నానాటికీ పేదరికం, నిరుద్యోగం పెరిగిపోతున్నాయి. దుర్భర జీవన పరిస్థితుల్లో ప్రజల్లో అశాంతి పెరుగుతున్నది. భవిష్యత్తు అగమ్యగోచరమై యువత నిరాశా నిస్పృహలకు లోనవుతున్నది. వనరులను యథేచ్ఛగా కొల్లగొడుతూ, తమ దుర్మార్గ దోపిడీ విధానాలకు ప్రజా వ్యతిరేకత అడ్డురాకుండా ఉండేందుకు ప్రజలను పాలకులు కుల మతాలుగా విభజిస్తున్నారు. కొద్దిపాటి ఉపశమన చర్యలు, ప్రజాకర్షక పథకాలతో వీరిని ఆకర్షించేందుకు పూనుకుంటూనే, వీరు సంఘటితపడి పోరాట పథం చేపట్టకుండా చేసేందుకు పాలకవర్గాలు కుల, మత తత్వాలను రెచ్చగొడుతున్నాయి. ఈ ఉద్యమాలకు రాజ్యాంగ బలం లేదు, సామాజిక న్యాయం లేదు, ఉన్నదల్లా కండబలం, అధికార దాహం మాత్రమే. ఈ క్రమంలో గత ప్రభుత్వాలు చేసిన నిర్ణయాలను న్యాయస్థానాలు కొట్టిపారేసిన తరుణంలో, ప్రస్తుతం ఏపి, హర్యానాల్లో జరుగుతున్నది కూడా తాత్కాలిక విన్యాసమే. పాలకుల్లో నైతికత లోపించి, మందబలానికి జడిసి గండం గట్టెక్కడం కోసం తీసుకునే ఇటువంటి చర్యలు దీర్ఘకాలంలో సమస్యను తీవ్రం చేస్తాయే తప్ప పరిష్కరించవు.

(రచయిత ఉపాధ్యాయులు) వీ

ప్రారంభించిన 70 ఏండ్లకు భూమి సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉన్నదన్న చందంగా ఉండడం పరిశీలిస్తే పాలకుల స్వభావం భూమి పంపకంకు నేటికీ ఉన్న ఆవశ్యకత అర్థమవుతోంది. హైదరాబాద్ రాష్ట్రంలోని జమిందారీ జాగీర్దార్ వ్యవస్థ రద్దు చట్టం నుండి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలోని పాలన వరకు ఇన్ని సార్లు భూమి పంపకం ఎందుకు చేయాల్సి వస్తుంది ? నిజంగా భూ సంస్కరణల చట్టాలు భూమిని కేంద్రీకరణను దెబ్బతీయగలిగాయా? నిజమైన హక్కుదారులైన ప్రజలు భూమి కావాలని ఎందకు రాజీలేని పోరాటాలు చేయాల్సి వస్తుంది? పేదలకు పంచడానికి మా వద్ద భూమి లేదని కబుర్లు చెపుతున్న పాలకులు పారిశ్రామిక అవసరాల కోసం 5 లక్షల ఎకరాల భూ నిధిని ఎక్కడి నుండి తెచ్చారు?

భూమిని పంచాలనే డిమాండ్‌ను నీరుకార్చే కుట్ర

భూస్వామ్య వ్యవస్థ స్థానంలో పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధాలు వచ్చాయి కనుక భూ పంపకానికి అంతగా ఆవశ్యకత లేదనే సూత్రీకరణలు చేస్తున్న వారిని కూడా మనం చూస్తున్నాం. కాని వాస్తవంగా పాలక వర్గాలు గతంలో ఎన్నడూ లేనంత దూకుడుగా భూమిపై తన పట్టును పెంచుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇందుకు అనుగుణమైన భూ దోపిడీ చట్టాలను కూడా తీసుకొస్తూనే ఉన్నాయి, "భూమిని యాజమాన్యపు హక్కుగల ఆస్తిగా చూసే కుటుంబాలను భూ కామాందులు (భూస్వాములు) అని భూమిని ఉపయోగ వనరుగా చూసి లాభాపేక్షతో వ్యవసాయోత్పత్తులను పెంచేవాళ్లను ధనిక రైతులు అని, తమ అవసరాల కోసం ఉత్పత్తి చేసుకునే వాళ్లను మధ్య తరగతి రైతులు అని, ఉన్న కొద్ది పాటి భూమి సరిపోక కౌలుకు తీసుకొనో లేదా వ్యవసాయ కూలీ చేసుకొనో బతికే వారిని పేద రైతులు గాను, కౌలుకు కూడా భూమి దొరకక వ్యవసాయ పనుల మీదనే ఆధారపడే వాళ్లను వ్యవసాయ కూలీలుగా విభజిస్తారు". (కొత్త చూపు, 2011 ఆర్ఎస్ రావు పేజీ.నెం.218) ఈ వర్గీకరణలో తెలంగాణలోని 33 లక్షల కుటుంబాలకు భూమి లేదు. 21 శతాబ్దంలో భూమి పంపకం గురించి అరచి గీ పెట్టడం అర్థంలేని పనని ఉపాధి అవకాశాలు పెరిగాయని కొందరంటున్నారు. మరికొందరు ఒకడుగు ముందుకేసి 'చిన్న, సన్నకారు, కౌలు రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వ్యవసాయ రంగంలో సంక్షోభం ఇక తగ్గే అవకాశమే లేదు. కనుక కార్పొరేట్ వ్యవసాయ దశలో భూ పంపకం అనే మాట మరచిపోవాలి. భూమి పంచినా రైతు స్వతంత్రంగా వ్యవసాయం చేసుకోని జీవించే పరిస్థితి లేక ఆత్మహత్య చేసుకొని చావాల్సి వస్తుంది. అలాంటప్పుడు భూ పంపకం చేయాలనే డిమాండ్ ఎందుకు? కూలీలు కనీసం వలసపోయి ఎదో ఒక బతుకీడుస్తున్నారు. కాని రైతులే చస్తున్నారు కదా!' అనే వాదన చేసేవారూ ఉన్నారు.వీరి వాదన ప్రకారం అయితే ఈ నాటి రైతే రేపటికి ప్రాణాలు కోల్పోబోయే మనిషన్న మాట. కాని ఇది సరైనది కాదు పైగా ఈ వాదన పాలక వర్గాలకు లాభం చేస్తుంది. ఆలోచించవలసింది ఏమిటంటే గత 25 సంవత్సరాలలో చావులోనికి నెట్టబడ్డ వ్యాపారస్తులు, మార్కెట్ దళారులు ఎంత మంది ఉన్నారనీ?.. వాస్తవంగా రైతాంగానికి స్వతహాగా ఉన్న భూమి కాని, ప్రజా పోరాటాలలో సాధించుకున్న భూములు కాని లేదా కంటి తుడుపుగా ప్రభుత్వాలు "ఇచ్చిన భూమి రైతులు నిలబెట్టుకోలేని పరిస్థితి నిలబెట్టుకున్నా ఉత్పత్తి సాధించలేని పరిస్థితి, నిలబెట్టుకుని ఉత్పత్తి సాధించినా మిగులు ఉత్పత్తిని తయారు చేయలేని పరిస్థితి ఉండడ [illegible] భూ పంపకాలు నిరర్ధకం అనే అభిప్రాయం ఏర్పడింది. (కొత్త చూపు, 2011 ఆర్ఎస్ రావు పేజీ.నెం.218)

భూమి విలువ విపరీతంగా రోజు రోజుకు పెరుగుతుండటం అయినప్పుడు భూపంపకానికి ప్రాధాన్యత లేదనడం [illegible] లాభదాయకమైన ఉత్పత్తి సాధ్యం కాదని చెప్పడం అంటే పాలకవర్గ వైఫల్యాలను సమర్థించి వారి వాదనను పరోక్షంగా [illegible] అవుతుంది. 'ఒకప్పుడు ఆధిపత్య వర్గాల చేతిలో వ్యవసాయం [illegible] అది లాభదాయకమైంది. ఇప్పుడు వ్యవసాయం అంటే [illegible] స్థితిలో ఉన్నవారే చేసేస్థితి' ఎందుకు ఏర్పడిందో [illegible] సంవత్సరాలలో ప్లాంటేషన్, హార్టీకల్చర్, ఆక్వఫామ్ లాంటి [illegible] కార్పొరేట్ వ్యవసాయం మళ్లీ బడా బడా కంపెనీలకు [illegible] భూ చేకూర్చనున్నాయో అనేక విశ్లేషణలు వస్తున్నాయి. ఈ [illegible] సూత్రీకరణలకు, వాదనలకు తగిన జవాబులు కూడా [illegible]

భూ పంషకం చిత్తశుద్ధితో చేపడుతున్నామని ప్రగల్భాలు [illegible] పంచిన భూమి 2000 ఎకరాలు కాగా గుంజుకుంటున్న భూమి [illegible] ఎకరాలుగా ఉంది. హరితహారం ద్వారా, ఓపెన్ కాస్టు [illegible] ప్లాంట్‌లు, ఫార్మాసిటీలు రోడ్ల వెడెల్పుల ఫిలింసిటీలు, [illegible] ప్రాజెక్టులు అనేకమైన ఇతర పథకాల కింద రైతాంగాన్ని భూమి నుండి గెంటివేసే దారుణాలు మరో వైపు చోటు చేసుకుంటున్నాయి.

భూమి పంపకమనేది పేద రైతాంగాన్ని భ్రమల్లో ముంచే [illegible] నినాదం తప్ప వాస్తవం కాదనేది ఎన్నో సార్లు రుజువైంది. [illegible] ప్రజలు సామూహికంగా ఆ నిర్ధారణకు రాకుండా ఆశ నిరాశల [illegible] పాలకుల వైపు చూస్తూ చేయి చాపే ఫార్ములాను దోపిడీ వర్గం [illegible] కొనసాగిస్తునే ఉంటుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ భూమి [illegible] భూసంస్కరణలు, వాటి ప్రభావాలు పరిశీలించవలసిన [illegible]

రెండు వేల సంవత్సరాల క్రితమే గ్రీకులో వచ్చిన [illegible] నుండి మన దేశంలోనూ, రాష్ట్రంలోనూ ఏ సంస్కరణ వచ్చిన పోరాట వల్లనే తప్ప పాలకుల మానవత్వం వల్లనే ప్రజాస్వామిక [illegible] మాత్రం కాదు. తెలంగాణలోని భూమి గురించి మాట్లాడాలంటే [illegible] పూర్వ నేపథ్యంలోకి కొంచెమైన వెళ్లి చూడాల్సి వస్తుంది. హైదరాబాద్ స్వతంత్ర రాజ్యంగా, దేశంగా చెప్పబడుతున్నప్పటికి [illegible] మైనదేమీ కాదు. ఈస్ట్ ఇండియా కంపెనీ దాని అనంతర [illegible] పాలసీల ప్రభావంలో నడిచిన ఒక సామంత రాజ్యమనేది వాస్తవం.

హైదరాబాద్ రాజ్యం - భూ కేంద్రీకరణ

బ్రిటిష్ ప్రభుత్వం 1840 తీసుకొచ్చిన రైత్వారీ వ్యవస్థ భూమి శిస్తు వసూలు చేసే నూతన విధానాల వల్ల అనేక [illegible] పెద్ద [illegible] భూస్వాములుగా అవతరం ఎత్తినారు. 1840-50 నాటికే తెలంగాణలో పాల్వంచ, గద్వాల, రాచకొండ సిర్నెపల్లి ఐనవోలు ... [illegible] సంస్థానాలు 16 ఉండేవి. అలి సామంత రాజ్యాల [illegible] భూస్వాములు గ్రామల్లో ఉండేవారు. "రాష్ట్రంలో 14 సంస్థానాలు [illegible] వీటిలో 5 పెద్ద సంస్థానాలు గద్వాల, వనపర్తి , జట్ప్రోలు, [illegible] అమరచింత" మొదలైన వాటి అధీనంలో 497 గ్రామాలు 5000 [illegible] మైళ్ల వరకు విస్తరించి ఉండేది. బ్రిటిష్ భూమి శిస్తు [illegible] పర్యవసానంగా శిస్తు వసూలు చేసే కొత్త వర్గం పుట్టుకొచ్చింది

నైజాం నవాబుకు ప్రత్యేకంగా సేవ చేసిన వారికి ఉచితంగా దానంగా

ఇచ్చిన గ్రామాలను జాగీరులు అనేవారు. జాగీరుపై అధికారం కలిగి ఉండేవాడు జాగీర్దారు. జాగీర్దార్ ఎంత పన్ను చెల్లించాలి ?.. చెల్లించాలా? లేదా? అనేది సర్దుబాటును బట్టి ఉండేది. "వివిధ రూపాలలో ఉన్న ఈ జాగీర్దార్లు హైదరాబాద్‌లో 6,535 గ్రామాలలో 40,000 చదరపు మైళ్ల విస్తీర్ణం వరకు వ్యాపించి ఉండేవి. 1922లో జాగీర్ల సంఖ్య 1,167 ఉండగా, 1949 నాటికి 1500 వరకు పెరిగింది." (ఆంధ్రప్రదేశ్‌లో భూ సంస్కరణలు, తెలుగు అకాడమి, 2005 పేజి.నెం.8) ఈ రెండు రూపాలలో కాకుండ ప్రభుత్వ అధీనంలో భూమి (ఖల్సా లేదా దివానీ లేదా రైత్వారీ) రాజ్య భూ భాగంలో 60 శాతం వరకుండేది. ఇది 5,682 చదరపు మైళ్ల విస్తీర్ణంలో 1374 గ్రామల్లో ఉండేది. రైతుల వద్ద నుండి శిస్తులు వసూలు చేసే అధికారం వేలం ద్వారా పొందే మధ్యవర్తులు (దళారీలు) అయిన దేశ్‌ముఖ్, సర్‌దేశ్‌ముఖ్ దేశాయి, సర్‌దేశాయిలుగా బిరుదులలో పిలువబడే పెద్ద వర్గం 1870 నాటికి శక్తి వంతమైన అతి పెద్ద భూస్వాములుగా ఎదిగినారు. అధిక పన్నులు విధించడం వల్ల పంటలు పండక పన్నులు కట్టని రైతుల వద్దనున్న భూమిని దళారీలు స్వాధీనం చేసుకునేవారు. ఇలా పోగుబడ్డ భూముల్లో భూములు కోల్పోయిన రైతాంగాన్ని కూలీలుగా, కౌలు రైతులుగా పెట్టుకొని వెట్టిచాకిరి చేయించుకునేవారు. "అక్షరబలం, అధికార బలంతో 82 రకాల పన్నులు (నిజాం పర్మానా) వసూళ్లు చేసేవారు" 1890 నాటికి హైదరాబాద్ సంస్థానం రెవెన్యూ ఆదాయం 8 కోట్లు కాగా 110 మంది జమీందారుల ఆదాయం 10 కోట్లు ఉండేది. (ఆంధ్రప్రదేశ్‌లో భూ సంస్కరణలు, తెలుగు అకాడమి, 2005 పేజి.నెం.9)

"1901 నుండి 1921 వరకు కౌలుదారుల సంఖ్య 40 వేల నుండి 7.62 లక్షలకు పెరగగా 1931లో వీరి సంఖ్య 4.41లక్షలకు తగ్గిపోయింది.(ఆంధ్రప్రదేశ్‌లో భూ సంస్కరణలు, తెలుగు అకాడమి, 2005 పేజి.నెం.11) అంటే భూ స్వాములు కౌలు రైతులను సైతం గెంటివేసి వెట్టి చేయించుకునే క్రమంలో ఉన్నారన్నమాట. విసునూర్ దొరల చరిత్ర తెలిసిందే. ఒక లక్ష యాభై వేల ఎకరాల భూములున్న భూస్వాముల నుండి మొదలుకొని "తెలంగాణ ప్రాంతంలో నల్గొండ మహబూబ్‌నగర్, వరంగల్లు జిల్లాలలో 500 ఎకరాలకు పైగా భూమి గల పట్టాదారుల సంఖ్య (భూస్వాములు) 550 " (ఆంధ్రప్రదేశ్‌లో భూ సంస్కరణలు, తెలుగు అకాడమి, 2005 పేజి.నెం.13) అంటే మొత్తం వ్యవసాయ భూమిలో 60-70 శాతమని 1950-51లోని పరిపాలనా నివేదిక తెలియజేస్తున్నది.

దేశ వ్యాప్తంగా అనేక రైతాంగ పోరాటాలు నడుస్తున్న నేపథ్యంలో 1919లో అమృత్‌సర్‌లో జరిగిన కాంగ్రెస్ సభలో దున్నే వాడికే భూమి యాజమాన్యం కల్పించాలని, రైతులపై కౌలుకు బదులు పన్ను వేయాలని జమీందారీ ప్రాంతాల్లో కౌలు రైతులకు యాజమాన్యపు హక్కులు ఇవ్వాలని తీర్మానించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ రాజ్యం ఇండియన్ యూనియన్ ఆక్రమణకు గురికావడంతో భారత రాజ్య స్వభావంతో కూడిన పాలన విధానాలలో భాగంగా భూ సంస్కరణలు ముందుకొచ్చాయి. వీటిలో ప్రథమమైనది, ప్రాథమికమైనదీ "తెలంగాణ ప్రాంతంలో జాగిర్దారీ వ్యవస్థ రద్దు" చట్టం. హైదరాబాద్ వ్యవసాయ సంస్కరణల కమిటీ చేసిన సూచనల మేరకు ఈ చట్టం 1949 ఆగస్టు 15న వచ్చింది.

మొదటి దశ భూ సంస్కరణలు - జాగీర్ల రద్దు

"మొదట 1949 అక్టోబర్ నుండి మార్చ్ వరకు తొలగించిన జాగిర్దార్లకు తాత్కాలిక అలవెన్సు ఇచ్చారు. 1950 జనవరి 25న నష్టపరిహారాన్ని నిర్ణయించే నిబంధనతో హైదరాబాద్ జాగీర్ల (కమ్యూనికేషన్) రెగ్యులేషన్ చట్టం 1950 అక్టోబర్ 18న మరో సవరణ ఈ చట్టం ప్రకారం 1950 ఏప్రిల్ నుండి జాగిర్దారుల గత పది సంవత్సరాల ఆదాయాన్ని (1938 నుండి 1947 వరకు) ప్రమాణంగా ఎంచుకొని నిర్ధారించారు" (ఆంధ్రప్రదేశ్‌లో భూ సంస్కరణలు, తెలుగు అకాడమి, 2005 పేజి.నెం.26)

ప్రజల శ్రమను దోచుకొని సంపన్నులుగా ఎదిగిన వారికి రాజ భరణాలు అందించిన స్వాతంత్ర్యం ఇంకా దారుణాతి దారుణాలకు (1948 నుండి 1952) పాల్పడింది. భూమి, భుక్తి విముక్తి కోసం ప్రజలు సాగించిన సాయుధ సంగ్రామం మూలంగా 10 లక్షల ఎకరాల భూమి రైతాంగం చేతుల్లోకి పోయింది. సర్దార్ పటేల్ సైన్యం ఆక్రమణ దాడుల వల్ల సాధించుకున్న ప్రజాధికారం (3000 గ్రామలు) పోయింది. తద్వారా భూమిపై హక్కులు పోయినాయి. చివరికి ప్రజల భూమికి భుస్వాములు నష్టపరిహారం పొందారు. ఇంతకన్న దారుణ దోపిడి ఏముంటుంది. మిలిటరీ, సివిల్ అధికారుల ఆయపాయలు పసిగట్టి అధికార కాంగ్రెస్ దొరలతో దోస్తీగట్టిన తెలంగాణలోని అగ్రకుల రెడ్డి, వెలమ భూస్వాములు తిరిగి అన్ని విధాలుగా లాభం పొందారు. (ఆంధ్రాలో జమీందారులు లాభం పద్దారు.) "రాజాకార్లలో దాదాపు అందరూ ముస్లింలే. తమ ముస్లిం రాజ్యాన్ని రక్షించుకోవడమే వారికి ఏకైక ధ్యేయం అయినప్పటికీ వారు హిందువులైన దొరల గడీలలో తమ శిబిరాలని ఏర్పాటు చేసుకునేవారు. అలాగే దొరలు కూడా గ్రామాల మీద దాడులు నిర్వహించేందుకు, మిలిటెంట్ యువతను హతమార్చేందుకు సంపూర్ణ తోడ్పాటును అందించేవారు."(తిరగబడ్డ తెలంగాణ, ఇనుకొండ తిరుమలి, 2008 పేజీ నెం7)

"ఆస్తి సంబంధాలలో ఎలాంటి మౌలిక మార్పులను తీసుకొని వచ్చాయని చెప్పడానికి వీలులేదని జమీందారీ (జాగిర్దారీ) రద్దువల్ల ఈ దళారీలకు ఆదాయ వనరులలో మార్పు వచ్చిందని, ప్రత్యేకించి పెద్ద ఆదాయాలున్న ఆదాయ పరిమాణం కొంత తగ్గిందని గున్నర్‌మిర్దాల్ అభిప్రాయం. ఈ చట్టం ఒక కంటి తుడుపులాంటిదేనని మోటుగా చెప్పాలంటే భారత్, పాకిస్తాన్‌లలో దళారీల రద్దు కోసం తీసుకున్న చర్యలు వాస్తవంగా దున్నేవాడికే భూమి ఇవ్వడానికి ఉద్దేశించినవి కావని వక్కాణించారు"(ఆంధ్రప్రదేశ్‌లో భూ సంస్కరణలు, తెలుగు అకాడమి, 2005 పేజి.నెం. 28)

1952లో హైదరాబాద్ తెలంగాణ ప్రాంతాలకు వ్యవసాయ భూముల చట్టం కౌలు రైతులకు అనుకూలంగా ఉందని భావించిన భూస్వాములు అది ఏ రూపంలో రైతులను కౌలుదారులుగా ఉండనీయరాదని 1952 ఎన్నికల తర్వాత ఆనాటికి కమ్యూనిస్టు పార్టీ బాగా పలుకుబడి ఉంది) పెద్ద మార్పులు సంభవించని బాలించి కౌలు రైతులను పెద్ద పెట్టున తొలిగించారు.

సాయుధ పోరాటానికి ద్రోహం చేసి ఆయుధాలు దించిన కమ్యూనిస్టుల ప్రతిష్ట తగ్గుముఖం పట్టడం చిన్న చిన్నగా ప్రారంభం కావడం ప్రారంభం మొదలైంది. అది ఓటర్ల పైన కూడా విపరీత ప్రభావం చూపింది. ఉదాహరణకు 1952లో పోలైన ఓట్లల్లో 33 శాతం కమ్యూనిస్టులకు రాగా1957 నాటికి అది కాస్త 27 శాతం తగ్గింది. ఓట్ల నిష్పత్తి ఆధారంగా మొత్తం స్థితిని అర్థం చేసుకోలేనప్పటికీ ఒక నమూనాగా విశ్లేషించవచ్చు. ఈ క్రమంలో 1961 వచ్చిన భూ గరిష్ట పరిమితి చట్టం ఆదర్శంగానే మిగిలి పోయినదిగా మారింది. 1958లో

అసెంబ్లీ ప్రవేశపెట్టిన బిల్లు పై వాదోపవాదాలు జరిగిన తరువాత కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు భూగరిష్ట పరిమితి చట్టం తుది రూపం తీసుకుంది. "దీని ప్రకారం వివిధ రకాల భూముల గరిష్ట పరిమితులని 27 ఎకరాల నుండి 324 ఎకరాలకు నిర్ణయించారు. ఈ చట్టం ప్రకారం 3 లక్షల ఎకరాల భూమి లభిస్తుందని అంచనా వేశారు. తెలంగాణలో 22, 995 ఎకరాలు ఆంధ్రాలో 4305 ఎకరాలు 14లక్షల నష్ట పరిహారమిచ్చి ప్రభుత్వం తీసుకుంది" (ఆంధ్రప్రదేశ్‌లో భూ సంస్కరణలు, తెలుగు అకాడమి, 2005 పేజీ.నెం.33)

1958లోని బిల్లు 1961లో చట్టంగా మారడం వల్ల ఈ మూడు సంవత్సరాలలో భూస్వాములు ఈ చట్టం పరిధిలోకి రాకుండా తమ భూములను వివిధ మార్గాల ద్వారా బినామీ తూర్పుల ద్వారా సురక్షితం చేసుకున్నారనేది స్పష్టంగా కనిపిస్తుంది. ఈ చట్టం భూస్వాముల అక్రమ భూ సంపదను క్రమబద్ధీకరించే చట్టంగా మారిందే తప్ప పేదలకేమీ ఒరగలేదు. ఓ వైపున ఎకరా భూమిలేని కుటుంబాలకు లక్షలాదిగా ఉంటే ఈ చట్టం ద్వారా భూస్వాములకు వేలాది ఎకరాల భూమిని శాశ్వతం చేసేందుకు దోహదం చేసింది.

ఈ చట్టం కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకోవడం కాకుండా మనిషిని ఒక యూనిట్‌గా తీసుకోవడంవల్ల దొరలకు ఎనలేని మేలు జరిగింది. ఉదాహరణకు ఐదుగురు సభ్యులున్న కుటుంబానికి 180 నుండి 360 ఎకరాల మాగాణి 2160 ఎకరాల మెట్ట ఉండవచ్చు. ఇంకా కుటుంబ సభ్యులుంటే ఇంకా హెచ్చుగా ఉండవచ్చు (ఆంధ్రప్రదేశ్‌లో భూ సంస్కరణలు, తెలుగు అకాడమి, 2005 పేజీ.నెం.33)

ఇంత బలహీన ప్రభావం కలిగించే చట్టం నుండి కూడా దేవాదాయ భూములు, చెరుకు పండించే భూములు, కాఫీ, టీ, తేయాకు, రబ్బర్, తోట పంటలు మొదలగు వాటికి సంబంధిత భూములను ఈ చట్టం పరిధిలోకి రాకుండా మినహాయించారు. ఇటువంటి కుహన భూసంస్కరణల ద్వారా భూస్వాములు సెంటు భూమి కూడా నష్టపోరని నాటి కమ్యునిస్టు పార్టీతో సహ ప్రజాస్వామిక వాదులంతా వెలిగెత్తి చాటినారు. కాని భూస్వామ్య వర్గాల కోసమే పనిచేసే పాలకవర్గం సహజంగానే ప్రజలకు అనుకూలంగా చట్టం రూపొందించడం లేదు. "ఈ చట్టాలను భూ ఆకలి గల వారి పట్ల ఎగతాళి పూర్వక మోసంగా పరిగణించవచ్చునని పి.సి. జోషి(కమ్యూనిస్టు పార్టీ నాయకులు) అభిప్రాయపడ్డారు. 1955లో ప్రణాళిక సంఘం శ్రీ గుల్జారీ లాల్ నందా అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీ సహ 1958, పానెల్ ఆఫ్ లాండ్ రిఫామ్స్, 1960 భూ సంస్కరణల మీద పేనల్, 1963-64 భూ సంస్కరణల అమలు కమిటీ, 1966 ప్రణాళిక సంఘం సర్వే మొదలైన ప్రభుత్వ కమిటీ నివేదికలలో దేశంలోను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోను భూసంస్కరణల అమలు ఎంత అధ్వానంగా ఉన్నదో తేల్చి చెప్పాయి. భూస్వాములు రక్షింపబడ్డారు. కౌలుదారులు నెట్టివేయబడ్డారు. భూమి రికార్డులు లేవు, యంత్రాంగం పని చేయడంలేదు. భూసంస్కరణలపై పర్యవేక్షణల బోర్డుగాని, కమిటీగాని లేదు అన్నింటికి మించి చట్టంలో కావాల్సినవి తీసుకోగలిగినాయి. చివరికి ప్రభుత్వ నివేదికలే తేల్చి చెప్పాయి.

న్యాయం చేయలేని కుహన భూ ఉద్యమాలు

1951 ఏప్రిల్ 18న నల్గొండ జిల్లా పోచంపల్లి గ్రామంలో గాంధీ అనుచరుడు వినోభాబావే భూదానోద్యమాన్ని ప్రారంభించాడు. [illegible] ఉద్యమమన్నా సరే ... తెలంగాణలో ఈ ఉద్యమం భూస్వాములు [illegible] గట్టిన దోపిడీ, పీడనల ముసుగు వేసి భూస్వాముల [illegible] మంచితనాన్ని ప్రజాస్వామిక లక్షణాన్ని ప్రపంచానికి [illegible] ఉద్దేశం. ఆనాటికి ప్రజల చేత చీత్కరించబడి [illegible] భూస్వాములకు శుద్ధి కార్యక్రమం చేసి భూస్వాము[illegible] కలపడమనేది భూదానోద్యమం చేసింది. "ఈ ఉద్యమం [illegible] 19[illegible] నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2.4 లక్షల ఎకరాలు [illegible] 'దీనిలో లక్ష ఎకరాలు పునః పంపిణీ చేయగలిగారు.' ఆంధ్రప్రదేశ్‌లో భూ సంస్కరణలు, తెలుగు అకాడమి, 2005 పేజి నెం.42) [illegible] చేశాయని చెప్పబడుతున్న భూములు కూడా వ్యవసాయానికి [illegible] రానివి. భూ గరిష్ట పరిమితికి మించి ఉన్నవి. తగాదాల[illegible] దానంగా ఇవ్వడం వల్ల ఏర్పడ్డ ఆటంకాలు ఇతర సమస్యలతో [illegible] సరిగ్గా జరగలేదు. హింసాత్మక విప్లవాన్ని నిరోధించి అహింసా [illegible] భూమి పంపకం చేస్తామన్న వినోభాబావే పోరాడడం [illegible] మనస్సు కరిగించి దానం పొందాలనే వర్గ సామరస్య [illegible] బోధించడం తప్ప చేసిందేమీ లేదు. ఓ వైపు ప్రజలు 10 లక్షల [illegible] తమ అధీనంలోకి తెచ్చుకుని అనుభవిస్తున్నారు. [illegible] చేసుకుంటున్నారు. ఇలాంటి చోట నిలబడి భూస్వాము[illegible] రూపంలో వహించినా ఫలితం ఆధిపత్య వర్గాలకే అనుకూ[illegible] ఉంటుంది.

'ఈ ఉద్యమం ద్వారా 5 కోట్ల ఎకరాల భూమిని [illegible] స్వీకరించాలనే లక్ష్యాన్ని నిర్ణయించుకున్నారు. 1967 వరకు 42 లక్షల ఎకరాల భూమి దానంగా లభించింది. దానిలో 13 లక్షల [illegible] మాత్రమే పునః పంపిణీ 'చేయగలిగింది.'

(ఆంధ్రప్రదేశ్‌లో భూ సంస్కరణలు, తెలుగు అకాడమి [illegible] పేజీ.నెం.42)

క్రమంగా కమ్యూనిస్టు ప్రభావం క్షీణించిపోతూ [illegible] (1952లో 43 శాతం ఉన్న కాంగ్రెస్ 1972 లో 52 శాతం [illegible] పెంచుకుంది.) ఇతర కారణాల వల్ల భూస్వాము[illegible] భూసంస్కరణలను ఓ నాటకంగా దున్నేవాడికే భూమి అనే [illegible] ప్రభావం వల్ల భూమి సమస్య 1947 నుండి చర్చకు ప్రధానాం[illegible] ఉన్నప్పటికీ, భూమి లేని వారికి న్యాయంచేసే దిశ[illegible] వేయలేకపోయింది.

1. తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా సాధి[illegible] ప్రజాధికారం, భూమిపై హక్కులు పోయినవి.

2. చట్టబద్ధ సంస్కరణలు కూడా భూస్వాముల భూము[illegible] చేశామే తప్ప (90 శాతం) పేదలకు జరిగిందేమీ లేదు.

3. పోరాటాన్ని దారి మళ్లించే క్రమంలో ముం[illegible] భూదానోద్యమం ద్వారా మిగులు భూమిలో 0.5 శాతం [illegible] పొందలేదు.

2016 నాటికి కూడా భూదాన భూముల వివాదాలు నడు[illegible] ఉన్నాయి. అవి ఈనాటికి కూడా 87,000 ఎకరాలు పంచకుండా అలాగే ఉన్నాయి.

(ఇంకా ఉంది...)

(రచయిత తెలంగాణ ప్రజా ఫ్రంట్ ప్రధాన కార్యదర్శి)

తెలంగాణ జెఏసి - తెరవెనుక దృశ్యాలు

తెలంగాణ ఏర్పాటుకు ముందు జెఏసి నిర్వహించిన పాత్ర, తెలంగాణ ఏర్పడిన తర్వాత జెఏసి నిర్వహిస్తున్న పాత్ర గురించి వివరిస్తున్నారు పిట్టల రవీందర్

తెలంగాణ జెఏసి ఒక ప్రత్యేకమైన అస్థిత్వాన్ని కలిగి ఉండి, విశిష్టమైన కార్యాచరణ పద్ధతుల్లో పనిచేసింది. అనేక సంఘాల, సంస్థలకు సంబంధించిన ముఖ్యబాధ్యులు ఇందులో సభ్యులుగా కొనసాగుతున్నారు. జెఏసిలోని సభ్య సంఘానిల్నంటికీ ఎవరి ఎజెండాలు, ఎవరి ప్రాధాన్యతలు, ఎవరి పని పద్ధతులు, నిర్మాణపరంగా ఎవరి నిబంధనలు వారికి ఉన్నాయి. వివిధ అంశాలపైన ఎవరి అవగాహన, ఎవరి ఆలోచన వారికి ఉన్నాయి. అయినా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించినంతవరకు మాత్రం అందరూ ఒక 'ఉమ్మడి ఆలోచన, సమిష్టి కార్యాచరణ' పద్ధతుల్లో గడచిన ఐదు సంవత్సరాలుగా కలిసి పనిచేసారు. జెఏసిలో సభ్యులుగా లేని సంఘాలు, సంస్థలు, వ్యక్తులు, శక్తులు సైతం తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యం కోసం తమ వ్యకిగత లేదా సంస్థాగత ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండానే జెఏసి కార్యాచరణను చాలా సందర్భాలలో ఆమోదించాయి. అనుసరించాయి. తెలంగాణ ఏర్పాటయ్యేవరకు జెఏసి ఒక ఉమ్మడి వేదికగా 'సమాఖ్య' స్వభావంతో కొనసాగింది.

1996లో ఊపందుకున్న తెలంగాణ రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు, రచయితలు, జర్నలిస్టులు ... ఇట్లా అన్నివర్గాల ప్రజలు అనేక త్యాగాలకోర్చి ఏర్పాటు చేసిన పునాదులపైననే తెలంగాణ జెఏసికి ఆ గుర్తింపు దక్కింది. అంతకుముందు తెలంగాణలో అమలు జరిగిన వివక్ష, అణచివేతకు వ్యతిరేకంగా జరిగిన ప్రజా పోరాటాలు, అమరుల త్యాగాలకు గుర్తింపుగానే తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నాయకత్వానికి తెలంగాణ పౌరసమాజం నుండి ఆమోదం లభించిందనే నిజాన్ని కూడా గుర్తుంచుకోవాలి. అంతకుమించి తెలంగాణ జెఏసికి ప్రజల్లో ప్రత్యేక అస్తిత్వంగానీ, గుర్తింపుగానీ అంతకుముందు ఏవీ లేవు. తెలంగాణ జెఏసి నాయకత్వం కిందికి రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, తదితర సంఘాలు, తెలంగాణ విద్యావంతుల వేదికలాంటి అనేక సంస్థలు, వ్యక్తులు, శక్తులు కలిసిరావడంవల్ల రాష్ట్ర సాధన ఉద్యమ నాయకత్వంపైన ప్రజల్లో విశ్వాసం పెరిగింది. ఈ పరిస్థితులకు తగినట్లుగా ఎప్పటికప్పుడు ఉద్యమ కార్యాచరణను రూపొందించుకుని అమలు పరచడంలో తెలంగాణ జెఏసి నిర్వహించిన పాత్ర చరిత్రాత్మకమైనది.

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత ... నెలకొన్న పరిస్థితులు, జరిగిన పరిణామాల నేపథ్యంలో ... 'తెలంగాణ పునర్నిర్మాణానికి' సంబంధించినంతవరకు ఇంతకాలంగా జెఏసి అనుసరిస్తున్న 'ఉమ్మడి ఆలోచన, సమిష్టి కార్యాచరణ' అనే మౌలిక సిద్ధాంతానికి ఆస్కారం లేదు. ఎందుకంటే ... తెలంగాణ స్వంత రాష్ట్రంలో తమ తమ సంఘాలకు, సంస్థలకు సంబంధించిన సమస్యలపై ఎవరికివారుగా ప్రాధాన్యాలు భిన్నంగా ఉంటాయి. ఉదాహరణకు ... తెలంగాణ ఎన్‌జిఓ సంఘానికి ఉద్యోగుల విభజన ప్రక్రియ అత్యంత ప్రధానమైనదిగా ఉంటే, 'తెలంగాణ విద్యావంతుల వేదిక' లాంటి ప్రజాసంఘాలకు యువజన సాధికారికత, విద్యా విషయక అంశాలు, ఇంకొకరికి మున్సిపల్ కార్మికులు కొనసాగిస్తున్న ఆందోళన, మరొకరికి ముస్లిం మైనారిటీలకు ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన రిజర్వేషన్ పెంపు, ఇంకొకరికి గోదావరి నదీజలాల వినియోగంపై తాజాగా వెలుగుచూస్తున్న ప్రతిపాదనలు, అడ్వకేట్లకు ప్రత్యేక హైకోర్టు, మరొకరికి ఉద్యమ నాయకత్వం హామీ ఇచ్చిన 'సామాజిక న్యాయం' తక్షణ ప్రాధాన్యతలుగా కనిపించవచ్చు. అందువల్ల గతంలోలాగా, తెలంగాణ జెఏసి తన సభ్య సంస్థల మధ్యన సమన్వయాన్నిగానీ, సమతూకాన్నిగానీ, ఏకాభిప్రాయాన్నిగానీ సాధించేందుకు అవకాశాలు ఉండవు.

'ఉమ్మడి ఆలోచన, సమిష్టి కార్యాచరణ'కు అనుకూలమైన పరిస్థితులు నిలిచినంతవరకు మాత్రమే సమాఖ్య భావనకు, పనివిధానానికి ఆస్కారం ఉంటుంది. పైగా, తెలంగాణ జెఏసి కేవలం తెలంగాణ రాష్ట్ర సాధన అనే ఏకైక లక్ష్యంతో మాత్రమే ఏర్పాటయ్యింది. రాష్ట్రావతరణ తదనంతర పాత్ర ఏమిటో తెలంగాణ జెఏసి ముందుగా నిర్దేశించుకోలేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అంతహఠాత్తుగా తేలుతుందని కూడా జెఏసికి అంచనాలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటై, కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచిన తర్వాత కూడా జెఏసికి ఒక నిర్దిష్టమైన లక్ష్యాలుగానీ, కార్యాచరణగానీ లేవు. దీనికి సంబంధించిన చర్చకూడా ఇంతవరకూ జరిగిన దాఖలాలు లేవు. జెఏసిలో ఇంతకాలం భాగస్వాములుగా, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఏకైక ఉమ్మడి లక్ష్యంగా కలిసిమెలసి పనిచేసిన సంఘాలు, సంస్థలు తిరిగి వారివారి కార్యక్షేత్రాలకు చేరుకుంటున్నాయి. ఎవరి సంస్థలకు సంబంధించిన పనుల్లో వారు తలమునకలవుతున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం కలిసివచ్చిన సంఘాలు, సంస్థలు వారి వ్యవహారాల్లోకి వారు తిరిగి చేరుకోవడంవల్ల, జెఏసి రూపొందించే కార్యాచరణకు మునుపటిలాగా కలిసివచ్చే పరిస్థితులు సహజంగానే లేవన్నది అంగీకరించవలసిన సత్యం.

ఉద్యమ కాలంలో తెలంగాణ జెఏసికి అన్నివర్గాల ప్రజల నుండి, అన్ని పార్టీలకు చెందిన నాయకుల నుండి, కార్యకర్తల నుండి అనివార్యంగా బేషరతు మద్దతు లభించడానికి కారణం అప్పటి సందర్భంలో తెలంగాణ రాజకీయ నాయకత్వం తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీలకంగా వ్యవహరించకపోవడంతోపాటు తెలంగాణ జెఏసి రాజకీయాలకు అతీతంగా, అందరికీ ఒక ఉమ్మడి వేదికగా ప్రజామోదాన్ని కలిగిఉందనే వాస్తవాన్ని గుర్తుంచుకోవాలి. 2009 డిసెంబర్ 24నాడు తెలంగాణ జెఏసి ప్రారంభమైనప్పుడు భాగస్వాములుగా ఉన్న కాంగ్రెస్, టిఆర్ఎస్‌తో పాటు ఆ తర్వాత బి.జె.పి., తెలుగుదేశం, న్యూడెమోక్రసీ పార్టీలు చేరడంతో రాజకీయ జెఏసిగా పరిణామం చెందింది. తర్వాత చోటుచేసుకున్న రాజకీయ పరిణామాల కారణంగా తెలుగుదేశం పార్టీని జెఏసి నుండి బహిష్కరిస్తే, కాంగ్రెస్‌పార్టీ జెఏసి నుండి బయటకు వెళ్లిపోయింది. గత ఎన్నికల సందర్భంలో నెలకొన్న వైరుధ్యాల కారణంగా తెలంగాణ జెఏసి రాజకీయాలకు అతీతంగా, స్వతంత్రంగా పనిచేయాలని నిర్ణయించుకున్నది. అప్పటి నుండి తెలంగాణ జెఏసి అన్ని రాజకీయపార్టీలతో సమాన దూరాన్ని పాటిస్తున్నది. తెలంగాణ రాష్ట్ర అవతరణ, కొత్త ప్రభుత్వ ఏర్పాటు తదితర పరిణామాల నేపథ్యంలో తెలంగాణ జెఏసి ఒక ప్రజాసంఘంగా పనిచేయాలని నిర్ణయించుకున్నది. అయితే అందుకు అనుగుణంగా అవసరమైన నిర్మాణరూపాన్ని మార్చుకోవడం, భవిష్యత్తు కార్యాచరణకు సంబంధించిన స్పష్టమైన లక్ష్యాలను, మార్గాలను నిర్దేశించుకోవడం, పనిపద్ధతులను సవరించుకోవడం లాంటి మౌలిక అంశాలపై ఇంతవరకూ ఒక ఉమ్మడి అవగాహనకు రాకపోవడం తెలంగాణ జెఏసి ఎదుర్కొంటున్న ప్రధాన లోపంగా కనిపిస్తున్నది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గడచిన రెండేళ్ల కాలంలో తెలంగాణ జెఏసి కార్యాచరణలో స్పష్టత లేకపోవడం, రాష్ట్ర ఏర్పాటు వెంటనే గ్రామ స్థాయి నుండి పార్లమెంటు స్థాయిదాకా వరుసగా ఎన్నికలు రావడంతో ఉద్యమంలో సంఘటితమైన శక్తులన్నీ పార్టీలుగా, ప్రత్యర్థులుగా, ఓటర్లుగా, అభ్యర్థులుగా చీలిపోయారు. దీనికితోడు తెలంగాణ జెఏసికి రాజకీయ ఎజెండా లేకపోవడం, ఎన్నికల సందర్భంలో జెఏసి తనకంటూ ఒక పాత్రను నిర్దేశించుకోకపోవడం, ఫలితంగా ఎన్నికల ప్రచారంలో జెఏసి భాగస్వాములు ఎవరికివారుగా వ్యవహరించడంలాంటి అనేకానేక కారణాల రీత్యా తెలంగాణ జెఏసి గుర్తింపు ప్రశ్నార్థకంగా మారింది. దీనికితోడు తెలంగాణ జెఏసిలో అప్పటివరకూ క్రియాశీలకంగా వ్యవహరించిన నాయకులు వివిధ పార్టీలలో చేరి ఎన్నికల్లో పోటీ చేయడం, రాష్ట్రావతరణ అనంతరం కిందిస్థాయి జెఏసిలకి ఎలాంటి కార్యాచరణ లేకపోవడంతో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయివరకు ఉద్యమంలో చురుకైన పాత్రను పోషించిన నాయకులు చేష్టలుడిగిపోయారు. తెలంగాణ జెఏసి పట్ల కొత్తగా అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రభుత్వాధినేత కె.సి.ఆర్ అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి కూడా జెఏసి క్షీణస్థితికి దోహదం చేసింది. తెలంగాణ జెఏసి పట్ల సానుభూతి, గౌరవం కలిగిఉన్న టి.ఆర్.ఎస్ నాయకులు సైతం పార్టీ అధినాయకత్వం జెఏసి పట్ల అనుసరిస్తున్న వైఖరినే అనుసరించారు.

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జెఏసి నాయకత్వంలో ఎదిగిన గ్రామ, మండల, జిల్లా స్థాయి నాయకులు, ఉద్యమ ఫలితంగా ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తమకు తగిన గుర్తింపు లభించడంలేదని, తమను తెలంగాణ జెఏసి అగ్రనాయకత్వంతో పాటు ప్రభుత్వంగానీ, అధికారపార్టీగానీ ఏ మాత్రం పట్టించుకోవడంలేదనే ఆవేదనతోఉన్నారు. అందువల్లనే అడపాదడపా రాష్ట్ర జెఏసి నాయకత్వం ఇస్తున్న కార్యక్రమాలకు ఆశించినరీతిలో స్పందన లభించడంలేదని జెఏసి అగ్రనాయకత్వంలోని కొందరు పాలకుల దృష్టిని ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నారని, ఫలితంగా ప్రజల్లో జెఏసి పట్ల రోజురోజుకూ విశ్వాసం సన్నగిల్లుతున్నదనే అభిప్రాయాలు బలపడుతున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో సీమాంధ్ర పాలకుల పరిపాలనలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎంఎల్ఏ క్వార్టర్స్‌లో దాదాపు నాలుగు సంవత్సరాల పాటు నిరాటంకంగా ఆఫీసు నిర్వహించుకున్న తెలంగాణ జెఏసి, స్వంత రాష్ట్రంలో నిలువనీడలేని దుస్థితిని ఎదుర్కొంటున్నది. రాష్ట్ర సాధన ఉద్యమాన్ని అత్యంత ప్రతిభావంతంగా, ప్రభావపూరితంగా నిర్వహించిన తెలంగాణ జెఏసి, స్వంత రాష్ట్రంలో కనీసం ఒక కార్యాలయాన్ని కూడా సాధించుకోలేకపోతే, ఇక తాము ఏ విశ్వాసంతో జెఏసిలో పనిచేయాలని ప్రశ్నిస్తున్నవారు కూడా ఉన్నారు. అందువల్ల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైన తర్వాత కూడా తెలంగాణ జెఏసి కొనసాగాలనుకునేవాళ్లు కొత్తగా ఒక స్పష్టమైన అవగాహనతో, లక్ష్యాలతో, కార్యాచరణతో, ప్రతిపాదనలతో ముందుకు రావాలి.

ఒక అసాధ్యాన్ని సుసాధ్యం చేసే పనిలో నాయకత్వ స్థానంలో నిలిచి, ప్రపంచ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఉద్యమానికి నాయకత్వం వహించి, ఒక ప్రాంతానికి సంబంధించిన అన్ని వర్గాల ప్రజలను సంఘటితం చేసి ఉద్యమంలో భాగస్వాములు చేయగలిగి, భిన్న దృక్పథాలను, విభిన్న భావజాలాలను, పరస్పర వైరుధ్యాలను, అనేక వైవిధ్యాలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన తెలంగాణ జెఏసిలాంటి ఒక అత్యద్భుతమైన ఐక్యసంఘటన ఇంతటి దయనీయస్థితికి దారుణస్థితికి దిగజారిపోవడానికి గల కారణాలను విశ్లేషించుకోవాలి. పరిస్థితులను సమీక్షించుకోవాలి. అచంచలమైన విశ్వాసాన్ని ప్రకటించిన ప్రజల్లోనే నమ్మకాలు సన్నగిల్లుతున్నప్పుడు, ఒక్క పిలుపునిస్తే కోటి గొంతులై ఉరకలెత్తిన ఉద్యమ సమాజంలోనే నిరాశలు కమ్ముకుంటున్నప్పుడు, మనలోని లోపాలను సవరించుకుని, వర్తమాన పరిస్థితుల పట్ల అవగాహన పెంచుకుని, భవిష్యత్తుకు సంబంధించిన స్పష్టమైన కార్యాచరణను రూపొందించుకోవాల్సిన బాధ్యత జెఏసి నాయకత్వంపై ఉన్నది. తెలంగాణ జెఏసి ప్రస్తుతం ఎదుర్కొంటున్న అంతర్గత సంక్షోభానికి ఈ లోపమే ప్రధాన కారణం !!

(రచయిత సీనియర్ జర్నలిస్టు)

ఎపిఎస్ ఆర్‌టిసి ప్రైవేటీకరణ కుట్రలు

కార్మిక హక్కులను కాలరాస్తూ ఆర్‌టిసిని నష్టాల బాట పట్టించి, ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం పావులు కదుపుతుందని అంటున్నారు కె. సూర్యప్రకాష్‌రావు

ఎపిఎస్ ఆర్‌టిసిలో గుర్తింపు సంఘం ఎన్నికలు రెండు సంవత్సరాలకు ఒకసారి జరగవలసి ఉండగా, సుమారు సంవత్సరం ఆలస్యంగా 2016 ఫిబ్రవరి 18న జరిగాయి. ఈ ఎన్నికలలో ప్రధాన కార్మిక సంఘాలైన ఎన్‌ఎంయు; ఇయులతో పాటు మరో ఆరు సంఘాలు పాల్గొన్నాయి. ప్రతీసారీ ఎన్నికల సందర్భంగా కార్మికుల ఆకాంక్షలకు అద్దంపట్టే విధంగా మేనిఫెస్టోలను తయారు చేసుకొని సెంటుమెంటును అడ్డం పెట్టుకుంటూ వారి మద్దతును పొందే చర్యలు షరామామూలే. ఈసారి కూడా పెద్ద సంఘాల మేనిఫెస్టోలలో హామీల వర్షం కురిసింది. చిత్రమేమిటంటే ఈ హామీలన్నీ గతం నుండీ (సంస్థ ఏర్పడిన నాటి నుండీ) సాధిస్తాం అని చెపుతున్నవే. కాని నేటికీ అవి సాధించబడ లేదు: (ఉదాహరణకు కండక్టరు జాబ్ సెక్యూరిటీ) ఇటీవల కొత్తగా చేరిన హామీ మాత్రం ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయిస్తాం అని చెప్పడం.

43 శాతం జీతాల్లో పెరుగుదలను సాధించి కార్మికుల జీవితాల్లో కనీవినీ ఎరుగని వెలుగును నింపామని, ఇక గెలుపు లాంఛనమే అంటూ ఎంప్లాయిస్ యూనియన్ (ఇయు - ఎఐటియుసి) వారు ధీమాగా ఉన్నారు. ఇయు వారి హయాంలో హక్కులన్నీ కాలరాయబడ్డాయని, కనీవినీ ఎరుగని రీతిలో కార్మికులు పని భారాలు, వేధింపులు ఎదుర్కొంటూ, విమర్శనస్త్రాలను సంధిస్తూ ఎన్‌ఎంయు (నేషనల్ మజ్దూర్ యూనియన్) వారు ముందుకు వచ్చారు. ఈనాడు కార్మికులు ఎదుర్కొంటున్న అన్ని రకాల బాధలకు ఉదాహరణ చిన్న, చిన్న పొరపాట్లకు అక్రమ సస్పెన్షన్లు, రిమూవల్స్ తక్కువ ఆదాయం తెచ్చారని కండక్టర్లకు చార్జిషీట్లు, అనారోగ్యంతో సిక్కైన కార్మికులకు చార్జిషీట్లు జీతం కోతలు, క్యుములేటివ్ ఇంక్రిమెంట్ పనిష్మెంట్లు, అప్పటికప్పుడు డ్యూటీలను రద్దు చేయడం, (స్పాట్ పిపిసిలు) స్పేరులో సాయంత్రం వరకూ కూర్చోబెట్టి సెలవు రాయడం (ఫ్యాక్టరీల చట్టం ప్రకారం రెండు గంటలలోపు డ్యూటీ ఇవ్వలేకపోతే సెలవు ఇవ్వాలి) డబల్ డ్యూటీలు చేయలేకపోతే వేధించడం, బలవంతంగా ఒత్తిడి చేసి టిఐఎం డ్యూటీలకు డ్రైవర్లను పంపించడం (డ్రైవర్లతో కండక్టరు విధులు చేయించరాదని హైకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ) టార్గెట్లు పెట్టి చెకింగ్ వారితో కేసులు రాయించడం, ఏండ్ల తరబడి కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయకుండా శ్రమ దోపిడీ సాగించడం, సుమారు 5 సంవత్సరాలు పైబడి పని చేస్తున్న కార్మికులను డిజంగేజ్ చేయడం... ఇటిఇ ఎన్‌ఎంయు వారి హయాంలో తీసుకున్న నిర్ణయాల ఫలితమే అంటూ ఇయు వారు ఒకరిపై ఒకరు కత్తులు దూసుకున్న ప్రచార ఆర్భాటం అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలను తలపించాయి. సందట్లో సడేమియా అంటూ కార్మిక పరిషత్ (టిడిపి అనుబంధ కార్మిక సంఘం) వారు ప్రభుత్వం మాదే ఇల్లు కట్టిస్తాం. పదవీ విరమణ 60 ఏండ్లకు పెంచాం, రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత ప్రయాణం కల్పించాం, ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయిస్తాం అంటూ ముందుకు తీసుకువచ్చారు.

ఆర్‌టిసి కార్మికోద్యమంలో యునైటెడ్ వర్కర్స్ యూనియన్ పాత్ర :

నిజానికి సంస్థ, కార్మికులు ఎదుర్కొంటున్న నేటి దుస్థితికి ప్రధానమైన కారణం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న రాజకీయ, ఆర్థిక విధానాలే. ఈ విషయం ఎన్నికల ప్రచారంలో ఏ ఒక్క సంఘం చెప్పకపోవడం విచారించదగినదే. కాని తూర్పుగోదావరి జిల్లాలో పనిచేస్తున్న ది ఎపిఎస్ ఆర్‌టిసి యునైటెడ్ వర్కర్స్ యూనియన్ (స్టీరింగు పట్టిన డ్రైవర్ గుర్తు) రెండు కరపత్రాల ద్వారా ప్రభుత్వ విధానాలను తూర్పారబట్టింది. ఈ విధానాలను అడ్డుకోవడంలో కార్మిక సంఘాల వైఫల్యాలను, కార్మికుల కర్తవ్యాలను ఏకరువు పెట్టినప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా ఈ సమాచారం పంపిణీ కాబడలేదు. ఎస్‌డబ్ల్యుఎఫ్, సిఐటియు అనుబంధ కార్మిక సంఘం వారు కూడా కొన్ని కరపత్రాల ద్వారా ప్రభుత్వ విధానాలను ఎండకట్టి ఉన్నారు. ముఖ్యంగా యునైటెడ్ వర్కర్స్ యూనియన్ ప్రచారంలో పెట్టిన అంశాలు (1) రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌టిసి నుండి వసూలు చేస్తున్న అన్ని రకాల పన్నులను రద్దు చేయాలని. (2) లాభ నష్టాల ప్రమేయం లేకుండా ప్రభుత్వమే ఆర్‌టిసిని నిర్వహించాలని. (3) ఆర్‌టిసి ప్రజలకు ఇస్తున్న వివిధ రకాల రాయితీలను పూర్తిగా ప్రభుత్వమే భరించాలని. (4) అంతర్గత సామర్థ్యం పెంపు ముసుగులో సిబ్బంది కుదింపు చర్యలు విరమించాలి. (5) సిబ్బందిపై వేధింపులు మానుకోవాలని గత 20 సంవత్సరాలుగా ఇవే డిమాండ్లతో కార్మికులను చైతన్య పరుస్తూ ఉద్యమిస్తున్న మాకు ఓట్లేసి గెలిపిస్తే జిల్లా వ్యాప్తంగా అన్ని సంఘాలతోను జెఎసిలను నిర్మించి పై డిమాండ్లను సాధించేలా ఉద్యమాలు చేపడతాం అని చెప్పడం జరిగింది. 2001లో వేతన సవరణకు ఇయు వారు సమ్మె నోటీస్ ఇచ్చి సమ్మెను గెలిపించుకోవడానికి మీమీ సలహాలు, సూచనలు ఇవ్వవలసిందిగా కోరుతూ, ఎపిఎస్ ఆర్‌టిసిలో ఉన్న కార్మిక సంఘాలన్నింటినీ ఆహ్వానిస్తూ హైదరాబాద్‌లో ఒక మీటింగ్ ఏర్పాటు చేశారు. ఆ మీటింగ్‌కి యునైటెడ్ వర్కర్స్ యూనియన్ నుండి కార్యదర్శి స్వర్గీయులు కామ్రేడ్ దువ్వూరి శ్రీనివాస్‌రావు, సహాయ కార్యదర్శి ఎంఎస్. మన్యం తదితరులు హాజరైనారు. నేటి పరిస్థితుల్లో సంస్థను పరిరక్షించే డిమాండ్లే

ముఖ్యమైనవిగా ఉండాలని, వాటిని సాధించకుండా మెరుగైన వేతన సవరణ సాధించడం సాధ్యం కాదని వీరు చెప్పారు. కాని ప్రధాన కార్మిక సంఘాలన్నీ (ఎస్‌డబ్ల్యుఎఫ్, సిఐటియు వారు కూడా) ఈ రకమైన డిమాండ్లతో ముందుకు వెళ్తే రాజకీయాలు చేసినట్టు అవుతుందని, వేతనాల డిమాండు పక్కకు పోతుందని వాపోయారు. కాని ఐక్యతా సూత్రమే మా పంథా అంటూ చెప్పుకునే ఇయు వారు గత్యంతరం లేక పరిరక్షణా డిమాండ్లను చిట్ట చివరి డిమాండ్లుగా చేర్చి సమ్మెలోకి వెళ్లారు. ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంస్థ ఆర్థిక పరిస్థితిని ఏకరువు పెడుతూ, సంస్థ నష్టాల్లో ఉంటే బాధ్యతా రహితంగా కార్మికులు సమ్మె చేస్తున్నారు అంటూ ప్రజలను సమ్మెకు దూరం చేసే కుట్రను రచించాడు. కార్మికుల జీతాల వల్లే ఆర్‌టిసికి నష్టాలు వస్తున్నాయి అంటూ ప్రచారాన్ని ఎక్కుపెట్టాడు. ఆ సమయంలో మీడియా సోదరులు వాస్తవాన్ని గమనించి, చివరన ఉన్న కీలకమైన డిమాండ్లను ముందుకు తెచ్చారు.

డిమాండ్లు :

(1) ఏ రాష్ట్రంలో లేని విధంగా వసూలు చేస్తున్న మోటారు వాహనాల పన్నును తగ్గించాలి. (2) సంస్థకు గుదిబండగా ఉన్న అధికార్ల వ్యవస్థను రద్దు చేయాలి. (3) అక్రమ రవాణా అరికట్టాలి. ఈ డిమాండ్లను ప్రజలు గుర్తించి సమ్మెకు మద్దతు ఇచ్చి గెలిపించుకున్నారు.

సంస్థను ప్రభుత్వం దెబ్బతీస్తున్న తీరు

ప్రపంచ బ్యాంకు విధానాలను అంగీకరించిన మన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ రంగ సంస్థలకు ముగింపు పలుకుతున్న తరుణంలో ఎపిఎస్ ఆర్‌టిసిని కూడా విస్తరించరాదని, అంతే కాకుండా ఆర్థికంగా బలహీన పర్చకుండా సంస్కరణలు అమలు చేయడం సాధ్యం కాదని వ్యూహరచన చేసి 1994లో రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఒక జిఒ తీసుకువచ్చింది. ఆ జిఒ ప్రకారం 1000 బస్సులు, అంతకంటే ఎక్కువ కలిగి ఉన్న ప్యాసింజర్ రవాణా సంస్థలు ఆదాయంలో 15 శాతం ఎంవి ట్యాక్స్ చెల్లించాల్సి వచ్చింది. (అప్పటి వరకూ ఎంవి ట్యాక్స్ కేవలం నాలుగు శాతం మాత్రమే ఉండింది) 2001లో జరిగిన సమ్మె ఫలితంగా పట్టణ ప్రాంత సర్వీసులకు 12 శాతం, సిటీ, గ్రామీణ ప్రాంత సర్వీసులకు 7 శాతం మోటారు వాహన పన్ను చెల్లించుటకు ప్రభుత్వం అంగీకరించింది. తదనంతరం వైఎస్. రాజశేఖర్‌రెడ్డి ఆర్‌టిసి క్యుములేటివ్ నష్టాలను తగ్గించడానికి 7 శాతం పట్టణ, 5 శాతం సిటీ, గ్రామీణ సర్వీసు చెల్లించేలా నిర్ణయించడం మనకు తెలిసినదే. దేశ వ్యాపితంగా ప్రజలకు ఇస్తున్న రాయితీలు ఉపసంహరిస్తూ ఉండగా, ఆర్‌టిసిలో మాత్రం రాయితీలను ఇబ్బడి ముబ్బడిగా పెంచివేసి, ప్రభుత్వం మాత్రం ఒక్క రూపాయి కూడా సంస్థకు చెల్లించకుండా ఆర్థికంగా దెబ్బతీసేది. ధనికుల ప్రయాణ సాధనం విమాన సర్వీసులు ఉపయోగించే ఇంధనంపై 1 శాతం, రైల్వేలు ఉపయోగించే ఇంధనంపై 4 శాతం సెస్ వసూలు చేస్తూ, ఎపిఎస్ ఆర్‌టిసి నుండి 23 శాతం వసూలు చేస్తున్నారు. ఇది చాలక 2005 నుండి 27 శాతం వ్యాట్ ట్యాక్స్ కూడా ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. మరీ ముఖ్యంగా అక్రమ రవాణా నియంత్రించకుండా ప్రోత్సహిస్తూ ఉండడం వలన ఏటా సుమారు 1000 కోట్ల ఆదాయాన్ని సంస్థ కోల్పోయేలా చేస్తున్నారు. ఈ విధానాల వలన ఎపిఎస్ ఆర్‌టిసి కుదేలై సుమారు 5000 కోట్ల నష్టాలకు చేరుకుంది.

ఎన్నికల సమయానికి కార్మికుల దుస్థితి :

ఈ బ్యాక్ గ్రౌండ్‌లో పెట్టుబడి దారుల అసలు సిసలు డిమాండ్ అయిన కార్మిక చట్టాల రద్దు, యథేచ్ఛగా శ్రమదోపిడీ అనే అంశానికి తెర తీశారు. సంస్థ నష్టాల్లో ఉంది కదా, సంస్థను రక్షించుకోవాలి లేకపోతే మన ఉపాధి పోతుంది అంటూ శ్రమ దోపిడీ విధానాల కార్మికులు సహించే వ్యూహాన్ని రచించారు. అంతర్గత సామర్థ్యం వెలికి తీసి సంస్థను రక్షిస్తాం అంటూ అధికారులు తియ్యాటి సెంటర్స్ ప్రతి 8 గంటల పనికి ఎసరు పెట్టారు. సిబ్బంది కుదింపు చర్యలు చేపట్టి సంస్థను లాభాల బాట పట్టించడానికి ఖర్చు తగ్గిస్తున్నాం అన్నారు. ఇదేనేమో విధ్వంసక అభివృద్ధి అంటే. ముఖ్యంగా అద్దె బస్సుల ద్వారా సుమారు 9 వేల మంది డ్రైవర్లకు ఉపాధిని దూరం చేశారు. గ్యారేజి విభాగంలో రిటైర్డ్ అయిన స్థానాలను భర్తీ చేయకుండా పొరుగు సేవల ద్వారా సుమారు ఆరు వేల మంది మెకానికల్ సిబ్బందిని ఉపాధి దూరం చేశారు. సింగిల్ క్రూ డ్యూటీలను ప్రవేశ పెట్టి ఇద్దరు చేసే పనిని ఒకరితో చేయిస్తూ సిబ్బంది కుదింపు వేగవంతం చేస్తున్నారు. బస్టాప్ రేషియో (నారమ్స్) రోజు రోజుకూ తగ్గిస్తూ (8.9 నుండి నేడు 5.63) ఉండడం వలన సెలవు పొజిషన్ ఉండడం లేదు. అనారోగ్యంతో సిక్ అయిన కార్మికులకు జీతం కోతపడమే కాకుండా చార్జిషీట్లు, ఇంక్రిమెంట్ కోతలు నిత్యకృత్యమవుతున్నాయి. డబుల్ డ్యూటీలు చేయకపోతే వేధింపులు, బెదిరింపులు. సెలవు కాలాల డబల్ డ్యూటీ చేయవలసిందే. డబల్ డ్యూటీ చేస్తే డ్రైవర్లకు కేవలం 350, కండక్టరుకు 300 చెల్లిస్తూ అత్యంత నిరంకుశంగా శ్రమ దోపిడీ కొనసాగిస్తున్నారు. ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో డ్రైవర్లకు టిక్కెట్టు మిషన్ ఇవ్వడం వలన సుమారు 8 వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి దూరం చేశారు. అద్దె ఎక్స్‌ప్రెస్ బస్సులలో ప్రైవేట్ డ్రైవర్లకే టిక్కెట్ మిషన్ ఇస్తున్నారు. అనగా ఆర్‌టిసిలో కండక్టర్ వ్యవస్థకు తెర దించి ఆదాయం తక్కువ వస్తే కండక్టర్లనూ, ఆయిల్ టార్గెట్ రాకపోతే సెల్ ఫోన్లు చేసి వేధిస్తున్నారు. డిపో బదిలీ తప్పదంటూ బెదిరిస్తున్నారు. 1991 నుండి మొదలైన ఈ విధానాలు నేడు తీవ్ర రూపం దాల్చాయి. ఇయు, ఎన్‌ఎంయులు ఒకరు తరువాత ఒకరు గుర్తింపు వస్తున్నప్పటికీ ఈ విధానాలలో మార్పులేదు సరికదా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కార్మిక సంఘాల మీద పూర్తిగా నమ్మకం కోల్పోయిన కార్మికులను కులం, మతం, వర్గం పేరుతో గ్రూపులుగా చీల్చి నాయకులు పబ్బం గడుపుకుంటున్నారు. ఎవరు నెగ్గినా చేసేది లేదంటూ పలాయనవాదం కార్మికులకు ఎక్కిస్తున్నారు. ఎన్నికలకు రోజుల ముందు నుండే కార్మికులను మద్యం మత్తులో ముంచి బిర్యాని ప్యాకెట్లు పంచారు. యూనియన్ సెంటిమెంట్‌తో కార్మికులకు కైపెక్కించారు. ఈ సారి ఎన్నికలలో కార్మికుల ఇళ్లకు వెళ్లి వారికి

సభ్యుల సమక్షంలో 'ఓట్టు' వేయించుకోవడం లాంటి కొత్త ఒరవడిని ప్రవేశపెట్టారు. అయితే ఈ ఎన్నికలలో రాజకీయ పార్టీలు కూడా రంగప్రవేశం చేసినా పెద్ద సంఘాలతో వైఎస్ఆర్‌సిపి, టిడిపిలు అలయెన్స్ కట్టాలనే ముమ్మర ప్రయత్నం సఫలం కాలేదు. వీరి కార్మిక సంఘాలకు (టిడిపి - కార్మిక పరిష్యత్, వైఎస్ఆర్‌సిపి - రాష్ట్రీయ మజ్దూర్ ఫెడరేషన్) డబ్బు పంపిణీ చేసి కార్మికులకు మద్యం, బిర్యాని ప్యాకెట్లు, ఓటుకు 300 నుండి 2000 రూపాయల వరకు డబ్బును కూడా పంపిణీ చేయించారు. గ్రామ, గ్రామాల సర్పంచులతో ఆయా గ్రామాలలో ఉన్న కార్మికులకు చెప్పించి ఓట్లు పొందే ప్రయత్నం బలంగానే చేశాయి. ఏకంగా బెట్టింగ్ సంస్కృతిని కూడా ప్రవేశపెట్టిన ఘనత కూడా వీరి ఖాతాలో చేరింది.

43 శాతం వేతన సవరణ అల్టిమేట్‌గా లాభం చేకూరుస్తుందని ఇయు వారు భ్రమించి, వారి కుహనా ఐక్యతా రాగాన్ని పక్కకు పెట్టి ఒంటరిగా పోటీ చేయగా, రాష్ట్ర విభజన తర్వాత మా సభ్యత్వం ఎక్కువగా ఉంది. పైగా 43 శాతం ఫిట్‌మెంట్ సాధించడం ఇయు (ఎంప్లాయిస్ యూనియన్) ఘనత ఎంతమాత్రం కాదు. మా మద్దతు వలన మాత్రమే సాధ్యమయిందంటూ ఎన్ఎంయు చెప్పుకుంది. మా అమూల్యమైన మద్దతు ఉన్నప్పటికీ మంచి సర్వీసు కండీషన్ల ఒప్పందం చేయడంలో ఎంప్లాయిస్ యూనియన్ విఫలమయిందంటూ బురద జల్లిన ఎన్ఎంయు (నేషనల్ మజ్దూర్ యూనియన్) వారు ఒంటరిగా పోటీలోకి దిగారు. చివరకు యూనియన్ సెంటుమెంటు గెలిచింది. ఎన్ఎంయు కాగడా 709 ఓట్ల స్వల్ప మెజారిటీతో విజయం సాధించింది.

కార్మికుల ప్రస్తుత కర్తవ్యం :

ఉద్యోగ భద్రతా నినాదం మీద 50 సంవత్సరాలుగా మేనిఫెస్టోలు ప్రకటిస్తున్నా ఉద్యోగ భద్రత రాలేదు సరికదా, సంస్థకే భద్రత పోయింది. అగ్రిమెంటు కాకి లెక్కలతో కార్మికులను ఈనాటి వరకూ మోసగిస్తూనే ఉన్నారు. ఈనాడు సిబ్బందిని ఘోరంగా తగ్గిస్తుంటే కనీసం పేపరు ప్రకటన కూడా ఇవ్వకుండా యాజమాన్య దుర్మార్గాలకు వంత పాడుతున్నారు. ఇలాంటి నాయకుల దయాదాక్షిణ్యాలకు ఆర్‌టిసి కార్మికోద్యమాన్ని వదిలిపెట్టేకన్నా కార్మికులే తమ సొంత చొరవతో ఏకమై తక్షణం ఉద్యమాలు నిర్మించుకోవాలి. అలాగే అభివృద్ధి నినాదం ముసుగులో మేకిన్ ఇండియా అంటూ పెట్టుబడులకు ద్వారాలు తెరిచింది మోడీ ప్రభుత్వం. పూర్తి స్థాయి ఆటోమేషన్ ద్వారా పరిశ్రమలు నిర్వహించే వారికి మన దేశంలో ఉన్న సమస్త వనరులను అప్పగిస్తూ, సంవత్సరానికి కోటి ఉద్యోగాలు కల్పిస్తామంటూ జాతిని మోసం చేస్తున్నాడు. శ్రమ దోపిడీ సాగించి, లాభాలు దండుకోవడానికి పెట్టుబడి దారులకు అడ్డంకిగా ఉన్న కార్మిక చట్టాలను సమూలంగా మార్చివేసి, కార్మికుల సంక్షేమమే నా ధ్యేయం అంటూ కపట నాటకం ఆడుతున్నాడు. ఏకంగా పెట్టుబడుల ఉపసంహరణ మంత్రిత్వ శాఖనే ఏర్పాటు చేసిన మన పాలకులు ఆర్‌టిసిని ప్రభుత్వంలో ఎన్నటికీ విలీనం చేయలేరు. ఇప్పటికే 50 శాతం పైబడి పొరుగు సేవలతో నిండిన మన సంస్థను ప్రవేటీకరించినట్లుగానే మనం గుర్తించాల్సి ఉంది. నేటి ఈ స్థితిలో సంస్థను, కార్మికుల హక్కులను కాపాడుకోవాలంటే కార్మికులందరూ ఏకమై ప్రభుత్వ దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించవలసి ఉంది. జెఎసి ఉద్యమాలను కూడా దెబ్బతీసే యాజమాన్య విద్రోహ చర్యలకు మన నాయకులు పావులుగా మారే ప్రమాదం ఉండనే ఉంది. కావున వేయి కళ్లతో జెఎసి ఉద్యమాలను కార్మికులే కంటికి రెప్పలా పహారాకాస్తూ నడిపించ వలసి ఉంది. అంతే కాకుండా బ్రిటిష్ వలస వాదులను తరిమికొట్టి 70 ఏండ్లు గడవకుండానే, స్వతంత్ర్య ఫలాలు జాతికి ఏ ఒక్కటీ సంపూర్ణంగా అందకుండానే తిరిగి వలస వాదుల చేతిలో మన దేశాన్ని మన పాలకులే పెట్టేశారు. ఈ నయా వలస వాదుల శృంఖలాల నుండి దేశాన్ని విముక్తం చేయడానికి విశాల కార్మికోద్యమం రూపుదిద్దుకుంటూ ఉన్న తరుణం ఇది. అలాంటి విశాల కార్మికోద్యమంలో ఆర్‌టిసి కార్మిక వర్గం కూడా భుజం, భుజం కలిపి నడవాలని, సమసమాజ స్థాపనకు నడుం బిగించాలని నేను పిలుపునిస్తున్నాను. నేడు మనం అనుభవిస్తున్న అన్ని రుగ్మతలకు అదే సరైన పరిష్కార మార్గమని నేను తెలియజేస్తూ, కార్మిక వర్గ విప్లవాలు వర్ధిల్లాలి! పోరాడితే పోయేది లేదు బానిస సంకెళ్లు తప్ప!

(రచయిత కార్మిక నాయకుడు)

రాబోయే సంచికలలో...

- పెరుగుతున్న అసహనం - గువ్వల కోటయ్య
- ఆర్థిక సంస్కరణలు-వ్యవసాయ సంక్షోభం - మచ్చ శ్రద్ధానందం
- డిజిటల్ ఇండియా - ఎస్.ఎన్. శాంతి రేఖ
- గురజాడ రాత ప్రతుల ప్రస్థానం - పి.పి.సి. జోషి
- భారత దేశ విదేశాంగ విధానం - చైనా, నేపాల్ సంబంధాలు - డా. సామ సువర్ణాదేవి
- రవిశంకర్ పర్యావరణ విధ్వంసం - ఎం. కె. కుమార్

కోరేగావ్ - సమరం కొన్ని సామాజిక కోణ[illegible]లు

కుల వ్యవస్థను పడికట్టు పద్ధతులలో విశ్లేషించడం సాధ్యం కాదని, ఎన్నో భిన్నమైన సామాజిక కోణాలు ఉ[illegible]టాయ[illegible]ని అంటున్నారు ఎం. కృష్ణ ఆదిత్య

కొత్త సంవత్సరం వార్తలు ఎన్నో చదివాం. ఎన్ని ఛానెళ్లు, ఎన్ని వార్తలు, విశ్లేషణలు ! అయినా చాలా మంది దృష్టికి రాని వార్త ఇది : మహారాష్ట్రలో పూనా వద్ద, భీమా నది ఒడ్డున గల భీమా కోరేగావ్‌లో గత జనవరి 1నాడు ప్రతి ఏడాదిలాగే పెద్ద మేళా జరిగింది. మిలటరీ ఆస్తి 11 ఎకరాల "శౌర్య భూమి" లో కనీసం లక్ష మంది అక్కడ 1851లో నిర్మించిన సైనిక స్మారక స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. ఈ ఏడాది కనీసం నాలుగు లక్షల మంది హాజరైనారని సర్పంచి భర్త భలేరావు చెప్పారు. పదేళ్ల క్రితం 50 వేల మంది వచ్చేవారని చెప్పారు. కోరేగావ్ రణస్తంభ సేవా సమితికి చెందిన 500 మంది స్వచ్ఛంద సేవకులు ఏర్పాట్లన్నీ చూశారు. ప్రతీ ఏడూలాగే మధ్యాహ్నం హెలికాప్టరు నుంచి స్థూపంపై అధికార లాంఛనాలతో పూలవాన కురిపించారు. ఈ జాతర ఈ మధ్యది కాదు. 1927 జనవరి 1 నాడు అంబేద్కర్ అక్కడి విజయోత్సవ సదస్సులో ఆ తర్వాత అనేక సార్లు కూడా పాల్గొన్నారు.

1818 జనవరి1 నాడు అక్కడొక ప్రముఖ యుద్ధం జరిగింది. ఈస్టిండియా కంపెనీ వారి "బొంబాయి నేటివ్ ఇన్‌ఫాంట్రీ రెజిమెంటు" కి చెందిన 500 మంది సైనికులు వేలాదిగా ఉన్న పీష్వాల సైనిక దళాలను ఓడించిన యుద్ధం ఇది. ఇంగ్లిష్ సామ్రాజ్య స్థాపనలో అక్కడి మరాఠాల రాజ్యపతనంలో ప్రముఖ ఘట్టం 'మూడవ ఆంగ్లో మరాఠా యుద్ధం'. ఇంగ్లిష్ వారి 500 సైన్యంలో అధిక భాగం మహర్ కులానికి చెందిన దళితులు. మరాఠా పాలన తుది భాగంలో ఒక శాఖగా ఉన్న పీష్వాల (బ్రాహ్మణ కులానికి చెందిన రాజులు) సైన్యం ఇక్కడ ఓడిపోయింది. తమ విజయ చిహ్నంగా ఇంగ్లిష్ వారు 1851లో నిర్మించిన ఈ స్తూపంపై 49 మంది తమ అమరసైనికుల పేర్లు రాయించారు. అందులో 22 మంది మహర్‌లు.

ఇటీవల విడుదలై విజయవంతమైన చిత్రం బాజీరావు మస్తానీలో కథానాయకుడు పీష్వా రాజే(1700 -1740). పీష్వాలు శివాజీ స్థిరపరిచిన మరాఠా సామ్రాజ్య వారసులు. తర్వాత తరంలో ఇంగ్లిష్ వారి చేతిలో ఓడిపోయారు. దళిత యోధుల విజయంగా చెప్పే కోరేగావ్ యుద్ధంపై కూడా ఒక (డాక్యుమెంటరీ) సినిమా వచ్చిందట (2013). ఇంగ్లిష్‌వారి పాలనను స్థిరపరిచిన యుద్ధాన్ని, వారు స్థాపించిన విజయస్తంభాన్ని గౌరవిస్తూ అధికార లాంఛనాలతో మేళా ఏమిటి ? 1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామాన్ని, అంతకు ముందటి ఈ యుద్ధాన్ని కూడా ఉత్సవంగా జరుపుతున్నారు. 1857లో రాణీ ఝాన్సీ లక్ష్మీబాయే కానీ అసలు గట్టిగా పోరాడింది అదే రూపం గల దళిత మహిళా సేనాని ఝల్కరీబాయి అనే కథనమూ ఉంది. భారత రాజకీయ, సామాజిక వైరుధ్యాల చరిత్ర ఇదంతా .

రాజ్యాంగంలో కులవివక్షను అంటరానితనాన్ని, నిషేధించినా, భారతీయ సమాజంలో నేటికీ ఈ కుల రక్కసి విలయ[illegible] ఉన్నది. 'స్వతంత్రం' వచ్చి దాదాపు 70 ఏళ్లు, రాజ[illegible] వచ్చి 66 ఏళ్లు అయినా దేశంలో, ముఖ్యంగా గ్రా[illegible] సమూలంగా మార్పు రాలేదు. సంస్కర్తలైన బుద్ధుడ[illegible] గాంధీ, అంబేద్కర్, పెరియార్‌ల గురించి చెప్పుకుం[illegible] ప్రభావం ప్రబలంగా ఉన్న ప్రాంతాల్లో (ఉదాహర[illegible] కర్ణాటక, ఉత్తరప్రదేశ్, తమిళనాడు) వర్గాల్లో [illegible] అంటరానితనం, చివరికి దళితుల మధ్య ద్వేష[illegible] బయటపడుతున్నాయి. ఒట్టి మాటలు కాక, [illegible] విప్లవోద్యమాలు లోతుగా సాగిన ప్రాంతాల్లో, శ్రేణుల్[illegible] మెరుగ్గా ఉంది.

మరొకవైపు పాలకవర్గాలు, రాజ్యాన్ని నియంత్రి[illegible] స్థాయిల్లోనూ, ఆఫీసుల్లోనూ, బ్యాంకుల్లోనూ [illegible] అరికట్టారు. రాష్ట్రపతులు, ముఖ్యమంత్రులు, స్పీకర్లు [illegible] అధికారులు, సుప్రీం కోర్టు, హై కోర్టు జడ్జీలు [illegible] దళితులు అధికారం నెరపగలిగారు. దళిత చాంబర్ [illegible] పనిచేయగలుగుతోంది. కానీ విశాల సమాజంలో [illegible] సమాజంలో కుల వ్యవస్థ బాహాటంగానే కనబడుత[illegible] - రాజ్యం ద్వారా వచ్చిన సంస్కరణ సామాజిక [illegible] వెళ్లలేకపోతున్నది. ఫ్యూడల్, అర్ధ ఫ్యూడల్ వ్యవస్థను [illegible] పూర్తి కాకపోవడం దీనికి ప్రధాన కారణం. ఏ మేరకైతే [illegible] వ్యతిరేక ఉద్యమాలు (కేవలం సంస్కరణ వాద [illegible] సాగాయో, అక్కడ మార్పు మెరుగ్గా ఉంది.

సామాజిక రంగం, రాజకీయ రంగాల్లోని పరిస్థితులలో [illegible] వైరుధ్యాలు కూడా ఉన్నాయి. పాలకవర్గాలు, రాజ్యం [illegible] మేరకు, అవసరమైన చోట్ల కులవివక్షను అదుపు [illegible] ఈ పరిస్థితి నేటి రాజ్యాంగం అమల్లోకి రాకముందే [illegible] వచ్చాకే మార్పు వచ్చింది అనే చెప్పే స్థితిలేదు. 1857 [illegible] 1851 లోనే మద్రాసు రెవెన్యూ బోర్డు ఉద్యోగాల్లో [illegible] ఉత్తర్వు జారీచేసింది. ఫ్యూడల్ శక్తులు కూడా (రా[illegible] బడా భూస్వాములు) తమకు అవసరమైన మేర[illegible] తెచ్చారు. రాజ్యాంగం అమల్లోకి రావటానికి కొన్ని [illegible] వారు తమ ప్రాంతాల్లో ఉద్యోగాల్లో రిజర్వేషన్ల [illegible] దళితులను ఉన్నత పదవుల్లోకి రానిచ్చారు. [illegible] తిరువాన్కూరు, మైసూరు, కొల్హాపూరు, నిజాం ప్రభుత్వ[illegible] మంత్రులుగానూ నియమించింది, సైనికులుగాన[illegible] సామాజిక రాజకీయ వైరుధ్యాలను వెలుగులోకి తీ[illegible] చిరు ప్రయత్నం. వీటిని లోతుగా అర్థం చేసుకోకుం[illegible]

శాస్త్రీయంగా, వాస్తవికంగా విశ్లేషించలేం. వాస్తవాల ఆధారంగా సత్యాన్వేషణ అవసరం. దానికిదొక ప్రయత్నం.

రెండో 'రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ (1930-31) సమావేశాల్లో అంబేద్కర్ దళిత కులాల సైనికుల పాత్రను ఇలా ప్రస్తావించారు : "సాంప్రదాయిక హిందువులు తరతరాలుగా సాగించిన పీడన, అణచివేత నుంచి విమోచన నిచ్చిన బ్రిటిష్‌వారిని అణగారిన వర్గాలు స్వాగతించాయి. హిందూ, ముస్లిం, సిక్కు రాచరికాలకు వ్యతిరేకంగా బ్రిటిష్ వారు సాగించిన సమరాల్లో పోరాడి, దళితులు బ్రిటిష సామ్రాజ్యాన్ని గెలిపించారు". దానికి ప్రతిగా దళితులకు బ్రిటిష్ అధికార వ్యవస్థలో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. దళిత రాజకీయ ప్రతినిధిగా ఆయన మాట్లాడారు.

1857 ప్రథమ భారత స్వాతంత్ర్య పోరాటంలో గెలిచి బ్రిటన్ తన పాలనను సుస్థిరం చేసుకున్నది. టిప్పు సుల్తాన్, ఝాన్సీరాణి మొదలగు రాజరికాలను ఓడించారు. దేశంలోని కుల,మత, ఫ్యూడల్ వైరుధ్యాలను ప్రయోగించి, సామదాన భేద దండోపాయాలతో గెలిచారు. ఈ యుద్ధాల పరంపరలో బీహారు ప్రాంతంలో దుసధ్‌లను, పంజాబులో దళిత సిక్కులను, మద్రాసులో 'పరయ్యా'లను, మహారాష్ట్రలో మహర్‌లను, ఉత్తరాదిలో చమార్ - రామదాసీయులను, మెహతర్‌లను , తెలుగు మాల వారిని - ఇలా వివిధ దళిత కులాల వారిని బ్రిటిష్ సైన్యంలోకి సమీకరించారు. అంబేద్కర్ ప్రస్తావించింది ఈ విషయాన్నే. అంబేద్కర్ బ్రిటిష్ వారికి అనుకూలంగా వ్యవహరించారని చేసిన విమర్శల్లో ఇదొక అంశం. వర్తమాన రాజకీయ ప్రయోజనాలతో, చరిత్ర ఘట్టాలను ఉదహరించి చేసుకొనే పరస్పర నిందల్లో ఇదొక భాగం. నిజానికి మూడు మతాల రాజులను, జమీందార్లను, వారి బలాలతో పాటు నయానా, భయానా లొంగదీసుకొని వారి మధ్య వైరుధ్యాలను వాడుకొని బ్రిటిష్ పాలనను సుస్థిరం చేసుకున్నారు.

బ్రిటిష్ వలస పాలకులతో ఇక్కడి ఫ్యూడల్ పాలకుల మైత్రి పునాదుల మీదనే బ్రిటిష్ సామ్రాజ్యం నిర్మించబడింది. ఇందులో ఇటు కులీన వర్గాలను, అటు కింది కులాల సైనికులను సమిధలుగా వాడుకున్నారు. స్వయంగా కాంగ్రెస్ పార్టీ బ్రిటిషువారి విప్లవ ప్రతీఘాత వ్యూహంలోనూ, లిబరల్ సంస్కరణవాద ఎత్తుగడల్లోనూ భాగంగా ఏర్పడిన సంగతి విజ్ఞులకు తెలిసిందే. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి కట్జూ గాంధీ, నెహ్రూలను బ్రిటిష్ దళారులుగా ఈ మధ్యే మళ్లీ పేర్కొన్నారు. వైరుధ్యాలమయమైన విషాద భారత చరిత్రలో ఇదంతా భాగం.

అయితే ఇక్కడ గమనించాల్సిన సామాజిక చరిత్ర కోణం ఒకటుంది. పాశ్చాత్య లిబరల్ రాజకీయాల 'అభ్యుదయ' పాత్రను మెచ్చుకుంటూ, వారు ఫ్యూడల్స్ కన్నా నయం అని కొందరు (వీరిలో తెలుగు మేధావులు కూడా ఉన్నారు) అంటుంటారు. కాగా హిందుత్వ వాదులూ, తమ వర్తమాన రాజకీయదృక్కోణంతో చరిత్రని వక్రీకరిస్తుంటారు. అరుణ్ శౌరి అంబేద్కర్‌ని విమర్శిస్తూ రాసిన పుస్తకం ఇందులో భాగమే. దళితులని బ్రిటిష్ సైన్యంలో, పోలీసుల్లో తీసుకోవటాన్ని కూడా ఉదహరిస్తుంటారు. భారత ప్రజలని పీడించిన బ్రిటిష్ పాలకులు దేశంలో హింసాయుత విప్లవోద్యమాలు రాకుండా నివారించడానికే కాంగ్రెసును స్థాపించారు. కాంగ్రెసు పుట్టుకే బ్రిటిష్ దళారీ వర్గాల ఆధ్వర్యంలో జరిగింది. బ్రిటిష్ వారి పాలనను కూలదోయాలన్నది, సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలన్నది కాంగ్రెసు తొలిదశ కార్యక్రమంలో లేనే లేదు. కాంగ్రెసు ఏర్పడిన 1885 నుంచి కొన్ని దశాబ్దాల (1929) దాకా వారు ఆ డిమాండ్ చేయలేదు. కాగా బ్రిటిష్ పాలనా వ్యవస్థలోకి, సైన్యంలోకి, అధికార- వర్గంలోకి భారతీయులను తీసుకోవాలన్నది కాంగ్రెస్ తొలి దశాబ్దాల్లో ముఖ్యమైన డిమాండ్‌ని విస్మరిస్తుంటారు.

ఈ కాంగ్రెస్ దళారీ చరిత్రని విస్మరించి కప్పిపెట్టి అంబేద్కర్ బ్రిటిష్ వారితో చేతులు కలిపారు అని చెప్పటంలో అర్థం లేదు. అరుణ్‌శౌరి వంటివారు, పాత హిందుత్వ వాదులు అలాంటి ప్రయత్నం చేశారు. అవి విఫలం కావడంతో, అంబేద్కర్‌ని 'స్వంతం' చేసుకోవడానికి, హిందూ సమాజ సంస్కర్తగా చూపెట్టడానికి మరో ప్రయత్నం చేస్తున్నారు. దీన్ని వమ్ము చేయాలంటే సామాజిక, రాజకీయ ప్రపంచాల మధ్య ఉన్న వైరుధ్యాన్ని గుర్తించి, అర్థం చేసుకోవాల్సి ఉంటుంది.

అయితే దళితులు సైన్యంలో పెద్దఎత్తున పాల్గొనటం కోరేగావ్‌లోనే మొదటిసారి కాదు. మహర్‌లను పెద్ద ఎత్తున అంతకు ముందే శివాజీ తన సైన్యాల్లో సమీకరించాడు. దీన్ని అంబేద్కర్ తన రచనల్లో ఎత్తి చూపెట్టారు కూడా. శివాజీ బ్రాహ్మణేతరుడని, కాగా పీష్వాలు అభివృద్ధి నిరోధక బ్రాహ్మణులని కొందరు దీనికి భాష్యం చెబుతుంటారు. నిజానికి పీష్వాలు శివాజీ వారసులైన మరాఠా పాలకుల్లో ఒక శాఖే. నిజానికి కోరేగావ్ యుద్ధంలో పీష్వాలతో పాటు, వారి లాంఛన రాజైన మరాఠా ఛత్రపతి ప్రతాప్ సింగ్ (సతారా) కూడా ఉన్నారు. నిజానికి పీష్వాల సైన్యంలో కూడా దళితులు, ముస్లింలు సైనికులుగానే కాక సేనాపతులుగా కూడా ఉన్నారు. మరాఠా సామ్రాజ్య చరిత్రని అధ్యయనం చేస్తే, ఆ వివరాలు తెలుస్తాయి. సిక్కుల గురుగోవింద్ సింగ్ సైన్యంలోనూ దళితులున్నారు. బ్రాహ్మణ రాజు కూతురిగా పుట్టిన ఝాన్సీరాణి మహిళలతో సైనికదళం ఏర్పరిచింది. దానిలో దళిత మహిళ ఝల్కారీ బాయి ఒక సేనాని.

అలాగే ఆయా సిద్ధాంతకారులు కొందరు చెప్తున్నట్టు నాటి బ్రాహ్మణ వర్గాలు, హిందుత్వ వాదులు అంతా (ఉదాహరణకు దళిత సేనల పాత్రను) వ్యతిరేకించారా అంటే అదీ నిజం కాదు. వీర సావర్కర్ ఈ విషయంలో అంబేద్కర్‌ని బాహాటంగా బలపరిచారు, వైస్రాయికి లేఖ సైతం రాశారు. పోనీ బ్రిటిష్‌వారు తమ లిబరలిజంతో నిలకడగా దళితుల పక్షాన నిలిచారా అంటే అదీ లేదు. 1818 కోరేగావ్‌లో, 1857 లో దళితులను వాడుకున్న బ్రిటిష్ వారు 1892లో వారిని సైన్యంలోకి తీసుకొనరాదని ఉత్తర్వులు జారీ చేశారు. "యుద్ధ నైపుణ్యం గల జాతులు" (మార్షియల్ రేసెస్) సిద్ధాంతంతో కొందరిని (ఉదాహరణకు సిక్కులను, జాట్‌లను, గూర్ఖాలను) ప్రోత్సహించారు. (ఈ సిద్ధాంతాన్ని, ఈ ఉత్తర్వులను కాంగ్రెస్ వారూ, గోఖలే వంటి వారు వ్యతిరేకించారు.) ఉన్న దళిత దళాలను రద్దు చేశారు. దీనిపై మా 'విధేయతకు ద్రోహం ఇది' అని మహర్ ప్రతినిధులు వ్యాఖ్యానించారు.

మొదటి ప్రపంచ యుద్ధం (1914-17) రావటంతో బ్రిటిష్ వారికి భారీగా సైన్యాలు అవసరం అయ్యాయి. మళ్లీ పెద్ద ఎత్తున దళితులను సైన్యంలోకి తీసుకున్నారు. ఈ కాలంలోనే వైస్రాయి విజ్ఞప్తి మేరకు అహింసా మూర్తి, స్వాతంత్ర్యోద్యమ నాయకుడు అయిన గాంధీ గారు, ఇతర కాంగ్రెసు పెద్దలు తమ తమ జిల్లాల్లో పర్యటనలు జరిపి, భారతీయులను బ్రిటిషు వారి సైన్యంలో చేరాల్సిందిగా నచ్చ జెప్పి మరీ చేర్పించారు. 111 వ నెంబర్ మహర్ బెటాలియన్ అటువంటిదే. దాన్ని కొంతకాలం పంజాబు రెజిమెంటుతో కలిపారు. 1925 తర్వాత తమ పని ముగియడంతో మహర్ దళాలను మళ్లీ రద్దు (డీ మొబిలైజ్) చేశారు. అంబేద్కర్ వంటి వారు దీన్ని వ్యతిరేకించారు. అయినా 1930 లలోని ఆర్థిక సంక్షోభం (గ్రేట్ డిప్రెషన్) వల్ల ఉద్యోగాలే లేవు. రెండో

ప్రపంచ యుద్ధం(1939-44) సమీపిస్తుండడంతో బ్రిటిష్ వారు మళ్లీ దళితులతో సహా అందరినీ సైన్యంలోకి ఆహ్వానించారు. 1941 జూలైలో (క్విట్ ఇండియాకు ఏడాది ముందు) అంబేద్కర్‌ని బ్రిటిష్ వారు "డిఫెన్సు అడ్వయిజరీ కమిటీ"లోకి తీసుకున్నారు. మహర్‌లు బ్రిటిష్ సైన్యంలో పెద్ద ఎత్తున చేరాల్సిందిగా అంబేద్కర్ పిలుపునిచ్చారు. ఆ క్రమంలోనే 'మహర్ రెజిమెంట్' మరింత బలంగా పునరుద్ధరించబడింది (అంబేద్కర్ తండ్రి బ్రిటిష్ వారి సైన్యంలో పనిచేశారన్నది తెల్సిందే). ఇప్పటికీ విడిగా కొనసాగుతున్నది (దీనర్థం మిగతా రెజిమెంట్లలో దళితులు లేరని కాదు). వలస సామ్రాజ్య పాలనావసరాలను బట్టి బ్రిటిష్ వారి విధానాలు మారుతూ వచ్చాయి. వారి 'లిబరలిజం'నిలకడైనది కాదు. అవకాశవాదంతో కూడినది. 'విభజించు పాలించు' మాత్రమే నిలకడైన విధానం. అటు గాంధీని, ఇటు అంబేద్కర్‌ని కూడా ఉపయోగించి, తమకు అవసరమైనప్పుడు తమ సైన్యంలోకి దళితులతో సహా రిక్రూట్‌మెంటును సాగించారు. దానికి వారిద్దరూ ఉపయోగపడ్డారు కూడా.

దళితులతో కలిసి సవర్ణ హిందువుల సైన్యంలో పనిచేయం అని వారి నుంచి తిరుగుబాట్లు రాలేదు. బ్రిటిష్ వారితో చేతులు కలిపిన ఫ్యూడల్స్ - హిందుత్వవాదులు కూడా - అలాంటి రిక్రూట్‌మెంటుని వ్యతిరేకించలేదు. రాజ్యానికి అవసరమైనప్పుడు అంటరానితనాన్ని కూడా అనుమతించరాదని, ఫ్యూడల్స్‌కి అంతకుముందే తెలుసు. అందుకే బ్రిటిష్ సైన్యంలోకి దళితుల రిక్రూట్‌మెంటుకి జమీందార్లు, భూస్వాములు కూడా సహకరించారు.

ఇక్కడ మన తెలుగు మేధావుల, సిద్ధాంతకారుల గురించి కూడా కొంత చెప్పుకోవాలి. వారికి చాలా చాలా తెల్సినా, వర్తమాన(రాజకీయ, తదితర) ప్రయోజనాలతో వారు సిద్ధాంత పోరాటాలు చేస్తుంటారు. అమెరికా, లండన్, యూరప్, ఢిల్లీ, బొంబాయి, నాగ్‌పూర్, పూనా, కలకత్తా, మద్రాసుల నుంచి వచ్చే సామ్రాజ్యవాద, సిద్ధాంత, సంస్కరణవాద, రాజకీయ గాలులను బట్టి వీరు వాస్తవాలను బైటపెట్టటం, లేదా మరుగు పరచటం చేస్తుంటారు. అవసరమైనప్పుడు నిజం మాట్లాడటానికి కూడా వారు వెనుదీయరు. ఆధునికాంతరవాదం పేరిట చాలానే వాస్తవాలను బైటికి తీసుకువచ్చారు. అలాగే విస్మరిస్తుంటారు. మరుగుపరుస్తుంటారు కూడా. పైన పేర్కొన్న విషయాలు, ఇంకా ఎన్నెన్నో వీరిలో చాలామందికి తెలుసు. కానీ గాంధీగారిలాగే అవసరమైనప్పుడు 'మౌనం' పాటిస్తారు . మౌన దీక్షలు, నిరాహార వ్రతాలు మన దేశ రాజకీయాల్లో బ్రహ్మాస్త్రాలు కదా ! మన పొరుగునే ఉన్న ఏటా సాగుతున్న లక్షల మంది దళితులు పాల్గొంటున్న కోరేగావ్ రాజకీయ మేళాను వీరిలో ఎవరూ చర్చించలేదు. ఇక్కడి మీడియా కూడా మౌనం దాల్చింది. ఎవరి కారణాలు వారివి !

వీరిలో మార్క్సిస్టులూ, మార్క్సిస్టేతరులూ కూడా భాగమే. కాంగ్రెస్ పట్ల మితవాద, వర్ణసంకర వైఖరి వల్ల మితవాద మార్క్సిస్టులు (రివిజనిస్టులు) చాలా వాస్తవాలను విస్మరిస్తూ వచ్చారు. మౌనం దాల్చారు. ఇటీవలి కాలంలో ముఖ్యంగా 20 నుంచి 30 ఏళ్లుగా పాలక వర్గాలు అంబేద్కర్‌ని, దళిత వాదాన్ని ప్రయోగించి కమ్యూనిస్టులపై దాడి చేస్తుంటే, వీరు నీళ్లు నములుతున్నారు. తాము సాధించింది, చేసింది ఏమిటో, చేయలేకపోయింది ఏమిటో కూడా వాస్తవికంగా పరిశీలించుకోలేక, అన్నింటికీ నేరస్తుల్లాగా తలవంచుతున్నారు. కులవ్యవస్థను విప్లవదృష్టితో, సూత్రబద్ధంగా కాక, అవకాశ వాదంతో, ఎన్నికల ఎత్తుగడగా చూసి నటనలు చేస్తున్నారు. ఎలాగైనా సరే వారికి శాసనసభల్లో సీట్లు కావాలి కానీ విప్లవం అక్కర్లేదు కదా !

నిజానికి దళితులను సైన్యాల్లోకి తీసుకోవటం బ్రిటిష్... శివాజీతో ప్రారంభం కాలేదు. కాకతీయ సామ్రాజ్య విస్తరణలో ... -1323) మాల, తదితర దళిత సైనికుల పాత్ర ముఖ్యం ... అలాంటి మాలవారిని మొహరీలనే వారు, వారిది మొహరీ ... మాల తదితర దళితులు చరిత్రలో సైనికులుగా ప్రదేశ... పతనమైపోయిన రాజ్యాలతో పాటు వారి హోదా కూడా ... కొందరు పరిశోధకులు పేర్కొంటున్నారు. అంబేద్కర్ ... చరిత్రపై (అసంపూర్ణ ?) రచన చేశారని వివరాలున్నాయి.

అంతేకాదు పల్నాటి యుద్ధంలో (1170-80) ... పక్షాల్లోనూ దళితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని ... వీర శైవం, వీర వైష్ణవం పేరిట పాలక వర్గాల రాజకీయ ... సాంస్కృతిక యుద్ధాలు సాగినాయి. 'చాపకూడు' సిద్ధాంతం ... కూడా ఉండేది. కన్నమదాసు అప్పటి (దళిత) సేనాని ... చెన్నకేశవస్వామి మాలల కులదైవం అని, వారూ దేవాలయ ... కథనాలున్నాయి. యుద్ధంలో సైనికులయ్యాక అంటరాని ... అది పాలక వర్గాల సైన్యాలైనా, ప్రజాసైన్యాలైనా ... విప్లవోద్యమ క్రమంలోనూ, విప్లవయుద్ధం ద్వారానూ ... పోరాటం మాటల్లోనే కాదు ఆచరణలోనూ ముందుకు ... ఎన్నికల పార్టీలకు ఆ లక్ష్యంతో పనిలేదు. కులాన్ని ఎలా ... వారి తాపత్రయం. పీఎంకె వంటి పార్టీలు బాహాటంగా ... వివాహాలను వ్యతిరేకించే దాకా వెళ్లి, దాన్ని సైతం ఎన్నికల ... వాడుకోవాలని చూస్తున్నారు. ప్రేమ పెళ్లిళ్లు చేసుకున్న ... కులతత్వంతో ఆత్మగౌరవం పేరిట హత్య చేయడం ... జాట్‌లకు రిజర్వేషన్లు కావాలనటాన్ని కాంగ్రెస్, బిజెపిలే ... కూడా బలపరిచారు.

ఒక కులంలో పుడితే అదే కులవృత్తి తప్పనిసరి ... నియమమే కానీ రాజులు రాజ్యాలు తలచుకుంటే ... సర్దుకుంటాయి, సర్దుకున్నాయి. సామాజిక సాంస్కృతిక ... రాజ్యం తాను అనుకున్నవి ఒకమేరకు అమలు చేస్తుంది. ... బ్రాహ్మణులు పీష్వాలై, ఝాన్సీ రాణులై రాజ్యం చేశారు ... చేశారు. దళితులు, ఆదివాసులతో సహా అన్ని ... రాజులుండేవారని ఆయా కులాల చరిత్రలు చెప్తున్నాయి. ... తలచుకుంటే మనువు ఏం చేయగలడు ? శివాజీ ... శంభాజీ శత్రువులైన బ్రాహ్మణులను చంపారు. ముస్లిం ... సమీకరించారు. గోహత్య, బ్రాహ్మణ హత్య, చేసిన రాజు ... అనుయాయులను ఎవరు శిక్షించగలరు ? 'మనువు' ... పోషించారు. వారి రాజ్యాల్లో ఏ కులం వారైనా ... వచ్చేవారు కావాల్సిందే. "ప్రజలు ఓట్లు వేసే ... ఫిరంగులకు మేతగానూ పాలకులకు చక్కగా ఉపయోగపడతారు" ... పెద్దలు ఎంత చక్కగా చెప్పారు.

కుల వ్యవస్థను పడిపకట్టు పద్ధతులలోనూ, పూర్వ ... తోనూ విశ్లేషిస్తే, దాని సమగ్ర, నిర్దిష్ట చలన రూపాలు ... సిద్ధాంతాలు సాధనాలే కానీ అవరోధాలు కారాదు. వాస్తవ ... సత్యాన్వేషణ అనే పద్ధతి సరైనది, అవసరం. పాలక వర్గ ... దళితవాదాలు, "మార్క్సిజాలు" (ఇందులోనూ రకాలు ... ఆయా సిద్ధాంతాల కళ్లద్దాలతో మాత్రమే చూస్తే సత్యాన్వేషణ ... సరైన సత్యాన్వేషణ ఈ సమస్య సమగ్ర పరిష్కారానికి తోలిమెట్టు.

(రచయిత పాత్రికేయులు)

ఎన్‌టిపిసి పునరావాస విధానం

ప్రపంచ బ్యాంకు నిధులతో నడిచే ఎన్‌టిపిసి దాని సూచనలను కూడా విస్మరించి, ప్రజలకు పునరావాసం కల్పించకుండా, వారిని మరింత దయనీయమైన స్థితిలోకి నెడుతోందని అంటున్నారు మధు కోహ్లి

సింగరౌలి మధ్యభారతావనిలో ఉంది. ఇది థర్మల్ విద్యుత్ ఉత్పాదక రాజధాని. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ సరిహద్దు ప్రాంతంలో మూడు వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్మితమైంది. ఈ ప్రాంతంలో ఆరు సూపర్ థర్మల్ విద్యుత్ ఉత్పాదక కేంద్రాలున్నాయి. వాటిలో మూడింటికి యజమాని, నిర్వహించేది ఎన్‌టిపిసి. సింగరౌలి సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (ఎస్‌ఎస్‌టిపిపి) కోసం 1977లో స్థలం సేకరించారు. రిహాంద్ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (ఆర్‌ఎచ్ ఎస్‌టిపిపి) కొరకు 1982లో స్థల సేకరణ జరిగింది. ఇంచుమించు ఇదే కాలంలో వింద్యాచల్ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (యుఎస్‌టిపిపి) పనులు కూడా ప్రారంభమయినాయి. సింగరౌలి, రిహాండ్ ప్రాజెక్ట్‌లు ఉత్తరప్రదేశ్‌లోని ప్రస్తుత సోనుభద్ర జిల్లాలో ఉన్నాయి. వింద్యాచల్ ప్రాజెక్ట్ మధ్యప్రదేశ్‌లో వహిదా తాలుకాలో ఉంది. ఈ మూడు విద్యుత్ ఉత్పాదక కేంద్రాలకు 1960లో నిర్మించిన రిహాండ్ డ్యాం నుండి నీరు సరఫరా అవుతోంది.

రిహాండ్ రిజర్వాయర్ నిర్మాణ కాలంలో (1960) ఇళ్లు, పొలం పోగొట్టుకున్న చాలా మంది నేటి ఎన్‌టిపిసి ప్రాంతంలో ఆశ్రయం పొందారు. సక్రమంగా పునరావాస కల్పన జరగనందున ఎక్కువ మంది నిర్వాసితులు రిజర్వాయర్ పరిసరాల్లో స్థిరపడ్డారు. మళ్లీ వారొక్కమారు నిర్వాసితులుగా మారుతారని వారికి రవ్వంత కూడా తెలియదు. తొలిసారి నిర్వాసితులుగా మార్చిన మారణహోమం అప్పటి తరం వారిని కలలో కూడా వేదిస్తూనే ఉంది. థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం వలన జరిగిన బీభత్సం భిన్నమైంది. ఎంతో మానసిక క్షోభను అనుభవించినప్పటికీ కొన్నేళ్ల కఠోర శ్రమ ఫలితంగా (అడవిని నరికి సాగుకు లాయకగా మార్చిన శ్రమ) కొత్త బతుకు ప్రారంభించారు. 1960లలో భూమి దొరకడం దుర్లభం కాదు. దయా దాక్షిణ్యాలు లేని ప్రభుత్వ కసాయితనం వలన రెండవ దఫా జరిగిన స్థాన భ్రంశ హోమంలో ప్రజల జీవితాలు కాలి బూడిదయ్యాయి. అటవీ చట్టాలు కఠినంగా మారాయి. అందువలన అడవిలో తలదాచుకునే పరిస్థితి లేకుండా పోయింది.

ప్రాజెక్ట్ నిర్మాణం కాని ముందు కాలం నాటి జీవితం

సింగరౌలి ప్రాంత ప్రజలు ఆదివాసులు. కాని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వారిని గిరిజనులుగా గుర్తింపునీయలేదు. ఉదాహరణకు గోండులను మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులుగా పేర్కొంది. వారి సోదరుల వంటి వారైన ఈ ప్రాంతీయులను ఆ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ కుల జాబితాలో చేర్చింది. వీరు ప్రాథమికంగా వ్యవసాయదారులు. కాని వీరికి అడవితో ఉన్న అనుబంధం విడదీయలేనిది. వంట చెరుకు, పశువుల మేత, ఆహారం, కలప, మందులు ఇలా అన్నింటికీ అడవే ఆధారం. కొన్ని రకాల అటవీ ఉత్పత్తులను (విస్తర్లు మొదలైనవి) సేకరించి, సీజన్‌లో కొద్దిపాటి డబ్బులు సంపాదిస్తారు. ఇక్కడి అడవిలో రకరకాల చెట్లు లభ్యం అవుతాయి. ఈ ప్రాంతం బహు విధాలుగా పనికొచ్చే వృక్ష సంపదకు నిలయం. కరువు కాలంలో అడవే ఆహార భద్రత ఇస్తుంది. మొక్కజొన్న, వరి, గోధుమ, కోడో, సావ వంటి ముతక ధాన్యాలు ఈ ప్రాంత పంటలు. ఆచర్, మతర్, మసూరి, ఉరద్, నువ్వులు వంటి దినుసులు స్థానికంగా సాగుచేస్తారు. వారికి అవసరమైనవన్నీ పండిస్తారు. వ్యవసాయం ముఖ్య వృత్తి. స్థానిక ఆర్థిక వ్యవస్థకు పశుపోషణ వెన్నుదన్ను. వ్యవసాయ కమతాలు చిన్నవే గాని ప్రజలు ఆరుగాలం కష్టపడి కుటుంబ అవసరానికి అక్కరకు వచ్చేవన్నీ సొంతంగా పండిస్తారు. మిగులు ఉంటే సంతలో అమ్మి ఉప్పు, కిరోసిన్‌లు కొంటారు. ప్రతి కుటుంబానికి పాడి పశువులుంటాయి. కనుక పాడికి లోటు లేదు.

దుహి తాలుకాలోని మితిని గ్రామస్తురాలు రాను నారాయణ్ తన చిన్నతనాన్ని గుర్తుచేసుకుని, అప్పుడు గ్రామంలో పాలకు కరువంటూ లేదంది. 1960ల తరువాత రిజర్వాయర్‌లో గ్రామాలు మునిగి పోయినప్పటికీ, తరచుగా నెయ్యి తయారు చేసి రెనుసాగర్ బజారులో అమ్మేవారని జ్ఞాపకాన్ని నెమరువేసుకుంది. ఎన్‌టిపిసి వింద్యాచల్ ప్రాజెక్ట్ కోసం స్థలం సేకరించేటప్పటికీ నేను చాలా చిన్నదాన్ని. మా ఊరు జత్‌పూర్‌లో కూరగాయలకు లోటుండేది కాదు. గ్రామంలోని వృత్తి పనివారికి వస్తు రూపంలో ప్రతిఫలం చెల్లించేవారు. దేనికి బజారుపై ఆధారపడేవారు కాదు. ఎన్‌టిపిసి వచ్చి, నిర్వాసితులుగా మారాక పరిస్థితి తారుమారైంది. అంగడి చేతిలోకి బతుకు బదిలీ అయింది.

ప్రాజెక్ట్ నిర్మాణం తరువాత

ప్రపంచ బ్యాంకు నుండి భారీ స్థాయిలో అప్పు తెచ్చిన సంస్థల్లో ఎన్‌టిపిసి ఒకటి. కనుక ప్రపంచ బ్యాంకు విధి విధానాలకు అనుగుణ్యంగా మరొక చోట నివాసం, పునరావాసం జరగాలి. మార్గ దర్శకాలు (రుణ రహిత సంస్థ నుండి ఆశించేవి) – ప్రాజెక్ట్ నిర్మాణం వలన ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొను గ్రామ వాసులు తమకు అనుకూల నిర్ణయాలు తీసుకునే విధంగా ఎన్‌టిపిసి వారిని భాగస్వాములను చేయాలి. తక్కువ నష్టం జరిగే విధంగా ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ, భూమికి భూమి ఇవ్వడం వంటివి వీటిలో భాగమే. ఎందుకంటే నిర్వాసితులు గతంలో ఎలా జీవించేవారో అదే స్థాయిలో బతుకు కొనసాగించాలి.

ఎన్‌టిపిసి నివాస కల్పనలో గాని, పునరావాసం కల్పించడంలో

గాని ప్రపంచ బ్యాంకు మార్గదర్శకాలు పాటించలేదు. మూడు ప్రాజెక్టులలో మార్గదర్శకాలు నిర్లక్ష్యం చేసింది. నిర్వాసితుల నివాసం ఏర్పాటు, పునరావాసాలు ప్రాజెక్ట్ ప్రణాళికలో ఒక భాగం. అయినప్పటికీ అప్పు ఇచ్చిన బ్యాంకు కాని, ప్రాజెక్టులు నిర్మించిన ఎన్‌టిపిసి కాని ఇల్లు, పొలం సర్వస్వం పోగొట్టుకున్న గిరిజనులపై రవ్వంత మానవీయంగా వ్యవహరించలేదు. కాని సకాలంలో విద్యుత్ ఉత్పాదన చేయుటకు ప్రతి సూక్ష్మ విషయంపై ఎన్‌టిపిసి దృష్టి సారించి పనులు చేపట్టింది. ప్రాజెక్టుల కోసం సర్వం త్యాగం చేసిన సామాన్య గిరిజన రైతుల పట్ల అందుకు విరుద్ధంగా ప్రవర్తించింది. వారికి ఆవాసం, పునరావాసం ఏర్పాటుకు అణుమాత్రం ఆలోచించలేదు. శ్రద్ధ పెట్టలేదు. ప్రపంచ బ్యాంకు ఉద్యోగ బృందం సింగరూలిపై తొలి ఎప్రైజల్ తయారీలో పునరావాసం అవసరం లేదని పేర్కొంది. ఎందుకంటే నష్టపోయిన వారికి ఎన్‌టిపిసిలో ఉద్యోగాలు, టౌన్‌షిప్‌లో ఇళ్లు సమకూర్చబడతాయి కనుక. ఈ విధంగా ఎప్రైజల్‌లో పేర్కొనడం అంటే ఎన్‌టిపిసి బాధితులను ఆదుకుని స్థిరపరిచే ప్రణాళిక ఏదీ లేదని స్పష్టంగా తెలియజేస్తున్నది. ఎన్‌టిపిసి తొలి ప్రాజెక్టులో కొంప, గోడు అన్నీ పూర్తిగా పోగొట్టుకున్న వారిని 1977లో చిక్కాండ్ గ్రామంలోని పనికిరాని మట్టి దిబ్బలపై పడవేసింది. ఒక్కో కుటుంబానికి 30×50 అడుగుల విస్తీర్ణం కల చిన్న చిన్న స్థలాలు కేటాయించి చేతులు దులుపుకుంది.

ధ్వంసమైన వాతావరణం నుండి ఏదో విధంగా బయటపడి, బతుకులను కూడగట్టుకున్నారు. మరో పదేళ్ల తర్వాత మళ్లీ బతుకులపై పిడుగులు కురుస్తాయని అనుకోలేదు. నివాసం ఉంటున్న స్థలం నార్దర్న్ కోల్ ఫీల్డ్స్ సంస్థకు అప్పగించారన్నదే ఆ పిడుగు. తమ ఇళ్ల నుండి కదలడానికి ప్రజలు వ్యతిరేకించారు. కోల్ ఫీల్డ్స్ సంస్థ ఆ స్థలాన్ని ప్రజలకు వదిలేసింది. కాని గ్రామానికి అనుకొని తమ పనులు ప్రారంభించింది. ఫలితంగా కహిడా బొగ్గు గని నుండి వెలువడే వ్యర్థాలను పారవేసు చెత్త దిబ్బగా గ్రామం మారింది. బొగ్గు గని పనులకు, రైల్వే లైనుకు మధ్య నలిగిపోయింది గ్రామం. గని పేలుళ్లకు ఇళ్లు బీటలు పడ్డాయి. కొన్నేళ్లలో గ్రామం మురికి కూపంగా మారింది. ప్రపంచ బ్యాంకు తన ఎన్విరాన్‌మెంట్ రిపోర్టులో రిసెటిల్‌మెంట్ కాలని చెత్త కూపంగా మారిందని వాపోయింది. ఎన్‌టిపిసి నిర్వాసితులకు కట్టించి ఇచ్చిన ఇళ్లలో కనీస వసతులు కల్పించలేదు. మూడు ప్రాజెక్టుల నిర్వాసిత కాలనీలకు మంచినీరు, మురికి కాలువలు, మరుగుదొడ్లు వంటి కనీస సౌకర్యాలు కల్పించలేదు. వాగ్దానాలకు వ్యతిరేకంగా ఎన్‌టిపిసి వ్యవహరించింది. నిర్వాసితుల కాలని యాజమాన్య బాధ్యతల నుండి తప్పుకుని, యాజమాన్యాన్ని ఉత్తరప్రదేశ్ సూపర్ ఏరియా డెవలప్‌మెంట్ సంస్థకు బదలాయించింది.

నిర్వాసితులకు గృహ వసతి ఏర్పాటుకు తగినన్ని ఇళ్లు నిర్మించలేదు. రిహాండ్ ప్రాజెక్ట్ పరిధిలోని నాలుగు గ్రామాలను కాళీ చేయించడానికి ఎన్‌టిపిసి అధికారం పొందింది. అవి బిజ్‌పూర్, దోహర్, సరోస్టి, అదేరా గ్రామాలు. కాని వీరందరి కోసం ఒక్క కాలని నిర్మించారు. బిజ్‌పూర్ గ్రామస్తులకు వసతి కల్పించడానికి కూడా ఈ కాలని చాలదు. మిగిలిన మూడు గ్రామాల ప్రజలు వారికి వారే వసతి కల్పించుకునే పరిస్థితి దాపురించింది. దోహర్, సిరోస్టి గ్రామ వాసులకు 1990లో ఇళ్ల స్థలాలు కేటాయించారు. చాలా మంది నిర్వాసితుల దగ్గర డబ్బులు లేకపోవడం వలన అవకాశాన్ని ఉపయోగించుకోలేదు. ఈనాటికి కూడా ఈ రెండు గ్రామ ప్రజల్లో చాలా తక్కువ మందే కేటాయించిన స్థలాలకు వెళ్లారు.

ఎన్‌టిపిసి టౌన్‌షిప్‌కు, నిర్వాసిత కాలనీలకు మధ్య గోడ కట్టారు. అందమైన ఇళ్లు, విశాలమైన రోడ్లు, మంచి పాఠశాలలు, దుకాణ సముదాయాలు, మనోహరమైన పచ్చిక మైదానాలు, పార్కులు, ఆసుపత్రులు, గుళ్లు గోపురాలు కల టౌన్‌షిప్ ఉద్యోగుల కోసం నిర్మించారు. టౌన్‌షిప్ భద్రత కోసం లోపలికి వెళ్లే మార్గాల నుండి ఇరతులు లోనికి పోకుండా చూచుటకు సిఐఎస్ఎఫ్ జవాన్లను నియమించారు.

ధన రూపంలో నష్టపరిహారం

గిరిజనుల ఆస్తులైన ఇళ్లు, చెట్లు, బావులు, తదితర సామాగ్రికి చాలా తక్కువ విలువకట్టి నష్టపరిహారం చెల్లించారు. మార్కెట్ కంటే ప్రభుత్వ విలువ ప్రకారం భూమి ఖరీదు చెల్లించారు. అప్పుడే కొన్నట్లు చూపించారు. చెల్లించిన సరాసరి విలువ యథార్థ విలువను ప్రతిభింబించదు. తక్కువ స్టాంప్ డ్యూటీ చెల్లించేందుకు వీలుగా అలా చేశారు. ఎన్‌టిపిసి (ప్రభుత్వం) చెల్లించిన నష్టపరిహారం వారు పోగొట్టుకున్న ఆస్తుల విలువలో 30 శాతానికి మించదు.

భూమిని ఒకేసారి స్వాధీనం చేసుకున్నారు. కాని గ్రామాలను వివిధ సమయాల్లో కాళీ చేయించారు. ఉదాహరణకు పవర్ ప్రాజెక్టు కోసం టౌన్‌షిప్ నిర్మాణం, దానికి సంబంధించిన మౌలిక వసతుల కొరకు తొలిదఫా కాళీ చేయించారు. దీనిని స్టేజ్ - 1 ఎన్‌టిపిసి పునరావాస కార్యక్రమంగా పేర్కొన్నారు. బొగ్గు బూడిదను ప్రోగు చేసే నిర్మాణం కోసం రెండవ స్టేజ్ రిహెబ్లిటేషన్‌గా చెప్పారు. ఇది చివరి 9 ఏళ్లలో జరిగింది. ప్రజలను గ్రామాల నుండి కాళీ చేయించడానికి చాలా కాలం ముందుగానే నష్టపరిహారం ముట్టజెప్పారు. చెల్లించిన నష్టపరిహారం ఖర్చయిపోయింది. సింగరూలి ప్రాజెక్టులో కొంత భాగం ఉత్తరప్రదేశ్‌లో ఉంది. ఈ ప్రాంతం సర్వే చేయలేదు. ఖచ్చితమైన ప్రభుత్వ రికార్డులు లేవు. చాలా భూభాగం అటవి శాఖ నిర్వాహణకు బదలాయించబడింది. రిజర్వు అడవి, అటవీ ప్రాంత సరిహద్దులు నిర్ణయింపు అనిశ్చితంగానే ఉంది. ఎన్నో తరాలుగా గిరిజనుల స్వాధీనంలో ఉన్నప్పటికీ వారి పేర్లు భూ రికార్డులలో లేవు. ప్రజలకు భూమి హక్కులు కల్పించడానికి వనవాసీ సేవాశ్రమం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నడిచిన వాజ్యంలో సుప్రీం కోర్టు కలుగజేసుకుని పరిష్కారానికి కైమూర్ సర్వే సెటిల్‌మెంట్ ఏజన్సీని నియమించింది. ఏజన్సీ ఏ నిర్ణయం తేల్చి చెప్పక వ్యవహారాన్ని సాగదీస్తోంది. నేటికి రికార్డుల గందరగోళం సాగుతూనే ఉంది. ఏజన్సీ అవినీతిలో కూరుకుపోయిందనే ఆరోపణలూ ఉన్నాయి. [illegible] నష్టపరిహార చెల్లింపులు తక్కువేమి కావు. రిహాండ్ ప్రాజెక్టులో భాగమైన బూడిద సేకరణ నిర్మాణం కోసం జోహిలో, కహమా[illegible], [illegible] గ్రామాల పేర్లపై చెల్లించిన నష్టపరిహార సంతర్పణ బోగస్ భూమి రికార్డులకు సజీవ సాక్షాత్కారం. ఈ గ్రామాల్లో ప్రజలున్నారు. కాని నష్టపరిహారం పొందిన వారి పేర్లు మాత్రం ఇక్కడి వారివి కావు. ఇక్కడికి చాలా దూరాన ఉన్న ఘాజీపూర్ లేదా ఇతర గ్రామాలకు చెందిన

వారివి. వీరికి ప్రభుత్వ యంత్రాంగంతో సంబంధాలున్నాయి. రికార్డుల్లో వారి పేర్లు ఉన్నాయి. ఆఫీసుల్లో పలుకుబడి ఉంది. నేటికి కూడా పూర్తిగా నష్టపరిహార చెల్లింపులు పూర్తికాలేదు. నిర్వాసితులై ఏళ్లు గడిచినప్పటికీ, స్థానిక కోర్టుల్లో కేసులు నడుస్తూనే ఉన్నాయి. న్యాయవాదులకు డబ్బు చెల్లించుకోలేక చాలా మంది నిర్వాసితులు తమ కేసులను వాపసు తీసుకున్నారు. కొందరు మరణించారు.

పునరావాసం

ప్రాజెక్టు నిర్వాసితులందరికీ నాల్గవ తరగతి ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. గ్రామాన్ని స్వాధీనం చేసుకోవడానికి అనుమతి పొందినప్పుడు కేవలం మూడవ వంతు బాధితులకు మాత్రమే ఉద్యోగాలు ఇచ్చారు. 1980లలో తొలి దఫాగా గ్రామాలను ఖాళీ చేయించిన నాటికి రాత పూర్వకంగా లేదా బహిరంగ ప్రకటన కాని ప్రకటించలేదు. ఆర్థికంగా, రాజకీయంగా బలం కలిగిన వారు మాత్రమే ఉద్యోగాలు పొందారు. ఉదాహరణకు రామ్ జైస్వాల్ అతని కుటుంబ సభ్యులు ఉద్యోగాలు సంపాదించారు. ఇతను దోహర్ గ్రామ సర్పంచ్. గ్రామాన్ని ఖాళీ చేయించడంలో ఎన్‌టిపిసికి సహకరించాడు. అందుకు తగిన లాభం పొందాడు. ఎన్నో కుటుంబాలు వీధిన పడ్డాయి. కాంట్రాక్టర్ దగ్గర రోజువారి వేతన పనికి కూడా నోచుకోని వారెందరో ఉన్నారు.

బంజరు బదులుగా సారవంతమైన భూమినే విద్యుత్ ప్లాంట్ కోసం సేకరించారు. దీనిలో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం సాధించవచ్చును అనే దృష్టి ఉంది. ప్రపంచ బ్యాంక్ పది ప్లాంట్‌ల మూల్యాంకనం ప్రకారం భూమి (విస్తీర్ణం) పై ఆధారపడ్డ ప్రజల సంఖ్యతో పోల్చితే ఎన్‌టిపిసి ఇచ్చిన ఉద్యోగాలు చాలా తక్కువ.

నష్టపోయిన వారందరికీ ఎన్‌టిపిసి ఎందుచేత పూర్తికాల ఉద్యోగాలు ఇవ్వలేదు? అన్ని ఉద్యోగాలు లేవు, పైగా వీరందరికీ అందుకు తగిన నైపుణ్యం లేదు అన్నది సమాధానంగా వస్తుంది. ఈ రెండు జవాబులు నిజం కాదు. ప్రతి ప్రాజెక్టులో కనీసం వెయ్యి కాంట్రాక్ట్ ఉద్యోగాలు ఇవ్వవచ్చు. అవి టౌన్‌షిప్, పవర్ ప్లాంటుల యాజమాన్యం, హౌస్ కీపింగ్ విభాగాల్లో కల్పించవచ్చు. ఈ నౌకరీలకు ఎక్కువ తర్ఫీదు అవసరం లేదు. పైగా ఈ రకం నైపుణ్యం తొందరగా అబ్బుతుంది ఎవరికైనా. కాని ఉద్యోగాలు ఇస్తే ఎన్‌టిపిసి లాభాల శాతం గణనీయంగా తగ్గుతుంది. సాకేంతిక శిక్షణ పొంది నైపుణ్యం గల స్థానిక ప్రజలు లేరనేది కూడా నిజం కాదు. అటువంటి స్థానిక మానవ వనరులు అందుబాటులో ఉన్నాయి. వారిలో లాక్‌పట్ విశ్వకర్మ ఒకరు. వీరు జుడి గ్రామస్తులు. ఈ గ్రామం వింధ్యాచల్ ప్రాజెక్టులో బూడిద దాచే నిర్మాణంలో నిర్వాసిత గ్రామం. వీరందరికీ సాంకేతిక పరిజ్ఞానం ఉంది. కాని పలుకుబడి లేదు. అందువలన నౌకరీలు దొరకలేదు.

బొగ్గు బూడిద నిలువరించే గోడల నిర్మాణం వలన ప్రభావిత గ్రామ ప్రజలు గట్టిగా వ్యతిరేకించడం, ప్రపంచ బ్యాంక్ పెట్టుబడులతో సింగరౌలి ప్రాజెక్ట్ వలన కలిగే పర్యావరణ ప్రతికూల ప్రభావాన్ని ప్రపంచ వ్యాప్త వ్యతిరేకతతో ప్రపంచ బ్యాంక్ పునరావాస విధానాన్ని తయారు చేయమని ఎన్‌టిపిసి కోరింది. భూమికి భూమి విధానం తొలుత 1993లో వచ్చింది. అది కూడా విద్యుత్ ప్రాజెక్టు కొత్త నిర్మాణ పనులు చేపట్టి, ప్రభుత్వ పాత్రను తగ్గించడానికి 1.2 బిలియన్‌ల అప్పు ఇవ్వడానికి మెలిక పెట్టింది ప్రపంచ బ్యాంక్. ఏదో తొందరలో చేసిన విధానంగాను, ఇదొక బూటకంగా తరువాత కాలం నాటి చర్యలు తెలిపాయి. ఈ విధానం భవిష్యత్‌లో నిర్వాసితులకు మాత్రమే వర్తిస్తుంది. గతంలో నష్టపోయిన వారికి వర్తింపదు. అలాగే పాత నిర్వాసితుల పునరావాసం విఫలం అయిందని తెలిసిందే. భవిష్యత్ నిర్వాసితులకు కూడా వర్తింపచేయలేదు. బూడిద బాధిత గ్రామాల నిర్వాసితులకు కొత్త విధానం ఫలం అందలేదు. కొత్త విధానం అమలుకు అవసరమైన మెకానిజం ఏర్పాటు లేక ఆచరణ జరగలేదు. పాత విధానమే అమలు చేశారు మళ్లీ. ఎన్‌టిపిసి విధానాన్ని వ్యతిరేకించిన మితిని గ్రామంలోకి 1995లో పారా మిలిటరీ బలగాలను దించారు. నిర్వాసితులను జైలులో పెట్టారు. చేతికి రాబోయే వారి పంటలను బుల్‌డోజర్లతో నాశనం చేశారు ఎన్‌టిపిసి వారు. మితిని గ్రామస్తులకు పర్మనెంట్ ఉద్యోగాలు గాని, ప్రతి పెద్దవారికి ఐదు ఎకరాల పొలం ఇవ్వమని కోరినందుకు పై రకంగా ఎన్‌టిపిసి వ్యవహరించింది. దేన్నీ ఇవ్వడానికి అంగీకరించలేదు. వ్యతిరేకత నాలుగేళ్లు సాగింది. కొన్ని కుటుంబాలు కోర్టును ఆశ్రయించగా చివరకు ప్రపంచ బ్యాంకువారు సందర్శించి నష్టపరిహారం పెంచారు. ప్రజలకు ఎన్‌టిపిసితో వ్యవహరించగల శక్తి లేనందున ఇదే ఎక్కువ నష్టపరిహారంగా భావించాలి. భూమికి భూమనే భావన అమలు కాలేదు.

ఎన్‌టిపిసి స్వయం ఉపాధి కార్యక్రమాన్ని ప్రకటించింది పునరావాసం కల్పించని తొలి స్టేజ్ నిర్వాసితుల కోసం. ఎంపిక చేసిన వ్యాపారాలు ఉపాధిని చూపించలేకపోయాయి. బ్యాంక్ ద్వారా అప్పు ఇప్పించి ఆటో నడుపుకొమ్మంది. కొందరి కోసం పాడి పరిశ్రమ ఏర్పాటు చేసి మూసింది. ఇంకొందరికి కోళ్ల పెంపకం ప్రోత్సహించి మధ్యలో నిలిపివేసింది. ప్రారంభించిన స్వయం ఉపాధి మార్గాలు కొన్ని ఆదాయం రాక మూతపడ్డాయి. ఇంకొన్ని ఎన్‌టిపిసి మధ్యలోనే నిలిపివేసింది. నిర్వాసితులకు మిగిలిన ఒకే ఒక మార్గం కాంట్రాక్టర్ దగ్గర కూలి. అదృష్టం బాగుంటే కూలి దొరుకుతుంది. అది కూడా నెలకు ఇరవై రోజులు మించదు. కాంట్రాక్ట్ పనుల ద్వారా ఎన్‌టిపిసి బాగా లాభపడింది. సాధారణంగా కాంట్రాక్టర్లు బయటి నుండి వచ్చిన కూలీలకు ప్రాధాన్యం ఇస్తారు. కారణం వారు తక్కువ కూలికి పనిచేస్తారు. అడవి ఫలసాయం, వ్యవసాయం ద్వారా ఆనందంగా బతికే గిరిజనుల బతుకులను తాత్కాలిక రోజు కూలీలుగా మార్చింది ఎన్‌టిపిసి.

ఎన్‌టిపిసి ఒక విలక్షణమైన పునరావాసాన్ని కల్పించింది. స్వయం సమృద్ధ ఆర్థిక వ్యవస్థలను బలవంతంగా నాశనం చేసింది. జీవితాంతం తమ గుప్పెట ఉండే విధంగా ప్రజలను దుర్బరులుగా మార్చివేసింది. అలాగే భూమి, నీరు, గాలి వంటి సహజ వనరులను కలుషితం చేసింది. అటవీ హద్దులు చెరిపేసింది. గిరిజనులకు ఆహార భద్రతను ఇచ్చి ఆదుకునే అడవిని నాశనం చేసి, ఎన్‌టిపిసి పాదాల కింద దయనీయంగా బతికేలా చేసింది. సామాజిక, పర్యావరణాల ప్రాధాన్యతను పరిగణలోకి తీసుకోలేదు. ఈ రెండు ముఖ్య అంశాలను తుంగలో తొక్కింది. నిర్వాసితుల సమస్యలు అపరిష్కారంగా మిగిలాయి. ఎన్‌టిపిసి విద్యుత్ వెలుగులతో మిలమిలా మెరుస్తున్న టౌన్‌షిప్ నీడలో గిరిజనుల భవిష్యత్ మాసిపోతూనే ఉంది.

(తెలుగు అనువాదం వి. వరదరాజు) వీ

ఐసిస్ తిరోగమన చర్యలు

సామ్రాజ్యవాద దేశాలు ఇస్లామిక్ దేశాల్లో తమ ఆధిపత్యం కోసం అంతర్గతంగా సృష్టించిన వైరుధ్యాలలోంచి, అసమ అభివృద్ధిలోంచి ఐసిస్ చర్యలు పుట్టుకొచ్చాయని అంటున్నారు బైరెడ్డి సతీష్

ఐ.ఎస్.ఐ.ఎస్. ఇవాళ ప్రపంచ వ్యాప్తంగా ఈ సంస్థ పేరు చెబితేనే ప్రభుత్వాలు వణికిపోతున్నాయి. ఎక్కడ ఏ రూపంలో, ఎంత తీవ్రంగా విరుచుకుపడి ఎంత విధ్వంసం, రక్తపాతం సృష్టిస్తుందో తెలియక అనేక దేశాలు ప్రధానంగా యూరప్, పశ్చిమ దేశాలు భయం గుప్పిట్లో ఉక్కిరిబిక్కిరవుతున్నాయి. మొన్నటి వరకు అల్‌ఖైదా పేరు చెబితే ఉడికిపోయిన అమెరికా సైతం నేడు ఐసిస్‌ను ప్రధానమైన, ప్రమాదకరమైన శత్రువుగా ప్రకటించి సిరియా, ఇరాక్, టర్కీ సరిహద్దుల్లో వైమానిక దాడులను తీవ్రంగా కొనసాగిస్తున్నది. అమెరికా సృష్టి అయిన అల్‌ఖైదా తానులోని మొక్కనే ఐసిస్. ఇరాక్‌పైన అమెరికా యుద్ధ బీభత్సం అనంతరం చెలరేగిన షియా, సున్నీల అంతర్ఘర్షణల నుండి సున్నీల ప్రాబల్యంతో ఆవిర్భవించిందే ఇస్లామిక్ స్టేట్ ఆఫ్ ఇరాక్ అండ్ సిరియా.

ఇరాక్ భూభాగానికే పరిమితం కాకుండా టర్కీ సరిహద్దుల్ని మొదలుకొని, సిరియాలోని అంతర్యుద్ధాన్ని తనకు అనుకూలంగా మలచుకొని అనేక ప్రాంతాలను, పట్టణాలను స్వాధీనపరుచుకున్నది. ఈ సంస్థ అధినేత అయిన అల్‌బగ్దాది ఖలీఫాను స్థాపిస్తామని తనకుతానే కమాండర్ ఇన్ చీఫ్‌గా ప్రకటించుకొని, ఇస్లామిక్ చట్టం ఆధారంగా ఇస్లామిక్ రాజ్యాన్ని, ప్రభుత్వాన్ని ఏర్పరుస్తామని స్పష్టం చేశాడు. ఈ క్రమంలో ఈ సంస్థ అనుసరిస్తున్న విధానాలు అమానవీయంగా, అనాగరికంగా ఉంటున్నాయి. అమాయక పౌరుల, జర్నలిస్టుల తలలు నరికివేయడం వాటిని వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేసి భీతికొల్పుతున్నారు. మహిళలను, మత మైనారిటీలను, చిన్న పిల్లలను సైతం వదలకుండా విచ్చల విడిగా హింసను ప్రయోగిస్తున్నారు. ముస్లింలలోనే భిన్నమైన నేపథ్యం ఉన్నవారిని, షియాలను సామూహిక హత్యాకాండకు బలిచేస్తున్నారు. చేతికిచిక్కిన 'శత్రు' సైనికులను చేతులను, కాళ్లను విరిచి కట్టి వికృతంగా కాల్చి చంపివేస్తున్నారు. యాజ్‌దీ అనే అత్యంత ప్రాచీనమైన క్రిస్టియన్ తెగ పైన వీరి ఆగడాలకు అంతే లేకుండాపోయి, మత మార్పిడి కోసం వికృత హింసను ప్రయోగిస్తున్నారు. 'దిమ్మీ పాక్ట్స్' పేరుతో మత మైనార్టీలపై మోయలేని పన్నులను రుద్దుతూ, రెండవ శ్రేణి పౌరులుగా బతకడానికి అంగీకరిస్తేనే ఒప్పంద పరిధిలోకి తీసుకవచ్చి 'బ్రతక'నిస్తున్నారు. ప్రాచీన వారసత్వ కట్టడాలను, కళాఖండాలను ధ్వంసం చేసే మతిలేని చర్యలకు పాల్పడుతున్నారు. విచ్చలవిడిగా మానవహక్కుల ఉల్లంఘనకు పాల్పడుతూ కనీస స్వేచ్ఛ కూడా లేకుండా చేస్తున్నారు. ఉత్తర ఇరాక్‌లో అయితే విదేశీ జర్నలిస్టులు, మానవతా దృక్పథంతో పనిచేసే స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలపైన సైతం మారణకాండను ప్రయోగిస్తున్నారు. పారిస్‌లో ఓ పత్రిక ఆఫీసుపై [illegible] దాడి, జోర్డన్ పైలెట్‌ను బోనులో బంధించి మంటల్లో [illegible] దగ్ధంచేయడం వంటి వికృత చేష్టలు ప్రపంచాన్ని నివ్వెరప[illegible] అనుకున్నది సాధించడానికి ఎంతటి దుర్మార్గానికైనా వెనుదీయ[illegible] ఐసిస్‌కు ఉన్నది.

నిజానికి ఐసిస్ ప్రపంచ వ్యాప్తంగా నేడు ఒక మతో[illegible] ప్రాచుర్యం లభించినా కూడా అది ఎదిగి వచ్చిన [illegible] భూభాగాన్ని నియంత్రించే శక్తిగా మారడం వెనకాల సామ్రా[illegible] ప్రేరేపిత దోపిడీ ఆర్థిక విధానాలు మూలాలుగా కనపడతాయి. ఇరాక్ అమెరికా దాడి, విధ్వంసం అనంతరం జరిగిన అసమ [illegible] ప్రాంతాల, తెగల మధ్య చిచ్చును రేపింది. సిరియా దేశ[illegible] విధానాలు కూడా అంతర్యుద్ధానికి దారితీయడమే కాకుండా ఐసిస్ [illegible] శక్తులకు సానుకూల పరిస్థితులు ఏర్పడేలా చేసినవి. గ్లోబల్ [illegible] మార్కెట్‌ను, సహజ వనరులను వెతికే క్రమంలో సామ్రాజ్యవాద [illegible] అక్కడి ప్రజల జీవితాల్ని చిన్నాభిన్నం చేయడమే కాకుండా [illegible] అసమానతలను, ఉపాధి ఉద్యోగం లేని, ఉత్పత్తికి సంబంధం [illegible] వ్యవస్థను నెలకొల్పడం వల్ల మెజారిటీ ప్రజల్లో ప్రధానంగా [illegible] వర్గంలో ఐసిస్ లాంటి సంస్థలపట్ల సహజంగానే మద్దతు [illegible] మత జీవనం ప్రధానమైన చోట మత ప్రాతిపదికన [illegible] పోగుచేయడం, బలమైన సైనిక శక్తిని ఐసిస్ నిర్మించుకొని [illegible] నిక్షేపాలు సమృద్ధిగా ఉండే ప్రాంతాలను స్వాధీనం చేసు[illegible] పటిష్ట స్థితికి చేరుకున్నది.

ఈ నేపథ్యంలోనే గల్ఫ్, ఇస్లామిక్ దేశాలలో నెలకొని [illegible] ఆధిపత్య రాజకీయాలు కూడా దీనికి ఆజ్యం పోసినవి [illegible] ప్రధానంగా కలిగిన ఇరాన్ ఒకవైపు, సున్నీల ప్రాబల్య[illegible] అరేబియాలు రెండూ ప్రాంతీయ ఆధిపత్యం కోసం పోటీ [illegible] ఈ సంస్థకు కలిసివచ్చింది. ఐసిస్‌కు సౌదీ అరేబియా మద్దతు [illegible] ప్రచారం కూడా చాలా విస్తృతంగా ఉంది. ఇరాన్ మాత్రం బాహా[illegible] ఐసిస్‌ను వ్యతిరేకిస్తున్నది. టర్కీ తన దేశంలో కుర్దు[illegible] పోరాటాన్ని అణిచివేసే నెపంతో ఐసిస్‌కు సహాయ[illegible] నిరూపించే చర్యలు ప్రధానంగా టర్కీ సరిహద్దుల్ని ఐసిస్ [illegible] ఎగుమతికి, వస్తు సామాగ్రికి, నిత్యావసరాలకు ఉపయో[illegible] లాంటివి చేస్తున్నది. ఇదే సమయంలో రష్యా సిరియా [illegible] అల్‌బషర్‌కు సహాయం చేసే క్రమంలో వైమానిక దాడు[illegible] తీవ్రంగానే కొనసాగించింది. అది కొంతమేర ఐసిస్‌ను నష్టం [illegible]

అవినీతి-యాంటీ బయాటిక్ రెసిస్టెన్స్

ఎక్కడైతే అవినీతి పాలన ఉంటుందో అక్కడ ఇన్‌ఫెక్షన్లు ప్రాణాంతకంగా మారుతున్నాయని, అవి తగ్గాలంటే అవినీతిని నిర్మూలించి, శాస్త్రీయ పద్ధతిలో యాంటీ బయాటిక్స్‌ను వాడితే ప్రాణాలు కాపాడవచ్చునని పరిశోధనలు వెల్లడిస్తున్నాయని అంటున్నారు డా. నళిని

అవినీతికి, మందులు పనిచేయకపోవడానికి ఏమిటి సంబంధం? మోకాలికి, బోడిగుండుకి ముడిపెట్టే ఈ పిడివాదమేమిటని అనిపించవచ్చు. కానీ లోతుగా చూస్తే అవినీతికి, ఆరోగ్య వ్యవస్థలో అవకతవకలకీ లంకె లేకపోలేదనిపిస్తుంది. ఈ విషయాన్నే ఆస్ట్రేలియా పరిశోధకులు తమ పరిశోధనల ద్వారా వెల్లడించారు.

ఈనాడు ఇన్‌ఫెక్షన్లని నిరోధించగల యాంటీ బయాటిక్స్ సరిగ్గా పనిచేయడం లేదు. అంటే, వాటివల్ల ఇన్‌ఫెక్షన్లు తగ్గడం లేదు. దాన్నే 'యాంటీ బయాటిక్ రెసిస్టెన్స్' అంటారు. దానికి కారణాలు వెతికితే – ఇన్‌ఫెక్షన్ లేకపోయినా అనవసరంగా మందులు వాడితే, ఇన్‌ఫెక్షన్ ఉన్నప్పుడు తగిన మందు వాడకపోతే, తగిన మందు వాడినా సరైన మోతాదులో వాడకపోతే, వాటిని తగినన్ని రోజులు వాడకుండా మధ్యలోనే కోర్సు మానితే ఈ రెసిస్టెన్స్ సంభవిస్తుంది. క్షయ, టైఫాయిడ్ వంటి వ్యాధులు ఎక్కువగా ఈ రెసిస్టెన్స్ వల్ల వ్యాపిస్తున్నాయి. అందుకే వాటిని సరైన రీతిలో నివారించలేకపోతున్నాం. ఒక మందు కాకపోతే మరో మందు వాడి చూసే అవకాశం కూడా కోల్పోయి, మల్టీ డ్రగ్ రెసిస్టెంటు వ్యాధులు భయపెడుతున్నాయి. అంటే, ఇప్పటి వరకు కనుగొన్న ఏ మందుకీ లొంగని క్రిములు రాజ్యమేలుతున్నాయి. పిల్లల్లో ప్రాణాంతకమైన న్యుమోనియా ఇందుకు ఒక ఉదాహరణ.

అందుకే యాంటీ బయాటిక్ రెసిస్టెన్స్‌ని వైద్యానికి అతి పెద్ద సవాల్‌గా భావిస్తున్నారు. అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం ఈ రెసిస్టెన్స్ వల్ల బ్యాక్టీరియా విజృంభించి, సంవత్సరానికి ఇరవై లక్షల మందికి పైగా తీవ్రమైన వ్యాధుల బారిన పడుతున్నారు. వారిలో దాదాపు 23 వేల మంది చనిపోతున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఈ ప్రమాదం ఇంకా ఎక్కువ. ఈ రెసిస్టెన్స్ వల్ల సాధారణమైన ఇన్‌ఫెక్షన్లు అతి ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి.

ఇప్పటికే మన గణాంకాలు ప్రోత్సాహకరంగా లేవు. ఈ వ్యాధులు ప్రబలితే మన ఆరోగ్య పరిస్థితి ఇంకా దిగజారిపోతుంది. 2015 న్యుమోనియా, డయేరియా ప్రోగ్రెస్ రిపోర్టుని జాన్ హాప్కిన్స్ సెంటర్ విడుదల చేసింది. ప్రపంచంలో శిశు మరణాలకి ప్రధాన కారణం నిమోనియా, డయేరియా. ఐదవ పుట్టిన రోజుకి ముందే అరవై లక్షల మంది పిల్లలు వీటివల్ల చనిపోతున్నారు. మనదేశం ఇందులో ముందు వరుసలో ఉంది. ప్రతి నాలుగు శిశు మరణాల్లో ఒక మరణం ఈ రెండు కారణాల వల్లనే సంభవిస్తోంది. ప్రపంచంలో 9 దేశాలు శిశు మరణాలని తగ్గించవలసిన లక్ష్యాన్ని చేరుకోలేకపోయాయి. అందులో మనం కూడా ఉన్నాం.

ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం, సాధారణమైన ఇన్‌ఫెక్షన్లు, మందులకు లొంగగల ఇన్‌ఫెక్షన్లు ప్రస్తుతం ప్రాణాంతకంగా మారుతున్నాయి. ఇది ప్రస్తుతం మన ముందున్న అతిపెద్ద సంక్షోభం. ఈ సంక్షోభానికి కారణాలు మనం పైన చెప్పుకున్నాం. కానీ సిడ్నీకి చెందిన ఇద్దరు పరిశోధకులు ఒక ఆసక్తికరమైన విషయాన్ని ముందుకు తీసుకు వచ్చారు. ఆస్ట్రేలియా జాతీయ విశ్వవిద్యాలయానికి చెందిన పీటర్ కోలిగ్నాన్, సంజయ

ఐసిస్‌కు వెన్నుదన్నుగా నిల్చిన కార్మిక వర్గ ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ఆ సంస్థ ఏమీ పనిచేయట్లేదనేది స్పష్టం.

వనరుల దోపిడిపై ప్రధానంగా ఐసిస్ దృష్టి నిలిపినా కూడా దాని అంతిమ లక్ష్యం ఇస్లామిక్ మత రాజ్య స్థాపనే కాబట్టి అది క్షేత్ర స్థాయిలో అత్యంత తిరోగామి శక్తి. మొత్తంగా సామ్రాజ్యవాద దేశాలతో వాటి దోపిడితో ఢీకొంటూ సామ్రాజ్యవాద వ్యతిరేక స్వభావం కలిగి ఉన్నప్పటికి తన ప్రజల విషయంలో అత్యంత అమానవీయంగా, అనాగరికంగా వ్యవహరిస్తున్నది. ప్రత్యేకించి స్త్రీలు, మత మైనార్టీల విషయంలో దాని వ్యవహార శైలి అత్యంత జుగుప్సాకరంగా ఉండి, కనీస హక్కులు, స్వేచ్ఛలేని పరిస్థితులను సృష్టిస్తున్నది. ఆయా దేశాల పాలక వర్గాలు అనుసరిస్తున్న విధానాలు, సామ్రాజ్యవాద దేశాల ఆర్థిక ఎజెండా అక్కడి ప్రజల్ని పీల్చి పిప్పిచేస్తుంటే వాటిని వ్యతిరేకిస్తూ పోరాడుతున్నామనే క్రమంలో ఐసిస్ ఆధిపత్యంతో అక్కడి ప్రజలు అప్పటికే అనుభవిస్తున్న కనీస ప్రజాస్వామిక వాతావరణం కూడా కనుమరుగైంది. మత శాసనం తప్ప మరో మాటే చెల్లుబాటు కాని మధ్యయుగాల కాలంనాటి అనాగరిక పరిస్థితులు నెలకొన్నాయి. 2006లోనే ఐసిస్ తన విధాన పత్రంలో ప్రజల జీవన ప్రమాణాల పెంపుకంటే ప్రజల మత ప్రమాణాల పాటింపే అత్యంత ప్రధానమైన అంశం అని పేర్కొన్నప్పుడే ఎటువంటి భయంకర పరిస్థితులు ఉండబోతున్నాయో స్పష్టమయింది. అయినా ఇవాళ అక్కడ ప్రజాస్వామిక, ప్రగతిశీల ప్రజా రాజకీయ గొంతులు, శక్తులు బలంగా లేకపోవచ్చు కానీ, క్రమంగా అవి పుంజుకొని అటు సామ్రాజ్యవాదాన్ని ఇటు మతోన్మాదాన్ని అడ్డుకోకపోతే మిగిలేది ఆటవిక రాజ్యమే.

(రచయిత ఆంగ్ల ఉపన్యాసకులు)

వీ

సేనానాయకులు ఒక ప్రతిపాదన చేశారు. ప్రపంచంలో ఎక్కడైతే అవినీతి ఎక్కువ.ఉందో, ఎక్కడ పరిపాలన అధ్వాన్నంగా ఉందో, అక్కడ ఈ యాంటీ బయాటిక్ రెసిస్టెన్స్ ఎక్కువ ఉందని వారు నిర్ధారించారు. ఈ రెండు రుగ్మతలు మందుల పరిశ్రమని, వైద్య ఆరోగ్య సిబ్బందిని ఆవహించినప్పుడు ఈ ప్రమాదం ఎక్కువవుతుందని వారు నొక్కి చెప్పారు. అందుకే అవినీతిని ఎదుర్కోవడం వల్ల, యాంటీ బయాటిక్స్ని శాస్త్ర బద్ధంగా వాడుతూ వాటిని తగిన విధంగా నియంత్రించడం వల్ల యాంటీ బయాటిక్ రెసిస్టెన్స్ తగ్గించి, ప్రాణాలని కాపాడవచ్చని వారు అభిప్రాయపడ్డారు.

సాధారణంగా బ్యాక్టీరియా ఆహారం ద్వారానో, నీటి ద్వారానో వ్యాపిస్తాయి. అలానే, అంటు వ్యాధుల నివారణ చర్యలను సరిగ్గా చేపట్టనప్పుడు కూడా అవి తేలిగ్గానే కాక, ఉధృతంగా కూడా వ్యాపిస్తాయి. అందుకని ఈ దిశగా ప్రభుత్వాలు ప్రజలకు సురక్షితమైన మంచినీటిని సరఫరా చేసే పథకాలను ముమ్మరం చేయాలి. ఆహార విక్రయంపై నిఘా పెంచాలి. పంటలపై పురుగు మందుల వాడకాన్ని నియంత్రించాలి. అంటు వ్యాధులు వ్యాపించకుండా పరిసరాల పరిశుభ్రతని పాటించాలి. పారిశుధ్యాన్ని పరిరక్షించాలి. అంటే, పౌర సరఫరాలకు సంబంధించిన అన్ని రకాల శాఖలే కాక, మునిసిపాలిటీలు కూడా సక్రమంగా పనిచేయాలి. కానీ అన్నిచోట్లా అవినీతి, లంచగొండి తనం తాండవిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బ్యాక్టీరియా కూడా విచ్చలవిడిగా విజృంభిస్తుందని ఈ పరిశోధన వెల్లడించింది.

అవినీతి, లంచగొండితనం ఎంత ఎక్కువగా ఉంటే, ఆ దేశాల్లో యాంటీ బయాటిక్స్ వాడకం కూడా అంతే ఎక్కువగా ఉంటుందని కూడా ఇందులో తేలింది.

ప్రజల ప్రయోజనాలను కాపాడే పాలనతో అవినీతి, లంచగొండితనం లేని శుద్ధమైన పాలనతో యాంటీ బయాటిక్ రెసిస్టెన్స్ని చాలా తగ్గించవచ్చు. మందులకు లొంగని రోగాలను నిరోధించవచ్చు. దానివల్ల ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో ఇతర లాభాలు ఉంటాయి. ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. రోగాలపై పెట్టే ప్రభుత్వ ఖర్చు తగ్గుతుంది. ఆ మిగులుని ఇతర ప్రజోపయోగ పనులకు వాడవచ్చు.

ప్రైవేట్ వైద్య రంగంలో జరిగే చికిత్సలో యాంటీ బయాటిక్స్ పనిచేయకపోవడం, రెసిస్టెన్స్ ఎక్కువగా ఉండడం ఈ టీం గమనించింది. ఏ యాంటీ బయాటిక్స్ వాడుతున్నారో, ఏ మోతాదులో వాడుతున్నారో చూసి, వైద్యుల్ని, వారి చికిత్స విధానాన్ని నియంత్రించే వ్యవస్థ ప్రైవేట్ రంగంలో లేకపోవడం కూడా అందుకు ఒక కారణం కావచ్చని వారు అభిప్రాయపడ్డారు.

సరైన మోతాదులో మందులు వాడి, అవసరమైతేనే మందులు వాడి, శాస్త్రీయంగా వైద్యాన్ని ఆచరిస్తే యాంటీ బయాటిక్ రెసిస్టెన్స్ స్థాయి తగ్గే అవకాశాలున్నాయి.

మరో అంశం ఏమిటంటే, మనదేశంలో వైద్య పరిశోధన తక్కువగా జరుగుతోంది. 1970-80లలో ఉత్పత్తి అయి, అందుబాటులోకి వచ్చినన్ని యాంటీ బయాటిక్స్ ఇప్పుడు లేవు. పాతవి పనిచేయడం లేదు. కొత్తవి తయారు కావడం లేదు. అందువల్ల మందులు పనిచేయని ఇన్ఫెక్షన్ల వల్ల మూకుమ్మడిగా మరణాలు సంభవించే ప్రమాదం రోజు రోజుకీ ముంచుకొస్తోంది. ఇప్పటికే మందులకు లొంగని టైఫాయిడ్, న్యుమోనియా, టిబి వంటి జబ్బులు భయపెడుతున్నాయి.

మనదేశంలో ఈ ప్రమాదం పెరగడానికి కారణాలు చూద్దాం.

(1) యాంటీ బయాటిక్స్ వినియోగంపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడం. మందుల దుకాణాలు, కంపెనీలు, ప్రజలు, డాక్టర్లు వాటిని విచ్చలవిడిగా వాడడం.

(2) ఫార్మా రంగానికి లాభాలు చేకూర్చే మందుల సురక్షితమైనవిగా చూపిస్తూ, వైద్యుల్ని మభ్యపెట్టి పబ్బం గడుపుకునే మందుల కంపెనీలు, వాటికి పూర్తిగా లొంగిపోయే డాక్టర్లు

(3) అశాస్త్రీయమైన మందుల జోడింపులు (యాంటీ బయాటిక్ కాంబినేషన్స్).

(4) డాక్టర్లు తమ సునిశిత శక్తిని పదును పెట్టుకోకుండా అధ్యయనం చేయకుండా మందుల్ని అడ్డగోలుగా వాడటం

ఒక కొత్త మందుని కనిపెట్టడానికి, దాని మీద పరిశోధనలు జరపడానికి కొన్ని ఏళ్లు పడుతుంది. కానీ దాన్ని విచ్చలవిడిగా వాడి అది పనిచేయకుండా చేయడానికి కొద్ది నెలలు చాలు. అందుకే ఏ జబ్బుకి ఏ మందు వాడాలో, ఎంత మోతాదులో వాడాలో, ఎన్ని రోజులు వాడాలో శాస్త్రీయంగా తెలుసుకోకపోతే అనర్థాలు జరుగుతాయి. ఆధునిక విజ్ఞాన శాస్త్రం అందజేసిన విలువైన ఆవిష్కరణలను తెలివిగా వినియోగించగలిగితేనే ప్రగతి సాధ్యం. అందుకే యాంటీ బయాటిక్స్ని జాగ్రత్తగా వాడుతూ, వాటికి రెసిస్టెన్స్ రాకుండా జాగ్రత్త పడాలి.

అంతేకాక అందుబాటులో ఎన్ని రకాల టీకాలు ఉన్నాయో వాటినన్నింటినీ పద్ధతి ప్రకారం తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. చేతుల శుభ్రత, నీటి శుభ్రత, ఆహార శుభ్రత, పరిసరాల శుభ్రత పాటించాలి. పోషకాహారాన్ని తీసుకోవాలి. అలా అంటు వ్యాధులు సోకకుండా చూసుకుంటూ, యాంటీ బయాటిక్స్ వాడే అవసరం రాకుండా చూసుకోవడం కూడా కీలకమైన విషయమే. ఇవన్నీ వ్యక్తిగతమైన జాగ్రత్తలు.

కానీ సామాజిక ఆరోగ్య పరిరక్షణలో, సామూహిక ప్రజారోగ్యంలో ప్రభుత్వాల పాత్ర ఎంతో ఉంది. వైద్యానికి కేటాయింపులు పెంచాలి ప్రజలకు శుద్ధమైన నీరు, పోషకాహారం అందిస్తూ, వైద్య ఆరోగ్య వ్యవస్థలను పటిష్ట పరచడంలో, పారిశుధ్య సేవలను అందించడంలో ప్రభుత్వాలు జాగురూకత వహించకుండా అవినీతిలో కూరుకుపోతే జాతి జాతంతా నిర్వీర్యమైపోయే ప్రమాదం ఉంది. క్రిములపై [illegible] చూసి యుద్ధం చేయకపోతే ప్రళయాగ్ని సంభవించే పెనుముప్పు పొంచి ఉంది పారా హుషార్!

(రచయిత పిల్లల డాక్టర్)

వీ

రంగనాయకమ్మ పరిచయం చేసింది మార్క్సునేనా?

మార్క్సు ప్రతిపాదించిన మౌలిక అంశాలనే తప్పులుగా చూపుతున్న రంగనాయకమ్మ మార్క్సు ను పరిచయం చేశారా, తన సొంత అభిప్రాయాలు ప్రకటించారా అని చర్చిస్తున్నారు ఇ.ఎస్. బ్రహ్మాచారి

మార్క్సు ప్రతిపాదించిన మౌలిక అంశాలనే తప్పులుగా చూపుతున్న రంగనాయకమ్మ మార్క్సు ను పరిచయం చేశారా, తన సొంత అభిప్రాయాలు ప్రకటించారా అని చర్చిస్తున్నారు ఇ ఎస్ బ్రహ్మాచారి

మార్క్సు కాపిటల్ పరిచయం పేరుతో రంగనాయకమ్మ రచన వెలువడిన తర్వాత 'మార్క్సు చెప్పిందేమిటి? రంగనాయకమ్మ రాసిందేమిటి?' అని దిలీప్, నేను కలిసి 1994 ఫిబ్రవరిలో ఒక 28 పేజీల చిన్న పుస్తకం అచ్చువేశాం. "అదనపు విలువ సిద్ధాంతం గురించి మార్క్సు చెప్పిందొకటైతే, రంగనాయకమ్మ చెప్పిందింకొకటి. అలాగే ఉత్పాదక అనుత్పాదక శ్రమల విషయంలో మార్క్సు తప్పుగా ఉన్నట్లు చెప్పారు. వీటి గురించి తరవాత వివరంగా రాయవలసి ఉంది" అని ఆ పుస్తకాన్ని ముగించాం. ఆ తర్వాత ఆమె తన పాత పరిచయానికి సవరణలు చేసి కొత్త పరిచయం (2004) కూడ ప్రచురించారు. ఇప్పుడు వీక్షణం 2013 జూన్, జులై సంచికల్లో 'శ్రమశక్తి ఉపయోగపువిలువ గురించి' అనే వ్యాసంలో ఆమె మరికొన్ని ప్రతిపాదనలు చేశారు.

అదనపు విలువ విషయంలో రంగనాయకమ్మ తప్పుడు వాదనల గురించి వీక్షణం 2015 సెప్టెంబర్ సంచికలో 'అదనపు విలువ గురించి మార్క్సు చెప్పిందేమిటి?', వీక్షణం 2016 జనవరి సంచికలో 'వాగ్నర్ నుంచి రంగనాయకమ్మ వరకు కాపిటల్ వక్రీకరణలు' వ్యాసాల్లో చర్చించాను. ఆ వ్యాసాలను క్రోడీకరిస్తే,

మార్క్సు చెప్పింది	రంగనాయకమ్మ చెప్పింది
పెట్టుబడికీ శ్రమశక్తికీ సమాన మారకం	అసమాన మారకం
మారకం ఉంది	అసలు మారకమే లేదు
శ్రమశక్తి సరుకు	శ్రమశక్తి సరుకు కాదు

మార్క్సు చెప్పినదీ రంగనాయకమ్మ రాసినదీ వేరు వేరు మాత్రమే కాదు, వ్యతిరేకమయినవి. అసమాన మారకం (ఇచ్చేది తక్కువ పుచ్చుకునేది ఎక్కువ) వల్లనే పెట్టుబడిదారు అదనపు విలువ పొందుతాడు అని మార్క్సు కి ముందు కొందరు భావించారు. ఆ వాదం శాస్త్రీయమైనది కాదనీ, సమాన మారకం జరుగుతూనే అదనపు విలువ ఏర్పడుతుందనీ మార్క్సు చెప్పాడు. వాళ్లు అనుకున్నట్టుగా మారకం జరిగేది శ్రమకీ, పెట్టుబడికీ కాదనీ, శ్రమశక్తికీ పెట్టుబడికీ అనీ శ్రమశక్తి అనే కొత్త భావనను ప్రవేశపెట్టాడు. ఆ ఆధారం మీదనే అదనపు విలువని రుజువు చేశాడు. మరి అందుకు భిన్నంగా 'అసమాన మారకం', 'మారకమే లేదు', 'శ్రమశక్తి సరుకే కాదు' అని వాదించడం అంటే మార్క్సుని తోసివేసినట్టే.

ఇక్కడే మరొక విషయం ఉంది. గతంలో అసమాన మారకం అన్నవాళ్లు కూడ 'మారకం లేదు' అనలేదు. అసమాన మారకం అన్నా మారకం ఉన్నట్టే. కాని 'అసమాన మారకం' అంటూనే 'మారకం లేదు' అనడం రంగనాయకమ్మ సొంతం. రంగనాయకమ్మ పరిచయంలో 'పెట్టుబడిదారుడికీ, కార్మికులకూ మధ్య అసలు మారకమే లేదు' అని ఒక ఉప అధ్యాయమే ఉంది. మారకమే లేకపోతే, శ్రామికుడు పనిస్థలంలోకి వచ్చి ఎందుకు పనిచేస్తాడు? మారకం జరిగితేనే, ఉత్పత్తి ప్రక్రియ మొదలు అవుతుంది. కనుక మారకం అనివార్యం.

రంగనాయకమ్మ పరిచయంలో 'శ్రమశక్తి సరుకు' అనే రాశారు. అది సరుకు కాదని అనలేదు. వీక్షణం వ్యాసంలో (2013 జూన్, జులై - 'శ్రమశక్తి ఉపయోగపువిలువ గురించి') 'శ్రమశక్తి సరుకు కాదు' అని కొత్తగా ప్రతిపాదించారు. అలా ఆమె మార్క్సు మౌలిక ప్రాతిపదికనే మారుస్తున్నారు. అంటే ఆమె తన పరిచయాన్ని 'శ్రమశక్తి సరుకు కాదు' అనే దానికి అనుగుణంగా తిరగరాయాల్సి ఉంటుంది. అదనపు విలువ సిద్ధాంతం గురించి మార్క్సు చెప్పిందొకటైతే, రంగనాయకమ్మ చెప్పిందింకొకటి అవుతుంది.

ఇక ఉత్పాదక అనుత్పాదక శ్రమల గురించి చూద్దాం

పెట్టుబడిదారు శ్రామికుని శ్రమశక్తిని కొంటాడు. అంటే, శ్రమశక్తికీ పెట్టుబడికీ మారకం జరుగుతుంది. శ్రమశక్తి యజమానికి అమ్ముకునేందుకు సరుకుల్ని ఉత్పత్తి చేస్తుంది. అదనపు విలువని ఉత్పత్తిచేస్తుంది. పెట్టుబడిదారు పెట్టిన డబ్బుని పెంచుతుంది. అటువంటి శ్రమ ఉత్పాదక శ్రమ. వీటిలో ఏదైనా ఒకే సారాన్ని తెలుపుతుంది. పెట్టుబడితో మారకం జరిగే శ్రమ, యజమాని కొరకు సరుకుల్ని ఉత్పత్తిచేసే శ్రమ, అదనపు విలువని ఉత్పత్తిచేసే శ్రమ, యజమాని డబ్బుని పెంచే శ్రమ అంటూ ఉత్పాదకశ్రమని మార్క్సు నిర్వచించాడు. మార్క్సు మాటల్లో "డబ్బుని పెట్టుబడిగా మార్చే శ్రమ ఉత్పాదక శ్రమ"(అదనపు విలువ సిద్ధాంతాలు 1.399), "అదనపు విలువని నేరుగా ఉత్పత్తిచేసే శ్రమ ఉత్పాదక శ్రమ" (కాపిటల్, పెంగ్విన్ 1.1038), "ఉత్పాదక శ్రామికుడు శ్రమశక్తిని కొన్నవాడికి సరుకులు ఉత్పత్తిచేస్తాడు." (అ.వి.సి. 1.160).

పెట్టుబడితో కాక వ్యక్తుల ఆదాయంతో మారకం జరిగినప్పుడు అనుత్పాదక శ్రమ. ఉపయోగపు విలువలను ఉత్పత్తిచేసే శ్రమ, విలువని ఉత్పత్తి చెయ్యని శ్రమ అనుత్పాదక శ్రమ. మార్క్సు మాటల్లో 'అదనపు విలువని ఉత్పత్తి చెయ్యని శ్రమ అనుత్పాదక శ్రమ', 'అనుత్పాదక శ్రామికుడు ఉపయోగపు విలువలు ఉత్పత్తిచేస్తాడు.' (అ.వి.సి. 1.160).

రంగనాయకమ్మ ఈ నిర్వచనాలను ఆమోదించారు: వారిమాటల్లో: 'అదనపు విలువని ఉత్పత్తి చెయ్యని శ్రమ అనుత్పాదక శ్రమ' (కొత్త పరిచయం, 2004, 1.421), 'విలువగా మారకుండా ఉపయోగపు విలువగానే ఖర్చయ్యే శ్రమ అదనపు విలువని ఇవ్వదు, అందులో అదనపు

శ్రమ ఉన్నప్పటికీ. అది అనుత్పాదక శ్రమ అవుతుంది' (కొత్త పరిచయం 1.422)

రెంటికీ తేడా అదనపు విలువని ఉత్పత్తి చెయ్యడం, చెయ్యకపోవడం. అంతే, మరే అంశంతోనూ సంబంధంలేదు.

ఆడంస్మిత్ ఉత్పాదక శ్రమకూ, అనుత్పాదక శ్రమకూ చెప్పిన తేడాను రికార్డో, సిస్మాండిలు ఆమోదించారు. రెంటికీ తేడా ఏమంటే, ఒకటి ఎప్పుడూ తన శ్రమని పెట్టుబడితో మారకం చేసుకుంటుంది, మరొకటి తన శ్రమని ఎప్పుడూ దేశ ఆదాయం లోని ఒక భాగంతో మారకం చేసుకుంటుంది" (అ.వి.సి. 1.177) స్మిత్ ఇక్కడ గుండెకాయను చేరుకున్నాడనీ, నేరుగా పెట్టుబడితో మారకం అయ్యే శ్రమగా ఉత్పాదక శ్రమని నిర్వచించాడనీ, అలా నిర్వచించగలగడం అతని శాస్త్రీయ ఘనతల్లో ఒకటనీ మార్క్స్ అన్నాడు.

శ్రమ మారింది డబ్బుతోనా లేక పెట్టుబడిగా ఉన్న డబ్బుతోనా అనేదే ఆ తేడా. "శ్రమకి ఉత్పాదక, అనుత్పాదక తేడాలు ఏర్పడేది, అది అదనపు విలువని ఇస్తోందా లేదా అనేదాన్ని బట్టి" (కొత్త పరిచయం 1.422), "ఉత్పాదక శ్రమలు 'పెట్టుబడి'తో సంబంధంలో ఉంటే, అనుత్పాదక శ్రమలు ఆదాయంతో సంబంధంలో ఉంటాయి" (కొత్త పరిచయం 1.428).

ఇంతవరకూ మార్క్స్ చెప్పినదీ, రంగనాయకమ్మ రాసినదీ ఒకటే. తేడా ఏమీ లేదు. ఇక ఈ నిర్వచనాన్ని బట్టి ఏది ఉత్పాదక శ్రమో, ఏది అనుత్పాదక శ్రమో తేల్చాలి. ఏది ఉత్పాదక శ్రమో తేల్చేచోట రంగనాయకమ్మకి మార్క్స్‌తో పూర్తి ఏకీభావం ఉంది. అనుత్పాదక శ్రమ విషయంలో మాత్రం మార్క్స్ కొన్ని పొరపాట్లు చేశాడని, తప్పు మీద తప్పు చేశాడని ఆమె అంటున్నారు (కొత్తపరిచయం 1.500-507).

ఆ తప్పులేవో చూద్దాం

మార్క్స్ అనుత్పాదక శ్రామికుడికి ఉదాహరణగా పియానో శ్రామికుణ్ని చూపాడు. ఎవరైనా పియానోని మార్కెట్లో కొనుక్కోవచ్చు లేదా ఇంటిదగ్గరే తయారు చేయంచుకోవచ్చు. "షాపులో కొనే బదులు నా ఇంట్లోనే చేయించుకున్నాను అనుకుందాం. అప్పుడు పియానో చేసిన శ్రామికుడు అనుత్పాదక శ్రామికుడు. ఎందుకంటే అతని శ్రమకూ నా ఆదాయానికీ మారకం జరిగింది గనక." (అ.వి.సి. 1.160) అని మార్క్స్ అన్నాడు.

రంగనాయకమ్మ దీనికి ఒప్పుకోవడం లేదు. "ఒకరి ఇంటికి వచ్చి వాళ్ల స్వంత వాడకం కోసం పియానో చేసి ఇచ్చిన పనివాడిని మార్క్స్ అనుత్పాదక శ్రామికుడు అంటున్నాడు. కానీ ఇది పొరపాటు" అంటున్నారు.

నిజానికి మొదట్లో రంగనాయకమ్మ ఇచ్చిన నిర్వచనం ప్రకారం అతడు అనుత్పాదక శ్రామికుడే అవుతాడు. "ఒక శ్రమని గాని, ఆ శ్రమతో తయారైన వస్తువుల్ని గాని అమ్మకపోతే, ఆ శ్రమకు బదులుగా డబ్బురాదు. అందులోవున్న అదనపు శ్రమ కూడా డబ్బుగా మారదు. విలువగా మారని శ్రమ అదనపు విలువని ఇవ్వదు (కొత్త పరిచయం 1.422).

అతని శ్రమ పియానోని అమ్ముకునే సరుకుగా ఉత్పత్తి చెయ్యలేదు. వాడుకునే వాయిద్య వస్తువుగా తయారుచేసింది. దాన్ని అమ్మి డబ్బు చేసుకోవడం లేదు కనుక పియానో చేసిన శ్రామికుని శ్రమ అదనపు విలువని ఉత్పత్తి చెయ్యదు. "అదనపు విలువని ఉత్పత్తిచెయ్యని శ్రమ అనుత్పాదకశ్రమ" (కొత్త పరిచయం 1.421) అని రంగనాయకమ్మ నిర్వచనం. పియానో కార్మికుని శ్రమ అదనపు విలువగా మారలేదు గదా. అలాంటప్పుడు అనుత్పాదక శ్రమే కదా! అతడు అనుత్పాదక శ్రామికుడే అవుతాడు కదా!

కాని కాదంటున్నారు రంగనాయకమ్మ. అనుత్పాదక శ్రామికుడు అనడం మార్క్స్ పొరపాటు అని తేలుస్తున్నారు. మరి అనుత్పాదక శ్రామికుడు కాకపోతే అతను ఎవరు? పియానో శ్రామికుడు స్వతంత్ర ఉత్పత్తిదారుడిగా (స్వతంత్ర శ్రామికుడిగా) లెక్కకు రావాలి అంటున్నారు. వారిచ్చిన నిర్వచనం ప్రకారం అతడు అనుత్పాదక కార్మికుడే అవుతాడు గనుక నిర్వచనాన్నే మార్చేశారు. అందుకు అవసరమైన [illegible] చొప్పించారు. దాని ప్రకారం అనుత్పాదక శ్రామికుణ్ణి స్వతంత్ర ఉత్పత్తిదారుడిగా తీర్చిదిద్దారు.

తమ సొంతశ్రమతో సరుకులు చేసి అమ్ముకునేవాళ్లు స్వతంత్ర ఉత్పత్తిదారులు. వాళ్లు కూలి ఇచ్చి ఇతర పనివాళ్లని పెట్టుకోరు. వాళ్లూ వాళ్లు ఇతరుల దగ్గరకి కూలిపనికి పోరు. సరుకులకు యజమానులే కాని కార్మికులకు కాదు. శ్రామికులే, కాని మరొకరి దగ్గర పనిచేసే వేతనశ్రామికులు కారు. ఉదాహరణకు ఒక నేతగాడు తన ఇంట్లో మగ్గం ఇతర పరికరాలూ పెట్టి, కావలసిన దారమూ ఇతర వస్తువులూ [illegible] కొని దుప్పట్లూ, తుండుగుడ్డలూ నేసి ఇంటిదగ్గరో, బజార్లో [illegible] అమ్ముకుంటూంటాడు. అతను స్వతంత్ర ఉత్పత్తిదారుడు. అలాంటి వాళ్లు మనకి చాలామంది తారస పడుతుంటారు. కూరలు అమ్మే [illegible] వాళ్లు, ఇనప వస్తువులు ఇళ్లదగ్గర తయారుచేసి అమ్మేవాళ్లూ ఈ కోవకి చెందుతారు. వీళ్లు మరొకరిని పనికి పెట్టుకోరు, వేరొకరి వద్ద పనికి పోరు. దీన్నిబట్టి వేతన కార్మికులైనవారు స్వతంత్ర ఉత్పత్తిదారులు కారు. స్వతంత్ర ఉత్పత్తిదారులైనవారు వేతనకార్మికులు కారు. స్వతంత్ర ఉత్పత్తిదారులు ఉత్పత్తిచేసిన శ్రమ విలువ మొత్తం పొందుతారు. కాని వేతన శ్రామికులు పొందరు. ఉత్పాదకశ్రామికుల అదనపు శ్రమ విలువగా [illegible] పోతుంది. అనుత్పాదక శ్రామికుల అదనపు శ్రమ యజమానికి [illegible] కాని, ఈ యజమాని చేయించుకున్న వస్తువుని అమ్మడం లేదు కనుక విలువ రూపంలో చేతికి అందదు.

"స్వతంత్ర ఉత్పత్తిదారులు అంటే, తమకు యజమానులు లేని, తాము యజమానులుగా లేని, ఉత్పత్తిదారులు" (కొత్త పరిచయం 1.157) అనే నిర్వచనం పియానో శ్రామికుడికి వర్తిస్తుందా అనేది తేల్చాలి. [illegible]

ఉత్పత్తి సాధనాలు - శ్రమ పరికరాలూ, శ్రమ (ముడి) పదార్థాలూ - పెట్టుబడిదారులకు ఉన్నట్లే స్వతంత్ర ఉత్పత్తిదారులకూ ఉంటాయి. పెట్టుబడిదారు వేతన శ్రామికుల చేత ఉత్పత్తి చేయిస్తాడు. స్వతంత్ర ఉత్పత్తిదారు తన శ్రమతో ఉత్పత్తిచేస్తాడు - ఇదీ తేడా. వేతన శ్రామికుడికి ఉత్పత్తిసాధనాలు ఉండవు. కనక శ్రమశక్తిని అమ్ముకొని వేతన శ్రామికుడిగా ఉంటాడు. పియానో చేసిచ్చిన శ్రామికుడు వేతన శ్రామికుడు. చేయించుకున్నవాడు వినియోగదారుడు

"పియానోకి కావలసిన మెటీరియల్స్ అన్నీ నేనే కొనుక్కున్నాననీ. పియానోని షాపులో కొనడానికి బదులు దాన్ని నేను ఇంటి దగ్గరే తయారు చేయించుకున్నాననీ ఊహించండి. పియానోని చేసిన పనివాడు ఇక్కడు అనుత్పాదక శ్రామికుడు. ఎందుకంటే, అతని శ్రమ, నా ఆదాయంతో మారకం అవుతోంది గనక" అన్నాడు మార్క్స్. (అ.వి.సి. 1.160) దీన్ని ఉటంకించి రంగనాయకమ్మ మార్క్స్ పొరపాటు పట్టుకున్నారు (కొత్త పరిచయం 1.501).

మెటీరియల్ అతనిది కాదు. శ్రమ వరకే అతనిది. చేసినందుకి కూలి తీసుకుంటాడు. అతను అమ్మేది పియానోని కాదు [illegible] చేసిన శ్రమని. కనక అతను వేతన శ్రామికుడు. అనుత్పాదక శ్రామికుడు.

రంగనాయకమ్మగారన్నట్లు స్వతంత్ర ఉత్పత్తిదారుడయితే, మెటీరియల్స్ అతనే కొనుక్కొని, పియానో చేసి దాన్ని అమ్ముకుంటాడు. ఇక్కడ మెటీరియల్స్ అతనివి కావు, పియానో అతనిది కాదు, దాన్ని అతను సరుకుగా అమ్మలేదు. అతన్ని స్వతంత్ర ఉత్పత్తిదారుడు అనడం తప్పు.

మరి రంగనాయకమ్మ ఏ నిర్వచనం ప్రకారం అతను అనుత్పాదక శ్రామికుడు కాదని అంటున్నారు? మార్క్స్ నిర్వచనానికి ఆమె కొత్త అంశాలు జోడించడం ద్వారా ఆ మాట అంటున్నారు.

'ఒక పనివాడు అనుత్పాదక శ్రామికుడిగా లెక్కకు రావాలంటే, అతను ఒక ఇంటిలోగానీ, ఒక ఉత్పత్తిస్థలంలో గానీ ఒక యజమాని కింద జీతానికి పనిచేసే వేతన శ్రామికుడిగా ఉండాలి. అలాకాని వ్యక్తి అనుత్పాదక శ్రామికుడు కాదు' అని రంగనాయకమ్మ కొత్త నిర్వచనం ఇచ్చారు. (కొత్త పరిచయం 1.501). ఇది మార్క్స్ కి తెలియని విషయం.

మన పియానో శ్రామికుడు ఒక యజమానికింద జీతానికి పనిచేసేవాడు కాదు. విడిగా పని చేస్తాడు. కనక రంగనాయకమ్మకి అతను అనుత్పాదక శ్రామికుడు కాదు. మరొకచోట మెటీరియల్ ఇచ్చి కుట్టించుకున్న విడిదర్జీని అనుత్పాదక శ్రామికుడు అన్నాడు మార్క్స్. రంగనాయకమ్మ ప్రకారం ఇది తప్పు. ఒక యజమానికింద లేదు కనక అతనూ అనుత్పాదక శ్రామికుడు కాదు. పరుపులు కుట్టేవాళ్లుంటారు. వాళ్లలో ఒక యజమానికింద ఉండనివాళ్లూ ఉంటారు. బజార్లో తిరుగుతూ పిలిస్తే వచ్చి కొత్తవి కుట్టిపెడతారు, లేదా పాతవి బాగుచేస్తారు. మెట్టుదగ్గర కార్మికులు చేరతారు. వాళ్లూ ఒక యజమానికింద ఉండరు. ఎవరుపిలిచినా వెళ్లి పనిచేసి కూలీ తీసుకుంటారు. వీళ్లను మార్క్స్ అనుత్పాదక శ్రామికులు అని అంటే, కాదు అలా అనడం తప్పు అంటారు రంగనాయకమ్మ . ఇలాంటివాళ్ల స్వతంత్ర ఉత్పత్తిదారుల కిందికి వస్తారు అంటారు.

స్వతంత్ర ఉత్పత్తిదారుడు తయారుచేసిన సరుకు అతనిదే. అతనే అమ్ముకుంటాడు. వేతన కార్మికుడు ఉత్పాదక శ్రామికుడైనా, అనుత్పాదక శ్రామికుడైనా ఉత్పాదితం అతనిది కాదు. పియానోలకు కావలసిన మెటీరియల్ కొనుక్కొని తానే పియానోలు చేసి వాటిని అమ్మేవాడు స్వతంత్ర ఉత్పత్తిదారుడు. మన పియానో శ్రామికుడు అలాంటివాడు కాదు. కేవలం పియానో చేసి పెట్టే వేతన శ్రామికుడు. అనుత్పాదక శ్రామికుడు.

రంగనాయకమ్మ ప్రకారం శ్రమ (ఉత్పత్తిచేసిన) విలువ అంతా శ్రామికునికి దక్కితే, ఆ శ్రామికుడు స్వతంత్ర ఉత్పత్తిదారుడు. పియానో శ్రామికునికి అతని శ్రమ (ఉత్పత్తిచేసిన) విలువ అంతా దక్కుతుంది. కనక స్వతంత్ర ఉత్పత్తిదారుడు. ఇదీ వారి వాదం.

"పియానో విలువ 60C+20V+20S = 100 గా ఉందనుకుందాం. పియానోలు తయారుచేసే వ్యక్తి, ఒక పెట్టుబడిదారు దగ్గర పనిచేస్తే, అతను ఒక పియానో చేసినప్పుడల్లా, 20V+20S = 40 శ్రమ చేస్తాడు. ఆ శ్రామికుడినించి పెట్టుబడిదారుడికి 20S పోతూ ఉంటుంది. కానీ, ఆ శ్రామికుడు, ఒకరి ఇంటికివెళ్లి, పియానోని చేసి పెడతాడనుకుందాం. పియానోకి అవసరమయ్యే 60Cని ఆ ఇంటివాళ్లే తెచ్చుకుంటారు. ఆ 60C మీద శ్రామికుడు తన 40 శ్రమ కలుపుతాడు. పియానో తయారవుతుంది. దాన్ని చేయించుకున్న వాళ్లు, దాన్ని చేసిన వ్యక్తికి 40 ఇస్తారు. పియానో విలువ 100 అవుతుంది. చేసిన వ్యక్తికి 40 రావడం అంటే, అతని శ్రమ విలువ అంతా అతనికే అందింది. కాబట్టి, ఈ వ్యక్తి అనుత్పాదక శ్రామికుడు కాదు. స్వతంత్ర ఉత్పత్తిదారుడు అవుతాడు. ఈ వ్యక్తి, పియానోల ఉత్పత్తి సంస్థలో ఉత్పాదక శ్రామికుడిగా ఉంటూనే, ఎవరి ఇళ్లకైనా వెళ్లి పియానోలు చేసిపెడితే, ఆ సంబంధంలో 'స్వతంత్ర ఉత్పత్తిదారుడే" (కొత్తపరిచయం 1.501) అంటున్నారు రంగనాయకమ్మ.

40 ఎందుకిస్తారు? ఇవ్వరు. వాస్తవం ఇందుకు భిన్నంగా ఉంటుంది. ఏపని చేసేవాడికైనా కూలి ఇంత అని అందరికీ తెలిసే ఉంటుంది. దాని ప్రకారం ఇమ్మంటారు, ఇస్తారు. ఇది అందరికీ తెలిసినదే, రోజూ జరిగేదే. ఉత్పాదక శ్రామికులకి ఇచ్చినట్లే వారి వేతనం ఉంటుంది. రోజుకూలికి చేసే పనివాళ్లు చాలామంది కనబడతారు. పిలిస్తే వచ్చి పనిచేసి, రోజు కూలి తీసుకుంటారు. ఎంత అని అడిగితే మేస్త్రి 400 రూపాయలిస్తాడు, అంతే ఇవ్వమంటారు. అందుకే, ఇటువంటి ఒక ఉదాహరణలో మార్క్స్ ఇంటికొచ్చి పనిచేసిన అనుత్పాదక దర్జీ శ్రమధర "ఉత్పాదక దర్జీ పొందేదాన్ని బట్టి నిర్ణయమవుతుంది" అంటాడు (అ.వి.సి. 1.402) కాబట్టే వీరిని అనుత్పాదక శ్రామికులు అన్నాడు మార్క్స్. రంగనాయకమ్మ దృష్టిలో, ఏరోజుకారోజు పని వెదుక్కునే వీళ్ల స్వతంత్ర ఉత్పత్తిదారులు!

వాస్తవానికి, వీరి వేతనం శ్రమశక్తి విలువే కాని ఉత్పత్తయిన మొత్తం విలువ కాదు. పియానో చేసిచ్చినవాడు కూలికి పనిచేసే శ్రామికుడు. కనక అతడు అదనపు శ్రమ చేస్తాడు. అది చేయించుకున్న వానికి దక్కుతుంది. శ్రామికుడి శ్రమ (ఉత్పత్తిచేసిన) విలువ అంతా అతనికి దక్కదు. దక్కుతుంది అనడం తప్పు.

"అనుత్పాదక శ్రమలు అదనపు శ్రమని ఇస్తాయని ఒకచోటా, ఇవ్వవని ఒకచోటా చెప్పినట్లు అయింది. ఈ పరిస్థితి మనల్ని మొదట చాలా అయోమయంలో పడేస్తుంది" అన్నారు రంగనాయకమ్మ . అయితే మార్క్స్ అనుత్పాదక శ్రామికుడు అదనపు శ్రమ చేస్తాడనే చెప్పాడు. చెయ్యడని ఎక్కడా చెప్పలేదు. ఏ అనుత్పాదక శ్రామికుడైనా, ఉత్పాదక శ్రామికుడి లాగే అదనపు శ్రమ చేస్తాడు. పియానో శ్రామికుడు వేతన శ్రామికుడే. ఏపనిలోనైనా, రోజుకూలికి చేసే పనివాళ్లు చాలామంది కనబడతారు. ఒక్కో పనిచేసేవాళ్లు ఒక్కోచోట చేరి పనిచేయించుకునే వాళ్లకోసం చూస్తుంటారు. పిలిస్తే వచ్చి పనిచేసి రోజుకూలి తీసుకుంటారు. పియానో చేసిన కార్మికుడయినా అంతే. అలాగే తీసుకుంటాడు. ఉత్పాదక శ్రామికుడి లాగే అదనపు శ్రమ చేస్తాడు.

"ఈ కొటేషన్ లో, మొదటి వాక్యాల్లో కూడా ఒక పొరపాటు ఉంది. ఒక ఇంటివాళ్లు ఒక కుట్టుమనిషిని ఇంటికి పిలిపించుకుని కోటు కుట్టించుకుంటే, అతని శ్రమవిలువ అంతా (20v+20s=40) చెల్లిస్తారు. అది యజమానీ శ్రామిక సంబంధం కాదు. ఇది సరిగానే ఉంది" అంటున్నారు రంగనాయకమ్మ .

అయితే మార్క్స్ ఆ శ్రామికుణ్ణి గృహసేవకుడితో పోల్చి అనుత్పాదక శ్రామికుడు అన్నాడు. అంతేగాని అతని శ్రమవిలువ అంతా (20v+20s=40) చెల్లిస్తారు అనలేదు. శ్రామికునికి వచ్చేది శ్రమశక్తి విలువ మాత్రమే. శ్రమ సృజించిన విలువకాదు అని మార్క్స్ పదేపదే చెబుతాడు.

అంతేకాదు, అది యజమానీ శ్రామిక సంబంధం అని మార్క్స్ అనలేదు. అనకపోయినా ఆయన అలా అన్నట్లూ, అది సరైనదే అయినట్లూ రంగనాయకమ్మ చెబుతున్నారు. ఇది ఆయన చెప్పనిదాన్ని, ఆయనకు ఆపాదించడమే. ఇంతకూ ఈ స్వతంత్ర ఉత్పత్తిదారుకు యజమాని లేదు అని రంగనాయకమ్మ ఎలా తేల్చారు? ఆంటర్ ప్రెనర్ అనే మాటను యజమాని అని అనువాదం చెయ్యడం ద్వారా!

ఆంటర్ ప్రెనర్ అనేవాడు యజమానే. లాభం రాబట్టే యజమాని. ఒక టైలర్ నలుగురిని పెట్టుకొని బట్టలు కుట్టించి అమ్ముతాడు. లాభం

పొందుతాడు. అతను ఆంటర్ ప్రెనర్. లాభం పొందడం కోసం కార్మికుల్ని పెట్టే యజమాని ఆంటర్ ప్రెనర్. అలాగని యజమానులు అందరూ లాభం రాబడతారని కాదు. లాభం రాబట్టని యజమానులూ ఉంటారు. ఖర్చుపెట్టుకొని పనిచేయించుకునే యజమానులు కూడా ఉంటారు. ప్రతి ఆంటర్ ప్రెనర్ యజమానే, కాని ప్రతి యజమానీ ఆంటర్ ప్రెనర్ కాదు.

ఒకరు పనిలో పెట్టుకున్న టైలర్లు కుట్టిన కోటు తనే వాడుకుంటే, కుట్టినవాళ్లకి యజమానే, కాని ఆంటర్ ప్రెనర్ కాదు. ఎందుకంటే, అతను దాన్ని అమ్మి లాభం చేసుకోలేదు. అతని ఆదాయం ఖర్చు అవుతుంది - ఇదీ మార్క్స్ చెప్పింది. "నేను తొడుక్కోడానికి ఇంటివద్ద కోటు కుట్టించుకున్నప్పుడు (ఆర్థిక కాటగరీ అర్థంలో) అది నన్ను నా సొంత వ్యాపారిని (entrepreneur) చెయ్యదు" (అ.వి.సి. 1.296) అని మార్క్స్ అంటే, "నేను తొడుక్కోవడానికి ఒక టైలర్ తో ఇంటిదగ్గరే ఒక కోటుని తయారుచేయించుకున్నప్పుడు ఆవిషయం నన్ను ఆర్థిక అర్థంలో యజమానిగా చెయ్యదు" అని రంగనాయకమ్మ అనువదించారు. ఇంటికి వెళ్లి కోటు కుట్టి ఇచ్చిన కుట్టుమనిషికి కుట్టించుకున్న మనిషి యజమానిగా ఉండడు అని నిర్ధారించారు. కుట్టించుకున్నవానికీ కుట్టినవానికీ యజమాని-శ్రామిక సంబంధం ఉండదు. యజమాని లేడు గనక అదనపు శ్రమ ఉండదు. దోపిడీకి అవకాశం ఉండదు. అదనపు శ్రమ లేదు కనక శ్రమ విలువ అంతా అతనికే దక్కుతుంది. అతను స్వతంత్ర ఉత్పత్తి దారుడు - ఇదీ వారి వాదన.

యజమాని లేడు అనడం తప్పు. 'ఆంటర్ ప్రెనర్' గా చెయ్యదు అంటే 'యజమాని' గా చెయ్యదు అని కాదు.

ఉదాహరణకి, కొంతకాలం ఖాళీగా ఉన్న స్థలంలో చిల్లచెట్లు కొట్టేయించి, చెత్త ఎత్తేయించి, మొక్కలు పీకేయించి శుభ్రం చేయిస్తాడు స్థలం యజమాని. పనివాళ్లంతా కూలి తీసుకుని అతను చెప్పినట్లు పనిచేస్తారు. అంతవరకు వాళ్లకు అతడు యజమానే. డబ్బు తీసుకొని పనిచేసే కూలీలకు డబ్బిచ్చి పనిచేయించుకునేవాడు యజమానే. కాదనడం కుదరదు.

యజమాని లేడు అనీ, యజమాని లేడు కాబట్టి కుట్టుమనిషి స్వతంత్ర ఉత్పత్తిదారుడు అనీ తేల్చారు. ఉన్న యజమానిని లేడని తప్పు నిర్ధారణకు రావడానికి కారణం ఆంటర్ ప్రెనర్ అనే మాటకి యజమాని అని తప్పు అనువాదం చెయ్యడం. "ఇప్పుడిచ్చే కొటేషన్ మహా గందరగోళంగా ఉంటుంది. 'స్వేచ్ఛ'గా అనువాదం చేసినప్పటికీ ఈ గందరగోళం తప్పదు" అని హెచ్చరించి 'స్వేచ్ఛగానే' అనువాదం చేశారు. ఆ అనువాదంతోనే గందరగోళం!

"మార్క్స్ ఈ కొటేషన్‌లో, ఇంటికి వచ్చి కోటు కుట్టి ఇచ్చే శ్రామికుణ్ణి అనుత్పాదక శ్రామికుడిగా కాక, స్వతంత్ర శ్రామికుడిగానే చెబుతున్నాడు (కొత్త పరిచయం 1.502) అని మార్క్స్ అనని మాట కూడ ఆయన నోట్లో పెట్టారు. కాని మార్క్స్ అలా అనలేదు. దర్జీ గృహసేవకుడి లాంటివాడే అని స్పష్టంగా చెప్పాడు. అంటే అతను అనుత్పాదక శ్రామికుడు అని చెప్పాడు.

జాబింగ్ దర్జీ శ్రమ నా డబ్బుతో మారకం అయింది అంటాడు. తయారైన సరుకుతో డబ్బు మారకం కాదిది. ఆ సరుకుని తయారుచేసే శ్రమతో డబ్బు మారకం. అంటే అతను అనుత్పాదక శ్రామికుడు. జాబింగ్ దర్జీ పొందిన ధరలో ఉన్న శ్రమ కన్నా అతను చేసిన శ్రమ ఎక్కువ కావచ్చు. ఇందుకు అవకాశం ఉంది, ఎందుకంటే అతని శ్రమధర ఉత్పాదక దర్జీ పొందేదాన్ని బట్టి నిర్ణయమవుతుంది (అ.వి.సి. 1.40[illegible]) అని మార్క్స్ స్పష్టంగానే చెప్పాడు. అయోమయంలో పడింది మార్క్స్ కాదు, రంగనాయకమ్మ .

అనుత్పాదక శ్రామికులు "తమ సేవల రూపంలో ఒక ఈక్వివలెంట్‌ని ఇస్తారు" అంటాడు మార్క్స్ (అ.వి.సి. 1.218) రంగనాయకమ్మ ఇలా వివరించారు: "'ఈక్వివలెంట్' ఇవ్వడం అంటే ఇచ్చేదీ, వాళ్లు తీసుకునే విలువా సమానంగా ఉంటాయి అని అర్థం." "ఆ శ్రామికులు యజమానులకు ఇచ్చే శ్రమవిలువా, వాళ్లనించి తీసుకునే జీతాల విలువా సమానంగా వుంటాయనీ, అంటే అనుత్పాదక శ్రమ విలువలో 'అదనపు శ్రమ' వుండదనీ చెప్తోన్నట్టు అర్థం. అందుకే ఇక్కడా కష్టే అన్నారు రంగనాయకమ్మ (పాత పరిచయం .3.372)

డబ్బుకీ శ్రమశక్తికీ మారకం ఉంటుంది గాని డబ్బుకీ శ్రమ ఉత్పత్తిచేసిన ఉత్పాదితానికీ కాదు.

"శ్రామికునికీ పెట్టుబడిదారునికీ మధ్య మారకం మామూలు సింపుల్ మారకమే; అతడూ ఇతడూ (ఈచ్) సమానకాన్ని Equivalentని పొందుతారు; ఒకరు డబ్బుపొందితే, మరొకరు చెల్లించిన డబ్బుకి సరిగా సరిపడే ధర గల సరుకు పొందుతారు" అని మార్క్స్ గ్రుండ్రిస్‌లో అన్నాడు

ఆ సరుకే శ్రమశక్తి. మారకంలో ఉన్నది ఒకవైపు డబ్బు, మరొకవైపు శ్రమశక్తి. ఇచ్చే డబ్బుకి వచ్చే శ్రమశక్తి సరిపోతుంది. మారేది సమానాలతో. శ్రమశక్తి సమానకం అంటే శ్రమశక్తి పునరుత్పత్తికి కావలసిన సరుకులు. శ్రమశక్తి ఉపయోగపు విలువ వల్ల ఏర్పడ్డ ఉత్పాదితం కాదు. కనక సమానకం ఇస్తారు అనడం కరెక్టే. అలాగే అనాలి కూడా.

మార్క్స్ చెప్పిన అనుత్పాదక శ్రమ ఫార్ములా డ-స-డ కాదు, స-డ-స (చివర స శ్రమ లేక సేవ). "డబ్బు చెల్లింపు సాధనంగా వ్యవహరిస్తుంది, పెట్టుబడిగా కాదు" అంటాడు మార్క్స్. డ-స-డ (డబ్బు-సరుకు-డబ్బు) పెట్టుబడి ఫార్ములా. స-డ-స (సరుకు-డబ్బు-సరుకు) అనుత్పాదక శ్రమ ఫార్ములా.

రంగనాయకమ్మ ప్రకారం స-డ-స సూత్రం, "సమాన విలువలు గల సరుకుల మారకాలనే సూచిస్తుంది. అనుత్పాదక శ్రామికునికీ, అతని యజమానికీ జరిగే మారకాన్ని ఈ సూత్రం ద్వారా చెప్తే, ఆ మారకం, సమాన విలువల మారకంగానే ఉందనే అర్థాన్ని ఇస్తుంది" అని చెప్పారు (కొత్త పరిచయం 1.503).

మార్క్స్ ప్రకారం ఏ మారకమైనా సమాన విలువల మారకమే. పెట్టుబడిదారుడికీ, కార్మికుడికీ అయినా, వినియోగదారుడికీ అనుత్పాదక శ్రామికుడికీ అయినా, సరుక్కి సరుక్కీ అయినా మారకం సమాన మారకమే.

"అనుత్పాదక శ్రమ, యజమానికి ఉపయోగపు విలువనే ఇస్తున్నప్పటికీ అది యజమాని ఇచ్చిన డబ్బుకన్న ఎక్కువ ఉపయోగపు విలువనే ఇస్తుంది. కాబట్టి, ఈ సంబంధాన్ని C-M-C గా చెప్పడం పనికిరాదు. అలా చెప్తే, అనుత్పాదక శ్రామికులు అదనపు శ్రమ ఇవ్వరు అనే అర్థం వస్తుంది" అంటున్నారు రంగనాయకమ్మ (కొత్త పరిచయం 1.503).

"ఇచ్చేది డబ్బూ, పుచ్చుకునేది శ్రమ. విలువా, ఉపయోగపు విలువా రెండు భిన్న రాసులు. వాటిని సరిపోల్చడం కుదరదు" అనీ, 'మారకపు విలువ, ఉపయోగపు విలువ అనేవి వాటి స్వభావం రీత్యా కొలవబడజాలని పరిమాణాలు" అనీ మార్క్స్ అన్నాడు (కాపిటల్ 1.506).

అదనపు విలువ ఉత్పత్తి అయ్యే వలయం డ-స-డ. స-డ-స లో అదనపు విలువ ఉత్పత్తి కాదు, అసలు విలువే ఉత్పత్తి కాదు. తయారయ్యేది ఉపయోగపు విలువ. దీనికి విలువ ప్రసక్తే ఉండదు

కనుక ఇచ్చే శ్రమా పుచ్చుకునే శ్రమా అనేది ఉండదు. ఇచ్చేది డబ్బు, పుచ్చుకునేది శ్రమ. శ్రమ అనేది సరుకు కాదు. దానికి విలువ ఉండదు. శ్రమవిలువ అనేది అర్థంలేనిమాట అని మార్క్స్ చెప్పాడు.

చివర 'స' శ్రమవల్ల తయారైన సరుకు కాదు. శ్రమ ఇమిడి ఉన్న సరుకు కాదు. శ్రమ ఉత్పాదితం కాదు. ఇది శ్రమే. సజీవ శ్రమకీ డబ్బుకీ మారకం. "దాని (అనుత్పాదక శ్రమకి సంబంధించిన) వినియోగాన్ని సూత్రీకరించవలసింది M-C-M గా కాదు, C-M-C గా...ఇక్కడ డబ్బు కేవలం చలామణీ సాధనంగా పనిచేస్తుంది గాని పెట్టుబడిగా కాదు" అంటాడు మార్క్స్ (కొత్త పరిచయం 1.503, కాపిటల్ పెంగ్విన్ 1.1041). ఇక్కడ చివర స అనేదానికి 'శ్రమ లేక సేవ' అని బ్రాకెట్లో పెట్టాడు.

"సేవ అంటే సరుకు రూపంలో అయినా సరే, శ్రమ రూపంలో అయినా సరే ఉన్న ఒక ఉపయోగపు విలువ యొక్క ఉపయోగకర ఫలితం తప్ప వేరు కాదు" (పెట్టుబడి, విశాలాంధ్ర, 175-176).

అంటే ఒక శ్రమ ఉపయోగపు విలువగా, సేవగా వినియోగమయితే, ఆ శ్రమ అనుత్పాదక శ్రమ. ఆ శ్రామికుడు అనుత్పాదక శ్రామికుడు. అతని శ్రమ ఉపయోగపు విలువ కొరకు వాడబడింది, మారకం విలువని ఏర్పరచడానికి కాదు. దానికి చెల్లించే డబ్బు పెట్టుబడినించి కాదు, ఆదాయం నించి.

కాని "అనుత్పాదక శ్రామికుడితో మారకం స-డ-స' గాచెప్పాలి. అప్పుడే అనుత్పాదక శ్రామికుడికీ యజమానికి జరిగే మారకాన్ని సరిగ్గా సూత్రీకరించగలుగుతాం" అని రంగనాయకమ్మ అంటున్నారు (పాత పరిచయం 373)

స-డ-స' సూత్రీకరణ రంగనాయకమ్మ సొంతం. అది మార్క్సుకి సాధ్యం కాలేదు. అందుకు మార్క్స్ చాలడు.

"విషయాల్ని ఇలా చెప్పవలసి ఉండగా, మార్క్సు అనుత్పాదక శ్రమని వివరించడంలో, కొన్నిచోట్ల సరిగానూ, కొన్నిచోట్ల పొరపాటుగానూ ఉన్నాడు. కాపిటల్-2 లో 'చలామణీ ఖర్చుల' గురించి చెప్పినచోట అనుత్పాదక శ్రమ గురించి చాలా కచ్చితమైన, 'పూర్తిగా సరియైన' అభిప్రాయాలు ఇచ్చాడు. వాటికి వ్యతిరేకమైన అర్థాలు వచ్చే పొరపాట్లు ఎలా జరిగాయో గానీ, వాటిని పొరపాట్లుగానే అర్థం చేసుకొని వదలివెయ్యాలి" (కొత్త పరిచయం 1.503) అంటున్నారు రంగనాయకమ్మ.

"ఉత్పాదక, అనుత్పాదక శ్రమల గురించి సరిగా తెలుసుకోకపోతే, 'కార్మికవర్గం ఎవరు?' అనే విషయాన్ని అర్థం చేసుకోవడంలో చాలా పొరపాటు జరుగుతుంది" (పాత పరిచయం 3.366) అనీ, "ఉత్పాదక-అనుత్పాదక శ్రామికులందరూ ... ఆ రెండు రకాల శ్రామికులూ కలిసిన మొత్తమే కార్మికవర్గం" (పాత పరిచయం 3.376) అనీ రంగనాయకమ్మ అంటున్నారు.

కచ్చితంగా చెప్పాలంటే, అనుత్పాదక శ్రామికులెవరో, స్వతంత్ర ఉత్పత్తిదారులెవరో సరిగా తెలుసుకోవాలి. ఈ ప్రయత్నమే రంగనాయకమ్మ చేశారు. మార్క్స్ స్వతంత్ర ఉత్పత్తిదారుల్ని అనుత్పాదక శ్రామికులుగా చెప్పి తప్పు చేశాడన్నారు.

ఎవరిది రైటు, ఎవరిది తప్పు?

"మార్క్స్ ఇచ్చిన ఉదాహరణలను బట్టి పోతే, కార్మికవర్గం అంటే ఉత్పాదక శ్రామికులు మాత్రమే అనే పొరపాటు అర్థానికి రావలసి వస్తుంది" అని రంగనాయకమ్మ అన్నారు.

ఎలా వస్తుంది? కార్మికవర్గం అంటే వేతన శ్రామికులు అని 'ప్రణాళిక'లోనే స్పష్టం చేశారు: "కార్మికవర్గం అంటే, సొంత ఉత్పత్తి సాధనాలు లేనందువల్ల, బతకడానికి తమ శ్రమశక్తిని అమ్ముకోవలసిన ఆధునిక వేతన శ్రామికుల వర్గం" అని స్పష్టంగా వివరించారు.

వారు చెప్పినట్లు ఉదాహరణలను బట్టిపోదాం: మార్క్స్ ఉదాహరణలలో వారిని అనుత్పాదక శ్రామికులు అన్నాడు. అంటే వేతన శ్రామికులన్నమాట. వాళ్లు కార్మికవర్గం పరిధిలోనే ఉంటారు. మార్క్స్ అనుత్పాదక కార్మికులు అన్నవాళ్లు రంగనాయకమ్మ కి కార్మికవర్గంలో ఎందుకు కనిపించరో తెలియదు. కారణం ఒక్కటే తోస్తున్నది. వాళ్లు రంగనాయకమ్మకి స్వతంత్ర ఉత్పత్తిదారులు కనక కార్మికవర్గంలో ఉండరు. మార్క్స్ ప్రకారం వాళ్లు అనుత్పాదక శ్రామికులు, వేతన కార్మికులు. కచ్చితంగా కార్మికవర్గంలో ఉంటారు. వాళ్లు కార్మికవర్గంలో ఉండనిది మార్క్స్ ఉదాహరణల బట్టి కాదు, వాటికి రంగనాయకమ్మిచ్చిన వక్రభాష్యాన్ని బట్టి.

"మధ్యతరగతిలో కిందిశ్రేణికి చెందినవారు చిన్న ఉత్పత్తిదారులు, దుకాణదారులు, చేతిపనిశ్రమలవారు, రైతులు... వీరంతా యథాతథ వాదులు, విప్లవకారులు కారు. పైగా వీరు అభివృద్ధి నిరోధకులు" అని ప్రణాళిక అంది.

మార్క్స్ అనుత్పాదక శ్రామికులు అన్నవాళ్లని అనేకమందిని రంగనాయకమ్మ స్వతంత్ర ఉత్పత్తిదారుల కింద జమ కట్టి, మార్క్స్ విప్లవకారులుగా గుర్తించినవాళ్లని యథాతథవాదులుగా, అభివృద్ధినిరోధకులుగా చెబుతున్నారు. చరిత్ర రథచక్రాన్ని ముందుకు నడిపే కార్మికుల్ని, వెనక్కి తిప్పడానికి ప్రయత్నించేవాళ్లుగా చూపిస్తున్నారు.

'వీక్షణం' వ్యాసంలో పెట్టుబడిదారుడికీ, మార్క్స్ శిష్యుణ్ణి అని చెప్పుకునేవానికీ ఒక చర్చను రంగనాయకమ్మ ఊహించారు. అందులో 'శ్రమశక్తి సరుకు కాదు' అని అని తేలుస్తాడు 'శిష్యుడు'! సరుకు అని చెప్పి మార్క్స్ పొరపాటు చేశాడనీ దాన్ని దిద్దుకుంటాడనీ చెప్తాడు. "శ్రమదోపిడీయే లేదని దోపిడీదారుడు విర్రవీగుతోంటే, నోరెత్తలేని స్థితిలో శ్రామికుడు పడిపోయాడంటే కారణం నా గురువు పొరపాటే" అనీ అంటాడు. అంటే మార్క్స్ అదనపు విలువని రుజువు చెయ్యలేక పోయాడని!

మళ్లీ, "ఈ సంగతి మార్క్సుకి తెలియదనీ, తెలియకనే అలా చెప్పాడనీ అనుకోగలమా? రాయడంలో కొన్నిసార్లు అలాంటి పొరపాట్లు జరుగుతూనే ఉంటాయి. 'ఆయనకు తెలుసు, కాని రాయడంలో పొరపాటు జరిగింది", "మొదట్లో రాసిన భాగాన్ని మార్క్సు మళ్లీ ఒకసారి చూసుకునివుంటే, ఆ విషయాలన్నీ కూడా తప్పకుండా సవరించేవాడే" అనీ రాశారు రంగనాయకమ్మ (పాత పరిచయం 3.370).

ఇలా కొత్త నిర్వచనాలతో, ఫార్ములాలతో, పరిభాషతో, మార్క్సులో లేనివి, మార్క్సు తప్పన్నవీ ఇరికించి, వాటినిబట్టి మార్క్స్ తప్పులు చేశాడని రంగనాయకమ్మ తేల్చారు. సరిచూసుకోక పొరపాటుపడ్డాడనీ, మళ్లీ ఒకసారి చూసుకుని ఉంటే, ఆవిషయాలన్నీ కూడా తప్పకుండా సవరించేవాడే అనీ చెప్పారు. అంటే రంగనాయకమ్మ చెప్పినట్లుగా దిద్దుకునేవాడని కాబోలు. ఏం చేసేవాడో తెలుసుకునే అవకాశం మనకి లేదు. మార్క్స్ లేడు. అందువల్లే రంగనాయకమ్మ "తప్పకుండా సవరించుకునేవాడే" అని ధైర్యంగా చెప్పారేమో. ఉండి ఉంటే, రంగనాయకమ్మ 'పరిచయాన్ని' పఠించి, వాగ్నర్ మీద వ్యాఖ్యానించినట్టుగా "కాపిటల్ లో ఒక్క ముక్క కూడా అర్థంకాని వ్యక్తి" అనేవాడో, ఫ్రెంచ్ మార్క్సిస్టుల గురించి అన్నట్లు "వారిది మార్క్సిజం అయితే, నేను మార్క్సిస్టుని కాను" అనేవాడో, అసలు "ఈ పుస్తకంలో పరిచయం చేసిన మార్క్సు నేను కాదు" అనేవాడో, ఎవరికి తెలుసు?

(రచయిత రిటైర్డ్ లెక్చరర్) వీ

దేశాన్నే రోదింపజేసిన రోహిత్ మరణం

- రాములు చందా

ఎక్కడో గుంటూరు జిల్లాలో పుట్టి, హైదరాబాద్‌లో పెరిగి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో (హెచ్.సి.యు) చదువుతూ (పరిశోధనలు చేస్తూ) మనకు తెలువని ఏదో లక్ష్యం కొరకు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ రోహిత్ వేముల అనే పరిశోధక విద్యార్థి అదెటువంటి లక్ష్యమైనా ఆత్మహత్యకు పాల్పడేంత సమంజసమైనదని నాకు అనిపించడంలేదు. అప్పట్లో తెలంగాణ రాష్ట్రం కొరకు అద్దుతగులుతున్న వారినెవరిని తిట్టకుండ కొట్టకుండ తమను తాము త్యాగం చేసుకున్న (బలిదానమిచ్చుకున్న) తెలంగాణ యువత మాదిరిగా ఆత్మహత్యకు పాల్పడ్డాడు రోహిత్ వేముల. ఐతే తెలంగాణ కొరకు ఆత్మబలిదానాలిచ్చుకున్న యువకులకు రాష్ట్రం సిద్ధించింది కాబట్టి వారి కల, లక్ష్యం నెరవేరినట్లుగా భావించవచ్చు కాని రోహిత్ వేములది ఒక నిరర్థకమైన చావు అనిపిస్తున్నది. రోహిత్ మంచివాడే ఐనప్పటికీ ఒక పక్షపాతపు (పార్టిసాన్) బుద్ధితోనే ఉన్న వ్యక్తి అని అతడు ఎబివిపి విద్యార్థులతో వాగ్వాదానికి దిగిన వీడియో చూసినప్పుడు, కాషాయపు జెండాను చించేసి, తనను తాను సమర్థించుకొని, చాలెంజ్ చేస్తూ మాట్లాడిన తీరులో అనిపించింది. అతనితో తిరిగిన మిత్రులో, పార్టీలో, సంస్థలో అతన్ని అటువంటి కాషాయ వ్యతిరేకునిగా మార్చినట్లుగా భావించవచ్చు. రోహిత్ ఒక అసాధారణమైన బుద్ధిమంతుడు అందుకే ఇతర. వ్యతిరేకులతో ఘర్షణపడినప్పటికీ అవన్నీ మననులో పెట్టుకోకుండా ఎవరిని తిట్టకుండ, ఎవరినీ కారకులుగా చూపకుండ ఆత్మహత్యకు పాల్పడి మరణించినతీరు బుద్ధిజీవులందరినీ, మనసున్న మనుషులందరిని బాధిస్తున్నది.

అయితే బుద్ధిమంతుడైన, వివేకవంతుడైన, జ్ఞానవంతుడైన రోహిత్ మరణించకుండా అతనెన్ని కంప్లెయింట్లు చేసినా సభ్యసమాజం ఇందులో పదోవంతు కూడా పట్టించుకునేదికాదని మాత్రం నిస్సందేహంగా చెప్పొచ్చు. అంటే ఒక పెద్ద గుంపు బయలుదేరి ఆందోళనలు చేసినప్పుడే దేశ ప్రజలు (నాతో కలిపి) పట్టించుకుంటున్నారు తప్ప చాలామంది వ్యక్తుల విషయాల్లో నిర్లిప్తంగా ఉంటున్నారని నా అభిప్రాయం. అందుకే రోహిత్‌ను సమాజమే హత్యచేసిందిగా చెప్పుకోవాలె. దానికి రాజకీయాలు, రాజ్యాధికారం బలవంతుల, ధనవంతుల చేతుల్లో, దుర్మార్గుల చేతుల్లో ఉండడం కొన్ని కారణాలుగా చెప్పుకోవచ్చు. ఆ విషయాలు ప్రస్తుతానికి అటుంచుదాం. రోహిత్ వేముల తనొక ప్రత్యేక పరిస్థితుల్లో ఆత్మహత్య చేసుకుని మరణించి మొత్తం దేశాన్నే ఆలోచింపజేస్తున్నాడు. దేశవ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలే కాదు, విద్యార్థిలోకమే కాదు మొత్తం సమాజమే నేడు రోహిత్ మరణం గురించి చర్చిస్తున్నది, ఇటువంటి మరో మరణం మరొకటి ఎక్కడా జరగకుండా ఉండాలంటే దేశవ్యాప్తంగా వందలాది డిబేట్లు విచక్షణ కోల్పోకుండా చేయడమే (జరపడమే) మంచిదనిపిస్తున్నది. డిబేట్లు రోహిత్ మరణ మూలాలకు సంబంధించినవి జరిగితే మంచివే కానీ సర్వత్రా ఆందోళనలు, ఉద్యమాలు, విశ్వవిద్యాలయాల మూసివేత, విద్యాసంస్థల మూసివేత, నిరంతర అనిశ్చితస్థితికి చేరటం సమాజానికి, సమాజాభివృద్ధికి, ముఖ్యంగా విద్యా వ్యవస్థకు మంచిది కాదు. ఈ కేసుకు సంబంధించి గతంలో ఇదే హెచ్. సి. యు.లో జరిగిన కొన్ని ప్రత్యేక సంఘటనలను కొంచమైనా చర్చిస్తే తప్పు ఆలోచనాపరుల [illegible] కూడా స్పష్టత రాదు.

'మరణశిక్ష వద్దు (ఉరితీతవద్దు)' అనే అంశంపైన చర్చ వచ్చిన ఈ మధ్యనే ముంబైలో మనదేశ ప్రజలనే ఎంతోమందిని చంపిన టెర్రరిస్ట్ కసబ్‌ను చంపొద్దంటే ఎటువంటి సిగ్నల్స్ దేశ ప్రజలకు వెళ్తాయి. అందరం టివిల్లో ఆ టెర్రరిస్టులు జరిపిన కాల్పులను చూసి కూడా వాళ్ల చేతుల్లో చనిపోయిన దేశ ప్రజలను, రక్షకభటులను, సైనికులను చూసికూడా వారి గురించి చర్చలు జరపాలంటే దేశద్రోహులకు కూడా క్షమాభిక్ష పెట్టాలంటే, అదే డెమోక్రసీ అంటే సరైనదేనా అని ఆలోచించాల్సి ఉంది. అటువంటి ప్రజాస్వామ్యయుతమైన చర్చ సోషలిస్ట్ దేశాల్లోనే జరుగుతలేదనేది మనం గుర్తించవలసిన అంశం. ఎంత నాగరికత అభివృద్ధి చెందినా మన దేశంలోనే కాదు ఒకవేళ ప్రపంచమంతటా వివక్ష ఏదో రూపంలో, ఎంతోకొంత కనసాగుతూనే ఉంటుంది. వివక్ష అనేది వారిలో వారికి అగ్రవర్ణాల మధ్యన ఉంటుంది. బహుజనులలో ఉంటుంది, దళితులలో కూడా ఉంటుంది. అందుచేత వివక్ష అనేది ఒక వర్గంలో మాత్రమే ఉందనుకోవడం కరెక్ట్ పద్ధతి కాదు. ఇక 'మరణశిక్ష వద్దు' లేదా రద్దుచెయ్యాలనేటటువంటి అంశాలు యూనివర్సిటీల చర్చల్లోకి రాకపోవడమే మంచిది. హిందుత్వ వాదాన్నిగాని, 'ఎద్దుకూర ముద్దు' అని హిందూ ఆధిపత్యవాదులను ఎందిరించడానికి చేసేటటువంటి అంశాలను యూనివర్సిటీలలోకి తేవడం కూడా మంచిది కాదు. ఆ అంశాలపైన మొదట [illegible] చర్చలు, ఆ తదుపరి స్టేజీల్లో తిట్టుకోవడాలు, ఆ తరువాత ఛాలెంజ్‌లు చేసుకోవడాలు తరువాత విచక్షణ కోల్పోయి తన్నుకోవడాలు కూడా విశ్వవిద్యాలయాలకు అనవసరమని నా అభిప్రాయం. డిబేట్లు వివేకాన్ని, విచక్షణను పెంపొందించేవిగా ఉండాలే కాని ఉన్న వివేకాన్ని కోల్పోయేలా ఉండొద్దని నా అభిప్రాయం. హైదరబాదు సెంట్రల్ యూనివర్సిటీ(హెచ్.సి.యు.), ఉస్మానియా వంటి విశ్వవిద్యాలయాలు ప్రశాంత నిలయాలుగా ఉండాలె కాని అశాంతి నిలయాలుగా కాదు. శాస్త్రీయంగా చర్చలు జరుగుతున్నప్పుడు మూర్ఖంగా వాటిని వ్యతిరేకించటం, పక్కదారి పట్టే చర్చలు చేయటం, వక్రభాష్యాలు చెప్పటం వంటివి అశాంతికే దారితీస్తుంటాయి. కనుక చర్చలు అర్థవంతంగా, హేతుబద్ధంగా విద్యావంతుల మెదళ్లను పెంచేవిగా ఉండాలె కాని తిరోగమనంలో ఉండొద్దు. పురోగతి లక్ష్యంతో కూడా చర్చలు సాగించే పరిస్థితులు లేకపోతే అసలు చర్చలే లేకపోవడం మంచిదే కాని కనీసం ప్రశాంతతన్నా ఉండితీరుతుంది.

రోహిత్ ఒక మంచి పరిశోధక విద్యార్థి. తెలివితేటలు గలిగిన విద్యార్థి. ఉన్నతమైన విలువలు కలిగిన విద్యార్థి. అందుకే తను రాసిన సూసైడ్ నోట్‌లో(మరణ వాగ్మూలంలో) 'నాకు ఎవరిపైన కంప్లెయింట్ లేదు, అది నా మీద నాకే ఉంది, నాకెన్నో సమస్యలున్నాయి, నా ఆత్మకు-శరీరానికి మధ్యనే ఎంతో అఖాతం పెరుగుతున్నదని, నేనొక భూతం లాగ తయారవుతున్నానని' రాసిండు.

మరో పేరాలో 'ఈక్షణంలో నేను హర్ట్ ఐనట్లుగా అనుకుంటలేను. నేనే విచారంతో లేను. నేను ఖాళీగా ఉన్నాను. నా గురించి నేను పట్టింపుతో(ఆలోచిస్త)లేను. అదొక దయనీయమైన స్థితి. అందుకే నేను ఇట్లా ఆత్మహత్యకు పాల్పడుతున్నాను(వెళ్లిపోతున్నాను)అంటూ రాసిండు.

ఇక మరో పేరాలో 'అందరు నన్నొక పిరికివాడనొచ్చు, స్వార్థపరుడనొచ్చు, లేదా బుద్ధితక్కువోడనొచ్చు కాని నేను పోయాక ఎవరు నన్నేమనుకున్నా నేను పట్టించుకోదలచుకోలేదు. చచ్చిపోయిన తరువాత మరో జన్ముంటుందని, లేదా భూతమో, ఆత్మగనో తిరుగుతామని చెప్పే వాదనలో నాకు నమ్మకం లేదు. ఐతే మరో ప్రపంచం చుస్తానని, చుక్కల చెంతకు చెరుతానని నమ్ముతున్నాను, అని ఇట్ల ఒక ఆధ్యాత్మికవేత్తలాగ, మత ప్రవక్తలాగా, తత్వవేత్తలాగ చెప్పినట్లున్నాయి రోహిత్ రాతలు. తనమీద తనకే అసంతృప్తి ఉన్నది. ఎందుకో అనేది రహస్యంగా ఉంచిండు. తన సన్నిహిత మిత్రులకు కూడా ఆ రహస్యాలు చెప్పలేదు. అసలు అతనొక ఒంటరి అని కూడ అనిపిస్తున్నది. అతనికి సన్నిహితులు, ఆత్మీయులెవరైనా ఉన్నారా? అని అనుమానం కలుగుతున్నది అతని లేఖను చదివినప్పుడు. అతనొక విద్యార్థి నాయకుడు కాదగినంతటి ఆలోచనాపరుడు కాని ఆత్మహత్యకు పాల్పడినాడు. అతని మరణం తన కుటుంబానికి మాత్రమేకాదు మొత్తం విద్యార్థి లోకానికే తీరని లోటు. నిజంగా అతని మరణం దయనీయమైనదే. అందుకే ఎవరిని ఏఒక్కరినీ స్పష్టంగా బాధ్యులను చేసే పరిస్థితుల్లేవు. ఐతే అంతకుముందు జరిగిన విషయాల్లోకిపోతే అతనికి స్కాలర్‌షిప్ రాకుండజేసినవారిని, అతని బాధలకు కారకులైనవారిని కొంత బాధ్యులుగా చెయ్యొచ్చు. వేసవి సెలవు మీద వెళ్లాలని పంపించడం ఒక పరిష్కారం కాదు. ఆయన ఏవిధంగా పాలన నిర్వహించాడనేది, వివక్ష చూపేవాడా అనే అంశం మీద విచారణ జరగాల్సిఉంది. అట్లనే రోహిత్ రాసిండని చెప్పిన మరణవాగ్మూలంపైన చేసిన సంతకం అతనిదేనా? అసలు రాత అతనిదేనా? కొన్ని కొట్టివేసిన లైన్లున్నయంటున్నవి అతను కొట్టివేసినవేనా అనికూడా తేల్చాల్సిఉంది. ఏదేమైనా రోహిత్ మరణం దేశాన్నే ఆలోచింపజేయడం ఒక గొప్ప సంఘటనగా మిగిలిపోగలదు. బహుశః కొంత చైతన్యం కూడా తీసుకొస్తుంది.

దేశం, విద్యార్థిలోకం పలు రకాలైన అంతర్గత విభజనలకు లోనై ఉన్న తరుణం ఇది. రాజకీయ పార్టీలకు చెందినవాళ్లే కాదు ఆలోచనా శక్తి కలిగినవాళ్లు, బుద్ధిజీవులు కూడా నిష్పక్షపాతంగా ఆలోచిస్తున్నట్లు అనిపించడం లేదు. రోహిత్ మరణానికి కారణం మీరంటే మీరు అని తాము కారణం కాదన్నట్లు హిందుత్వవాదులు, వారి వ్యతిరేకవాదులు ఒకరిపై మరొకరు తోసివేసుకుంటున్నారు. ఇక రాజకీయ నాయకులైతే పోటీబడి రాజకీయాలు చేస్తున్నారు. ఆ సమయంలో జిహెచ్ఎంసి ఎన్నికలున్నాయి కాబట్టి స్థానిక పార్టీలు ఆరోపణల పర్వంలో మరో అడుగు ముందల ఉన్నాయి. విద్యా సంస్థల్లో చదువుతున్న అన్ని వర్గాల విద్యార్థులకు మంచి బుద్ధులు నేర్పిద్దాం, ఎవరిది తప్పైతే వారినే నిందిద్దాం, వారినే నిలదీద్దాం అని ఆలోచించేవాళ్లే కరువైనారు. పెద్దలే, మేధావులే విచక్షణతో ఆలోచించలేనప్పుడు అది ఇప్పుడిప్పుడే పాఠాలు నేర్చుకుంటున్న విద్యార్థుల్లో మాత్రం ఎందుకుంటుంది? ఒకవేళ కొద్ది మందిలో ఉన్నా వాళ్లు అత్యల్ప సంఖ్యలో ఉంటారు కనుక వారు కనపడరు. వారి వేదన, రోదన, అభిప్రాయాలు మనకు వినపడవు.

(రచయిత రిటైర్డ్ లెక్చరర్)

వీ

(...4వ పేజీ తరువాయి)

రిజర్వేషన్ ద్వారా ఉద్యోగం సంపాదించిన వారు తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి. అగ్రవర్ణాలతో పోటీపడాలి. 'మేమేమి తక్కువ?' అని నిరూపించుకోవాలి. ఇవాళ ఇది చాలా వరకు జరగడంలేదు. 'ప్రభుత్వం మాకు సహకరిస్తోంది గదా-మే మెందుకు నిలబడలేం? ఎందులోనూ తక్కువకాము' అనే తత్వం కనబడడంలేదు. నేను కొన్ని ప్రభుత్వ శిక్షణా సంస్థలలో బోధిస్తూ ఉంటాను. తరగతికి చాలా మంది 'డుమ్మా' కొడతారు. కొందరు 'ఫలానా పరీక్షకి ప్రిపేర్ అవుతున్నాం' అంటారు. కొందరు సరదాగా చేరతారు. నిబద్ధత, కర్తవ్యదీక్షతలేని వారిని చూస్తున్నా. పై అధికారులకి చెప్తే 'మీకిచ్చే డబ్బులు ఇస్తున్నాం గదా-పట్టించుకోకండి' అంటారు. నేను డబ్బులకోసం బోధించను. వాళ్లు వినాలనీ, బాగుపడాలనీ నా తపన!

జాట్‌లూ, పటేళ్లూ, కాపులూ, సెట్టిబలిజల కంటే ఇవాళ బ్రాహ్మణులు అట్టడుగు వర్గాలయ్యారు. బ్రాహ్మణ వాదం రావలసిన పరిస్థితి ఉంది. గోదావరి జిల్లాలు, విజయవాడ, గుంటూరులలోని కాపులకంటే హీన స్థితిలో ఉంది బ్రాహ్మణులే. మార్కులు వచ్చినా 'ఒ.సి' వల్ల మా మనవరాలుకి ఇంజనీరింగ్‌లో సీటు రాలేదు. 'డొనేషన్'లో వచ్చింది. అన్ని లక్షలు ఇచ్చే స్తోమతలేని వాళ్లం. ఏం చెయ్యాలి, చెప్పండి? బాగా శిక్షణ పొంది, బాగా రాసినా డొనేషన్ ఇచ్చుకోవాల్సిన స్థితిని సామాజిక న్యాయవాదులు గుర్తించరే! ఎప్పుడో తాతముత్తాతల-ముత్తాతల నాటి భావజాలాన్నే ఎత్తిచూపుతారు. ఇవాల్టి బ్రాహ్మణులు చాలా దయనీయ స్థితిలో ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలూ రావడంలేదు. ప్రైవేటు సంస్థలకి అనుగుణమైన పెద్దచదువులూ లేనివారున్నారు. నమ్ముతారో, నమ్మరో కాని పెళ్లిల్లు కాని యువకులు ఉన్నారు. ఇవన్నీ తెలుసుకోకుండా రిజర్వేషన్ల పై చర్చించడం అవగాహనా రాహిత్యం అవుతుంది.

ఒక కుటుంబంలో ఒకరిద్దరు రిజర్వేషన్ల సౌకర్యం లభించినపుడు తర్వాత దానిని రద్దు చేయాలి. అప్పుడు ఈ ప్రయోజనం అందరికీ దక్కుతుంది. అందుకే 'దళిత బ్రాహ్మణులు' తయారయ్యారన్నమాట వచ్చింది. ఇవాళ కాపులకి రిజర్వేషన్లు ఇస్తే రేపు రెడ్లు, కమ్మవారు అడుగుతారు. ఎవరికో బెదిరి రిజర్వేషన్లు ఇవ్వడం చాలా తప్పు. అందుకనే ఆర్థిక స్తోమతను బట్టి తప్ప కులాలను బట్టి రిజర్వేషను ఉండకూడదు.

- డా. ద్వానాశాస్త్రి,
హైదరాబాద్

వీ

అత్యాచారాల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు

అత్యాచార సంఘటనలను విచారించి బాధ్యులను శిక్షించడానికి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ త్రిపురాన వెంకటరత్నం అభిప్రాయపడ్డారు. మార్చ్ 1న హైదరాబాద్‌లో బుద్ధభవన్‌లోని మహిళా కమిషన్ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. అత్యాచార ఘటనలు, అఘాయిత్యం జరిగిన సందర్భాలలో మహిళల రక్షణ, భద్రత కోసం కొత్త చట్టాలు ప్రవేశపెట్టినా ఫలితం కనిపించడం లేదన్నారు.

రాయల సుభాష్ చంద్రబోస్ మృతి

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి రాయల సుభాష్ చంద్రబోస్ మార్చ్ 9న హైదరాబాద్‌లో మరణించారు. ఆయన గుండెపోటుతో మృతిచెందారు. ఆయన ఖమ్మం జిల్లా తిరుమలయపాలెంలో జన్మించారు. ఖమ్మం పట్టణంలోని ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ కళాశాలలో డిగ్రీ చదివారు. ఆ కాలంలోనే ఆయన విప్లవోద్యమం వైపు ఆకర్షితులై 1968లో అజ్ఞాత జీవితంలోకి వెళ్లారు. మొదట ఆయన సిపిఐ(ఎం)కి సంబంధించిన ఎస్ఎఫ్ఐలో పనిచేశారు. తరువాత ఆయన 1971 నుంచి చంద్రపుల్లారెడ్డి, రామనర్సయ్యతో కలిసి పనిచేశారు. 1992 నుంచి న్యూడెమోక్రసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఆయన దాదాపు 47 సంవత్సరాలుగా అజ్ఞాత జీవితంలో ఉన్నారు.

నలుగురు వైద్య విద్యార్థుల మృతి

విజయవాడ సమీపంలో గొల్లపూడి ప్రాంతంలో మార్చ్ 14న జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు వైద్య విద్యార్థులు దుర్మరణం చెందారు. మరో 20 మంది మెడికోలు తీవ్ర గాయాలపాలయ్యారు. హైదరాబాద్ ఉస్మానియా వైద్య విద్యాలయానికి చెందిన విద్యార్థులు కృష్ణా జిల్లాలో క్రీడల పోటీలకు హాజరయ్యేందుకు వెళ్లారు. అయితే తిరుగు ప్రయాణంలో వీరు ప్రయాణిస్తున్న ప్రైవేట్ బస్సు గొల్లపూడి వద్ద రోడ్డు పక్కన చెట్టును ఢీ కొట్టింది. దీంతో ఈ దుర్ఘటన సంభవించింది. డ్రైవర్ మద్యం మత్తులో అతి వేగంతో నడపడం వల్లనే ప్రమాదం జరిగిందని గాయాలపాలైన విద్యార్థులు తెలిపారు.

నిరుద్యోగ జెఎసి చలో అసెంబ్లీ

గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయాలని, పోస్టుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ నిరుద్యోగ విద్యార్థి జెఏసి ఆధ్వర్యంలో మార్చ్ 18న చలో అసెంబ్లీ కార్యక్రమం ఉస్మానియా యూనివర్సిటీలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి పోలీసులు యూనివర్సిటీకి వెళ్లే దారులన్నింటిని మూసివేశారు. ర్యాలీగా వెళుతున్న విద్యార్థులను, పోలీసులు అడ్డుకుని విద్యార్థి నాయకులను అరెస్ట్ చేశారు. ఏడాదికి లక్ష ఉద్యోగాలని సిఎం కెసిఆర్ ప్రకటించారని, ఆచరణ మాత్రం లేదన్నారు. తెలంగాణ వ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న విసి పోస్టులను వెంటనే భర్తీ చేయాలని జెఏసి కార్యదర్శి భీమ్ నాయక్ డిమాండ్ చేశారు.

బాక్సైట్ ఒప్పందాలు రద్దు

బాక్సైట్ తవ్వకాలకు సంబంధించి వివిధ సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాలను ఏపి ప్రభుత్వం రద్దు చేసింది. ఏపి ఖనిజాభివృద్ధి సంస్థ, అన్‌రాక్ అల్యూమినియంల మధ్య జరిగిన ఒప్పందం కారణంగా ప్రజాప్రయోజనాలు దెబ్బతినడంతో పాటుగా నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయంటూ ఏపి ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు మార్చి 19న జరిగిన ఏపి కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. విశాఖ జిల్లాలో జర్రెల, చింతపల్లి ప్రాంతాల్లో తవ్వితీసిన ఖనిజాన్ని ఒకే కంపెనీకి కట్టబెట్టడం సరైన నిర్ణయం కాదని కేబినెట్ అభిప్రాయపడింది. తవ్వితీసిన ఖనిజాన్ని అన్‌రాక్‌కు కట్టబెట్టేందుకు వీలుగా జారీ చేసిన జిఓ నెంబర్లు 222, 289లను రద్దు చేయాలని నిర్ణయించారు.

కుటుంబ ఆత్మహత్యల్లో మూడో స్థా[illegible]

కుటుంబ ఆత్మహత్యలకు పాల్పడుతున్న వారి సంఖ్య [illegible] ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో ఉంది. తమిళనాడు, మహారా[illegible] స్థానాల్లో నిలిచాయి. జాతీయ నేరాల నమోదు సంస్థ [illegible] వెల్లడించింది. 2012-14 ఏపిలో 11,296 మంది స్త్రీలు [illegible] మంది పురుషులు ఆత్మహత్యకు పాల్పడ్డారని గణాంకా[illegible] తమిళనాడులో 49,050 మంది, మహారాష్ట్రలో 4[illegible] బలవన్మరణానికి పాల్పడ్డారు. అయితే లక్షదీప్‌లో మూడే [illegible] మాత్రమే ఆత్మహత్య చేసుకున్నారు. ఆ తర్వాత స్థానంలో [illegible] మంది) నిలుస్తోంది.

ఛలో విజయవాడ

ఆంధ్రప్రదేశ్‌లో వామపక్ష పార్టీలు నిరుపేదలందరికి [illegible] మంజూరు చేయాలని కోరుతూ ఛలో విజయవాడ కార్య[illegible] 23న నిర్వహించాయి. విజయవాడలో తమ్మిలపల్లి క్షేత్రయ్య భవన్[illegible] భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అన్ని జిల్లాల నుంచి కార్య[illegible] పాల్గొన్నారు. ముందుగానే జిల్లాల్లో పోలీసులు కొంత మంది కార్య[illegible] నాయకులను అరెస్ట్ చేశారు. ప్రభుత్వ నిర్బంధాన్ని ధిక్కరిస్తూ [illegible] కార్యకర్తలు, నేతలు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సంద[illegible] నిరుపేదలందరికీ పక్కా ఇళ్లు నిర్మాణం చేస్తామని హామీ ఇ[illegible] రెండేళ్లు గడిచినా ఆ ఊసే తేవడం లేదని మండిపడ్డారు.

హెచ్‌సియులో విద్యార్థులపై లాఠీ చార్జి

హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో రోహిత్ వేము[illegible] విషయంలో అభియోగాలు ఎదుర్కొంటున్న విసి అప్పారావు [illegible] హాజరు కావడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు మార్చ్ 22న నిర[illegible] నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జి చేశారు. ఈ [illegible] చార్జిలో చాలా మంది విద్యార్థులు గాయపడ్డారు. విద్యార్థులను, [illegible] అరెస్ట్ చేసి 26 మందిని జైలుకు పంపారు. 47 మందిపై కే[illegible] చేశారు. అలాగే విద్యార్థుల నిరసనకు విసి అప్పారావు హాస్టల్‌లో మెస్[illegible] మంచి నీటి సరఫరాను నిలిపివేశారు. ఇంటర్‌నెట్ సౌకర్యాన్ని [illegible]

తెలంగాణ బడ్జెట్

తెలంగాణ రాష్ట్ర 2016-17 వార్షిక బడ్జెట్‌ను మార్చ్ 14న [illegible] శాఖా మంత్రి ఈటెల రాజేందర్ శాసనసభలో ప్రవేశపెట్టారు. [illegible] రు.1,30,415.87 కోట్లు కాగా, ప్రణాళిక వ్యయం రు.67,630 కో[illegible] ప్రణాళికేతర వ్యయం రు.62,785 కోట్లు. అత్యధికంగా సా[illegible] రు.25 వేల కోట్లు కేటాయించారు. మిషన్ కాకతీయకు రు. 500 కో[illegible] సామాజిక సేవలకు రు.23,477 కోట్లు, వ్యవసాయ అను[illegible] రు.8,676 కోట్లు కేటాయించారు.

ఆంధ్రప్రదేశ్ బడ్జెట్

ఆంధ్రప్రదేశ్ 2016-17 వార్షిక బడ్జెట్‌ను మార్చి 10న [illegible] మంత్రి యనమల రామకృష్ణుడు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు [illegible] రు. 1,35,689 కోట్లు కాగా ప్రణాళికా వ్యయం రు.49,134 కో[illegible] ప్రణాళికేతర వ్యయం రు.86,584 కోట్లు. ఇందులో పాఠ[illegible] రు.17,502 కోట్లు, ఉన్నత విద్యకు రు.2,548 కోట్లు, ఆరో[illegible] రు.2,233 కోట్లు , సాగునీటి ప్రాజెక్టులకు రు.7,325 కోట్లు కేట[illegible] అలాగే రుణమాఫీకి రు.3,512 కోట్లు కేటాయించారు.

ఎన్‌కౌంటర్లో మావోయిస్టుల మృతి

ఖమ్మం-చత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మార్చ్ 1న జరిగిన ఎన్‌కౌంటర్లో ఎనిమిది మంది మావోయిస్టులు మృతిచెందారు. ఖమ్మం జిల్లా చర్ల మండల కేంద్రానికి 15 కిలోమీటర్ల దూరంలో ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎదురుకాల్పుల్లో గుంటూరు జిల్లా అందుకూరుకి చెందిన లచ్చన్న అలియాస్ గౌట్టిముక్కుల రమేశ్‌తో పాటు మెదక్ జిల్లా మాచినపల్లికి చెందిన యూసుబీ అలియాస్ భాగ్య, రాజు, వరంగల్ జిల్లా పైడిపల్లి వాసి సృజన, మదగూడెం వాసి సారక్క, తూర్పుగోదావరి జిల్లా గొల్లగుప్పకు చెందిన మడకం బండి, చత్తీస్‌గఢ్‌కు చెందిన రామి, మడివి దేవి మృతి చెందారు. ఈ ఘటనలో తెలంగాణ గ్రేహౌండ్స్, చత్తీస్‌గఢ్ స్పెషల్ పోలీస్, సిఆర్‌పిఎఫ్ బలగాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయని పోలీసులు తెలిపారు. అలాగే సంఘటన స్థలం నుంచి ఒక ఎకె 47, ఆరు ఎస్‌ఎల్‌ఆర్ తుపాకులు, మూడు 303 రైఫిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఐదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు

ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల చీఫ్ ఎలక్షన్ కమిషనర్ నసీం జైదీ ఢిల్లీలో మార్చ్ 4న ఈ షెడ్యూల్‌ను విడుదల చేశారు. అస్సాం, పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరిలకు ఏప్రిల్ 4 నుంచి మే 16 వరకు ఆరు దశల్లో పోలింగ్ జరుగనుంది. మే 19న ఎన్నికల ఫలితాలను ప్రకటించనున్నారు. అస్సాంలోని 126 స్థానాల్లో రెండు విడతలుగా, పశ్చిమబెంగాల్‌లోని 294 స్థానాలకు ఆరు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. కేరళలోని 140 స్థానాలకు, తమిళనాడులోని 234 స్థానాలకు, పుదుచ్చేరిలోని 30 స్థానాలకు ఒకేసారి మే 16న పోలింగ్ జరుపనున్నట్లు ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఈ ఐదు రాష్ట్రాల్లో నోటాకు కూడా గుర్తును కేటాయించారు. బ్యాలట్ పేపర్ పై క్రాస్‌ను వేసిన గుర్తును నోటా గుర్తుగా ప్రవేశపెట్టారు.

విద్యార్థి సంఘం అధ్యక్షురాలిపై వేధింపులు

అలహాబాద్ విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం అధ్యక్షురాలిగా పనిచేస్తున్న రిచాసింగ్‌పై పలు రూపాల్లో దాడి జరుగుతుంది. అయితే విశ్వవిద్యాలయ అధికారుల తప్పుడు నిర్ణయాలకు, హిందూత్వ శక్తుల ఆగడాలకు అడ్డు నిలవడం వల్లనే వేధింపులకు గురిచేస్తున్నారని రిచాసింగ్ వాపోయింది. ఈ మేరకు ఆమె విలేకరులతో మాట్లాడుతూ లైంగిక వేధింపులు, కుల వివక్ష ఆరోపణలున్న ఒక వ్యక్తిని ఒఎస్‌డిగా నియమించగా తాను వ్యతిరేకించానని తెలిపారు. అలాగే గత సంవత్సరం విద్యార్థి సంఘం ప్రారంభోత్సవానికి యోగి ఆదిత్యనాథ్ అతిథిగా రావడాన్ని వ్యతిరేకించినందుకు విశ్వవిద్యాలయ ప్రొక్టార్ సమక్షంలోనే తనతో పాటు మరి కొందరు విద్యార్థినులను అర్ధరాత్రి క్యాంపస్‌లోనే కొట్టారని తెలిపారు. దాని పై ఆమె విసికి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్య తీసుకోలేదు.

ఢిల్లీలో ఆజాదీ మార్చ్

జెఎన్‌యు విద్యార్థులు, ప్రొఫెసర్లు, టీచర్లు మార్చ్ 15న ఢిల్లీలో నిర్వహించిన 'ఆజాదీ మార్చ్'లో పాల్గొన్నారు. తనను బహిష్కరించాలని విచారణ కమిటీ చెప్పలేదు: షోకాజ్ నోటీసు మాత్రమే ఇచ్చింది అని జెఎన్‌యు విద్యార్థి నాయకుడు కన్హయ్య కుమార్ పేర్కొన్నారు. విద్యార్థులపై నమోదుచేసిన దేశద్రోహ కేసులను రద్దుచేయాలి. ఉమర్ ఖలీద్, అనిర్బన్‌లను విడుదల చేయాలి. వర్సిటీ స్వయంప్రతిపత్తి విషయంలో ప్రభుత్వాల జోక్యాన్ని పూర్తిగా నివారించాలి. మంత్రి స్మృతి ఇరానీ తప్పుకోవాలి. కాలేజీల్లో కుల రాజకీయాలను నిరోధిస్తూ చట్టాన్ని తీసుకురావాలి అని ఆయన డిమాండ్ చేశారు. ర్యాలీ పార్లమెంట్ స్ట్రీట్ పోలీస్‌స్టేషన్ వద్దకు రాగానే, కన్హయ్యపై నలుగురు యువకులు దాడికి ప్రయత్నించారు. విచారణ కమిటీ నివేదికను బయటపెట్టాలని ఆందోళనలో పాల్గొన్న ప్రొఫెసర్లు డిమాండ్ చేశారు.

జెఎన్‌యు వీడియోల్లో నకిలీ వాయిస్!

ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో జాతి వ్యతిరేక నినాదాలు చేశారంటూ... ఆధారంగా చూపిన వీడియోలలో 'వాయిస్' నకిలీదని హైదరాబాద్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్ స్పష్టంచేసింది. ఈ మేరకు ఢిల్లీ ప్రభుత్వానికి నివేదిక అందజేశామని ల్యాబ్ వర్గాలు మార్చ్ 1న వెల్లడించాయి. ఈ విషయానికి సంబంధించి ఢిల్లీ ప్రభుత్వం ఏడు క్లిపింగులను ల్యాబ్‌కు పంపింది. వీటిలోని రెండు క్లిపింగుల్లోని వ్యక్తుల గొంతు మార్చి, వేరే వాయిస్‌ను చేర్చి, ట్యాంపర్ చేసినట్లు తేలింది. ఆ వీడియోల్లో వినిపిస్తున్న గొంతు, అక్కడ మాట్లాడుతున్న వ్యక్తుల గొంతు వేర్వేరని స్పష్టమైంది.

చత్తీస్‌గడ్‌లో చర్చిపై దాడి

చత్తీస్‌గడ్ రాయిపూర్ జిల్లాలోని ఓ చర్చిపై మార్చ్ 6న జరిగిన దాడిలో ఐదుగురు వ్యక్తులు గాయపడ్డారు. ఖమరిద్ ప్రాంతంలో గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్న చర్చిలో ప్రార్థనలు జరుగుతున్న సమయంలో ఈ దాడి జరిగింది. దాడికి పాల్పడింది బజరంగ్ దళ్ కార్యకర్తలని చత్తీస్‌గడ్ క్రిస్టియన్ ఫోరం అధ్యక్షుడు అరుణ్ పన్నాలాల్ ఆరోపించారు. ప్రార్థనల్లో పాల్గొన్నవారిని కొట్టిన నిందితులు మహిళలపట్ల అసభ్యంగా ప్రవర్తించారని ఆయన తెలిపారు.

కేంద్ర బడ్జెట్

పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ఫిబ్రవరి 29న కేంద్ర వార్షిక 2016-17 బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మొత్తం బడ్జెట్ 19,78,060 కోట్లు కాగా, ప్రణాళికా వ్యయం 5,50,010 కోట్లు, ప్రణాళికేతర వ్యయం 14,28,050 కోట్లు. ఇందులో విద్య, ఆరోగ్యం, సామాజిక రంగాలకు రు. 1,51,581 కోట్లు కేటాయించారు. అలాగే గ్రామీణ రంగానికి రు. 87,675 కోట్లు, మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి రు. 38,500 కోట్లు కేటాయించారు.

బస్తర్‌లో జర్నలిస్టులకు భద్రత కరువు

చత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో పోలీసు అధికారి గురించి అభ్యంతరకర విషయాలను వాట్సప్‌లో పోస్టు చేశాడని ఆరోపిస్తూ బస్తర్‌కు చెందిన ప్రభాత్ సింగ్‌ను ఐటి చట్టం కింద పోలీసులు అరెస్ట్ చేశారు. ఇటీవల అరెస్టయి జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న జర్నలిస్టు ప్రభాత్ సింగ్‌ను పోలీసులు తీవ్రంగా కొట్టారని అతని లాయర్ కిష్టిజ్ దుబే మార్చ్ 23న తెలిపారు. తన సోదరుడు బస్తర్‌లో పోలీసులు చేస్తున్న దారుణాలను బయటపెడుతూ వ్యాసాలు రాస్తున్నందుకే ఇలా తప్పుడు ఆరోపణలతో అరెస్ట్ చేసి హింసిస్తున్నారన్నారు. ఇటీవలి కాలంలో బస్తర్‌లో కంట్రిబ్యూటర్ల నుంచి బిబిసి రిపోర్టర్ల వరకు ఎవరినీ వదలకుండా మావోయిస్టులకు సహకరిస్తున్నారని పోలీసులు వేధిస్తున్నారు. సంతోష్‌యాదవ్, సోమర్‌నాగ్ అనే ఇద్దరు జర్నలిస్టులను అరెస్టు చేశారు.

విజయ్‌మాల్యాకు వర్తించని చట్టాలు

కింగ్ ఫిషర్స్ ఎయిర్‌లైన్స్ కోసం 17 బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను చెల్లించకుండా ప్రముఖ వ్యాపారవేత్త విజయ్‌మాల్యా దేశం విడిచి వెళ్లిపోయారు. రుణాల ఎగవేత విషయంలో ఇప్పటికే సంబంధిత బ్యాంకులు సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. ఈ నేపథ్యంలో విజయ్‌మాల్యా మార్చి 2న దేశాన్ని విడిచిపెట్టి వెళ్లిపోయారని ప్రభుత్వం కోర్టుకు తెలియజేయడంతో మార్చి 30లోగా విజయ్‌మాల్యా కోర్టుకు హాజరవ్వాలని ఉత్తర్వులు జారీ చేసింది. అయితే గతంలోనే అనేక వివాదాలలో, కేసులు ఎదుర్కొంటున్న వ్యక్తికి రుణాలు ఎలా ఇచ్చారని కోర్టు బ్యాంకులను ప్రశ్నించింది. కాగా రుణాల ఎగవేతదారునిగా పేరుబడిన, సంబంధిత కోర్టుల్లో కేసులున్న విజయ్‌మాల్యాను దేశం విడిచి వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ✪

రష్యాలోని గనిలో పేలుడు 36-మంది మృతి

ఉత్తర రష్యాలోని సెవెర్నయ గనిలో ఫిబ్రవరి 28న మరో మారు మీథేన్ గ్యాస్ పేలుడు సంభవించింది. దీంతో అక్కడ సహాయక చర్యలు చేపడుతున్న ఐదుగురు రెస్క్యూ సిబ్బంది, ఒక గని కార్మికుడు మృతి చెందారు. మరో 11 మంది గాయాలపాలయ్యారు. కాగా గల్లంతైన 26 మంది బతికుండే అవకాశం లేదని వారంతా చనిపోయినట్లేనని వొర్కుటాగోల్ మైన్స్ అధికార ప్రతినిధి తత్యాన బుషుకోవా తెలిపారు.

ఇరాక్‌లో కారుబాంబు పేలి 47 మంది మృతి

ఇరాక్‌లోని బాగ్దాద్‌లో మార్చ్ 1న ఐఎస్ మిలిటెంట్లు జరిపిన ఆత్మాహుతి దాడుల్లో 53 మంది చనిపోగా, ముగ్దాడియా పట్టణంలో 34 మందికి పైగా మృతి చెందారు. 117 మంది గాయపడ్డారు. దక్షిణ బాగ్దాద్‌లోగల హిల్లా నగరంలో మార్చ్ 6న మిలిటెంట్లు కారులో బాంబులతో ఆత్మాహుతికి పాల్పడగా 47 మంది మృతిచెందారు. భద్రతా సిబ్బందితో సహా 72 మంది గాయపడ్డారు. హోండురస్ రాజధాని తెగుసిగల్పాలో మిలిటెంట్లు 12 మందిని కాల్చిచంపారు.

అఫ్ఘాన్‌లో భారత దౌత్యకార్యాలయంపై దాడి

అఫ్ఘానిస్థాన్‌లోని జలాలాబాద్‌లో గల దౌత్య కార్యాలయంపై మార్చ్ 2న ఆత్మాహుతి దాడి జరిగింది. ఈ దాడి నుంచి భారత సిబ్బంది సురక్షితంగా బయటపడగా దాడికి ప్రయత్నించిన ఆరుగురు మిలిటెంట్లు మరణించారు. ఇద్దరు ఆత్మాహుతికి పాల్పడి చనిపోగా నలుగురిని అఫ్ఘానిస్థాన్ భద్రతా దళాలు జరిపిన కాల్పుల్లో మరణించారు. ఈ కాల్పుల్లో అఫ్ఘాన్ పోలీసు అధికారితో సహా మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయినట్లు భారత విదేశీ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి వికాస్ స్వరూప్ న్యూఢిల్లీలో తెలిపారు.

అంకారాలో బాంబు పేలి 27 మంది మృతి

టర్కీ రాజధాని అంకారాలో మార్చ్ 13న కారు బాంబు పేలి 27 మంది మరణించగా, 75 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. నగరం మధ్యలో జరిగిన ఈ పేలుడు కారణంగా ఒక బస్‌తో పాటు పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. అట్లాగే ఐవరీ కోస్ట్‌లోని రెండు హోటళ్లపై మిలిటెంట్లు జరిపిన దాడిలో 11 మంది మరణించారు. దాడి జరిపింది ఎవరన్నది ఇంతవరకు తెలియరాలేదు. సముద్ర తీరంలో విదేశీయులు ఎక్కువగా ఉండే హోటళ్లపైనే వారు దాడిచేశారు. అక్కడి బీచ్‌ను సైన్యం ఆధీనంలోకి తీసుకొని ఆరుగురు మిలిటెంట్లను కాల్చిచంపింది.

మయన్మార్ అధ్యక్షుడుగా టిన్‌చా

మయన్మార్ అధ్యక్షుడుగా అంగ్‌సాన్ సూచీ సన్నిహితుడు టిన్‌చా(69) విజయం సాధించారు. అధ్యక్షుడిగా తన విజయం సూచీ గెలుపేనని టిన్‌చా మార్చ్ 15న వ్యాఖ్యానించారు. అధ్యక్ష ఎన్నికల్లో మొత్తం 652 ఓట్లు పోలవగా, టిన్‌చాకు 360 ఓట్లు వచ్చాయి. గత నవంబర్ నాటి సార్వత్రిక ఎన్నికల్లో సూచీ నేతృత్వంలోని ఎన్ఎల్‌డికి ఉభయసభలలో భారీ మెజారిటీ వచ్చింది. టిన్‌చా ఏప్రిల్ 1న బాధ్యతలు స్వీకరిస్తారు. టిన్‌చా 1946 జూలై 20న కుంగ్యాన్‌గాన్‌లో జన్మించారు. రంగూన్, లండన్‌లలో విద్యాభ్యాసం చేశారు. ఆయన రచయిత, లెక్చరర్, రాజకీయవేత్త మాత్రమే కాక బహుముఖ ప్రజ్ఞాశాలి.

రష్యాలో విమానం కూలి 62 మంది మృతి

దుబాయి నుంచి రష్యా వెళ్లిన ఓ విమానం మార్చ్ 19 తెల్లవారుజామున కూలిపోయింది. రోస్తోవ్ ఆన్డోన్ నగరంలోని ఎయిర్‌పోర్టులో ల్యాండయ్యే సమయంలో ఈ ప్రమాదం జరిగింది. దీంతో అందులోని 62 మంది మరణించారు. మృతుల్లో 55 మంది ప్రయాణికులు కాగా, మిగిలిన వారు విమాన సిబ్బంది. మృతుల్లో 44 మంది రష్యన్లు, 8 మంది ఉక్రెయిన్లు, ఒక ఉజ్బెకిస్తానీ కాగా, ఇద్దరు భారతీయులు ఉన్నారు. బో [illegible] రకానికి చెందిన ఈ విమానాన్ని ఫ్లై దుబాయి ఎయిర్ లైన [illegible] రష్యా చేరుకున్న తరువాత ఎయిర్‌పోర్టులో భీకర గాలుల [illegible] సరిగా లేకపోవడంతో 2 గంటలకు పైగా ప్రయత్ని [illegible] కాలేకపోయింది. రెండోసారి ల్యాండింగ్‌కు ప్రయత్నించి [illegible] దూరంలో ప్రమాదానికి గురైనట్లు ప్రాథమిక సమాచార[illegible].

టర్కీలో శరణార్థుల పడవ మునక 25 మం[illegible]

స్వదేశంలో నెలకొన్న ప్రతికూల పరిస్థితుల్లో టర్[illegible] వలసవెళ్తున్న శరణార్థుల పడవ ఎయిఎన్ సముద్రంలో [illegible] దీంతో అందులోని 10 మంది పిల్లలు సహా 25 మం[illegible] మరో 15 మందిని టర్కీ కోస్ట్‌గార్డ్ సిబ్బంది కాపాడారు

ఇరాన్‌లో అవినీతి సంపన్నుడికి మరణ శిక్ష

ఇరాన్‌లోనే అత్యంత సంపన్నుల్లో ఒకరైన బాబక్ జం[illegible] కేసులో న్యాయస్థానం మరణశిక్ష విధించింది. నిందితు[illegible] డాలర్లను అక్రమంగా కూడబెట్టుకున్నట్లు నిర్ధారణ కావడం[illegible] శిక్షను ఖరారు చేసింది. జంన్జానీ మోసం, ఆర్థిక నేరా[illegible] రుజువు కావడంతో మరణశిక్షతో పాటు అవినీతి సొమ్ము[illegible] చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది.

బెల్జియంలో బాంబు పేలుళ్లు

బెల్జియం రాజధాని బ్రస్సెల్స్‌లోని జావెంటమ్ ఎయిర్‌పోర్[illegible] వద్ద రెండు చోట్ల, పక్కన రైల్వేస్టేషన్ సమీపంలో మార్చ్ 22[illegible] సంభవించాయి. ఈ ఘటనలో 30 మంది మరణించగా, [illegible] గాయపడ్డారు. కాగా ఈ దాడికి పాల్పడింది తామేనని ఇస్లామిక్ [illegible] సంస్థ ప్రకటించింది.

రష్దీపై ఫత్వాను ఖండించిన నోబెల్ కమిటీ

బ్రిటిష్ ఇండియన్ నవలా రచయిత, 'సెటానిక్ వర్సెస్' [illegible] సల్మాన్ రష్దీపై ఇరానియన్ మతపెద్ద అయతుల్లా రుహొల్లా [illegible] చేసిన ఫత్వాను స్వీడిష్ అకాడమీ మార్చి 24న ఖండించిం[illegible] విజేతను ఎంపిక చేసే ఈ కమిటీ నుంచి 27 ఏళ్ల తరువా[illegible] వెలువడింది. సెటానిక్ వర్సెస్ పుస్తకంలో ఇస్లాంను కి[illegible] ఆరోపణలతో రష్దీపై ఫత్వా జారీ అయింది. అయితే 1989[illegible] ఖండించడానికి అకాడమీ నిరాకరించడంతో ఇద్దరు [illegible] పదవులనుంచి తప్పుకున్నారు. ఈ పుస్తకంపై స్వీడిష్ అ[illegible] భావప్రకటనా స్వేచ్ఛ ఉందని చెబుతూనే రష్దీకి మద్దతు మాత్రం [illegible] రష్దీపై ఫత్వాను ఖండించిన స్వీడిష్ అకాడమీ ఆయన తల[illegible] అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమేనని తన వెబ్‌సైట్[illegible]

యెమెన్‌లో ఆత్మాహుతి దాడులు, 26 మంది మృతి

యెమెన్‌లోని అడెన్ నగరంలో 26న వరుస ఆత్మాహుతి దాడు[illegible] భద్రతాసిబ్బంది లక్ష్యంగా ఉగ్రవాదులు ఈ దాడులకు పా[illegible] ఘటనలో 26 మంది ప్రాణాలు కోల్పోగా.. మరికొందరు గా[illegible] బురైఖా ప్రాంతంలోని చెక్‌పాయింట్ వద్ద భద్రతా సిబ్బ[illegible] నిర్వహిస్తుండగా. పేలుడు పదార్థాలతో వచ్చిన ఓ అంబులెన్[illegible] అంబులెన్స్ డోర్‌ను తెరిచే లోపే అందులో ఉన్న వ్యక్తి [illegible] పేల్చుకున్నాడు. ఈ ఘటనలో 14 మంది మృతిచెందారు. ఈ[illegible] కొద్ది సేపటికే చెక్‌పాయింట్ సమీపంలో మరో రెండు ఆత్మాహుతి దా[illegible] జరిగాయి. ఈ దాడుల్లో 12 మంది మృతిచెందారు [illegible] గాయపడినట్లు అధికారులు తెలిపారు.

అసహజ మరణాల సూచి

సంకలనం: ఎస్. వెంకటేష్

మరణం ఎప్పుడయినా విషాద సూచకమే. మృతుల బంధువులకూ, మిత్రులకూ విచారకరమే కాని అందులోనూ మరణించిన మనిషి నిండు జీవితం గడిపి వయోభారంతోనే మరణిస్తే దాన్ని సహజ మరణంగా అంగీకరించి ఊరట పడవచ్చు. సగటు ఆయు ప్రమాణంలో సగం కూడా అనుభవించక ముందే మరణిస్తున్నారు. ఈ అసహజ మరణాలకు లెక్కలేనన్ని ఆర్థిక, సామాజిక, రాజకీయ కారణాలున్నాయి. మన పక్కనే మనతోనే ఉండే మనుషులు అర్థాంతరంగా అసహజంగా అకాలంగా అదృశ్యమైపోతున్నారు. ఇటువంటి అసహజ మరణాలు ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇవి సామాజిక సంక్షోభానికి, సమాజం దిగజారుడుకు ఒక చిహ్నం. మన రాష్ట్రంలో సాలీనా ఈ రకంగా చనిపోతున్న వారి సంఖ్య వేలల్లోనే ఉంటుందని అంచనా. నిజానికి అసహజ మరణాలన్నీ అసహజ మరణాలుగా నమోదు కావడం లేదు గనుక ఈ సంఖ్య వాస్తవంలో ఒక భాగం మాత్రమే కావచ్చు. పత్రికలలో అచ్చయిన ఇటువంటి ఘటనలన్నిటినీ ఒక్కచోట నమోదు చేయాలని భావిస్తున్నాం. ఈ శీర్షిక ప్రతి నెల ఉంటుంది. అయితే రాష్ట్రంలో ప్రతి గ్రామంలో జరుగుతున్న సంఘటనలన్నీ ఇక్కడ రిపోర్ట్ కాకపోవచ్చు. కొన్నయినా మనల్ని ఆలోచింపజేస్తే, మనం మనచుట్టూ ఉన్న మనుషుల కోసం ఇంకాస్త బాధ్యతగాను, జాగ్రత్తగాను వ్యవహరిస్తూ మొత్తంగా పరిష్కారాలవైపు వెళ్లడానికి ఏమయినా తోడ్పడితే ఈ శీర్షిక విజయవంతమైనట్లే.

(ఫిబ్రవరి1 నుండి ఫిబ్రవరి 29, 2016 వరకు తెలంగాణలోని 9 జిల్లాలు (943), ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలలో (796) అసహజ మరణాల పాలైన వారి సంఖ్య 1739)

జిల్లా	ఆకలి	ఆత్మహత్యలు: వ్యవసాయ రంగం	ఆత్మహత్యలు: చేనేత రంగం	ఆత్మహత్యలు: ఇతరాలు: స్త్రీ	ఆత్మహత్యలు: ఇతరాలు: పు.	చికిత్స అందక, అనారోగ్యం: స్త్రీ	చికిత్స అందక, అనారోగ్యం: పు.	చికిత్స అందక, అనారోగ్యం: పి.	గుర్తు తెలియని: స్త్రీ	గుర్తు తెలియని: పు.	హత్యలు: స్త్రీ	హత్యలు: పు.	ప్రమాదాలు: పనిచేసే స్థలంలో	ప్రమాదాలు: కరెంట్	ప్రమాదాలు: రహదారి	ప్రమాదాలు: ఇతరాలు	పోలీసు కాల్పుల్లో: ఉద్యమ కారులు	పోలీసు కాల్పుల్లో: ఇతరులు	పోలీసులు, సైన్యం	మిస్సింగ్/ లాకప్ మరణాలు	ప్రకృతి వైపరీత్యాలు
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)	(10)	(11)	(12)	(13)	(14)	(15)	(16)	(17)	(18)	(19)	(20)	(21)	(22)
ఆదిలాబాద్	1	2	-	14	13	3	4	3	3	3	6	3	1	-	27	31	-	-	-	3	3
హైదరాబాద్						వివరాలు అందలేదు															
కరీంనగర్	-	8	-	6	13	-	1	-	-	-	4	6	-	3	27	16	-	-	-	-	-
ఖమ్మం	-	2	-	5	11	2	7	2	-	-	-	2	-	1	15	10	-	-	-	-	-
మహబూబ్‌నగర్	-	9	-	14	13	-	-	2	-	1	11	13	18	8	54	5	-	-	-	-	-
మెదక్	3	33	5	10	8	9	10	14	11	16	16	16	4	12	39	19	-	-	-	8	2
నల్గొండ	-	12	-	10	13	3	4	2	1	3	1	2	-	7	33	12	-	-	-	-	2
నిజామాబాద్	-	-	-	2	13	2	1	-	1	2	1	5	3	2	21	3	-	-	-	-	
వరంగల్	-	8	-	4	7	2	6	1	1	3	1	5	-	3	19	12	-	-	-	-	-
రంగారెడ్డి	-	5	-	10	12	1	-	-	-	-	2	4	-	1	26	6	-	-	-	-	-
తెలంగాణ	**4**	**79**	**5**	**75**	**103**	**22**	**32**	**24**	**17**	**28**	**42**	**56**	**26**	**37**	**261**	**114**	**-**	**-**	**-**	**11**	**7**
అనంతపురం	-	14	1	17	18	3	6	1	-	3	1	3	6	7	43	-	-	-	-	-	-
చిత్తూరు	-	-	-	4	8	11	9	-	1	2	-	6	9	4	42	3	-	-	-	-	-
కడప	-	-	-	1	4	-	-	-	1	5	1	2	-	2	15	2	-	-	-	-	1
గుంటూరు	-	1	-	3	6	1	2	-	-	1	4	2	1	3	11	8	-	-	-	-	-
కృష్ణా	-	1	-	5	1	1	2	-	-	-	1	2	-	2	22	7	-	-	-	-	-
కర్నూలు	-	4	1	4	3	6	4	11	5	3	2	2	6	3	25	15	-	-	-	-	-
తూర్పు గోదావరి	-	3	-	1	4	2	9	1	-	1	-	2	2	1	25	24	-	-	-	-	-
ప్రకాశం	-	1	-	2	5	1	-	-	-	2	1	1	-	2	8	7	-	-	-	-	-
శ్రీకాకుళం	-	-	-	6	3	3	6	2	1	2	2	1	3	1	15	15	-	-	-	-	-
పశ్చిమ గోదావరి	-	-	-	1	6	-	1	1	-	1	2	1	-	1	10	7	-	-	-	-	-
నెల్లూరు	-	-	-	5	4	-	3	-	-	1	1	2	-	-	20	11	-	-	-	-	-
విజయనగరం	-	-	-	3	4	3	2	-	-	-	-	1	-	-	11	3	-	-	-	-	-
విశాఖపట్నం	-	1	-	9	14	1	-	-	1	6	4	3	1	3	28	9	-	-	-	5	-
ఆంధ్రప్రదేశ్	**-**	**29**	**2**	**61**	**80**	**34**	**44**	**16**	**9**	**27**	**19**	**28**	**28**	**29**	**275**	**111**	**-**	**-**	**-**	**5**	**1**

వీక్షణం దగ్గర అమ్మకానికి ఉన్న పుస్తకాలు

ఆర్థిక వ్యవస్థ - సామ్రాజ్యవాదం

ఒక దళారీ పశ్చాత్తాపం	జాన్ పెర్కిన్స్	రు. 75
కుట్రాజకీయం	స్టీఫెన్ కింజర్	40
అభివృద్ధిని ఇలా చూద్దాం	ముదునూరి భారతి	80
కొత్తచూపు	ఆర్.ఎస్. రావు	120
ఊరి దారి	ఎన్. వేణుగోపాల్	60
రాబందు వాలిన నేల	ఎన్. వేణుగోపాల్	180
వ్యవసాయం - ప్రపంచీకరణ	కె.ఆర్. చౌదరి	100
నిత్యజీవితంలో సోషలిజం	భూసారం శివన్న	100
విధ్వంసక అభివృద్ధి	డిఎస్‌యు	180
భారతదేశంలో ఉత్పత్తి విధానం- ఉత్పత్తి సంబంధాలు	విరసం	20
పోలవరంతో విధ్వంసమే	డా. ఎస్. తిరుపతయ్య	40

తెలంగాణ

లేచినిలిచిన తెలంగాణ	ఎన్. వేణుగోపాల్	120
తిరగబడ్డ తెలంగాణ	ఇనుకొండ తిరుమలి	150
తెలంగాణ రాజకీయాలు	డాగ్మార్ బెర్న్‌స్టార్ఫ్, హ్యూగ్ గ్రే	80
తెలంగాణ సాహిత్య వికాసం	కె. శ్రీనివాస్	300
కొత్త వంతెన	కె. శ్రీనివాస్	120
తెలంగాణ జైత్రయాత్ర	ఘంటా చక్రపాణి	200

శాస్త్రవిజ్ఞానం

విశ్వాంతరాళం	కొడవటిగంటి రోహిణీప్రసాద్	100
మానవ పరిణామం	కొడవటిగంటి రోహిణీప్రసాద్	100
జీవకణాలూ నాడీకణాలూ	కొడవటిగంటి రోహిణీప్రసాద్	80
ప్రకృతీ - పర్యావరణం	కొడవటిగంటి రోహిణీప్రసాద్	100
జీవశాస్త్ర విజ్ఞానం - సమాజం	కొడవటిగంటి రోహిణీప్రసాద్	100
విజ్ఞాన శాస్త్రం మనిషి విస్తరణ	జెడి బెర్నాల్	80

కులం-మతం

భారతదేశంలో కుల సమస్య	అనురాధ గాంధీ	120
కులం వర్గం	బొజ్జా తారకం	30
ఎస్‌సి, ఎస్‌టి నిధులు, విధిలింపు - మళ్లింపు	బొజ్జా తారకం	40
ఎస్‌సి, ఎస్‌టిలపై అత్యాచారాలు	బొజ్జా తారకం	50
ఖైర్లాంజి	ఆనంద్ తేల్‌తుంబ్డే	100
గులాంగిరి	జోతిబా ఫూలే	40
మహాత్మా జ్యోతిరావ్ పూలే	బి. విజయభారతి	100
సావిత్రీబాయి	బ్రజ్‌రంజన్ మణీ, ప్యామెల సర్దార్	50
కుల నిర్మూలన	అంబేద్కర్	30
రాముని కృష్ణుని రహస్యాలు	అంబేద్కర్	20
దళితులు - రాజ్యం	అంబేద్కర్	25
శూద్రులు - ఆర్యులు	అంబేద్కర్	8
ఆధునిక భారతదేశంలో అంటరానితనం	అంబేద్కర్	25
దాస్య విముక్తి కోసం	అంబేద్కర్	15
భారతదేశం ప్రజాస్వామ్యం	అంబేద్కర్	12
ఆంగ్లేయపాలకులు - అంటరానివాళ్లు	అంబేద్కర్	20
రాష్ట్రాలు - మైనారిటీలు	అంబేద్కర్	40
రాముని కృష్ణుని రహస్యాలు	అంబేద్కర్	20
మతతత్వంపై బాలగోపాల్	కె. బాలగోపాల్	150
దేవుని రాజకీయతత్వం	కంచె ఐలయ్య	70
నేను హిందువునెట్లయిత?	కంచె ఐలయ్య	80

సాహిత్య విమర్శ - వ్యాసాలు

గురజాడ దేశభక్తి	ఎన్. వేణుగోపాల్	20
స్వేచ్ఛారావం	జి. హరగోపాల్	250
సాహిత్యంపై బాలగోపాల్	కె. బాలగోపాల్	150
సాహిత్య వ్యాసాలు	చలసాని ప్రసాద్	100
చలసాని ప్రసాద్ రచనలు	చలసాని ప్రసాద్	100
కవిత్వంతో ములాఖాత్	ఎన్. వేణుగోపాల్	120
మహోదయం	కె.వి.ఆర్.	200
కెవిఆర్ సాహిత్య వ్యాసాలు-2	కె.వి.ఆర్.	250
కెవిఆర్ సాహిత్య వ్యాసాలు-3	కె.వి.ఆర్.	250
కెవిఆర్ సామాజిక వ్యాసాలు	కె.వి.ఆర్.	300
సాహిత్య సమాలోచన	కృష్ణాబాయి	300
సందిగ్ధ సందర్భం	సి.వి. సుబ్బారావు	40
సామాజికం	వి. చెంచయ్య	30
మన ప్రపంచం	దుప్పల రవికుమార్	75
దారులేసిన అక్షరాలు	భారతీయ మహిళల రచనలు	400

చరిత్ర-జీవిత చరిత్ర

భారత చరిత్ర అధ్యయానికి ఒక పరిచయం	డి.డి. కోసంబి	250
భారత చరిత్ర పరిచయ వ్యాసాలు	డి.డి. కౌశాంబి	70
భగవద్గీత చారిత్రక పరిణామం	డి.డి. కౌశాంబి	20
ప్రాచీన భారత దేశ చరిత్ర	కె. బాలగోపాల్	100
చరిత్రలో ఏం జరిగింది?	గార్డన్ చైల్డ్	80
తరతరాల భారతదేశ చరిత్ర	రొమిల్లా థాపర్	80
ఆధునిక భారతదేశ చరిత్ర	బిపిన్ చంద్ర	రు. 120
ఇండియాలో దాగిన హిందుస్థాన్	పెరి ఆండర్సన్	150
24 గంటలు	కె.జి. కన్నబిరాన్	200
బాబాసాహెబ్ అంబేద్కర్	బి. విజయభారతి	120
చేగువేరా	కాత్యాయని	120
ఇదీ నా గొడవ	కాళోజీ (ఆత్మకథ)	100
నిర్జన వారధి	కొండపల్లి కోటేశ్వరమ్మ	100
ఇంట్లో ప్రేమ్‌చంద్	శివరాణీ దేవి	120
నా ప్రజాజీవితం	పెండ్యాల రాఘవరావు	50
ఛత్రపతి సాహూ మహరాజ్	కాత్యాయని	40
నూరేళ్ల కాళోజీ	వరవరరావు	60
ఆకుల భూమయ్య రచనలు	తెలంగాణ విద్యార్థి గళం	40
అలిశెట్టి ప్రభాకర్ కవిత	అలిశెట్టి ప్రభాకర్	150

తత్వశాస్త్రం

మార్క్సిస్ట్ సాహిత్య విమర్శ	డా. శ్రీనివాస్	100
మార్క్సిస్ట్ తత్వశాస్త్రం	న్యూవిస్టా పబ్లికేషన్స్	80
మార్క్సిజం-లెనినిజం-మావోయిజం	విరసం	125
లెఫ్టిస్ట్ స్టడీ సర్కిల్ ప్రచురణలు అన్నీ		

విప్లవోద్యమం

జనతన రాజ్యం	పాణి	300
పోలీసులు అరెస్ట్ చేస్తే	బొజ్జా తారకం	30
భారత్‌పై అరుణతార	యాన్ మిర్డాల్	100
జంగల్‌నామా	సత్నామ్	100
ఏది నేరం?!	బి. అనూరాధ	75
మంద్రస్థాయి యుద్ధం	విరసం ప్రచురణ	100
జగిత్యాల జంగల్‌మహల్-1	విరసం ప్రచురణ	75
జగిత్యాల జంగల్‌మహల్-2	విరసం ప్రచురణ	100
నేటి రాయలసీమ	విరసం ప్రచురణ	100
దండకారణ్యంలో గ్రీన్‌హంట్	విరసం ప్రచురణ	60
రివిజనిజం	విరసం ప్రచురణ	75
అంతర్యుద్ధంలో ఆదివాసులు	విరసం ప్రచురణ	20
ఆదర్శ జీవులు అమరులు	విరసం ప్రచురణ	30
మావో రచనలు - 1	విరసం ప్రచురణ	170
మావో రచనలు - 2	విరసం ప్రచురణ	220
సంకెళ్ల సవ్వడి	అరుణ్ ఫెరేరా	150

కథ - నవల

దండకారణ్య కథలు(2005-2012)	విరసం ప్రచురణ	100
వసంతగీతం	అల్లం రాజయ్య	250
రేపు కథ	వెర్నన్ గొంజాల్విస్	20
మిగిలేటోళ్లు	బాసిత్	50
కాంత పున్నం వెన్నెల	పద్మకుమారి	20
ఏడుతరాలు	అలెక్స్ హేలీ	80
కథలగూడు	దేవులపల్లి కృష్ణమూర్తి	60
పథేర్ పాంచాలి	బిభూతిభూషణ్ బంధోపాధ్యాయ	100
అపరాజితుడు	బిభూతిభూషణ్ బంధోపాధ్యాయ	100
వనవాసి	బిభూతిభూషణ్ బంధోపాధ్యాయ	120
నేల నాగలి - మూడెద్దులు	బొజ్జా తారకం	25
పంచతంత్రం	బొజ్జాతారకం	100
ఇస్మత్ చుగ్తాయి కథలు	ఇస్మత్ చుగాయి	100
స్పార్టకస్	హోవార్డ్ ఫాస్ట్	80
రేపటి కల	రిచర్డ్ రైట్	50
పంచమం	చిలుకూరి దేవపుత్ర	100
బీజభూమి	వరవరరావు	100
మరల సేద్యానికి	శివరామ కారంత్	150
హింసపాదు	బమ్మిడి జగదీశ్వరరావు	180

డివిడి

వీక్షణం (2003 - 2012)	200
సృజన (1966-1992)	240
అరుణతార (1970-2013)	125
'ఓయు'ద్ధకాండ	100

వీక్షణం, మైత్రీ రెసిడెన్సీ, 3-6-394, స్ట్రీట్ నెం. 3,
హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500 029.
ఫోన్ : 040-66843495
Email : veekshanam2003@gmail.com, www.veekshanam.wordpress.com

KLV105M162

VEEKSHANAM Telugu Monthly Journal of Political Economy and Society - 177 - April 2016 • ISSN 2231-6892
• RNI Regn.No.APTEL/2003/11482 • Published on 27/03/2016 • Postal Regn. No. L II/RNP/HD/1100/2014-16

Date of Posting : 29th, 30th

‘వీక్షణం’ను ఆదుకుందాం
‘వీక్షణం’ నాలుగు కాలాల పాటు నిలిచేందుకు చేయూతనిద్దాం

తెలుగులో ఎకనమిక్ అండ్ పొలిటికల్ వీక్లీ వంటి పత్రిక ఉండాలనే ఆలోచనతో, సీనియర్ పాత్రికేయులు వి. హనుమంతరావు సంపాదకులుగా 2003లో ప్రారంభమై, 2005 నుంచి ఎన్. వేణుగోపాల్ సంపాదకత్వంలో నడుస్తున్న రాజకీయార్థిక, సామాజిక మాసపత్రిక ‘వీక్షణం’ తెలుగు సమాజానికి అవసరమైన చర్చావేదికగా పనిచేస్తున్నదని, మనందరితో పాటు ఎందరో పాఠకుల ఆదరాభిమానాలు చూరగొన్నదని మనకు తెలుసు. పదమూడు సంవత్సరాలుగా నిరంతరాయంగా నడుస్తున్న ఈ పత్రిక ఆర్థిక పరిస్థితి ఇప్పటికీ దినదిన గండంగానే ఉంటున్నది. ఎప్పుడు ఆగిపోతుందో తెలియదని దాదాపు ప్రతినెలా పత్రికలో అచ్చవుతున్న ఆందోళనాకరమైన ప్రకటన, ఈ పత్రికను నిలబెట్టడానికి తోడ్పడమనే అభ్యర్థనలు మా ఈ బహిరంగ ప్రకటనకు కారణం. ఇంతకాలంగా నిర్వాహకులు కష్టనష్టాలు భరిస్తూ సాగించిన కృషికి ఇప్పుడు మన సహకారం అవసరమని చెప్పడానికే ఈ ప్రకటన.

‘వీక్షణం’ ఈ పదమూడు సంవత్సరాలలో మూడువేలకు పైగా వ్యాసాలను ప్రచురించి ప్రాంతీయ, దేశీయ, అంతర్జాతీయ అంశాలెన్నిటి పైననో తెలుగు సమాజానికి అత్యవసరమైన సమాచారాన్నీ, వివరణలనూ, విశ్లేషణలనూ అందించింది. సంపాదకుడి అభిప్రాయాలే వైనప్పటికీ, తెలుగు సమాజంలో ఉన్న ప్రగతిశీల భావాలకూ, ధోరణులకూ అన్నిటికీ ప్రజాస్వామిక స్ఫూర్తితో వేదిక కల్పించింది. ప్రతిష్ఠాత్మకమైన ఐఎస్ఎస్ఎన్ గుర్తింపు సంపాదించి పరిశోధక విద్యార్థులకు, విశ్వవిద్యాలయ అధ్యాపకులకు అవకాశాలు కల్పించింది. ప్రతి సంవత్సరం రచయితల సమావేశాలు, సంభాషణలు ఏర్పాటు చేసి తెలుగు సమాజంలో సామాజిక శాస్త్ర రచనను ప్రోత్సహించింది. వ్యాసరచనా అధ్యయన తరగతులు నిర్వహించి వ్యాసప్రక్రియ ప్రమాణాలు పెంచడానికి తన వంతు కృషి చేసింది. పత్రికలో లబ్ధప్రతిష్ఠుల రచనలు ప్రచురించడంతో పాటు, విషయమే ప్రధానంగా ఐదారు వందలమంది కొత్త వ్యాసకర్తలకు అవకాశం కల్పించింది. ‘ఒక దళారీ పశ్చాత్తాపం’ వంటి విస్తృత ప్రచారం పొందిన పుస్తకంతో సహా దాదాపు డజను పుస్తకాలు ప్రచురించింది.

తెలుగు సమాజానికీ, మేధో ప్రపంచానికీ, రాజకీయార్థిక, సామాజిక విశ్లేషణకూ ఇంత దోహదం చేసిన ‘వీక్షణం’ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు, ఆ దీపం కొడిగట్టిపోకుండా కాపాడడం సమాజం బాధ్యత. ఇతోధిక పాఠకులను తయారు చేయడం, విరివిగా చందాలు చేర్పించడం, వ్యాపార ప్రకటనలు సేకరించిపెట్టడం, విరాళాలు అందించడం మన కనీస కర్తవ్యం. ‘వీక్షణం’ శ్రేయోభిలాషి, చరిత్రకారులు వకుళాభరణం రామకృష్ణ ‘వీక్షణం’ రచయితల సమావేశాల్లో సూచించినట్టుగా ఆర్థిక ఇబ్బందుల నుంచి సుస్థిరమైన పద్ధతిలో గట్టెక్కాలంటే ‘వీక్షణం’కు ఒక మూలనిధి కూడ ఏర్పాటు చేయవలసి ఉంది. మనంతట మనం మన శక్తి మేరకు గాని, విరాళాలు ఇవ్వగలిగిన మిత్రుల ద్వారా గాని ఈ మూలనిధి విరాళాలు సేకరించి మనందరికీ, మొత్తంగా సమాజానికీ అవసరమైన ‘వీక్షణం’ రాజకీయార్థిక, సామాజిక మాసపత్రికను కాపాడుకుందాం. ఈ చైతన్యజ్వాల ఆరిపోకుండా మన రెండు చేతులూ అడ్డుపెట్టి వెలుగు నిరంతరం ప్రసరించనిద్దాం.

చుక్కా రామయ్య	బొజ్జా తారకం	ఎం. కోదండరామ్
రంగనాయకమ్మ	కాత్యాయనీ విద్మహే	సుజాత సూరేపల్లి
జి. హరగోపాల్	వకుళాభరణం రామకృష్ణ	కె. ఆర్. చౌదరి
చలసాని ప్రసాద్	వరవరరావు	R. నారాయణ మూర్తి
[illegible] రామచంద్రమూర్తి	అల్లం నారాయణ	కె. శ్రీనివాస్
దేవిప్రియ	ఎ. నర్సింహారెడ్డి	ఎం. గంగాధర్

సరిగ్గా ఒక సంవత్సరం కింద వెలువడిన ఈ విజ్ఞప్తికి విస్తృతమైన ప్రతిస్పందన వచ్చింది. ఆర్థిక, హార్దిక సహాయం అందించిన మిత్రులందరికీ కృతజ్ఞతలు. అయినా వీక్షణం ఆర్థిక పరిస్థితి ఇంకా సుస్థిరంగా మారలేదు. అందువల్ల ఈ విజ్ఞప్తికి ఇంకా అవసరం ఉంది. ఈ విజ్ఞప్తిపై సంతకం చేసి, జూలై 2015లో మరణించిన చలసాని ప్రసాద్ గారిని సగౌరవంగా స్మరించుకుంటున్నాం.

Edited, printed, published and owned by N. Venugopal Rao, Printed at Charitha Impressions, Azamabad, Hyderabad - 500 020
and Published at 3-6-394, Mythri Residency, Street No. 3, Himayatnagar, Hyderabad 500 029. Editor : N. Venugopal Rao

మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KLVA105M162
పుస్తకం పేరు	వీక్షణం
తారీఖు	07 February 2025
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	69
పెద్ద సైజు పేజీలు	yes
ఖాళీ పేజీలు	no
లేని పేజీలు	no no
తయారు చేసినది	thasin
పేజీలు విడదీసినది	thasin
స్కాన్ చేసినది	akshaya
పరీక్ష చేసినది	THASIN
పేజీలు పరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good